





ధర్మము

వచన

ధర్మ సందేహాలు



సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి


గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ

శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజీ


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య


గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు


గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ



గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి


గురు వివేకానంద


గురు సాయి బాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళస్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..




నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ లో eBOOK(PDF) అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(www.google.co.in), మైక్రోసాఫ్ట్ సైట్ (www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇంట్లో ఆధ్యాత్మిక గ్రంధాలయం ఉండాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) వెబ్ సైట్: http://ebooks.tirumala.org
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సాయి రామ్ సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో TTD(తిరుమల తిరుపతి దేవస్థానం) సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

TTD(తిరుమల తిరుపతి దేవస్థానం)

http://ebooks.tirumala.org

ebooks.tirumala.org

తిరుమల తిరుపతి దేవస్థానములు

Tirumala Tirupati Devasthanams

ePublications

Languages | Series | Authors | Archives | Saptagiri | Catalog | Contact US

COMPLAINTS PLS CONTACT e MAIL saptagirittd@gmail.com CAN CALL 0877 225 4359, 4543,4360,4363, 4365 BETWEEN 10.30 AM AND 5 PM (DURING WORKING DAYS)

- TELUGU (1197)
- BANJARA (2)
- ENGLISH (226)
- SANSKRIT (70)
- TAMIL (302)
- KANNADA (175)
- HINDI (181)

Saptagiri

Telugu Tamil Sanskrit Kannada Hindi English

Online Subscription

Panchangam

Telugu Tamil

Sri Bhagavad Ramanuja 'Sahasrabdi' Utsavam

Narada Bhakthi Sutra...

Maha Bharatham - Bhagavatham

Maha Bharatham Vol 1...

Potana Bhagavatam Vo...

Potana Bhagavatam Vo...

Potana Bhagavatam Vo...

Potana Bhagavatam Vo...

అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఐవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

ఉత్తిష్ఠత మా స్వప్త
(లేవండి! నిద్రపోవద్దు)

ధర్మసందేహాలు

మతం మత్తుమందా?

శివలింగం పురుషలింగమా?

దేవాలయాలపై బూతుబొమ్మ లేమిటి?

దేవరకొండ శేషగిరిరావు, ఎమ్.ఏ.

ఈ రచయితయొక్క ఇతర రచనలు

1. దినచర్య

అందరికీ ఉపయోగించే రీతిలో - నిద్ర లేచింది మొదలు మనం ఏం చేయాలో వివరించే పుస్తకం - 50 ప్రాచీన గ్రంథాల ఆధారాలతో - పుటలు 106, 1/8 డెమ్మీ - వెల రు 6/-.

2. విగ్రహశిల్ప రహస్యం

మూడు కండ్లతో, నాలుగు చేతులతో వికారంగా కనిపించే దేవతా విగ్రహాలలోని పరమార్థాన్ని వివరించే పుస్తకం విష్ణుధర్మోత్తర పురాణంలో ఒకఅధ్యాయానికి అనువాదం - విగ్రహారాధన - వేదప్రామాణ్యం, అవతారతత్త్వాలు మొ॥ విశేషాలతో - పుటలు 133-1/8 డెమ్మీ - వెల రు 6/-.

మా - [illegible]

ధర్మసందేహాలు

ఉత్తిష్ఠత మాస్వప్త

(లేవండి నిద్రపోవద్దు - అరుణమంత్రం)

దేవరకొండ శేషగిరిరావు, ఎమ్. ఏ.
ఆంధ్రభాషోపన్యాసకుడు
పి. ఆర్. ప్రభుత్వ కళాశాల
కాకినాడ

ప్రథమ ముద్రణ :

సెప్టెంబరు 1988

వేయి ప్రతులు

తిరుమల తిరుపతి దేవస్థానమువారి
ఆర్థిక సహకారమున
ప్రకటితము

మూల్యము రు. 15

ప్రతులకు :

డి. వి. సుబ్బారావు
8-14-2, రెడ్ క్రాస్ వీధి
గాంధీనగరం
కాకినాడ . 533 004

ముద్రణ :
శ్రీపతి ప్రెస్
కాకినాడ

శ్రీరామతీర్థుల డమరుకనినాదం

హిమాలయశిఖరం నాశిరస్సు.

కన్యాకుమారి నా పాదపీఠం.

వింధ్యాచలం నాకటిప్రదేశం.

సింధు వంగప్రాంతాలు నా కుడి ఎడమ బాహువులు.

నా జటాజూటంనుండి గంగాదినదులు ప్రవహిస్తున్నాయి.

నేను నడిస్తే ఈ భారతదేశం నడుస్తోంది.

నేను ఈ దేశాన్ని.

ఈ దేశమే నేను.

కృతజ్ఞతాంజలి

ధార్మిక గ్రంథములకు ఆర్థికసహాకారమందించి నన్ను ప్రోత్సహించిన శ్రీ తిరుమల తిరుపతి దేవస్థాన కార్యనిర్వాహణాధికారులైన శ్రీ జి. కుమారస్వామిరెడ్డి, ఐ.ఏ.యస్. మహోదయులకు; విషయ నిర్ణాయక పరిశుపత్యులకు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసరు శ్రీ రావుల సూర్యనారాయణమూర్తిగారికి; సప్తగిరి సంపాదకులైన శ్రీ కాట్రపాటి సుబ్బారావుగారికి హృదయపూర్వక నమస్కారములు.

ఈ రచనకు వైదికవాఙ్మయంతోబాటు శ్రీ పి. వి. కాణే, శ్రీ దయానంద, శ్రీ ఎన్. ఏ. పల్కీవాలా, శ్రీ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రి, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ జటావల్లభుల పురుషోత్తం, శ్రీ గొబ్బూరు వేంకటానందరాఘవరావు, శ్రీ ప్రభాకర ఉమామహేశ్వరపండిట్, శ్రీ అచ్యుతుని వేంకటాచలపతిరావు,వంటి పెద్దల రచనలు; భవన్స్ జర్నల్, ట్రూత్, ఆర్గనైజర్, హిందూ విశ్వ, విశ్వహిందు, జాగృతి, సప్తగిరి, ఆరాధన,భారతి, ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచికలు మొ॥ ఎన్నో ఉపకరించాయి. ఎందరికో ఋణపడియున్నాను. కొందరిపేర్లను మర్చిపోయాను. మన్నించండి. శ్రీ పి.వి. కాణేగారి గ్రంథాలనుండి కొన్నిభాగాలనుగ్రహించడానికి అనుమతిని ప్రసాదించిన ఓరియంటల్ భండార్కర్ సంస్థ క్యురేటరు గారైన డా॥ వి. జి. రహుర్కర్ గారికి ధన్యవాదాలు. కొన్నివందల పుస్తకాల, పత్రికల సారాంశాన్ని అందించాను. ఆదరిస్తారని ఆశిస్తున్నాను.

— రచయిత



విషయ సూచిక

సంకేతపదాలు — వివరణ

కూర్మ - కూర్మపురాణం
స్కాంద - స్కాందపురాణం
శల్య - శల్యపర్వం
బౌధ. ధ. సూ - బౌధాయన ధర్మసూత్రం
యాజ్ఞ. - యాజ్ఞవల్క్యస్మృతి
గోభి. గృ - గోభిలస్మృతి
బృహ - బృహదారణ్యకోపనిషత్తు
శత. బ్రా - శతపథ బ్రాహ్మణం
తై. బ్రా - తైత్తిరీయ బ్రాహ్మణం
మను - మనుస్మృతి
ఆప. ధ. సూ - ఆపస్తంబ ధర్మసూత్రాలు
విష్ణు. ధ. సూ - విష్ణు ధర్మ సూత్రాలు
వసి. ధ. సూ - వసిష్ఠ ధర్మ సూత్రాలు
తైత్తి. సం - తైత్తిరీయ సంహిత
ఆ. గృ - ఆశ్వలాయన గృహ్యసూత్రం
అత్రి - అత్రిస్మృతి
విష్ణు. పు - విష్ణు పురాణము
ఋక్. సం - ఋగ్వేద సంహిత
లిఖిత - లిఖిత స్మృతి
తాండ్య - తాండ్య బ్రాహ్మణం
కౌషీతకి - కౌషీతకీ బ్రాహ్మణం
వాయు - వాయుపురాణం

సవరణలు

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
45	8	**millionth**	**millioneth**
47	15	**gainis**	**gaints**
48	12	పర్కీలాలా	పర్కీవాలా
68	13	భూమధ్యే	భ్రూమధ్యే
68	14	వారణస్యాం	వారాణస్యాం
70	16	యాంత్రిక	మాంత్రిక
79	6	**Margd**	**Marg**
90	5	ఇక్కడచేసే	ఇక్కడచేసేపూజల
90	11	కల్పనతో	కల్పనతో ఉన్న
92	25	వాసవలనే	వాసనలనే
94	8	వెలిగించడం	వెలిగించాలనీ
101	21	**Magnatic**	**Magnetic**
108	20	నిశ్శ్రేయశ	నిశ్శ్రేయస
115	23	నిర్మల	నిర్మలః
118	6	ఆభిమంత్రించాలి	అభిమంత్రించాలి
129	9	తర్వాతి	తర్వాత
145	10	2.242	2.238
187	14	**Teache**	**Teach**
204	18	మొరాడక్	మొరాండక్
212	24	అయోధ్యమానాని	అయుజ్యమానాని
213	9	ఫల	ఫలం
218	1	శవా	శత్రువా
218	2	నాడు	న్నాడు
228	1	ప్రజావతి	ప్రజాపతి

శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీనివాసాయ నమః

ధర్మసందేహాలు

లేవండి! చదవండి! నడవండి!

ఆకాశానికి ఆది ఎక్కడ? అంతమెక్కడ? గ్రహనక్షత్రతారా మండలాలను కన్న ఆకాశలక్ష్మికి పురిటినొప్పులెప్పుడు? సూర్యచంద్రాదులకు ఉగ్గుపాలనెవరుపట్టారు? కుమ్మరిసారెలో ఏదిమొదలు, ఏదితుది? సముద్రంలో నీటిబిందువులెన్ని? హిమాలయంలో ధూళికణాలెన్ని? ఆకాశంలో నక్షత్రాలసంఖ్య ఎంత? దక్షిణావర్తశంఖానికి, ఏకముఖరుద్రాక్షకు, మారేడుదళానికి, తులసిదళానికి ఖరీదుకట్టే షరాబులున్నారా? విష్ణువుయొక్క దోషాలను లెక్కపెట్టలేం, గుణాలను లెక్కపెట్టలేం అని ఒకసంస్కృతసూక్తి. ఇదేమిటి? దోషాలసలు లేనేలేవుకాబట్టి లెక్కపెట్టలేం. గుణాలు అనంతంకనుక లెక్కపెట్టలేం. అట్లే ఈ సంస్కృతి అనాది, అనంతం, అమేయం, అవిచ్ఛిన్నం.

ఏమిటీబడాయికబుర్లు? ఒకమూల, మానభంగాలు, దోపిడీలు, హత్యలు, వర్ణాహంకారాలు, అస్పృశ్యత, వరకట్నాలు, అక్రమవ్యాపారాలు, ఇప్పటికీ సతీసహగమనాలు - వీటితో కుళ్ళిపోయే సంస్కృతిని కీర్తిస్తున్నావా? సిగ్గులేదా!

లోపాలున్నాయి. సమర్థించడంలేదు. ఎలుకలున్నాయని ఇల్లు తగులపెట్టవద్దంటున్నాను. ఎక్కడో కాస్త బీట తీసిందని పునాదులు పెకలించవద్దంటున్నా. బాగుచేసి వాడుకుందాం. దేవుడూ దెయ్యమని నీవంగీకరించినా అంగీకరించకపోయినా మనలో మనస్సు, బుద్ధి, హృదయం ఉన్నట్లు అంగీకరిస్తున్నావుకదా! వాటితోపాటు మల

మూత్రాలున్నాయి. 24 గంటలూ మలమూత్రాలపైన దృష్టిపెడతావా? మనస్సు, హృదయాన్ని మరిచిపోతావా? భారతీయ ఆత్మను గుర్తించు. ఈ ఒళ్లు, కర్మం వాటంతట అవే తొలగిపోతాయి. సగంకాలిన కాలా పారవేసే శవాలతో, కాశీనగరకశ్మలంతో నిండిన గంగలో స్నానం చేస్తున్నా. ఆ నీటిని త్రాగుతున్నా రోగాలు వచ్చి జనం చావలేదు. అట్లాగే కొన్నిలోపాలున్నా ఈసంస్కృతి చావలేదు. చావదు. గంగ చాలాకాలం నిలువఉండాలంటే ఏ వాక దాక్లోని నీటిని పట్టుకుంటారు. ఇంకా నీకు గుర్తుకైతే, స్వచ్ఛమైనగంగ కావాలంటే ఆ కలందడగ్గరకు ప్రయాణించట్లు. అట్లాగే ఈ సంస్కృతిస్వరూపం తెలియాలంటే అనేకశాఖలతో విరాట్లైన వేదవాఙ్మయాన్ని, 27 స్మృతులను, 18 పురాణాలను, 18 ఉపపురాణాలను, కావ్యనాటక ఇతిహాసాలను, సిద్ధపురుషుల మహాత్ముల జీవిత గాథలను తిలకించు. ఊరట కల్గుతుంది.

500 కోట్ల సంవత్సరాలనాటి సూర్యుడు నిత్యనూతనంగా ఈనాటికీ కనబడడంలేదా? ఏనాటి గంగ? ఈనాటికీ పవిత్రత తెచ్చడంలేదా? ఏనాటి నిప్పు? ఏనాటి గాలి? ఏనాటి మట్టి? ఉపయోగించడంలేదా? ఏనాటి సంస్కృతి? ఈనాటిదా?

పిలకజుట్టులో, జందెపుపోగుల్లో, బొట్టుబిందెల్లో, కాషాయిబట్టల్లో, అపింటా అసింటా అనడంలో ఏకదా నీసంస్కృతి ఉన్నది? ఏమిటీ అర్థంలేని పొగడ్తలు?

గుండులలో కాదు, ఋషుల మంత్రగానంలో, వాల్మీకి వ్యాసమునుల లేఖనాలలో శంకరరామానుజమధ్వనింబార్క వల్లభాచార్యాదుల జ్ఞానముద్రలలో, దేవాలయశిల్ప శాస్త్రాలలో, ఎత్తైన గోపురాలలో, అజంతాచిత్రాలలో, ఎల్లోరాగుహాలలో, మందిరాలలో, ఆలాపాలలో, రంగారామాలలో ఒడిస్సీ, మణిపురి, భంగ్రా,

కథక్, కూచిపూడి, భరతనాట్యాలలో హిందూస్థానీ, కర్ణాటకసంగీ తాలలో శివాజీమహారాజ్, రాణాప్రతాప్, కృష్ణరాయల శౌ[illegible]లలో, కోరమీసాలలో, కట్టులో, బొట్టులో, జుట్టులో, ఆచారవ్యవహారాలలో ప్రాంతీయభాషలలో- ఎక్కడపడితే అక్కడ అడుగడుగునా, అణువణువునా భారతభారతి సాక్షాత్కరిస్తుంది.

ఇంకా ఎవరునడిపారీ దేశాన్ని? చైతన్యమహాప్రభువు, శంకరదేవ్, తులసీదాస్ సూరదాసులు, మీరా, నరసీమెహతా, తుకారాం, సమర్థరామదాసస్వామి, కబీర్, త్యాగయ్య, అన్నమయ్య, పోతన్నలు, శ్యామశాస్త్రి, ముత్తుస్వామిదీక్షితులు, కాళిదాసు, విద్యారణ్యులు, కుమారిలభట్టపాదులు, అప్పయ్యదీక్షితులు, వేదాంతదేశికులు- ఇట్లా ఒకరేమిటి? ఎందరో యోగులు, భక్తులు, కవులు, వ్యాఖ్యాకర్తలు అవతరించి తమ వాగమృతధారలచే, సాధనచే ఈ దేశాన్ని పరమపవిత్రంచేశారు.

పై అందరికీ, మొత్తంజాతికీ ఎవరుఆదర్శం?

రావణుణ్ణి చంపిన[illegible] యుద్ధంలో [illegible]లను బ్రతికించుమనిమాత్రమే ఇంద్రుని అడిగినాడు, [illegible] దహనసంస్కారం చేయడానికి ఇష్టపడని విభీషణుని [illegible] వైరం ముగిసిపోతే, తప్పక చేయుమని ఆదేశించినాడు, నేను నీవాడనంటే సర్వప్రాణులకు అభయం ఇయ్యడం [illegible] రాముడు ఆదర్శం. హనుమంతుడు రాముని[illegible] చం[illegible], వారు రాజాజ్ఞను పాటించారు, వాళ్ళ[illegible] దండపడ్డని [illegible] సీతమ్మ ఆదర్శం. రాముడు కాలపురుషునితో మాట్లాడేటప్పుడు [illegible] ఎవర్నీ లోపలకు రానీయవద్దని లక్ష్మణునితో అంటాడు. [illegible] దుర్వాసుడువచ్చి లోపలికి పంపకపోతే సర్వాన్ని నాశనం చేస్తానంటాడు. ఒక్కతనవల్ల సర్వం నశించిపోరాదని దుర్వాసుణ్ణి

లోపలికి పంపించిన లక్ష్మణుడు, ఇవి ఎవరినగలో చూడుమని రాము డంటే సీతమ్మ విడిచిన నగలమూటలో అందెలుమాత్రం సీతమ్మవని గుర్తుపట్టగలనని, అన్నిసంవత్సరాలు అరణ్యంలో ఉన్న సీతమ్మపాదాలనుమాత్రమే చూచే లక్ష్మణుడు ఆదర్శం. యుద్ధానికి బయలుదేరే ముందు దీవించుమని తల్లిదగ్గరకువచ్చినపుడు, దుర్యోధనుని చూచి ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడే జయం ఉంటుందని ఒక్క గాంధారిమాత్రమే అనగలదు. ప్రశ్నలకు సమాధానం చెప్పిన ధర్మరాజునిచూచి ఎవరిని సోదరుల్లో బ్రతికించమంటావని అడుగుతాడు యక్షుడు. నాతల్లి సంతానంలో నేను పెద్దవాణ్ణి బ్రతికిఉన్నాను. మాద్రిసంతానంలో నకులునికి ప్రాణదానం చేయవలసిందిగా ధర్మరాజు ఒక్కడే అనగలడు. నాగులకోసం తనజీవితాన్ని అర్పించడం కోసం సిద్ధపడ్డ జీమూతవాహనుడు, గోసేవలో ప్రాణాన్ని తృణప్రాయంగా భావించి మరణానికి సిద్ధపడ్డ దిలీపుడు, శిబి, దధీచుల కథలు, నకనకలాడే కడుపుకి పట్టెడన్నం దొరికినప్పుడు, దానికికూడా అర్పించిన అతిథికి, అదమూహ్యాట్టిన రంతిదేవుడు- ఇట్లా ఎందరో ఆదర్శమూర్తులీ గడ్డలో పుట్టారు.

ఈ దేశంలో ఏమహాప్రవక్త పుట్టినా అతడు చెప్పినమాటలు వేదానికి అనుకూలంగా ఉంటేనే నెత్తినపెట్టుకొన్నారు. రాముడు, కృష్ణుడు, గౌతమబుద్ధుడు, ఆదిశంకరులు మొదలగువారు ఇట్లా ఉన్నారంటే గౌరవం లేదక్కడ. వారిమాటలకు వేదం ఆధారమా కాదా అని విచారించడం ఈజాతి సంప్రదాయం. దేనిచేత ఇది ధర్మమని, ఇది అధర్మమని గుర్తిస్తారో అదే వేదం. ఒక వస్తువుయొక్క రుచిని చెప్పాలంటే నాలుకే చెప్పాలి. కన్ను చెప్పలేదు. అట్లాగే పుణ్యపాపాలున్నాయని చెప్పాలంటే వేదమే చెప్పాలి. ఒకదానివల్ల ఒకవిషయము తెలియకపోతే ఇంకోదానివల్ల తెలిసికొంటాం. చింత

పండు నల్లగాఉందని కన్ను చెబుతోంది. ఫల్లగాఉందని నాలుక చెబుతోంది. కాబట్టి కన్నుకి, నాలుకకు విరోధం ఉందా? అట్లాగే మామూలుకంటికి కనబడని అనేకవిషయాలను వేదం చెబుతుందంటే తప్పేమిటి?

కొన్నిమంత్రాలను వివరిస్తాను. ఉన్నతభావాలు అన్ని వైపులనుండి వచ్చుగాక (అ) మీలో ఒకడు పెద్దకాదు, ఒకడు చిన్నకాదు. కాబట్టి మీరంతా సౌభాగ్యంకోసం ముందడుగు వేయండి (ఆ) ఎల్లప్పుడు సూర్యచంద్రులమాదిరిగా మంచిమార్గంలో నడుద్దాం. ఇతరులతోకలిసి, ఒకర్నిఒకరు హింసించకుండా క్రూరమైన భావంలేకుండా, ఇతరుల అభిప్రాయాలను అర్థంచేసుకుంటూ మెలగుదాం (ఇ) పశువులను మేపేవాడు గోవులను రక్షించేరీతిలో అన్నింట వ్యాపించినవిష్ణువు ధర్మాన్ని ఉద్ధరిస్తున్నాడు. (ఈ) తల్లిదండ్రులకు మంగళం కల్గుగాక. గోవులకు, పురుషులకు, విశ్వానికి మంగళం కల్గుగాక. పిండదు సుఖసంతోషాలతో పవిత్రమైన జ్ఞానంతో ఉందురుగాక, దీర్ఘకాలం సూర్యుని చూతుముగాక అని అథర్వవేదసందేశం. (ఉ) మిత్రభావంతో అందరిని చూతుముగాక అని శుక్లయజుర్వేదం (ఊ) మీ తలలనెత్తండి. లేవండి. రాళ్లు రప్పలతోఉన్న ఈ నదిని దాటండి. మంచినెదిరించే జనాన్ని విడిచిపెట్టండి. మంగళాన్ని, సంతోషాన్ని కలిగించేవాటిపై దాటండి. (ఋ) కలిసివెడదాం. కలిసిమాట్లాడుదాం. మన మనస్సులు, మన హృదయాలు ఏకమగుగాక. (ౠ) ఏది హితాన్ని కలిగిస్తుందో ఏది హితతమంగా ఉంటుందో గుర్తించండని కౌషీతకి బ్రాహ్మణం అంటోంది (ఌ) పండిన దోసకాయ తీగనుండి విడిపోయినట్లుగా సంసారబంధాలనుండి మమ్మల్ని విడుదలచేయవలసిందిగా ఋషి ప్రార్థిస్తున్నాడు (ౡ) అమృతత్వంనుండి కాదంటున్నాడు. మనం

(జీవులం) అమరులం, అజరులం. పైశ్చట్టడం, గిట్టడం తాత్కాలిక మని హెచ్చరిస్తోంది (ఎ) ఎవడికివాడే తనకుమాత్రం తానుతింటూ ఇతరులకు పెట్టకుండా ఉంటాడో వాడు పాపాన్నే తింటున్నాడని గర్జి స్తోంది వేదసింహం (ఏ) తాను బ్రతుకుతూ ఇంకొకరు బ్రతకాలని కోరుకుంటూ రకరకాల మాటలుపలికేవారికి, రకరకాలధర్మాలున్న వారికి ఈ భూమి నివాసస్థానంగా ఉండుగాక (ఐ) నాపొట్టకు శ్రీరామునికి అనరీతి లేకాకుండా గ్రామంలో అందరూ పుష్టితో, బాధలులేకుండా ఉండాలని కోరుకొంటున్నాడు ఋషి (ఒ) మన దేశానికిమాత్రమేకాకుండా సమస్తభువనాలకు శాంతి కావాలని కోరుకునే మంత్రాలు కోకొల్లలు. అంతటా వ్యాపించియున్న ఈశ్వ రుని భజించు, ఇతరులధనాన్ని కోరవద్దని, (ఓ) అహింసయే పరమ ధర్మమని, త్యాగంవల్లనే అమృతత్వం వస్తుందని, (ఔ) ఒకే సత్య వస్తువును రకరకాలపేర్లతో పిలుస్తున్నారని, (అం) లేవండి, నిద్ర పోవద్దు, లక్ష్యాన్ని చేరుకోవలసిందని, (అః) ఆర్యభావంతో ఈ ప్రపంచాన్ని నింపండని (క) కొన్నివందల మహోత్తమభావాలనం దించింది వేదం.

మేము ధనవంతులమగుదుముగాక (ఖ) అనే ప్రార్థనతోపాటు మాబుద్ధులను మంచికర్మలు చేయుటయందు పరమేశ్వరుడు ప్రేరణ కల్గించుగాక అనే గాయత్రీమహామంత్రాన్ని అందించింది వేదం. జూదం ఆడవద్దు, భూమిని దున్నుకొని బ్రతుకు. అదే నీసర్వస్వంగా భావించు. ఇట్టి నీతిసూత్రాలు వేలకొద్దీ మంత్రాలలో దొరుకు తాయి.

అట్టి వేదంపై ఆధారపడిందికనుకనే ఇక్కడున్న ధర్మానికి సనాతనధర్మమన్నారు. ఎల్లప్పుడూ ఉండేది, సనాతనునికసంబంధించిన ధర్మంకనుక సనాతనధర్మమన్నారని పూరీజగద్గురువులైన భారతీ

కృష్ణతత్త్వుల పసిడిపలుకు. మనిషిని సనాతనునివైపుకి మళ్లించేవి. అన్నింట వాసుదేవుడున్నాడని భావించడమే సనాతనధర్మం. (గ) సత్యం, ఇంద్రియనిగ్రహం, తపస్సు, పవిత్రం, సంతోషం, లజ్జ, ఓర్పు, తిన్నని ప్రవర్తన, జ్ఞానం, శాంతి, దయ. ధర్మానికి లక్షణా లని చెప్పడమేకాక, తనకు ఏది బాధకలిగిస్తుందని అనుకుంటాడో అది ఇతరులకు అట్లు ఆచరించకుండా ఉండటమే ధర్మసారాంశం. (ఘ)

ఇట్టి ధర్మాన్ని ఆచరించడంవల్లనే భారతీయులు, ఇళ్ళకు తాళాలు వేసుకోరని, నోటిమాటలోనే ఇచ్చిన వాగ్దానం చెల్లుబం దని, అబద్ధం ఆడరని, ఇంకా అనేక సద్గుణాలు కలవారని హ్యూయన్ త్సాంగు, స్ట్రాబో, మార్కోపోలో, అబుల్ ఫజల్, ఫిల్లిమోర్, మాక్సుముల్లర్, హేవెల్ వంటి యాత్రికులు, చారిత్రకారులు వేనోళ్ళ పొగిడారు. మాక్సుముల్లర్ వ్రాసిన What India can Teach us అనే పుస్తకం చూస్తే ఎట్లా పొగిడాడో తెలుస్తుంది.

మనదేశంలో కొంతమంది ఇతర మతాలలోకి చేరినా ఇంకా పెద్ద సంఖ్యలోనే మనం ఉండటానికి కారణం ప్రచారాలవల్లకాక పైసిద్ధాంతాలను ఆచరణలో పెట్టడంవల్లనే. ఈ మతసిద్ధాంతాలను ఆచరణలోకి పెట్టకపోవడంవల్లనే బౌద్ధమతం ఇక్కడ పుట్టినా ఈ దేశంనుండి మాయమైపోయింది. మహేంద్రవర్మ తన మత్తవిలాసప్రహసనంలో బౌద్ధభిక్షువుల, భిక్షుస్త్రీల ప్రవర్తనలను మనకు కళ్ళకు కట్టినట్లు వ్రాశాడు. ఈమతం ఎట్లా క్షీణించిందో ఇంకా వివరిస్తాను.

దేవుడు, దెయ్యంగురించి మతగ్రంథాలు చెప్పడమేకాక నైతికసూత్రాలకు ప్రాధాన్యం ఇవ్వడంవల్లనే బ్రతికింది. సంఘసేవ మనకు క్రొత్తేమియుంకాదు. పొరుగువాణ్ణి ప్రేమించుమని ఇతర మతాలు చెబితే, అదేకాకుండా తోడిప్రాణులనుకూడా ప్రేమించమంటోంది ఈమతం. అన్నంతినేముందు పంచమహాయజ్ఞాలు చేయ

మంటోంది. అందులో శాకులకు, కుక్కలకు ముద్దవేయడం, ఆకలితో బాధపడేవారికి అన్నంపెట్టడం, క్రిమికీటకాలకుకూడా అన్నాన్ని పెట్టి తినాలనే హెచ్చరికను గమనించారా!

మఠాలు విద్యాకేంద్రాలుగా, అన్నసత్రాలుగా ఉండేవి. మనుష్యులకేకాదు, చివరకు జంతువులకుకూడా వైద్యాలయాలు అశోకుడు ఏర్పాటుచేసినట్లు శాసనాలు చెబుతున్నాయి. రోగులకు సేవచేస్తే గోదానంతో సమానమంటాడు యాజ్ఞవల్క్యుడు.(1.209)

ఎనిమిది ఆత్మగుణాలు కలిగినవాడు 40 సంస్కారాలు (పెళ్ళి, ఉపనయనం, యజ్ఞాలు మొ||) లేకపోయినా బ్రహ్మలోకాని కేగుతాడని,40 సంస్కారాలుకలిగి పై గుణాలు లేకపోతే బ్రహ్మసాయుజ్యాన్ని పొందడని గౌతమమహర్షి వాక్కు. ఎందుకివి చెప్పారు? ఇదంతా లోపలఉన్న అంతరాత్మ తృప్తికోసం. ఉన్నతికోసం. ఒకవస్తువే అన్నింట ఉందని, అదే నీవని తెలిసికోవడానికి ఉపయోగించేవి కాబట్టి గట్టిగా చెప్పారు. ధర్మంతో అర్థకామాలను (డబ్బు, స్త్రీ సుఖం) సేవించి చివరకు మోక్షామృతాన్ని పొందడమే లక్ష్యంగా అందరు వర్కాణించారు. కుటుంబంకోసం ఒకవ్యక్తిని, గ్రామ సౌభాగ్యంకోసం కులాన్ని, జనపదక్షేమంకోసం గ్రామాన్ని, ఆత్మ కొఱకు భూమిని త్యజించమంటోంది భారతీయధర్మం (జ).

యోగశక్తిచే బ్రహ్మరంధ్రంద్వారా ప్రాణాన్ని వదలిపెట్టే యోగికి ఎట్టి ఉత్తమగతి వస్తుందో దేశంకోసం, ధర్మంకోసం ప్రాణాన్ని తృణప్రాయంగా విడిచిపెట్టినవాడికి అదేవస్తుందని గీతా శ్లోకం ప్రసిద్ధమైనదే. దేశసేవను విడిచిపెట్టి కేవలం పూజచేస్తే శాంతి లభించదని హెచ్చరిస్తోంది భాగవతం. (4వ స్కంధం) ఆ శ్లోకాలలో, మందిరాలలో భగవంతుని చూస్తున్నట్లే శరీరమనే మంది

రంలో భగవంతుని చూడకుండా శత్రుభావంతో ఉన్నవాడికి శాంతి లేదు. మిత్రభావంతో చూస్తూ దానాదులద్వారా మానవులను సేవించండి (చ).

పొరుగువాణ్ణి ప్రేమించుమని విదేశమతాలు చెప్పినా, పశువులను పక్షులను ప్రేమించుమని జైనబౌద్ధమతాలు చెప్పినా కారణం మాత్రం వారు చెప్పలేదు. మనమతంలో కారణం దొరుకుతుంది. ప్రతిజీవిలో పరమాత్మని అంశ ఉందికాబట్టి సోదరభావంతో చూడండని కారణం చెప్పింది. అట్లా ఉన్నపుడు శంకరాచార్యులు వారు చెప్పినట్లుగా సమస్తజగత్తు నందనవనంగా, అన్నిచెట్లు కల్ప వృక్షాలుగా, నీరంతా గంగాజలంగా, అన్నిపనులు ధర్మకార్యాలుగా, అన్నిభాషలపదాలు వేదవాక్యాలుగా, భూమిఅంతా కాశీగా, అంతా బ్రహ్మమయంగా కనిపిస్తుంది (ఛ) అద్వైతంగా ఉంటుంది. ఇలా భావాలలో అద్వైతమా? క్రియలలో అద్వైతమా? భావంలోనే అద్వైతభావన, క్రియలో కాదు. తల్లి, కూతురు, సోదరి- అంతా స్త్రీలైనా అందరిలోఉన్న ఆత్మ ఒక్కటేనని భావన చేయాలిగాని అందరితో ఒకేరకంగా ప్రవర్తించడం లేదుకదా. భార్య, కుక్క- ప్రాణులైనా భార్యతో కాపురం ఉంటుందికాని కుక్కతో కాపురం ఉండదుకదా!

ఆత్మ, ఆత్మయని అంటే అది దొరుకుతుందా? అందుకే రకరకాల సాధనలున్నాయి. కర్మ, జ్ఞాన, భక్తిమార్గాలు అనేకం ఉన్నాయి. ఎవరిరుచినిబట్టి ఎవరిఅధికారాన్నిబట్టి వారు ఆయా మార్గాలద్వారా వెళ్లాలన్నారు. ఆరాధనావిధానంలో స్వాతంత్ర్యం ఈ ధర్మం ప్రత్యేకత. ఎవరు దేనిని దేనిని పూజిస్తూ ఉంటారో వారి వారికి దానియందే శ్రద్ధను కలిగించేటట్లు చేస్తానని గీతావాక్యం

ఇక్కడే మతం పెరగలం. అందరిలోను, అందరిసాధనలలోను ఐకమత్యాన్ని (unity) కలిగించడంకోసం పూర్వులు ప్రయత్నించారుకాని అందర్నీ ఒకేరకంగా (Uniformity) తయారుచేయడంకోసం ప్రయత్నంచేయలేదు.

ఎప్పుడో వీరశైవులు, వీరవైష్ణవులు కొట్లాడినా, సనాతన ధర్మానికి జైనబౌద్ధాలకు అప్పుడప్పుడు సంఘర్షణ జరిగినా మొత్తం మీద మతసహనం ఈ ధర్మంయొక్క ప్రత్యేకత. మనవాళ్లు ఇతర దేశాలకు వెళ్ళి బౌద్ధమతం ప్రచారంచేసినా బలవంతంగా వారిని మార్చినట్లు చూపించగలరా? ఇక్కడున్న యూదులతో, పార్శీలతో, క్రైస్తవులతో యుద్ధాలు లేవు. ఒక్కమహమ్మదీయులతో యుద్ధాలిక్కడ జరిగాయి. అశోకుని శిలాశాసనాలు మతసహనాన్ని చాటాయి. (చూ. **Rock Edict 12**) ఫాహియాన్ అనే విదేశ యాత్రికుడు గుప్తులకాలంలో మనదేశానికి వచ్చి 10 సంవత్సరాలు గడిపాడు. ఇక్కడ ఉన్నవారు తమ మతమే గొప్పదనే ధోరణిగాని లేదని కితాబిచ్చారు. మతాలు ఒకేచెట్టుకుచెందిన భిన్నభిన్నమైన ఆకులవంటివే అని గాంధీగారువంటివారనగలరు.(జ) నేను క్రైస్తవుడనే. కాని ఆలోచనావిధానంలో నేను హిందువుని. మోక్షమార్గానికి అనేకమార్గములను చెప్పింది హిందూమతమని టాయన్‌బీ అంటాడు ప్రపంచం నాశనంకాకుండా ఉండాలంటే ఒకేకుటుంబంగా ప్రపంచం అంతా ఉండాలనుకుంటే ఈ హిందూజీవనపద్ధతి ఒక్కటే మార్గమని కూడా అన్నాడు. (ఝ) మతసహనాన్నిగూర్చి మోనియర్ విలియమ్సు, నీబర్ (**Neibuhr**) అబ్బేడుబోయి (**Abbeduboi**) వంటివారు శ్లాఘించారు. ఖజురహోలో హిందూజైనాలయాలు ప్రక్కప్రక్కలనే ఉంటాయి. నర్మదవద్ద ఓంకారమాంధాత, బ్రహ్మపురి, విష్ణుపురి, శివపురి అని మూడు భాగాలుగా ఉంది. భిన్నభిన్న దేవత

లను ఆరాధిస్తున్నట్లు పైకి కనబడినా ఏకేశ్వరునే భారతీయులు పూజి స్తున్నారని ప్రొఫెసర్ కోల్‌బ్రూక్, మేక్స్‌ముల్లర్, మోనియర్ విలియమ్సువంటి వారన్నారు. ఆవుపాలు ఒకేరంగు, ఆవురంగులు మాత్రం భిన్నమనే అమృతబిందూపనిషత్తు వాక్యాన్ని నెత్తిన పెట్టుకున్నారు. పరమేశ్వరుని తండ్రిగా, తల్లిగా, ప్రియునిగా, ప్రియురాలిగా భావించడం ఈ దేశంయొక్క ప్రత్యేకత.

ఒక్కొక్క పనిని ఒక్కొక్కరినే చేయమంటోంది మనధర్మం. అన్నిపనులు అందరూ చేస్తే ఆందోళన, అస్తవ్యస్త పరిస్థితులేర్పడతాయని, అనర్థకారి భేదాన్ని గుర్తించి వర్ణవ్యవస్థ ఏర్పడింది. ఎక్కువ తక్కువలనే ప్రశ్నలు లేకపోలేదు. రానురాను వికృతరూపం దాల్చక పోలేదు.

ఒక మెట్టునుండి మరో మెట్టునకనే సోపానక్రమ ఆశ్రమవ్యవస్థ ఏర్పడింది. బ్రహ్మచర్య, గృహస్థ, వానప్రస్థ, సన్యాసాలు జాతికి మూలస్తంభాలు. వర్ణాలను అంగీకరించినా, అంగీకరించకపోయినా ఈ ఆశ్రమవ్యవస్థను ఎవ్వరూ కాదనలేరు.

ప్రతిమనిషి మూడుఋణాలతో పుడతాడని, దైవారాధనచే దేవఋణాన్ని, ప్రాచీనవాఙ్మయాన్ని చదవడం, చదివించడంవల్ల ఋషులఋణాన్ని, నియమాలు పాటించి మంచిసంతానం కనడం ద్వారా పితృఋణాన్ని తీర్చుకోవలసిందిగా సద్ధర్మం హెచ్చరిక చేస్తోంది.

ఇనుపజను కత్తిగా మారడానికి ఎన్నెన్ని దశలున్నాయి? ఒకజడపదార్థం మనకుపయోగపడేలా తయారుకావాలంటే ఎంతెంత కష్టపడవలసివస్తోందో గమనించారా! అట్లే మనిషి మహోన్నతంగా తీర్చిదిద్దబడాలంటే సంస్కారాలు కావాలన్నారు. అవే గర్భాధానం, సీమంతం, పుంసవనం, జాతకర్మ, ఉపనయనం, వివాహంవంటి

16 సంస్కారాలు. 16 కళలచేనిండిన చంద్రుడు చల్లదనాన్ని ఆనందాన్ని కలిగిస్తున్నట్లుగా 16 సంస్కారాలచే భారతీయుడు ఉన్నత వ్యక్తిగా తీర్చిదిద్దబడుతాడు. ఈ విషయమై ప్రత్యేకంగా పుస్తకం వ్రాశాను.

ఎవడి ప్రయత్నాన్నిబట్టివాడికి మోక్షం వస్తుందని, ఎవడి కర్మను వాడే కర్తయని, సంఘంమీదగాని, రాజ్యంమీదగాని పూర్తిగా ఆధారపడకుండా నడిపించేది కర్మసిద్ధాంతం. ఇందులో కసి లేదు. ద్వేషం లేదు. అసూయలేదు. సోమరితనం, ఉపేక్షాభావంఅనే పోగులు దీనిని ఆవరించకపోలేదు. ఈ పుట్టుకతోనే జీవితం ముగియదు, ఇంకా పెక్కుజన్మలున్నాయని, ఏనాటికైనా మనిషి మారవచ్చునని, పరమానందాన్ని చేరుకోవచ్చుననే ఆశాభావాన్ని కలిగించేది పునర్జన్మ సిద్ధాంతం. మళ్ళీ పుట్టుకలున్నట్లు కొన్నివేల ఉదాహరణలు చూపించవచ్చు. పెక్కుమంది మేధావులు దీని నంగీకరిస్తున్నారు.

సమష్టికుటుంబం ఒక ప్రత్యేక లక్షణం. ఇందులో మాతాపితృపూజ, కలిసిమెలిసిఉండడం, వృత్తిలేకుండా ఉన్నవారికి, అవకాశం లేనివారికి, అంగవిహీనులకు, అనాథలకు, అన్నపానాదులిచ్చేది కలిసిఉండే కుటుంబవ్యవస్థ.

దుష్టులను సంహరిస్తాడని, మంచివారిని రక్షిస్తాడని పరమేశ్వరుడు అవతారాలెత్తి ఆదుకొంటాడని నమ్మడం అవతారతత్త్వం. ఇదొక ప్రత్యేకత. మహమ్మద్‌గాని, క్రీస్తుగాని పుట్టినతరువాత మరొక ప్రవక్త పుట్టడని అంటారు మిగతా మతస్థులు. మనం అట్లా అనం. దివ్యజ్ఞానసంపన్నులు, ముక్తులు, మహాయోగులుపుట్టుతున్నారని, పుడతారని అంటాం.

ఇతర దేశాలలో వినోదాలంటే త్రాగడం, తినడం, గంతులేయడం, మొ॥ వాటిల్లో ఉంటే ఇక్కడ మతంతో ముడిపడి ఉన్నాయి. వ్రతాలు. నోములు, పండుగలు మొ॥ లైనవి పరమేశ్వర సంబంధమైన కీర్తనలతో, స్తోత్రాలతో, నృత్యాలతో, హరికథలతో, పురాణప్రవచనంతో, బుఱ్ఱకథలతో ఉంటుంది.

మితిమీరిన స్వాతంత్ర్యంవల్ల విడాకులు, అక్రమసంతానోత్పత్తి, పిల్లలు పుట్టకుండాపుండడంకోసం ఎకనకాల సాధనాల ప్రచారం మిగతా దేశాలలో విపరీతంగా సాగుతూఉంటే పవిత్రమైన దాంపత్య ధర్మానికి ఇక్కడ పట్టంకట్టారు. "బియాండ్ ది మైండ్" అనే గ్రంథంలో శ్రీ పరమానందపటేల్‌గారు విదేశాల పతనాన్ని గూర్చి వివరించారు. అమెరికాలో పెద్దనగరాలలో 52 శాతం భయానికి, క్రౌర్యానికి బలియైపోతున్నాయని పెక్కుమందిచేతులలో మారణాయుధాలు కనిపిస్తున్నాయని వివరించారు. వారిసంఘంవారికి శాంతినీయకపోవడంవల్లనే మనమార్గాన్ని ఆశ్రయిస్తున్నారు. మొత్తం వారిసంఘంఅంతా కుళ్ళిపోయిందని చెప్పడంలేదు. వాళ్ళనుంచి నేర్చుకోవలసిన విషయాలు లేకపోలేదు. శాంతి, సౌఖ్యాలనిచ్చే ఈ సంఘవ్యవస్థను అర్థంచేసుకోవలసినదిగా మనవి.

ఇతరదేశాలలో రాజులనిరంకుశత్వంవల్ల ప్రజలు తిరుగుబాటు చేశారు. స్వేచ్ఛకోరకు ఉద్యమాలు సాగించారు. గ్రీసుసంస్కృతి, సౌందర్యారాధనపై, రోముసంస్కృతి శాసనంపై ఆధారపడగా భారతీయసంస్కృతి నియమంపై, ఆత్మనిగ్రహంపై ఆధారపడింది. అతివాదులమాట అట్లా ఉంచినా మన స్వాతంత్ర్యోద్యమంలో గాంధీగారినాయకత్వంతో ఇది గోచరిస్తుంది.

రాజకీయవర్గాలు ప్రజలహక్కులకై పోరాటంసాగించడానికి నడుంకడుతున్నాయిగాని బాధ్యతలగురించి పట్టించుకోవడంలేదు.

ఏ ప్రాచీనగ్రంథమూ హక్కులగురించి మాట్లాడలేదు. బాధ్యతల గురించిమాత్రమే చెప్పింది. ఇది ఇక్కడి ప్రత్యేకత. ఇది గుర్తిస్తే సమ్మెలు, నిరాహారదీక్షలు, కక్షలు, కార్పణ్యాలు చాలా భాగం తగ్గుతాయి.

ఇక్కడి రాజనీతి పరమలౌక్యం (Diplomacy) కాదు. నిజాయితీతో కూడిన నడవడి. రాజులు రాజ్యాన్నిజయించినా వాటిని తమరాజ్యంలో కలుపుకోలేదు. రాజసూయ, అశ్వమేధయాగాల లక్ష్యాలను చూడండి.

ప్రతి పనిని యజ్ఞంగా భావించారు. అన్నంపెట్టడంకూడా మతంలో భాగంగా భావించారు. కనుకనే చండీమాతన మార్కండేయ పురాణంలో సర్వప్రాణులలో ఆకలిరూపంగా ఉన్నదానవని స్తోత్రం చేశారు. అన్నంతినడంకూడా యజ్ఞమే. అన్నంగాని, పాలుగాని భగవంతునికి నివేదన చేయకపోతే అవి మలమూత్రాలతో సమానమని, తనకోసం తాను తినేవాడు పాపాన్నే తింటున్నాడనే మాటయొక్క విలువను గుర్తించారా?

వర్గపోరాటం మిగిలినదేశాలు ప్రవచించగా వర్గసామరస్యం మన సిద్ధాంతం. భౌతికవాదంపై (Material) మార్క్సువాదం ఆధారపడగా శక్తివాదం (Spirit)పై మనసిద్ధాంతం ఆధారపడింది. ఈనాడు పదార్థంయొక్క అడ్డుగోడల్ని ఛేదిస్తోంది సైన్సు. మన మతానికి సైన్సు విరుద్ధంకాదు. కొన్ని వందల సిద్ధాంతాలు మన మతగ్రంథాలను సమర్థిస్తున్నాయి. తమ మతగ్రంథాలకు విరుద్ధంగా చెప్పారని కొంతమంది శాస్త్రజ్ఞులను ఇతర దేశాలు చంపాయి. సోక్రటిస్‌ను గ్రీసుదేశం చంపింది. అనాక్జాగోరస్ దేశంనుండి పారిపోవలసి వచ్చింది. గెలీలియోను జైలులో పెట్టారు. ఇక్కడ ఒక ఉదాహరణ అటువంటిది చూపగలరా?

ఇక ఏకమత్యాన్ని మతంతో సాధించారు. స్నానంలో గంగాది నదులను స్తోత్రం చేయడం; రోజూ అయోధ్య, మధుర మొదలైన మోక్షాన్నిచ్చే సప్తనగరాలను స్మరించడం, నాల్గుదిక్కుల నాలుగు తీర్థాలను సేవించడం, నాలుగు సరోవరాలను, నాల్గు క్షేత్రాలను 108 వైష్ణవక్షేత్రాలను, శైవక్షేత్రాలను, అష్టాదశశక్తిపీఠాలను తీర్థయాత్రలద్వారా ఈ జాతీయమైక్యాన్ని కాపాడుకున్నారు.

ఏదేశంనుండి దేశభక్తిభావనను ఎవరు నేర్చుకోనవసరంలేదు. ఎన్నోవేల జన్మలెత్తితేనేగాని ఈదేశంలో మనిషి పుట్టడని, ఇది కర్మభూమియని, ఇక్కడినుండే స్వర్గంగాని, మోక్షంగాని వస్తుందని విష్ణుపురాణం (2.3.5). ఇట్లా కొన్నివందల శ్లోకాలు దేశభక్తిని కలిగిస్తున్నాయి. దీనిని మాతృభూమిగా, పితృభూమిగా, కర్మభూమిగా, పుణ్యభూమిగా భావించారు.

జీవనప్రమాణాన్ని (**Standard of living**) పెంచడం విదేశ సిద్ధాంతం. కనీస అవసరాలను తీర్చుకుంటూ కోరికలను తగ్గించుకోవలసిందిగా ఇక్కడిమహర్షుల హెచ్చరిక. ఇటువంటి అనేకసిద్ధాంతాలను అందించింది సనాతనధర్మం.

ప్రపంచంలో మూడువంతు దేశాలలో కొన్నివందలసంవత్సరాలక్రితమే వ్యాపించింది. వివిధకళలలో, వివిధవిద్యలలో ఈదేశ వైభవాన్ని తెలిసికోవాలంటే హరివిలాస శారదగారి **Hindu Superiority** వంటి వాటిని చదవండి. విదేశాలలో ఎట్లా వ్యాపించిందో తెలిసికోవాలనుకుంటే భిక్షుచమన్‌లాల్ వ్రాసిన **Hindu America** వంటి పుస్తకాలను, డా|| లోకేశచంద్ర, డా|| రఘువీర వంటివారి పరిశోధనలను తిలకించండి. అవన్నీ వ్రాస్తే గ్రంథం కొండంతలు పెరుగుతుందని మానివేశాను.

సి. ఇ. యమ్. జోడ్, టాయన్‌బీ, అనిబిసెంటు, బ్లావ టోస్కీ, మాక్సుముల్లర్, మోనియర్ విలియమ్సు, రొమైన్ రోలెండు, ఇంకా కొన్నివందలమంది పాశ్చాత్యులు ఈదేశపరమ వైభవాన్ని కీర్తించారు.

ఈ మహావట వృక్షంనుండే బౌద్ధ, జైన, సిక్కు, బ్రహ్మ సమాజ, ప్రార్థనాసమాజాలవంటి అనేకశాఖలు పుట్టాయి. ఆయా పరిస్థితుల కనుగుణంగా ఆవిర్భవించాయి.

ఈసంఘమనే వృక్షంలో అనేకశాఖలనే అనేకవర్ణాలున్నాయి. దండయాత్రలనే గాలిచే ఒకకొమ్మ, మరొకకొమ్మ కూలి నిప్పుపుట్టి అప్పుడప్పుడు ఈ వృక్షస్వరూపమే మారిపోయే స్థితి ఏర్పడింది. కాని వేరు పోలేదు.

గులాబీమొక్కను పెంచేతోటమాలి గులాబీముళ్ళకోసం పెంచడు. అందమైన పుష్పంకోసం, పరిమళంకోసమే. అనుకోకుండా ముళ్లు దానినుండే పుడుతున్నాయి. ఆచరణలో లోపాలనే ముళ్లున్నాయి. ఈ ముళ్ళను పుట్టించినవాడు తోటమాలియని తిట్టనట్లే సంఘంలో ఎవరో దీనికి కారకులని కత్తు లెత్తకండి.

నాస్తికులకు కూడా ఈ దేశంలో చోటుంది. వారి పుస్తకాలకు భాష్యాలు వ్రాసినవారు ఆస్తికులే. ఈ విశాలభావాన్ని గుర్తించండి.

ఒకశిల్పి తనమనస్సులో ఒక ఆకారాన్ని ఊహించుకొని చెక్కడం మొదలుపెడతాడు. సుందరరూపం వచ్చేవరకు చెక్కుతాడు. అట్లే ఈ ధర్మంయొక్క సుందరరూపం చూడాలంటే ఎక్కువతక్కువలనేభావం, కొన్నిదురాచారాలు రూపుమాపగలిగినప్పుడది సాధ్యమనే కేశవదాస్‌గారిమాట శిరోధార్యం.

ఆధారాలు

అ :- ఆనోభద్రాః ఋతవో యంతు విశ్వతః - ఋక్ -

ఆ :- అజ్యేష్ఠా స అకనిష్ఠాస ఏతే సంభ్రాతరఃవావృధుః సౌభగాయ
- ఋక్. 5. 60. 5. -

ఇ :- స్వస్తిపంథాం అనుచరేమ సూర్యాచంద్రమసావివ
పునర్దదతాఽఘ్నతా జానతా సంగమే మహి -ఋక్ 5.51.55-

ఈ - విష్ణుర్గోపా అదాభ్యః అతో ధర్మాణి ధారయన్

ఉ - స్వస్తి మాత్రే ఉత పిత్రే నో అస్తు స్వస్తి గోభ్యో జగతే
పురుషేభ్యః
విశ్వం సుభూతం సువిదత్రం నో అస్తు జ్యోగేవ దృశేమ
సూర్యం.

ఊ - మిత్రస్య అహం చక్షుషా సర్వాణి భూతాని సమీక్షే.

ఋ - ఉత్తిష్ఠతా ప్రతరతా సఖాయో౽శ్మన్వతీ నదీ స్యందత ఇయం
అత్రా జహీత యే అసన్నశివాః శివాన్‌త్వోస్యానాన్
ఉత్తరేమాభివాజాన్. -అథర్వవేదం-

ౠ - సంగచ్ఛధ్వం సంవదధ్వం సం వో మనాంసి జానతాం
సమానా హృదయాని వః

ఌ - తమేవ వృణీష్వ యం త్వం మనుష్యాయ హితతమం
మన్యస ఇతి

ౡ - ఉర్వారుకమివ బంధనాత్ మృత్యోర్ముక్షీయ మామృతాత్

ఎ - శృణ్వంతు సర్వే అమృతస్య పుత్రాః

ఏ .- మోఘమన్నం విందతేఽప్రచేతాః సత్యం బ్రవీమి వధ
ఇత్సతస్య
నార్యమణం పుష్యతి నో సఖాయం కేవలాఘో భవతి
కేవలాదీ - ఋక్. 10-117-1 -

ఐ :- జనం బిభ్రతీ బహుధా వివాదసం నానాధర్మాణం పృథివీ యథౌకసం ·
సహస్రం ధారా ద్రవిణస్య మే దుహాం ధ్రువేవ ధేనురన పస్ఫురన్తీ - అథ. వే. 12-1-45 -

ఒ :- విశ్వం పుష్టం గ్రామేఽస్మిన్ననాతురం

ఓ - ఈశావాస్యమిదం సర్వం యత్కించ జగత్యాం జగత్
తేనత్యక్తేన భుంజీథాః మాగృధః కస్యస్విద్ధనం

ఔ - త్యాగేనైకే అమృతత్వమానశుః

అం - ఏకం సద్విప్రాః బహుధావదన్తి

అః - ఉత్తిష్ఠ, జాగ్రత, ప్రాప్యవరాన్నిబోధత

క - కృణ్వన్తు విశ్వమార్యం

ఖ - వయం స్యామపతయో రయీణాం - ఋక్. 10-121-10 -

గ - భగవాన్ వాసుదేవో హి సర్వభూతేష్వవస్థితః
ఏతత్ జ్ఞానం హి సర్వస్యమూలం ధర్మస్య శాశ్వతం

ఘ - నతత్పరస్యసందధ్యాత్ ప్రతికూలం యదాత్మనః
ఏష సంక్షేపతో ధర్మః కామాదన్యః ప్రవర్తతే

ఙ - త్యజేదేకం కులస్యార్థే గ్రామస్యార్థే కులం త్యజేత్
గ్రామం జనపదస్యార్థే, ఆత్మార్థే పృథివీం త్యజేత్

చ - అహం సర్వేషు భూతేషు భూతాత్మాఽవస్థితః సదా
తమవజ్ఞాయ మాం మర్త్యః కురుతేఽర్చావిడంబనం
ద్విషతః పరకాయే మాం మానినో భిన్నదర్శినః
భూతేషు బద్ధవైరస్య న మనః శాంతిమృచ్ఛతి
అథ మాం సర్వభూతేషు భూతాత్మానం కృతాలయం
అర్హయేద్ దానమానాభ్యాం మైత్ర్యాభిన్నేన చక్షుషా.

చ :- సంపూర్ణం జగదేవ నందనవనం సర్వేఽపి కల్పద్రుమాః
గాంగం వారి సమస్తవారినివహాః పుణ్యాః సమస్తాః క్రియాః
వాచం ప్రాకృతసంస్కృతాః శ్రుతిగిరో వారాణసీ మేదినీ
సర్వావస్థితిరస్య వస్తువిషయా దృష్టే పరే బ్రహ్మణి.

ఛ :- Different religions are different leaves of the same tree.

ఝ :- The Indian religions are not exclusively - minded. They are ready to allow that there may be alternative approaches to the mystery I feel sure that in this they are right, and that this catholic minded Indian religious spirit is the way of salvation for human beings of all religions in an age in which we have to learn to live as a single family if we are not to destroy ourselves.

1. మతం మత్తుమందా?

దేవుడూ లేడు, దెయ్యమూ లేదు. ఇదంతా మనిషి కల్పించుకున్నాడు. అణువుల కలయిక వల్లనే అనుకోకుండా జీవం పుట్టిందంటారు కొందరు. అయితే ఒక అణువును మరొక అణువును కలిపేదేమిటి? ఎట్లా కలుస్తాయంటే సమాధానం ఉందా? ఈ సృష్టి పూర్వం అవి విశ్రాంతి తీసుకొంటున్నాయా? కదులుతున్నాయా? అవి ఎప్పుడు విశ్రాంతిలో ఉండవని వాటిలో శక్తి ఉందని, ఆ శక్తి వల్లనే అవి కదులుతున్నాయని అంగీకరిస్తున్నారు. అన్నిటా ఒకే శక్తి ఉందా? భిన్నమైన శక్తులున్నాయా? అన్నింట ఒకే శక్తి ఉందని సమాధానం. కాని ప్రపంచం అంతా జడమైన ద్రవ్యం కాదు. మనలో ఒక చైతన్యం ఉంది. అది అందరూ అంగీకరించాలి కదా! దానినే తెలివి అంటున్నాం. ఆ తెలివి ఎట్లా వచ్చిందంటే శాస్త్రజ్ఞులు పట్టించుకోరు. ప్రత్యక్ష ప్రపంచంతోటే వారిపని. ఒక శక్తి ఉందని శాస్త్రజ్ఞులు అంగీకరిస్తున్నారు కాబట్టి ఒక సమష్టి చైతన్యం కూడా ఉందని ఎందుకు అంగీకరించరు? లేదా ఒక సమష్టియైన తెలివి. ఒక తెలివితో కూడిన

శక్తి [illegible]. [illegible] శక్తినిచ్చే బుద్ధిని అల్లా అంటు [illegible] ప్రజ్ఞానమని పిలుస్తు[illegible]. బుద్ధి, శక్తి ఒకే వస్తువు [illegible] అంటున్నాం. దానికే 'సత్' [illegible].

[illegible] మహా [illegible] శక్తివల్ల [illegible]. ఇదంతా ప్రకృతివిలాసం అంటున్నారు నేటి శాస్త్రజ్ఞులు. [illegible] వేదాంతి అంటాడు. భూమ్మీ [illegible] ప్రకృతిచేత ఆటలాడించే [illegible] ఒక [illegible] అంటు [illegible] పనిచేస్తున్నట్లు [illegible] పనిచేస్తుంది. యం [illegible], దానిని [illegible] ఎలా?

[illegible]. దానినుండి ప్రపంచం వచ్చిం [illegible]. [illegible] ప్రపంచం [illegible]. [illegible] ఇదంతా ఎట్లా వస్తోంది? [illegible] వస్తుంటాడు ఋషి. అయితే డార్విన్ [illegible] ప్రకృతి [illegible] నానారకాలుగా [illegible] కనిపిస్తోందని [illegible] ప్రకృతి లక్షణమంటాడు. ఒక [illegible] కొన్ని క్రొత్త లక్షణాలను తొడగవచ్చు. తల్లి [illegible] భిన్నంగా ఉండవచ్చు. జీవనంకోసం జంతువుల [illegible], [illegible] మార్పులు మొ॥ కలుగుతూ ఉంటాయి. ఈ సిద్ధాంతంలో తప్పులేదు. క్రొత్త క్రొత్త జాతులు **(species)** పుట్టుకొస్తాయి. కాని ఈ సిద్ధాంతం సృష్టిరహస్యాన్ని పూర్తిగా వివరించలేకపోయింది. జీవపదార్థం జడపదార్థంనుండి

ఎట్లా వచ్చిందో? వంశపారంపర్యంగా కొన్ని గుణాలు సంక్రమించింది కొడుకులకు, ఒక్క జంతువులలోనే, వృక్షాలలోను ఉండటం చూస్తూనే వంశపారంపర్యసిద్ధాంతానికి భిన్నంగా ప్రత్యేకాలుగా మారుతున్న లేదా భిన్నమైనవాటికి ప్రకృతికారణమని చెప్పడం నిస్సారంగా ఉంది. మార్పులువల్ల (variation) క్రొత్తక్రొత్తజాతులు ఏర్పడాయని అవి బ్రతకడంకోసం కలహాల్లో నిలిచాయని అంటాడు డార్విన్. క్రొత్తక్రొత్తజాతులు ప్రకృతిలో పుట్టడం అశాస్త్రీయంగా ఉంది. జీవం, జడంనుండి ఎట్లా వచ్చిందో క్రొత్తక్రొత్త జాతులు పుట్టడానికి ఈ మార్పులు, ఈ భేదాలు ఎట్లా అనుకూలపరిస్థితులు కల్పిస్తున్నాయో అనే విషయాలు స్పష్టంగా తెలియవు. అణువుని ముద్దలు కొట్టినట్లే విశ్వాన్ని శోధించి వాళ్లింకా రహస్యాలు బయటపడితే ఏమైనా తెలుస్తుందేమో. జడం నుండి జీవం ఎట్లావచ్చిందో చెప్పగలుగుతాము. అయినా కనబడని శక్తిని గురించి ఇంకా రహస్యంగానే మిగిలిపోతుంది. మన భావానుసారంగా మనకు ఫలం వస్తుందని, తండ్రి ఉత్తి దేహాలు నశించినా జీవుడు దేహాంతరరూపం మారినట్లుగా మనభావాలకు అనుగుణంగా ఆకారాలు చేష్టలు, ఫలం ఏర్పడుతాయని మతం అంటోంది. స్వధర్మాన్ని నీవు నిర్వహించమంటోంది. లాభాలాభాలతో నిమిత్తంలేకుండా పనిచేయమంటోంది. దుష్టభావాలను మనస్సులోనికి రానీయవద్దని, ఇంద్రియనిగ్రహం కలిగిఉండమని బోధించేది మతం.

పరిమితమైనబుద్ధికి మనకు ఒకడున్నాడని నమ్మడం కష్టమే. కాని ఒకణ్ణి నమ్మాలి! పైవాడు ఉన్నా లేకపోయినా ఉన్నాడనుకుంటే తృప్తి ఏర్పడుతోంది. ఫలానావాడు రైలెక్కాడంటే ఎవరో ఒకరు దాని చెబుతారు. అది నిజమగునా కాదా, ఋజువుచేయండని అంటున్నామా? వాడుచెప్పినది తప్పని ఎప్పుడనాలి? నీవు వాడు

చెప్పినమాటలను నమ్మివెళ్ళి అక్కడ సినిమా [illegible] లేకపోతే అప్పుడు ఇంకొకరకు చెప్పరు [illegible]. ఇంకా మనకు నమ్మకం లేకపోతే చూపించిన [illegible] మనమే బాటు [illegible]. ఆ వెళ్ళేవరకైనా ప్రత్యక్షం కానిది నమ్మాలి కదా! అట్లాకాక నిప్పొక్కటిమూ వేసు [illegible] వాక్కే [illegible] అట్లాగే ఋషులమాటలను నమ్మివెళితే దొరుకుతుంది. సిద్ధ వాళ్ళు చెప్పినమార్గాన వెళ్ళి దొరకకపోతే అప్పుడు చెప్పొచ్చు [illegible] ఉంటుంది.

అసలు జీవుడు, దేవుడు కనిపిస్తాడా? అంటే చూపించండని సవాలు విసురుతాం. శరీరంలో ప్రాణాన్ని నీవు చూపించగలవా? శాస్త్రీయంగా కంటికి కనబడదు. అంతమాత్రాన లేదంటున్నామా? పంచదారపల్లు, [illegible] కంటికి ఒకేవిధంగా కనిపిస్తాయి. కాని రుచి చూస్తే తేడా చెప్పగలం. అట్లాగే భగవంతునిపట్ల రుచి మరిగినవానికి ఆ రుచి తెలుస్తుంది. కంటికి కనబడని ప్రాణం ఉన్నట్లే వాసనా ఉన్నాయి. పుష్పాన్ని దంచితే వాసన వస్తుంది. రాళ్ళను దంచితే వాసన రాదుకదా! అట్లాగే శరీరంలో ఉన్నవాణ్ణి జ్ఞాన, భక్తి, ధ్యానమార్గాలవల్ల మథిస్తే కనబడతాడు. సహజంగా ఉన్నదే కనిపిస్తుంది. లేనిది కనబడదు. లోపల జీవుడు కనబడకపోయినా వాడుండడంవల్ల మనజ్ఞానేంద్రియాలు (కన్ను మొదలగునవి) పనిచేస్తున్నాయి. కాలిన ఇనుపగుండు ఉందనుకోండి. దాన్ని ముట్టుకుంటే కాలుస్తుంది. అసలు ఇనుపగుండుకి ఆ లక్షణంలేదు. అట్లాగే జీవునిలో ఉన్న చైతన్యంవల్ల ఈ శరీరం చైతన్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. దేహంకన్న భిన్నంగా ఉన్నవాడు జీవుడు. శరీరం వాడికి సాధనం. వాడుమాత్రం శరీరంకాడు. నాశరీరం, నాప్రాణం, నాఇల్లు అంటున్నావు. అంటే శరీరంకంటే, ప్రాణంకంటే, ఇంటికంటే నేను అనేది ఉన్నట్లు ఒప్పుకుంటున్నావుకదా! 5 జ్ఞానేంద్రియాలతో,

5 కర్మేంద్రియాలతో, 5 వాయువులతో, మనస్సు, బుద్ధి మొత్తం 17 సామాన్లతో కూడినవాన్ని, ఇట్టి శరీరంతో కూడిన ఆత్మను జీవు డంటున్నాం. స్థూలశరీరానికి నాశనం కాని [illegible] నాశనం లేదం టున్నాం. ఆకలి, దప్పిక [illegible] ధర్మాలు. చావు, [illegible] శరీర ధర్మాలు. ఒకరిపై ద్వేషం, ఒకరిపై [illegible] మనస్సుకు ధర్మాలు. వీటికి అతీతమైన [illegible] శరీర ధర్మం [illegible] కొన్ని గంటలవరకు శవం [illegible] చైతన్యం ఉండదా! కాబట్టి చైతన్యం శరీరధర్మం కాదు, [illegible].

దేహాతీతమైన వస్తువు [illegible] ఈ ఉత్సాహాలు, [illegible] లేమిటి? ఈ [illegible] నాస్తికులు. ఒకడున్నాడని [illegible] అనగలడా? అవి ఎవరూ [illegible] తెలుసు [illegible] అంటారు. తల్లి [illegible]. ఇట్టి తల్లిదండ్రులు [illegible] నాస్తికులు [illegible] లాభనష్టాలు [illegible], [illegible] రాలు [illegible] రోగాలు [illegible] అంగీకరిస్తున్నారు కదా! [illegible] యినా, ఇబ్బందులు కలిగినా, ఈ ఇబ్బందులు [illegible] వని, ఇవి [illegible] నాస్తికులు. నాస్తికుడు [illegible] తున్నాడా? [illegible] అంటాను. ఇట్లా అనుకూలించకుండా ఉండడానికి కారణం ఏమిటంటే పంచెబుతాడు

విజ్ఞానంవల్ల, తనకువచ్చిన సైన్సువల్ల పరిస్థితుల్ని అదుపులో పెట్ట గలుగుతున్నాడా? దీనికంతటికీ కర్మ, కర్మఫలం కారణాలంటున్నాం మనం.

మనిషి ఏ ఘడియలో, ఏ విఘడియలో పుట్టాడో వాడికే తెలియదు. గర్భంలో ఏముహూర్తాన పడిందీ తెలియదు. కాని పైవాడి ఉనికిగురించి, పుట్టుకగురించి ప్రశ్నవేసి చెప్తుంటారు. గ్రుడ్డినమ్మకాలు కూడదని ప్రచారం చేసేవారు గ్రుడ్డిద్వేషంలో ఉండవచ్చా? ప్రతికార్యానికి కారణం సైన్సు చెపుతుందని అంటున్నారు. కాని నిత్యసత్యాన్నిగురించిచెప్పేదేది? రసాయనశాస్త్రమా? భౌతిక శాస్త్రమా? ఈ శాస్త్రాల పరిధిలోనికివచ్చేవే ఈ శాస్త్రాలు చెబుతాయి. వేదాంతశాస్త్రం పరసత్యాన్ని చూపుతుంది. అట్టి శాస్త్రాన్నిబట్టి సైన్సు ఉన్నది 'లేదు' నిర్ధారణచేయాలిగాని ప్రకృతిశాస్త్రాలనుబట్టి లొంగించడం అసాధ్యం.

కోపం. ద్వేషం, ప్రేమ, జాలి, ఆకలి మొ|| వాటికి మూలం మెదడని, ఇవన్నీ **electro-chemical activities** అని వీటిని మన సంకల్పబలంచేత మార్పుచేయవచ్చని వాల్టర్ హెస్ అనే నోబెల్ బహు మతి పొందినవాడు చెప్పాడని అంటారు. ఇవన్నీ మెదడుచేసేవ్యాపా రాలే అంటే నాస్తికులు అంగీకరిస్తారా? ప్రయోగాలుచేసి మెదడు వ్యాపారాలే అనిచెప్పే మనిషిని మహోత్తమవ్యక్తిగా మార్చ గలరా?

నమ్మేవాళ్ళని, నమ్మనివాళ్ళని బంధించేది, నీతి, నిజాయితీ, మానవత్వం, సంఘక్షేమం మాత్రమేనని ఒక వాదన. మన కోరిక లకు అవి అడ్డుకలిగిస్తే వాటిని మనం ఎందుకు పాటించాలని అడిగితే నాస్తికుడు సమాధానం ఏం చెబుతాడు? సంఘానికి సేవచేయాలంటే నీలో ఉన్నది, సంఘంలో ఉన్నది ఒకేఒక చైతన్యం, లేదా శక్తి

అని, నీతినిపాటించాలంటే విశ్వాన్ని బంధించే ఒకసూత్రం ఉండాలని, నీకెవడైనా అపకారం చేసినప్పుడు నీవెట్లా బాధపడతావో అట్లాగే ఇతరులపట్ల ప్రవర్తించాలని, సాంఘికనియమం పాటించాలంటే అది దైవ శాసనానికి ఒకమెట్టుగా ఉంటుందని చెప్తారు. లోకసేవచేస్తూనే లోకసేవాత్మకం వస్తుందని చెబుతారు. కాని ఒకమహాశక్తి ఉందని అది మానవులను నడిపిస్తుందని నమ్మే ఆస్తికునకు శాంతి, వైరాగ్యం మొ|| మహోత్తమగుణాలు కలుగుతాయి. ఇవి నాస్తికునకు లభించదు.

మతం మంచిప్రవృత్తిని కలిగిస్తుంది. ఈ ప్రవృత్తి లేకపోతే రాజకీయ వ్యాపారాలలోగాని, సాంఘికవ్యాపారాలలోగాని నీతి, నిజాయితీ లుండవు. సాంఘికవిధానాలలోనే, రాజకీయ ప్రణాళికలలో ఈ దేశాన్ని ముంచడానికి ముందుగా ఆధ్యాత్మికప్రచారం బాగా జరగాలని, ఈ అవసరం ఎంతైనా ఉందని వివేకానందుడు ఎలుగెత్తి చాటాడు. ఆర్థికంగా ఈ దేశాన్ని ముందుకు తీసుకొనిరావాలని ఇక సమస్య లుండవని కొందరంటారు. కాని చిత్తశుద్ధిగాని స్నేహంగాని డబ్బువల్ల వచ్చేదికాదు. అందుకే మతం అవసరమన్నారని, పైపై రూపం, నామం ఏదైనాగాని అదిచెప్పే సిద్ధాంతంవల్లనే ఒకరితో ఒకరికి స్నేహం, సహజీవనం కలుగుతాయి. నేడు ఎన్నో వేర్పాటుకు వర్ణాలు, జాతులని, భిన్నమతాలని ఇట్లా విడిపోయినవారింటున్నా ఇవ్వాళ పార్టీలు, కొత్తవర్గాలు, రాజకీయాలు మనుష్యులను కలుపుతున్నాయా?

సంఘసంస్కారానికికూడా మతం ముఖ్యమని అంటున్నాను. మతం లేకపోతే వివాహవ్యవస్థే ఉండదు. కాంట్రాక్టు పెళ్ళిళ్ళుంటాయి. సాంఘికవివాహాలు (Civil marriages) హెచ్చుగా

ఉన్న పాశ్చాత్యదేశాలను చూశారా! అక్కడ ఆ వివాహాలవల్ల శాంతిఉందా! అక్రమసంతానాలు, చీటికిమాటికి విడాకులున్నాయి కదా! వివాహం ఒక సామాజికధర్మంఅంటే, అది మతంతోకూడిన ప్పుడే ఫలవంతమౌతుంది. సృష్టి ఏర్పడుతుంది.

ఒకవ్యక్తిని మరొక వ్యక్తితో కలిపిఉంచేది పోలీసువ్యవస్థ కాదు. ఆంతరంగికసంబంధంవల్లనే సాధ్యం. కేవలం భౌతికశాస్త్రాల వల్ల మనిషికి సంతోషం కలుగుతోందా? నిజాయితీ, దయ, ఉన్నత గుణాలు సైన్సు అందిస్తుందా? ఆధునికజీవితం ఇంకా కోరికలను పెంచుతోందిగాని తగ్గించడంలేదే! ఈ విపరీతమైన కోరికలను అదుపులో పెట్టలేకపోతే సమాజం ఏమవుతుంది? వెర్రిఆశలు, దాహాన్ని పెంచడానికి నేటిసైన్సు పరోక్షంగా దోహదంచేస్తోంది. శీల నిర్మాణానికి అనాదినుండి మతం దోహదంచేస్తోంది. ఉన్నతలక్ష్యాలను మత రక్షించింది మనమని చరిత్ర చెప్తోంది. 70 సంవత్సరాల క్రితం ఆంధ్రదేశమని 10 సంవత్సరాలవెనుక ఆంధ్రప్రభలో ఒక వ్యాసం పడింది. ఎవరైనా ఒకరిదగ్గర అప్పుతీసికొంటే సాక్షిసంతకాలు లేకుండా సూర్యుని, చంద్రునిసాక్ష్యాలను ఆ అప్పుతీసికొన్న పత్రంపై వేసేవారట. ఇది దేనివల్ల సాధ్యమైంది? సైన్సువల్లనా? మతంవల్లనా? నీతులు ఏమంతటతాము నిలబడలేవు. అవి మతం మీద నిలబడినప్పుడే వాటికి బలం. క్రొత్తమతాలను సృష్టించనవసరం లేదు. అనాదినుండివస్తున్నవాటినే రక్షించుకుంటూ, పాటిస్తూ అర్థంలేని కొన్ని ఆచారాలను తొలగించుకోవాలని ప్రసిద్ధ చరిత్ర కారుడు టాయిన్‌బి హెచ్చ (ఌ)

ముందు దేవుడిని, ఆ వెనుక భాగ్యాలని రామకృష్ణపరమహంసగారంటూఉండేవారు. ముందు అంకెవేసి ఆ ప్రక్కన సున్నలు చుడితే సున్నాకు విలువ ఏర్పడుతుంది. ముందు అంకెలనేదేవుణ్ణి

పెట్టాలన్నారు. మనలను రక్షించుకోడానికి మతం పుట్టింది. అవు మెడలో త్రాడుకట్టడంవల్ల పొలంలో ఉన్న పంటలను తినకుండా, పాడు చేయకుండా ఉండడమేకాక, ఇతరులు దీనిని కొట్టకుండా ఉంటారని శ్రీ కామకోటివారి వాగ. కసితీర 'చేసిన (ప్ర)సవించితే పాలురావు. అట్లే జడపదార్థమైన ప్రపంచాన్ని మథిస్తే సౌఖ్యంలేదు. లోపల ఉన్న చైతన్యంనుండే సుఖమని వారి హితవచనం.

మొగల్ సామ్రాజ్యాలు, ఈస్టిండియాకంపెనీవారి పరిపాలనలో చెల్లనట్లుగానే అనాటి మతవేదాంతాలు ఈనాటివారికి చెల్లవని అనుకుంటారు. కాని అనాకాలను కరిగిస్తే వాటి బంగారపు విలువ ఉందికదా! అట్లాగే మారుతున్న సమాజానికి వేదాంతం, మతం ఉపయోగిస్తాయని రామకృష్ణపరమహంసగారన్నారు. ఈ మాటలు వినబడుతున్నాయో! కొంతమంది శాస్త్రజ్ఞులు మతాలను ఏకాగా తీసికొని లేదని వాదిస్తున్నారు. మతాన్నినమ్మినగాంధీగారివల్లనే మనకు స్వాతంత్ర్యం వచ్చింది. అయన ఏమన్నారో గమనించాలి. మతం లేకుండా జీవితం లేదు. అట్లా ఉండకపోవటం గాలిలేకుండా శ్వాస లేదనడంవంటిది. (అ) ఇది హేతువాదానికి లొంగనిదైనా ఇంద్రియాలకు అతీతుడు ఇంద్రియాలకెట్లా కనిపిస్తాడు? మత విశ్వాసానికి చోటు ఇవ్వడంకోసం ఈ హేతువాదాన్ని కాలరాచానని జర్మన్ తత్త్వవేత్త కాంట్ అంటాడు. (ఇ) సృష్టికర్తను కనుగొనడం కష్టం. ఒకవేళ కనబడినా ఆ అనుభూతిని వ్యక్తీకరించడం అసాధ్యమని సోక్రటీస్ సుభాషితం. (ఈ) ఒకమాటు విశ్వాసం పోతే ఇంకా సామ్రాజ్యమేలుతాడు. దుష్టశక్తులు తలఎత్తుతాయని, ఇ.గో. సింగర్ వ్రాసిన పుస్తకానికి జాకబ్ స్లోన్ ఉపోద్ఘాతం వ్రాస్తూ అంటాడు. (ఉ) ఈ అగరుధూపాలు, ఈ రంగుటద్దాలు, ఈ సువార్తలు నాకక్కరలేదని, చర్చికి వెళ్లాలనిలేదని నామనస్సును వీటికి దూరంగా ఉంచానని

[illegible] అనుకుంటున్నారని, దీనిని పొందక [illegible] అని తరువాత [illegible] (ఆ) [illegible] ఒక యంత్రంలా కనబడ [illegible] అనుకున్నట్టు ఆలోచనలా [illegible] (ఇ) ఈ ప్రపంచం ఒక [illegible] పదా [illegible] దానిని [illegible] (ఈ) ఈ [illegible] కనిపిస్తాయి. [illegible] మతం [illegible] (౧)

[illegible] శాస్త్రానికి [illegible] మూ[illegible] శాస్త్రా [illegible] చెప్ప [illegible] శాస్త్రానికి [illegible] తప్పదని [illegible] శాస్త్రజ్ఞులంతా మూర్ఖులా? [illegible] బుష [illegible] గాని, [illegible] మహర్షిగాని, [illegible] గాని, గాంధీగాని [illegible] గాని, టాగూ[illegible] ఏదా! [illegible] గానివాళ్ళని నీ అభిప్రాయమా?

ప్రపంచానికి మూలం మనస్సు, వేదా పదార్థమూ అంటే మనస్సని మతం చెబుతుంది. ఇటువంటి సిద్ధాంతాలు కొట్టవచ్చు. సిద్ధాంతాలు కొట్టేది మానవుని మనస్సు. కాబట్టి సిద్ధాంతాలకన్న మనశ్శక్తి గొప్పదికదా.

మతం అంటే ఏవో కొన్ని అసంబద్ధమైన విశ్వాసాలు, కొన్ని చమత్కారాలు కావు. సాధ్యం అయిన కొంతవరకు కొన్ని యోగ శక్తులను సాధించవచ్చు. యోగశక్తి ఉన్నదా లేక వ్యక్తిని రామకృష్ణ పరమహంస ఏమన్నారు? నీరు దాటడానికి పడవ ఎక్కితే సరిపోయేదానికి 20,000 సంవత్సరాలు ఊరికేగా కష్టపడి సాధించేవు. నీ జీవితాన్ని ఎంతో వ్యర్థం చేసుకున్నావని అన్నారు. ఏ మతం చెప్పినా మనలోని ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించేవాటికే. శాస్త్రాలు వల్లించడం వల్ల కాదు. శాస్త్రాలు వల్లించి వాడు 'పండితుడు' అవుతాడని, ఇది చెప్పడంవల్ల, శాస్త్రాలు వల్లించడంవల్ల, వినడంవల్ల అనుభూతి రాదని ఉపనిషత్తులు చెప్పుచున్నాయి. కేవలం కొన్ని కర్మకాండలకే పరిమితం కాక, కొన్ని విశ్వాసాలకే పరిమితం కాక ఒక ఆధ్యాత్మిక యాత్రకు ఉపకరిస్తుంది. అనుభవంవల్ల ఆ అనుభూతిని పొందమంటోంది. మనిషిని మార్పు చేయడంకోసం, బతికిఉండగానే మరో జన్మ ఎత్తాలని (ద్విజత్వం) ఏది సత్యం, ఏది అసత్యం అనే వివేచనతో పరిశీలించాలని చెప్పేది మతం.

ఆత్మ ఒకటేనని, బండినాభికి ఆకులన్నీ కట్టబడినట్లు చరాచర వస్తుప్రపంచం అంతా ఆత్మకు కట్టుబడిందనే బృహదారణ్యకమంత్రం, ఆత్మకన్న భిన్నంగా చూసేవాడు మృత్యువునుండి మృత్యువుకే చేరుతున్నాడని కఠోపనిషత్తు నిత్యసత్యాలను అంటున్నాయి. ఆర్థికపు ప్రగతిని సాధించడంకోసం ఒకరితో ఒకరు పోటీబడడంకన్న ఆధ్యాత్మిక పురోగతికోసం పోటీబడడంలేదు. వ్యక్తిగతజీవితంలో

యోగప్రాధాన్యాన్ని గుర్తింపచేయడం పరమేశ్వరు ఆరాధనతో పాటుమానవులకు చేతనైనంత సేవ చేయడమే మతలక్ష్యం.

జ్ఞానంలో ఒకభాగమైనదానితో (దేనినైనా) పూర్తిజ్ఞానం తెలుసుకోవడం సాధ్యమవుతే చాకనుగ్రం విన్నారా (శా) అన్ని శాస్త్రాల, అన్నికళల, అన్నిమతాల సమన్వయజ్ఞానంతో దానిని సాధించాలిగాని ఏదో ఒక సిద్ధాంతంతో పడివాదంతో లొంగేదికాదు.

అయితే భజనలుచేస్తూ కూర్చోవాలా? ఒక ఉద్యోగిదగ్గర ఒక గుమాస్తా ఉన్నాడనుకోండి. ఎల్లప్పుడు ఆ ఉద్యోగిని పొగుడుతూ కూర్చుంటే ఉద్యోగి తృప్తిపడతాడా? లేక వారుచెప్పిన పనులు చేస్తే తృప్తి కలుగుతుందా? అట్లాగే శాస్త్రంలోచెప్పిన పనులు అర్థంచేసుకొని చేస్తూ నామసంకీర్తనం చేస్తే ఇబ్బంది ఉండదు. ఇట్లా కర్మ, భక్తి, జ్ఞానమార్గాల సమన్వయం కుదురుతుంది.

అందర్ని కలిపిఉంచేది మతం. భాష వేరైనా, ప్రాంతం వేరైనా ఎక్కడో ఏదో అన్యాయం జరిగిందంటే ఇక్కడి మహమ్మదీయులు హాహాకారం చేయడంలేదా? ఖిలాఫత్ ఉద్యమం ఇంతే కదా! 70 సంవత్సరాలక్రితం చీనాలో క్రైస్తవులకు అన్యాయం జరిగిందంటే అన్నిదేశాల క్రైస్తవులు గగ్గోలుపెట్టారుకదా! మిగతా మతస్థులమాదిరిగా ఎక్కడో ఏమిజరిగినా మనకు చీమకుట్టినట్లుండదు. ఇది మన దౌర్భాగ్యం అనుకోండి.

మతాలవల్ల యుద్ధాలు జరుగలేదా? జరిగినమాట వాస్తవం. మతాలవల్లనేకాదు అనేకపరిస్థితుల్లో జరిగాయి. మానవుని అజ్ఞానం, లోభగుణం, అర్థంచేసుకోకపోవడంవల్లనే జరిగాయి. ఆ గుణాలు ఉన్నతులెప్పుడూ హర్షించేవికావు. మతాలు పరస్పరం హింసించుకొమ్మని చెప్పవు. మతప్రవక్తల సిద్ధాంతాలను సరిగా అర్థం

చేసుకోనివారు చేసే పనులవి. అట్టివి ఎప్పుడూ ఖండించవలసిన విషయాలే.

తల్లి నాకు పార్వతి, తండ్రి మహేశ్వరుడు, శివభక్తులు నా బంధువులు, ప్రపంచమంతా నా స్వదేశం అని [illegible] మహోత్తమవ్యక్తి [illegible] చేయగలదు. (ఎ)

నీరు సముద్రానిది కాబట్టి సముద్రంవైపుకే ప్రవహిస్తోంది. దీపపుకాంతి సూర్యునికి [illegible] కాబట్టి దీని శిఖ ఎప్పుడూ పైపైకే. అట్లే జీవుడు వాడికి చెందినవాడు కాబట్టి వాడిపైనే దృష్టి పెట్టండని మతసందేశం.

ఆధారం – (శ్రీ శ్రీ శ్రీ చంద్రశేఖరభారతి, శ్రీమాన్ సి. రాజగోపాలాచారి, శ్రీ [illegible], [illegible], ఇండియన్ ఎక్స్‌ప్రెస్)

ఆధారాలు

అ – Morals cannot stand on their feet, but must be based on religion We cannot make new religions in cold blood but must stick to traditional religions, clearing out non-essential accretions

ఆ – But it is like a man saying that he breathes, but that he has no nose

ఇ – I demolished reason in order to make room for faith.

ఈ – To find the Father and maker of all is hard and having found him, it is impossible to utter him.

ఉ – Once the Core of faith is lost, Satan must triumph and the forces of evil overwhelm mankind.

ఊ – The hymns and incense and coloured glasses make me confess to feelings my intellect does not approve I want to keep my mental sky clear of mystic clouds తరువాత "I feel that I am an incomplete human being having missed

the comforts and consolations of religion. I hope to complete myself by understanding the mysteries of science

జు .- The universe begins to look more like a great thought than a machine

జూ - This world is not a soulless mechanism and is not the work of a blind chance, but there is a mind behind the wheel of matter, give it whatever name we will

ఐ - You look at the world, take a scientific view, you will be impressed by the presence of cosmic mystery, which pervades the universe I believe in God, who reveals Himself in the orderly harmony of the universe Science without religion is lame and religion without science is blind.

శ్రా - సహజ్ఞానావయానే కృష్ణస్య శ్రేష్ఠం జ్ఞానము ప్రవర్తతే.

ఏ - పూర్వాత్ చ పూర్వోదేవి ... దేవా మహర్షయః
శాంస్త్రాణి ... శాస్త్రస్య చేతో సావధానయం
ఉదాచరితానాం తు వస్త్రే సమాచారం.

2. నేటి సైన్సుకి అన్నీ లొంగుతాయా?

సైన్సు అంటే ప్రయోగశాస్త్రమని అర్థం. వేదశబ్దనిర్వచనంకూడా అట్టిదే. వేదం చెప్పేది జ్ఞానం. సైన్సు ఇచ్చేది విజ్ఞానం. సృష్టిజ్ఞానం చేస్తుంది వేదం. సృష్టింపబడిన వస్తువుల తత్త్వాన్ని కనుగొనేది సైన్సు. వేదం కాలాన్నిబట్టి చెబితే, సైన్సు కాలాన్నిమాత్రం చెబుతుంది. నిత్యసత్యాన్నిమాత్రంగాని, శాశ్వతమైన విలువలనుగాని చెప్పేది సైన్సుకాదు.

ఇంద్రియాలతో పరిశీలించేది సైన్సు. ఇంద్రియాలకు అందని దాన్ని ఇంద్రియాలతో కొలవటం. ఉదాహరణకు, దేవుణ్ణిగురించి అట్లాఉంచినా కోపాన్ని ప్రేమను కొలిచే సాధనాలున్నాయా? వాటిని కొలిచేసాధనాలు లేనంతమాత్రాన కోపం, ప్రేమ మొ||

లేవంటున్నామా! కాంతివేగంకన్న మనోవేగం గొప్పది. మనోవేగాన్ని కొలిచే సాధనాన్ని ఇంకా సైన్సు ఇవ్వలేకపోయింది. కాబట్టి మనస్సే లేదంటామా?

సైన్సు వృద్ధిచెందుతున్న కొద్దీ మనకు జ్ఞానం [illegible] ఉంటుందో తెలుస్తోంది. [illegible] కొంతవరకైనా దానిని దుర్వినియోగం చేస్తు[illegible] [illegible] లు [illegible] దాం. [illegible] జ్ఞా[illegible] వృద్ధి [illegible] లో దుర్వినియోగం [illegible] ప్రపంచ దేశా[illegible] కోవడంకోసం ఉపయోగిస్తున్నాం.

సైన్సు [illegible] కొత్తకొత్త సిద్ధాంతాలు పాతవాటిని [illegible] సైన్సు [illegible] ఉన్నవాటికి [illegible]. 80 సంవత్సరాల క్రితం [illegible] గురించిగాని, 60 సంవత్సరాల క్రితం [illegible] గురించిగాని లోకానికి తెలియదు. [illegible] ముందు [illegible] భూమ్యాకర్షణ సిద్ధాంతం, [illegible]?

ఇది ఇంకా కాలాన్ని బట్టి దేశాన్ని బట్టి మారుతుంది. రోజు రోజు మారే [illegible] అటువంటప్పుడు [illegible] లేము. అసైన [illegible]. [illegible] సైన్సులో ఏమీ తెలియని [illegible] ప్రత్యేకంగా వ్రాశాను. చాంద్రమాసంలో 29.530588 రోజులుంటాయని ఇప్పుడు [illegible] వాళ్ళవల్లు శ్రీ [illegible] వ్రాశా[illegible]. [illegible] గొన్నారో చెప్పగలరా? అయితే మనవాళ్ళు వృద్ధిపొందినట్లుగా [illegible] డించుకోలేదని [illegible]. [illegible]

రణ చేశారు. భౌతికపదార్థాలకు ఎక్కువప్రాధాన్యం ఈయలేదని సమాధానం.

విజ్ఞానికి కొన్ని పరిమితులుంటాయి. జ్ఞానికి (వేదాంతికి) ఏమీ లేవు. [illegible], బుద్ధే ఆకరం. ప్రత్యక్షంగా ప్రపంచానికి ఉన్న సంబంధాన్ని గురించి ఆలోచించడం విజ్ఞాని. జీవితాన్ని వర్ణించేవాడు [illegible]. సిద్ధాంతాలు తప్పయితే తిరిగి మొదలుపెట్టినవాటిని పరిశీలించి ప్రయోగం సాగిస్తాడు విజ్ఞాని. జ్ఞాని సహజ జ్ఞానంతో [illegible] కనుగొంటాడు. మూడు కాలాలకు సంబంధించిన వాటి [illegible]. ప్ర[illegible] ఎక్కడ పుట్టింది? ఎక్కడికి పోతోంది? దీనికి [illegible] చావుపుట్టుకలను దాటి ఏమున్నా ఉందా? అనే ప్రశ్నలు వేసేవాడు జ్ఞాని. చలనంకలిగిన చిత్తాన్ని అరికట్టుకుంటాడు జ్ఞాని. ఏకాగ్రత కోసం పరిశీలిస్తాడు.

ప్రపంచానికి ఒకశక్తి ఉందని గుర్తించేది సైన్సు. మనలో మన శక్తి ఉంది. భావనాశక్తి ఉంది. ఇట్టి మానసికశక్తిని గుర్తించ లేదు సైన్సు. ఈ మానసికశక్తితో జడపదార్థాలను కదిలించవచ్చని ఋజువు చేస్తున్నారు. ఈ మానసికశక్తిని గుర్తించకపోతే సైన్సుకు సంపూర్ణత లేదు.

విజ్ఞాని అనేకపరికరాలను కనిపెట్టి మానవజీవితాన్ని సుఖవంతం చేస్తున్నమాట సత్యమే. సైన్సు లేకపోతే మనజీవితమే [illegible], ఎవ్వరూ కాదనరు. కాని సుఖవంతమైన జీవితాన్ని ప్రసాదిస్తున్నదే కాని శాంతిమయమైన జీవితాన్ని ఇయ్యగలదా? మొట్టమొదట అణు బాంబు ప్రయోగం చేసిన డా. జె. రాబర్ట్ ఓపెన్‌హీమర్ (Dr. J. Robert Oppenheimer) తన "ఓపెన్ మైండ్" పుస్తకంలో తాను, తన సహచరులు కలిసి చేసినదానికి బాధపడి సైన్సు పాపాన్ని కనుగొన్నది (Science has discovered sin) అని వ్రాసినాడు. అణు

బాంబువల్ల కలిగిన చెడ్డఫలాన్ని చూసి తనపదవికి రాజీనామా చేశాడు. నేనొక అధ్యాపకుడను, శాస్త్రజ్ఞుడను మాత్రమేగాని యుద్ధ సామగ్రిని ఉత్పత్తిచేసేవాణ్ణికాదని అంటాడు. **(I am a teacher and Scientist, not an armament manufacturer).** సైబీరియాకు చెందిన పెద్దసరస్సు, అమెరికాకు చెందిన సరస్సులు ప్రయోగాలవల్ల విషపూరితాలైనట్లు పత్రికలవార్తలు. అట్లాంటిక్ సముద్రం కొన్నివందలమైళ్ళవరకు నూనెవల్ల కల్మషం అయినట్లు ... చెందిన **Thor Heyerdahl** అంటాడు. వాతావరణం ... క్రమక్రమంగా తగ్గిపోతోందని శాస్త్రజ్ఞులే అంటున్నారు. ... రకమందులు విచ్చలవిడిగా వాడడంవల్ల అనేక దుష్ఫలితాలు చూస్తున్నాం.

ఇలాంటివాటిని ఎట్లా నియమించాలో, ఎట్లా ... మనకీ సైన్సువల్ల తెలిసింది. మనలో ఉన్న దుష్టభావాలను ... లంటే, మనలను మనం నియమించుకోవాలంటే ... సాధ్యమా?

Science can denature plutonium but it cann... ... evil in the heart of man - Einstein

న్యూటన్ కనుగొన్న భూమ్యాకర్షణసిద్ధాంతం ... పోయే క్షిపణులు వస్తున్నాయి. కొద్దికాలంలో ప్రపంచం ... పాలుచేసే ఆయుధాలు తయారౌతున్నాయి. మారణాయుధా వల్ల భయం, ఆందోళన ఎక్కువౌతోంది.

జ్ఞానంకోసం జ్ఞానమేనన్న సిద్ధాంతంతో సైన్సు ఇంతవరకు ముందు కొనసాగింది. కాని ఈనాడు ఆ జ్ఞానం, శక్తి ... కోసం వినియోగపడుతోంది. ఉన్నచక్కని ... ఉంది.

పరమసత్యాన్ని అందుకోలేకపోతున్నాం. మేము కనుగొన్నవి ఊహాలపై ఆధారపడ్డాయి. అనిశ్చితంగా ఉన్నాయని సర్ జేమ్సు జీన్సు ఎందుకన్నాడో ఆలోచించారా?

Every conclusion is quite frankly speculative and uncertain. We are not in contact with ultimate reality — Mysterious Universe.

మేము కనుకొన్న విషయాలుఅన్నీ అబద్ధాలౌతున్నాయని 'Possible Worlds' అనే పుస్తకంలో హాల్డేన్ ఎందుకన్నాడు?

' Every statement of modern Physicist is false. Many of our most cherished scientific theories contain so much falsehood as to deserve the title 'Myth'.

సైన్సు ప్రకృతియొక్క రహస్యాన్ని ఛేదించలేదని, మనము గూఢమైన ప్రకృతితత్వాన్ని అర్థంచేసుకోలేమని, రహస్యంగాఉన్న ప్రకృతిని, రహస్యప్రకృతిలో ఒకభాగమైన మానవులెట్లా అర్థంచేసుకుంటారని క్వాంటంసిద్ధాంతాన్ని ప్రవచించిన ప్లాంకుమహాశయుడెందుకు ప్రశ్నించాడో గ్రహించారా? "Where is science going" అనే పుస్తకంలో .- Science cannot solve the ultimate mystery of nature, and that is because, in the last analysis we ourselves are part of nature and therefore part of the mystery we are trying to solve (P 217)

"వేదాంతాన్ని ఒక ఖచ్చితమైనశాస్త్రంగా మనం ఇంకా గుర్తించపోవచ్చు. గుర్తింపబడుతుంది. ఎడింబరోలో ఒకవందమంది శాస్త్రజ్ఞులఎదుట మనకున్న ఇంద్రియాలవల్లనే సత్యం తెలియబడదని, మరోవిధంగా తెలుస్తుందని అన్నాను. ఒక అంతుపట్టని సత్యాన్ని మనం కనుగొనలేనంతమాత్రంచే అది అసలే లేదనడం సబబుకాదని" నోబుల్‌బహుమతి పొందిన ఛార్లెస్ రాబర్టు రిఛట్ ఎందుకన్నాడు?

"Metaphysics is not yet officially a science, recognized as such But it is going to be .... At Edinburgh, I was able to affirm before 100 Physiologists that our five senses are not our only means of knowledge and that a fragment of reality sometimes reaches the intelligence in other ways .... Because a fact is rare is no reason to hold that it does not exist."

ఏ విషయమైనా లక్షోవంతు తెలియడంలేదని ఎడిసన్ ఘోషించాడు. మన నాస్తికులమాదిరిగా ఒంటికాలుమీద లేవలేదు.

"We do not know one-millioneth of one percent about anything".

జ్ఞానసముద్రంలో దాగివున్న రత్నాలను కనుక్కోలేకపోయానని ఆ సముద్రపుఒడ్డునవున్న గులకరాళ్ళను ఏరుతున్నానని న్యూటన్ తన అశక్తతను వెల్లడించలేదా!

"I am gathering pebbles on the sea-shore".

చంద్రమండలానికి మానవుడు వెళ్ళాడని మురిసిపోతున్నామే కాని ఒక ధూమ్రకణస్వరూపం మనకు తెలిసిందా! ప్రపంచంఅంతా 92 మూలపదార్థాలద్వారా నిర్మింపబడిందని అంటున్నారు. అవే అన్నిపదార్థాలలోను ఉంటాయి. ఒక న్యూక్లియస్‌ని ఆధారంగా చేసికొని ఎలక్ట్రాన్లు తిరుగుతున్నాయి. అసలు ఎలక్ట్రాన్ అంటే ఏమిటి! దీనికి రెండు గతులున్నాయని అంటోంది సైన్సు. కొన్నిపరిశోధనల వల్ల ఒక తేలికైన, చిన్నదైన పదార్థమన్నారు. కొన్నిపరిశోధనలవల్ల ఇది తరంగంమాదిరిగా ప్రవర్తిస్తుందని అంటున్నారు. ఒకపదార్థంగా ఉంటూ తరంగంగా ఎట్లామారుతోంది! కాంతిని ప్రసరిస్తేగాని ఎలక్ట్రాన్ స్వరూపం తెలియదు. కాంతిని ప్రసరిస్తే అదికదలి దానిస్వరూపం తెలియడంలేదు. కాంతిని ప్రసరించకముందు ఎలక్ట్రాన్‌స్వరూపం ఎట్లాఉంటుందో నేటివారికి తెలియడంలేదు. ఎల్లప్పుడూ అది ఒక రకంగా ఉంటుందా అంటే ఉండదు. అది కాలంతో మార్పుచెందుతోందా అంటే అదీలేదు. అది విశ్రాంతిని తీసికొంటోందా అన్నా అదీలేదు పోనీ కదులుతోందా అంటే అదీ అబద్ధమే అని అంటాడు జె. ఆర్. ఓపెన్‌హిమర్.

"If we ask for instance, whether the position of the electron remains the same, we must say 'no', if we ask whether the electron's position changes with time, we must say 'no' if

we ask whether the electron is at rest, we must say 'no', if we ask whether it is in motion, we must say 'no'

కారణం కార్యంలనే సిద్ధాంతానికి ఎలక్ట్రాన్లు కట్టుబడి ఉండడంలేదు. వాటిగతి, వాటిస్వరూప మంతా 'అయియుండవచ్చు' మీద ఆధార పడింది. ఈ జ్ఞానాన్ని సకలించాలని ఐన్‌స్టీన్ శతవిధాల ప్రయత్నిం చారు. కారణకార్యాలను నిరూపించలేకపోతే ఇది సైన్సుకి అంతిమ దశే అని అంటారు. "If all this is true, it is the end of the Science" ఎందుకిట్లా జరుగుతుందంటే ఒక తెలియనిపదార్థం దీని కంతా కారణమని సైన్సు అంగీకరించకపోవడమే! ఏ భక్తుడైనా ఒక ధూళికణంలో పరమేశ్వరుణ్ణి చూసానంటే శాస్త్రజ్ఞులు నమ్మరు. ఒక వస్తువును చూచేకన్ను, దానినది చూడలేదు.

"The most penetrating eye cannot see itself no more than a working instrument can work upon itself" — Plank — Where is science going P 104

కనుకనే మనవాళ్ళు ఇదంతా మాయయని అన్నారు. ఉన్నది లేన ట్లుగా, లేనిది ఉన్నట్లుగా ఒకసారి పరస్పర విరుద్ధ అంశాలున్న ట్లుగా "యుగపత్ విపరీతత్వం, మాయయా ఏకలక్షణం" అని ఇది చెప్ప నలవికాదని "అవాఙ్మానసగోచరం" అని అన్నారు.

కనుకనే ఈ జగన్నాటకంలో మనంఅంతా సాక్షిమాత్రంగా, నటులుగా ఉంటున్నాం అంటాడు నీల్స్‌బోర్. The universe and Dr. Einstein అనే పుస్తకంలో లింకన్ బార్నెట్ వ్రాసిన పలుకు లివి :

"The farther he (man) extends his horizons, the more vividly he recognises the fact that, as the Physicist Neils Bohr puts it, "we are both spectators and actors in the great drama of Existence"

కనుకనే తెలిసినది, తెలియనిదాన్ని రెంటిని కలిపినపుడు మాత్రమే సత్యం తెలుస్తుందని సర్ ఆర్థర్ ఎడింగ్టన్ భాషించాడు. కేవల విజ్ఞానంవల్ల సాధ్యంకాదు.

"One pondering over the dilemma, concluded that reality consists of a mixture of knowable and unknowable and mere knowledge is not enough to show us truth"

కనుకనే శాస్త్రపరిశోధనలతోపాటుగా ఆధ్యాత్మిక అనుభూతి ఉండాలని, ఆ అనుభూతి లేని సైన్సు, సైన్సు లేని ఆధ్యాత్మము, ఇవి జీవిత రహస్యాన్ని మర్మం చేయటానికి సాధ్యం కాదని ఐన్‌స్టీన్ అభిప్రాయం.

"I assert that the cosmic religious experience is the strongest and noblest driving force behind scientific research The most beautiful and profound emotion we can experience is the mystical. It is the source of all true art and science This insight into the mystery of life has given rise to religion "

అణుశాస్త్రజ్ఞులు లెక్కకు మిక్కిలిగా ఉన్నారు. అదే సమయంలో నైతికంగా మరుగుజ్జులుగా ఉన్నవారి సంఖ్యకూడా ఎక్కువగానే ఉందని జనరల్ ఓమర్ బ్రాడ్లీ అంటారు.

"Ours is a world of nuclear gainis and ethical infants. We know more about war than we do about peace, more about killing than we do about living "

Quoted in 'Facing the Atomic Future" by E W. Mitterton —

ఈ స్థితి పోకుండా ఉండాలంటే సైన్సు, మతానికి లొంగినప్పుడే సాధ్యం. **'The Lotus and the Robot'** అనే పుస్తకంలో ఆర్థర్ కోస్లర్ **(Arthur Koestler)** శ్రీ రామకోటీశ్వరరావ్ మాట్లాడుతూ అనేక సిద్ధాంతాలను పాశ్చాత్యులు కనుగొన్నారని, భారతదేశంలో పూర్వులు క్రొత్తవిషయాలు ఏమైనా కనుగొన్నారా అని ప్రశ్నించాడు. అప్పుడు స్వామి, ఎంతగా సైన్సు అభివృద్ధిచెందితే అంతగా మతవేదాంతసిద్ధాంతాలు బలపడతాయని అన్నారు. ఈ దేశంలో సైన్సుని శాస్త్రంగా చెప్పారు. అంటే దానికొక ఆధ్యాత్మికత్వం ఉందని భావించారు. ఉదా - దేవాలయాలలో సైన్సు, కళలు కూడా మతాన్ని సేవించాయి. శిల్పం, సంగీతం, నృత్యం, గణితం,

ఖగోళవిజ్ఞానం మొ॥ వాటికి ఆధ్యాత్మికత లేదా మతసంబంధమైన పునాదు లున్నాయని సెలవిచ్చారు.

పూర్ణమైన జ్ఞానాన్ని వేదాంతం అందిస్తుందని, పాక్షికమై ఉన్నంతలో ఉన్నంత సంపూర్ణమైన జ్ఞానాన్నిచ్చేది సైన్సని, స్పెన్సర్ మాటలను గుర్తించడం మంచిది. పై మెట్టు ఎక్కిన సైన్సుకి, మతానికి విరోధం లేదని, ఒకదానికి మరొకటి చేదోడు వాదోడుగా ఉంటున్నాయని విరోధం ఉందనేవాడు బొత్తిగా ఏమీ తెలియనివాడని ప్రొఫెసర్ హెక్స్‌లీగారిని తప్పక గుర్తించాలి.

"The person who thinks there can be any real conflict between science and religion must be either very young in science, or very ignorant of religion."

(ఆధారం శ్రీ సూరి భగవంతం, శ్రీ ఎస్.ఎ.ఫక్కీలాలా, భవన్స్ జర్నల్ మొ॥)

3. ప్రాచీనపుస్తకాలలో నేటిసైన్సు చెప్పేవిషయాలున్నాయా?

ప్రాచీనమతగ్రంథాలు, పాపపుణ్యాలు, స్వర్గం - నరకం, ఇహలోకం - పరలోకం, జీవాత్మ - పరమాత్మలగురించేకాక అనేక శాస్త్రవిషయాలు అందించాయి. మానవుని సర్వతోముఖాభివృద్ధికి, ఇహపరలోకసౌఖ్యానికి బాటలువేసి చూపించాయి. ఆ పుస్తకాలు మూఢవిశ్వాసాల పుట్టలుకావు. ఏ మతగ్రంథాలలోను చెప్పని విషయాల నందించాయి. హిందూమతం కేవలమతంకాదు, ఇది ఒక జీవనవిధానం అనేమాట అక్షరాల సత్యమని తేలుతుంది. కొన్నింటిని మాత్రమే వివరిస్తాను.

(1) నీటిలో రోగాన్ని పోగొట్టేశక్తి ఉందని ఋషి గానం చేశారు. "అప్స్వంతరమృతమప్సు భేషజమ్" (ఋక్ - అధ్యా. 1 అను. 5. సూ. 6, మం 19-23) దీనినే నీటితో చికిత్సయని (**Hydro Therapy**) అంటున్నారు. అనేకరోగాలు పోవాలంటే కొన్ని

నదుల్లో, జలపాతాలలో స్నానంచేయండని నేటివైద్యులంటున్నారు కదా! నీళ్ళలో అమృతం ఉంది. దీనిగొప్పదనాన్ని తెలుసుకోవటం కోసం తొందరపడండని వేదం హెచ్చరిస్తోంది. ఇందులో ఓషధులున్నాయి. ప్రపంచానికి సుఖాన్నిచ్చే అగ్ని ఉందని అర్థంవచ్చే మంత్రం -

"అప్సు మే సోమో అబ్రవీదంతర్విశ్వాని భేషజా
అగ్నిం చ విశ్వశంభువ మాపశ్చ విశ్వభేషజీః"

పాపాన్ని పోగొట్టేశక్తి ఉంటుంది. దాన్ని నమ్మనివారున్నా పైది చిత్తగించండి.

(2) సూర్యకాంతిలో 'డి' విటమిన్ ఉందని ఆ కిరణాలు సోకితే రక్తదోషాలు పోతాయని నేటిసైన్సు. నాడీమండలానికి సంబంధించిన బలహీనతలు, హృదయరోగాలు, కొన్ని చర్మరోగాలు పోవాలంటే సూర్యఉపాసనను, సూర్యనమస్కారాలను మనవాళ్లు చేయాలన్నారు. ప్రకృతివైద్యులు, రంగుటద్దాలపెట్టెలో రోగిని ఉంచి ఎండలో ఉంచటం, రంగులసీసాలలో నీరుంచి సూర్యరశ్మి పోసూట్లు చేసి ఆ నీటిని రోగులకివ్వటం చూస్తూ ఉంటాంకదా! నా హృదయరోగాన్ని, శరీరకాంతిని తగ్గించే పాండురోగాన్ని, కామెలరోగాన్ని పోగొట్టవలసిందిగా అనేకప్రార్థనలున్నాయి.
"ఉద్యన్నద్య మిత్రమహః " (ఋక్. అను. 1. సూ. 7 మం॥)

(3) సప్తసూర్యస్యరశ్మయః = అంటే సూర్యకిరణాలు ఏడు రకాలని అథర్వవేదమంత్రం.

(4) మనస్సులో ఏదితలుచుకుంటే అది వాయుమండలంలో వ్యాపిస్తుందని ఋగ్వేదం. మనంపలికే పలుకే కాదు. మనభావం కూడా వ్యాపిస్తుందని దర్శించినవాడు ఋషి.

"యన్మనసా మనుతే తద్ వాచమభి గచ్ఛతి"

"Thought exists in a sense in the vibrations of the air"
అని నేటిశాస్త్రజ్ఞులు ఒప్పుకోక తప్పలేదు.

(5) చెట్లకు కూడా ప్రాణం ఉండడమేకాదు, సుఖదుఃఖాలతో ఉంటాయని శాంతిపర్వంలోని మాట. లత చెట్టుని పెనవేసుకుంటోంది. అంటే కన్నులున్నట్లేకదా! కొన్ని ధూపాలు వేస్తే పుష్పిస్తున్నాయి, ఫలిస్తున్నాయి. అంటే ప్రాణశక్తి ఉన్నట్లేకదా! పిడుగుశబ్దాలు వింటే కొన్ని చిట్లిపోతున్నాయి. అంటే వినేశక్తి ఉన్నట్లే! వేడివల్ల వాడిపోతున్నాయి. స్పర్శశక్తి ఉన్నట్లే. జడత్వం అధికంగా ఉండడంవల్ల పైకిమాత్రం కనబడకపోయినా లోపల సుఖదుఃఖాలనుభవిస్తాయని భావం.

"వల్లీ వేష్టయతే వృక్షం సర్వతశ్చాపి గచ్ఛతి
నహ్యదృష్టేశ్చ మార్గోఽస్తి తస్మాత్ పశ్యంతి పాదపాః
పుణ్యాపుణ్యైస్తథాగంధైః ధూపైశ్చ వివిధైరపి
అరోగాః పుష్పితాః సంతి తస్మాత్ జిఘ్రంతి పాదపాః
వాయ్వగ్న్యశని నిర్ఘోషైః ఫలం పుష్పం విశీర్యతే
శ్రోత్రేణ గృహ్యతే శబ్దః తస్మాత్ శృణ్వంతి పాదపాః
ఉష్ణతో గ్లాయతే వర్ణం త్వక్ ఫలం పుష్పమేవ చ
గ్లాయతే శీర్యతే చాపి స్పర్శస్తేనాత్ర విద్యతే."

(6) ఈనాడు రకరకాల పరిశోధనలచే, అణుధూళిచే, వాతావరణకాలుష్యంచే అనేకరోగాలు పుట్టుకొస్తున్నాయని శాస్త్రజ్ఞులంటున్నారు. విశ్వవ్యాప్తమైన ఒక సమస్థితి (Cosmic balance) తప్పడాన్ని ఇట్లా అన్నారు. విరాట్‌శరీరంలో తత్త్వవికారాలు, ధాతువికారాలు, ప్రాణశక్తియొక్క విషమస్పందనవల్ల ఆ పురుషునికి అవయవాలైన జీవులలో కూడా ఇట్టివిషమత వస్తుందని, దుర్భిక్షం,

ఉల్కాపాతం, ధూమకేతువులు పుట్టుట, మహామారివంటి వ్యాధులు వస్తాయని వసిష్ఠునివాక్కు. మామూలుగా ఉన్న సమస్థితిని చెడగొడుతున్నారు శాస్త్రజ్ఞులు. దానిని మరొకవిధంగా చెప్పాడు ఋషి.

"విరాట్ ధాతువికారేణ విషమస్పందనాదినా
తదంగ అవయవస్యాస్య జనజాలస్య నైకమం
దుర్భిక్షోపద్రవగ్రహోత్పాతసతి మానవమతి."

(7) ధ్రువక్షితివలయనిర్మాణం సుమారు 26 వేల సంవత్సరాలకు పూర్తి అవుతుందనే వైజ్ఞానికసత్యం ఏనాడో భాగవతంలో ఉంది. ధ్రువునితో విష్ణువిట్లా అంటాడు -

"ధ్రువక్షితి యనుపదంబు ముందట నీవు వసియించి
యేండ్లు సంప్రాపింతువు." - భాగవతం.

(8) సూర్యునికాంతి ఒకరెప్పపాటుయొక్క సగం కాలంలో రెండువేల రెండువందల రెండు యోజనాలు పోతుందని పురాణంలో, యజుర్వేదంలో, తెలుసుకోవచ్చును.

యోజనానాం సహస్రే ద్వే ద్వే శతే ద్వే చ యోజనే
ఏకేన నిమిషార్ధేన క్రమమాణ నమోస్తు తే.

ఒకనిమేషము 16/75 సెకండ్లకాలము. నిమేషార్ధము అందులో సగము 8/75 సెకండ్లకాలము. సూర్యకిరణములు 2202 యోజనాలు గడిచిపోతున్నాయి. ఒక సెకండుకాలములో 2202 x 75/8 యోజనాలు వెళ్ళగలవు. యోజనమంటె కొంతమంది ఎనిమిది మైళ్ళని చెప్పగా శ్రీ గొబ్బూరువారు సుమారు తొమ్మిదిమైళ్ళని అన్నారు. ఇప్పటికాలములో 187670 ఇంగ్లీషుమైళ్ళని లెక్కలుకట్టారు. ఈనాటి వారిలెక్కప్రకారం ఒక సెకనుకి కాంతి 186323 మైళ్ళని అంటున్నారు. ఎంతదగ్గరగా మనవాళ్ళు చెప్పగలుగుతున్నారో గమనించండి.

(9) సూర్యకిరణాలు తిన్నగా ఉంటాయని (**Light travels in straight lines**) చాలాకాలం క్రితంవరకు అనుకున్నారు. అది కాదు వంకరగా పోతున్నాయని నేడన్నారు. మనవాళ్ళీవిషయాన్ని అలంకారాలకు అందించారు. ఒకసంస్కృతశ్లోకంలో 'భుజగసమితా స్సప్తతురగాః'. సూర్యరథాన్ని ఏడుగుర్రాలు లాగుతున్నాయని అవి పాములు త్రాళ్ళతో కట్టబడ్డాయని పురాణకథలు. పాములు తిన్నగా పోవు. వంకరగా నడుస్తాయి. అట్లాగే సూర్యకిరణాలు తిన్నగాగాక వంకరగా పోతున్నాయని ఆలంకారికంగా చెప్పారు.

(10) సూర్యగోళవ్యాసం 8 లక్షల 67 వేల మైళ్ళని నేటి విద్వాంసులమాట. 'ఆకాశమధ్యస్థము భానువింబంబు లక్షయోజన విస్తృతంబు' అని శ్రీనాథుని అనువాదము.

(11) సూర్యునికి ఉదయంలేదు, అస్తమయంలేదని ఐతరేయ బ్రాహ్మణవచనం. "కదాచన స్తమేతి, నోదేతి" (3-44) దీనిని బట్టి విష్ణు మత్స్య పురాణాలు, ఎప్పుడూ ఉండేవాడికి ఉదయంలేదు, అస్తమయంలేదు, సూర్యుడు కనపడటం, కనపడకపోవడం, ఉదయాస్తమయాలుగా భావించాలని చెబుతున్నాయి.

"నైవాస్తమనమర్కస్య నోదయస్సర్వదాసతః
ఉదయాస్తమనాఖ్యం హి దర్శనాదర్శనం రవేః" — విష్ణు.2.9.16

(13) ధ్రువనక్షత్రానికి చలనం ఉన్నట్లు నేటివారంటున్నారు. వాయుపురాణం ధ్రువునకు భ్రమణం ఉన్నట్లుగానే చెప్పింది. (భ్రమతి-భ్రామయతే) నూనెగానుగమాదిరిగా తాను తిరుగుతూ మిగిలినవాటిని త్రిప్పుతుందని శ్లోకం. ప్రవహమను వాయువు కారణమట.

"తైలపీడాకరం చక్రం భ్రమత్ భ్రామయతే యథా
తథా భ్రమంతి జ్యోతీంషి వాతబద్ధాని సర్వశః — వాయు.52.88

(13) భూమి గోళాకారంగా ఉందని పూర్వగ్రంథాలు చెబుతున్నాయి. బల్లపరుపుగా ఉందని అనలేదు. ఆకాశమధ్యంలో నీరు, నిప్పు, గాలి, మట్టి అనే నాలుగుభూతాలతో ఉన్న భూగోళం వృత్తాకారంగా ఉంది.

"వృత్తభపంజరమధ్యే కక్షపరివేష్టితః ఖమధ్యగతః
మృజ్జలశిఖివాయుమయో భూగోళః సర్వతో వృత్తః"

(14) ఆకుల పచ్చదనానికి సూర్యుడు కారణమని, పండ్లు పండటానికి అదే కారణమని (Photo-synthesis) నేటివారు చెప్పినది ఋషి ఏనాడో కనుగొన్నారు.

"అర్కమర్చన్తి విప్రాః బృహద్ధరిస్థో భువనస్యాంతః .. పవమానో హరిత ఆవివేశ"

(15) భూమినుంచి ఏనాడో అంగారకగ్రహం విడిపోయింది. నిప్పులు విరజిమ్మేగ్రహం అది. అంగారకునిస్తోత్రంలో ఆ గ్రహాన్ని 'మహీపుత్ర'=భూమిపుత్రుడు అని పిలిచారు.

"అంగారక మహీపుత్ర భగవన్! భక్తవత్సల
నమోఽస్తుతే మమాశేష ఋణమాశు విమోచయ."

(16) భూమి వయస్సు ప్రొఫెసరు ఆర్థర్‌హోమ్సు తాను వ్రాసిన భూమివయస్సు (The age of the Earth) అనే పుస్తకంలో ప్రాచీన హిందూపండితులచే చెప్పబడినసంవత్సరాలను నేటి సైన్సు చెప్పేదానికి సరిపోతోందని అంటాడు. భూమి పుట్టిననాటి నుండి 1 7 కోట్ల కొన్ని చిల్లర సంవత్సరాలైనట్లు ప్రతి పంచాంగం లోను ఉంటుందికదా! సైన్సుప్రకారం 200 కోట్ల సంవత్సరాలంటు న్నారు. క్రైస్తవుల మతగ్రంథమైన ఓల్డుటెస్టమెంటునుబట్టి ఆర్చి బిషప్ ఉషర్ గారి లెక్కప్రకారం క్రీస్తుపూర్వం 4004వ సంవత్సరంలో అక్టోబరు 26న ఉదయం 9 గంటలకు సృష్టి జరిగినట్లు వారుచెప్పగా

ఇది తప్పనిచెప్పే శాస్త్రజ్ఞులను మతద్రోహులుగా పాశ్చాత్య దేశాలు లెక్కపెట్టాయని పై హోమ్సుగారు వ్రాశారు.

(17) ఇంకా కొన్ని శాస్త్రీయవిషయాలను వివిధ శాస్త్రాలు అందించాయి. వరాహమిహిరుడు వ్రాసిన బృహత్సంహిత ఒక విజ్ఞానసర్వస్వం. రాహువంటే చీకటికి అధి దేవతగాభావిస్తే తప్పు లేదని వ్రాశాను. కాని నేటి సైన్సు చదువుకున్న వారికి అనుగుణంగా చంద్రగతిలోని యామ్యోత్తరబిందువులే రాహు కేతువులని ఇతడం టాడు (5-15) భూకంపాలకు ఏవో కట్టుకథలుంటే వాటిని ఖండించి వీటికి పర్వతాలు కారణాలని భూమిని కదులునట్లుగాచేసేవి వాయువు, అగ్ని, ఇంద్రుడు (వర్షానికి అధిదేవత) వరుణుడని (జలాధి దేవత) అంటాడు. సప్తర్షి మండలానికి చక్రభ్రమణం (గుండ్రంగాతిరగడం) ఉందని, ఈ మండలం ఒక్కొక్క నక్షత్రంలో 100 సంవత్సరాలుం టుందని (13; 2, 4) అంటాడు. కొన్ని తోకచుక్కలు ఎక్కువసేపుం డనివి మంచి ఫలాలనిస్తాయని భిన్నమైనవిమాత్రమే కీడును కలిగిస్తా యని అంటాడు (11.8). శకునాలు, అవి చెడ్డవనుకున్నా, మంచివను కున్నా కేవలం సూచిస్తాయేతప్ప జరిగితీరుతుందని అనుకోనవసరం లేదని అంటాడు (86.5). చంద్రమండలంలో ఒకవైపువెలుగు, ఒక వైపు చీకటికి కారణం అతని భ్రమణకక్ష్యయే. (భారతి)

(18) "ఆర్యభట్టనే శాస్త్రజ్ఞుడు భూమి తనచుట్టూ తాను తిరుగుతున్నదని మొట్టమొదట చెప్పినవాడు. భూమిచంద్రుల నీడలే గ్రహణాలకు మూలమన్నాడు. చంద్రునికి స్వతస్సిద్ధంగా ప్రకాశం లేదని, సూర్యునికాంతి పడడంవల్లనే చంద్రునికి వెలుగని చెప్పాడు.

(19) భూమికి ఆకర్షణశక్తి ఉందని చెప్పినవాడు భాస్కరా చార్యుడు.

(20) టీకాల వైద్యం ధన్వంతరి చెప్పినట్లు అంగీకరిస్తున్నారు.

(21) దశాంశసంజ్ఞలను కనిపెట్టినవారు మనవారేనని జర్మన్ విద్వాంసుడైన ష్లెగల్ అభిప్రాయం. (చూ **Schelegal's History of Literature P-121**).

(22) లెక్కలలో సున్నను కనుగొన్న ఘనత మనదేనని ఇవి ఇతరదేశాలు గ్రహించాయని డబ్ల్యూ. డబ్ల్యూ హంటర్ అన్నాడు. **(Imperial Gazetter of India, P-129)** 32 స్థానాలవరకు లెక్కపెట్టడానికి వీలుండే సంఖ్యామానం కనుగొనడం ఆశ్చర్యకరం.

(23) గ్రీకుదేశస్థులకంటె హిందువులు బీజగణితంవిషయంలో చాలా కృషిచేశారని హంటర్ అంటాడు. (చూ **Imperial gazetter of India Vol. II**).

(24) బీజగణిత, రేఖాగణితాలను ప్రపంచానికి మొట్టమొదట అందించడమేగాకుండా వీటిని ఖగోళశాస్త్రంతో సమన్వయించే శక్తి ఆనాటి హిందువులకే ఉందని మోనియర్ విలియమ్సుగారి మాట. (చూ **Indian Wisdom 185 P**).

(25) పైథాగరస్ సిద్ధాంతం, యజ్ఞవేదుల నిర్మాణానికి ఉపయోగించే శుల్బసూత్రాలలో ఉందని దొరలు కీర్తించారు.

(26) శరవేగసిద్ధాంతం క్రీ. శ. 14వ శతాబ్దంలో పాశ్చాత్యులు వివరించగా 7వ శతాబ్దంలో వ్యోమావతిలో వివరింపబడింది. అట్టి వేగసిద్ధాంతం **(Rules of Impetus)**.

(27) నాగార్జునుని రససిద్ధాంతం, కణాదుని అణుసిద్ధాంతం, ఓడలనిర్మాణాన్ని చెప్పే యుక్తికల్పతరు వనే గ్రంథం, విమాననిర్మాణం, యుద్ధశాస్త్రం ప్రస్తావించిన భోజుని సమరాంగణసూత్రధారం, సూర్యకిరణప్రభావంగురించి వ్రాసిన భరద్వాజుని అంశుబోధిని, నీటిశక్తిన్ని అందించే అగస్త్యప్రకాశిక, అత్రిమహర్షి వ్రాసిన ఓషధీ

శిల్పం, పదార్థవిజ్ఞానానికి సంబంధించిన బోధాయనుని ధాతుసర్వస్వం, దీపవివేకం, అంగిరసుడు వ్రాసిన మేఘోత్పత్తి, నారదుడు వ్రాసిన ధూమప్రకరణం, శాకటాయనుని లోహసంగ్రహం, లోహతంత్రం, ఫొటోగ్రఫీకి చెందిన భరద్వాజుని రూపాకర్షణతంత్రం, వైద్యానికి సంబంధించిన చరకం, సుశ్రుతం - ఇట్లా కొన్నివందల పుస్తకాలు భారతీయవిజ్ఞానవైభవాన్ని చాటుతున్నాయి. ఢిల్లీలోని ఇనుపస్తంభం ఇంకా త్రుప్పుపట్టకపోవడం, గోల్కొండకోటలోని శబ్దప్రసారపద్ధతి, అజంతాగుహలలోని చిత్రాలు, అనేక దేవాలయాలలోని సంగీతస్తంభాలు మొ॥ వాటిని చూస్తూఉంటే ప్రాచీనభారతీయులు ఎంత ముందంజవేశారో తెలుస్తుందికదా."

(చూ విశ్వహిందు)

(28) మహాసముద్రంలో ప్రయాణంచేస్తున్నపుడు నావలకు ఇనుపమేకులు వాడరాదని, సముద్రంలో అయస్కాంతశిలలుంటాయని గుర్తించినవాడు భోజుడు.

(29) మనకు కనబడేసూర్యుడేకాక పెక్కుమందిసూర్యులున్నారని నేటిసైన్సు చెప్పగా ఏనాడో అరుణమంత్రం ఆ విషయాన్ని చెప్పింది "సప్తదిశో నానాసూర్యాః"

(30) కాలము, ఆకాశము అనంతాలని ఉపనిషత్తులలో ఉన్న మాట నేటిసైన్సు అంగీకరిస్తోంది.

(31) పురాణాలలో చెప్పిన అవతారాలవరుస జీవి పుట్టుకలోని దశలను తెల్పుతున్నాయని, ఇవి క్రమపరిణామదశకు పాఠ్యగ్రంథాలుగా ఉన్నాయని ఎమర్సన్ అంటాడు.

"All Science is transcendental or else passes away. Botany is now acquiring the right theory - the Avataras of Brahman will presently be the text - books of natural history."

మత్స్య, కూర్మ, వరాహ, నృసింహ, వామనాది అవతారాలు సృష్టిక్రమాన్ని సూచిస్తున్నాయని వ్యాఖ్యానించాను.

(32) ప్రపంచం భిన్నంగా కనపిస్తున్నా అందులోదాగిన తత్త్వం ఒకటేనని మనవాళ్ళనగా నేటి భౌతికశాస్త్రం దానిని అంగీకరిస్తోంది. జాన్‌వీలర్ అనే శాస్త్రవేత్త, చూడబడేది, చూసేవాడు అనే భేదం లేదని సాక్షి అనేమాటకుబదులు పాల్గొంటున్నవాడు అనే పదం ఉంచడం సబబని అంటాడు. Observer కు బదులుగా "We have to put in its place the new word 'participator'. In some strange sense the universe is a participatory universe" దీనినే రెండుఉంటే చూసేవాడని, చూడబడేదని ఉంటుందని, అంతా ఆత్మయైనప్పుడు ఎవడుదేనిని చూస్తాడని ఉపనిషత్తు చెబుతోంది.

(33) పరమసత్యం మనబుద్ధికి అందేదికాదని, ఇంద్రియాతీతమని, అంటే అక్కడకు కన్ను వెళ్ళలేదు, వాక్కుపోలేదు, మనస్సు దానిని పొందలేదని, అది చెప్పబడేదికాదని ఋషులు గానంచేశారు. దీనినే ఐన్‌స్టీన్ మహాశయుడు 'స్వీయచరిత్ర'లో ఇట్లా అంటాడు. (Atomic Physics గురించి)

All my attempts to adopt the theoretical foundation of physics to this (newtype of) knowledge failed Completely. It was as if the ground had been pulled out from under one, with no firm foundation to be seen anywhere upon which one could have built."

(34) ద్రవ్యం (Matter) ఇంకా ఖచ్చితంగా నిర్వచింపబడలేదు. ద్రవ్యాన్ని కిరణాలమాదిరిగా ప్రకాశించేదని, ప్రసరించేదని అంటున్నారు. సి. వి. రామన్‌గారు శబ్దానికి సంబంధించిన అత్యంత అల్పపరమాణుసముదాయంకూడా ద్రవ్యంలో ఉంటుందని అన్నారు. అన్నిసిద్ధాంతాలు కలిపితే అందులో ఉష్ణం, కాంతి, కాంతిప్రసరణం

...ం, విద్యు..., అయస్కాంతశక్తి అన్నీ ఉంటాయని తేలుతోంది. ... పదార్థాంతంలో అణువులు ద్రవ్యాలుగా లెక్కింపబడ్డాయి. ... (ఆకాశం మనస్సు) అంశులోనే ఉన్నాయి. కపిల ... రజస్సు, తమస్సు అనే మూడు గుణాలలో ప్రకృతిని ...న్నాడు. అతని సిద్ధాంతం ప్రకారం ద్రవ్యం, శక్తి, మనస్సు, ఈ ... ఉంటాయి. పై సైన్సు మాటలకు, ఋషుల మాటలకు ... గమనించండి.

(31) గ్రహగతులు చూసి ఏమాత్రం వీసంఎత్తు అయినా; ... ప్రపంచం మరొకవిధంగా ఉండేదని, దీనికంతా ఏదోఒక మహాశక్తి కారణమని న్యూటన్ ముగిసిపోతాడు.

"A most beautiful system .... could only proceed from the counsel and dominion of an Intelligent and powerful Being" ప్రపంచం అంతమా? అనంతమా? అని అడిగితే ఇది అంతమని, ఈశ్వరుడే అనంత ... (చూ Scientific American cosmology 1 P-20) ప్రళయంలో ఈవిశ్వమంతా లీనమైపోతుందని, భయంవల్లనే సూర్యచంద్రాదులు ఒక మహాశక్తికిలోబడి సంచరిస్తున్నారని మనవాళ్లు చెప్పేమాటలకు, పై మాటలకు పోలికలేదా! ఒక మాట. యజ్ఞవల్క్య గార్గిసంభాషణను చూడండి.

(32) ఐన్‌స్టీన్ మహాశయుడు $E=mc^2$ అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. E అంటే శక్తియని, M అంటే పదార్థమని, C అంటే కాంతివేగమని, శక్తికన్న ద్రవ్యం భిన్నంకాదని" అన్నాడు. శక్తిని ద్రవ్యంగా మార్చవచ్చని సూర్యుని ద్రవ్యం శక్తిగా మారు..., భూమిపై శక్తి ద్రవ్యంగా మారుతోందని అంటారు. ఆ శక్తిని బ్రహ్మమని అంటాం మనం. సముద్రంకన్న తరంగం ఎట్లా భిన్నంకాదో ఆ ఈశ్వరుడే ప్రపంచంగా మారుతున్నాడంటాం.

ఈ ప్రకృతికి ఆధారభూతమైనదేది? ఒక పరమసత్యమే. దానిని మీరు ఏపేరుపెట్టిపిలిచినా నాకిబ్బందిలేదని వైట్ హెడ్ అనే శాస్త్రజ్ఞు డంటాడు.

"What is the status of the enduring stability of the order of Nature? There is the summary answer, which refers Nature to some greater Reality standing behind it This Reality occurs in the history of thought under many names. The absolute Brahman, the order of Heaven, God" — Science and the Modern world

(37) నాదబ్రహ్మనుండి లేదా శబ్దబ్రహ్మం నుం [illegible] అంతా వచ్చిందని మనం అన్నాం. నేటిసైన్సు, [illegible] తరంగ శక్తిరూపంలో ఇమిడిఉందని అంటో[illegible].

(ఆధారం - శ్రీ గొబ్బూరు, శ్రీ ఆదం [illegible] నానీపల్కీవాలా మొ|| వారి రచనలు, భారతి).

(4) ఆచారాలకు అర్థముందా?

ఈ ప్రశ్న నాలుగు వచ్చీరాని ఇంగ్లీ [illegible] వారు సాధారణంగా వేస్తూఉంటారు. [illegible] వచ్చే ఆచారాలను ఉప [illegible] అని ఉపదేశిస్తారు. [illegible] అర్థాన్ని నేను సమకూర్చిన దినచర్యలో వ్రాశాను. ఇం [illegible] కొంత వివరణ ఉంటుంది.

తులసి - తులసి నెందుకు పూజిస్తారు? [illegible] మాత్మను పూజించడం ప్రధానం. ఇంకా ఆరోగ్య [illegible] ఇందులో ఉన్నాయి. మంచుగడ్డలో శవం [illegible] తులసివనంలో ఉంచిన శవంకూడా కొంతకాలం [illegible] ఉంటుందని నేటిశాస్త్రజ్ఞులు ఋజువుచేశారు. [illegible] తీర్థం ఇస్తారు. వాతాలను, కఫాలను పోగొడు [illegible]. చలిజ్వరం తగ్గిస్తుంది. మలేరియావంటిరోగాలు పోతాయి. దీ [illegible] గాలి సోకితే అనే

రోగాలు పోతాయికనుకనే దీని కాండంతో తయారుచేసిన పూసల దండను ధరిస్తారు. నీళ్ళలో దీని దళాలువేసి త్రాగండి.

మారేదు - మారేదుదళాలతో శివుణ్ణి పూజిస్తూఉంటాం కదా! దీని ఫలాలు లోపల, బయటఉండే అశుచిని పోగొడుతుందని మనం నిత్యం పారాయణచేసే శ్రీసూక్తంలో ఉంది. (అ) ఈ పండు లోని గుజ్జు రక్తగ్రాహిణిని పోగొడుతుందని, కుష్ఠురోగాన్ని దగ్గరకు రానీయదని వైద్యం అంటోంది. తోటలలో వేప, తులసి, బిల్వ వృక్షాలను నాటాలని ఋగ్వేదమంత్రం. వాతావరణకాలుష్యం పోవాలని నేడు బిగ్గరగా మాట్లాడేవారు ఈ విషయాన్ని బాగా ఆలో చించాలి. గర్భాలయం తలుపులుబిగించినా, ఈ దళాలు లోపల ఉం డడంవల్ల మర్నాడు దుర్వాసన కొట్టడంలేదు. కనుక ఇది గాలిని శుభ్రంచేస్తుందనడంలో సందేహం ఎందుకు ?

గ్రహణాలు - దర్భలు - విక్రమ్ సారాభాయి పరిశోధనా కేంద్రం (ఎస్. ఎన్. వైద్యశాల సహకారంతో) ఎన్విరాన్ మెం టల్ బయాలజీవిభాగంవారు ఆమధ్యవచ్చిన సంపూర్ణ సూర్య గ్రహణ సందర్భంలో సూర్యకిరణాలుసోకితే నీటిశ్రేష్ఠత తగ్గిందని ఋజువైందని, దర్భలు గ్రహణసమయంలో తులసిదళాలకంటె నీటిని శుభ్రంచేస్తాయని గ్రహించినట్లు పత్రికలవార్త. అప్పుడు నిలువఉన్న నీటిని త్రాగకూడదనడానికి ఊరగాయలపై దర్భలువేసేఆచారానికి అర్థం ఉన్నట్లు స్పష్టం అవుతోందికదా. (చూ · ఈనాడు 2-3-80)

గ్రహణం - ఉపవాసం - ఈ సమయంలో జంతువులుకూడా మాంసం ముట్టుకోవని జయపూర్ జంతుప్రదర్శనశాలలో ఋజువై నట్లు 20-6-1955నాటి ఆంధ్రప్రభవార్త.

గ్రహణాలు-గర్భిణీస్త్రీలు :- గ్రహణం పట్టినపుడు గర్భిణీ స్త్రీలు బయటకురాకుండా లోపల ఉండాలని, కదలకుండా ఉండాలని

అంటారు. ఆ మధ్యవచ్చిన సూర్యగ్రహణంలో కొన్ని కొన్నిజంతువులపై పరిశోధన చేశారు. రేడియోధార్మికవాతావరణప్రభావానికి లోనైన కడుపులోఉన్న ఎలుకలపై పరిశోధన జరిగింది. డా॥ అపర్ణా సక్సేనాగారు దీనిని నిర్వహించారు. కొన్ని చిన్న చిన్నపిల్లలను పెట్టడం, వికారంగా పుట్టడం, కొన్ని గర్భస్రావంతో ఉండడం, ఎముకలలో, మజ్జలోకూడా వికారం ఏర్పడినట్లు ఋజువుచేశారు. అట్లాగే ఉల్లి, జొన్న మొ॥ వాటిల్లోకూడా మార్పులు కనబడ్డాయట. డా॥ ఎస్. పి. గోస్వామి, డా॥ ఉమాగోస్వామి పరిశోధనల ప్రకారం కొన్ని సముద్రజంతువులలోకూడా వికారాలు కనబడ్డాయని పత్రికలలో పడింది. అపుడు ఎక్స్‌కిరణాలు వృద్ధిపొందుతాయని అది హాని కలుగచేస్తుందని (Cosmic Radiation) అంటున్నారు. రూపాన్ని గ్రహించే ఏ సూర్యరశ్మి పడితే ఉందో,అదే ఫొటోగ్రాఫ్‌లో ఉన్న నెగెటివ్ ఫిల్ముకు సోకితే రూపాన్నిగ్రహించేశక్తి పోతుంది. అట్లాగే గ్రహణసంబంధమైన తేజస్సుఅపరిపక్వదశలోఉన్న గర్భంలో ఉన్న శిశువుమీద పడినపుడు ఆయాభాగాల అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుందని ఎందుకనుకోకూడదు? (చూ పండుగలు)

ఉపవాసాలు .- అంటే పరమేశ్వర సమీపంలో ఉండుట. అమావాస్య, పూర్ణిమలలో చంద్రాకర్షణవల్ల వాతకఫాదులు వృద్ధిపొందుతాయి. ఆ తిథులలో సముద్రజలానికి ఆటుపోటులు చూస్తున్నాంకదా! అట్లాగే మనశరీరంలోఉన్న రక్తం,మనస్సులు జలపదార్థాలేకదా! కనుకనే రోగప్రకోపంకూడా అమావాస్య పూర్ణిమలలో ఎక్కువ ఉంటుంది. పిచ్చివాని పిచ్చి ఆ తిథులలో ఎక్కువకావడం తెలిసిన విషయమే. రక్తమనః ప్రకోపాలుంటాయికాబట్టి, వాత, కఫాదుల వృద్ధి ఉంటుందికనుక మితాహారాన్ని, లేదా ఒంటిపూట భోజనాన్ని నియమించడంలోని అర్థాన్ని గుర్తించండి. ఆ రోజు

లలో స్త్రీతో సంహారసుఖంకూడా వద్దనడంకూడా అందువల్లే. వేదంలో దీనికాధారం ఉంది. అనాడుకూడితే ఇంద్రియరహితులౌతా రని ఆ మంత్రానికి అర్థం (అ)

తూర్పుతిరిగి జపలెపాదులు – నిద్ర ?

ప్రతికర్మకు తూర్పుకు తిరగండని అంటూ ఉంటారు. ఉత్త రంగా తిరిగి తింటే నాడులద్వారా విద్యుత్ప్రవాహం మిక్కిలివేగంగా విస్తారంగా ఉంటుంది. ఉత్తరంవైపు తిరుగవద్దని ఇది ఆయుర్దా యాన్ని తగ్గిస్తుందని, తూర్పువైపునకే తిరిగి నుంచడం మంచిదని డా॥ జార్జిస్టార్ వైట్‌గారి మాట (ఇ).

సమస్తమైన బ్రహ్మాండముయొక్క నడక ధ్రువంవైపు ఉండ డంచేత, ధ్రువంయొక్క ఉనికి ఉత్తరందిక్కుగా ఉన్నందువల్ల బ్రహ్మాండంలోఉన్న భూగోళంలో ప్రవహించే విద్యుత్ప్రవాహం దక్షిణంనుండి ఉత్తరంవైపునకు ప్రసరిస్తోంది. ఈ కారణంవల్లనే దిక్సూచియంత్రపుమధ్యనున్న అయస్కాంతపుముల్లు ఎప్పుడూ ఉత్తరదిక్కునే సూచిస్తోంది. కాబట్టి తూర్పువైపున తలపెట్టి నిద్రిం చడం ఉత్తమం.

కరచాలనం, దృష్టిదోషం :–

ఒకరిచేతిని ఒకరు ముట్టుకున్నా అనేకక్రిములు ఒకరినుండి మరొకరికి సంక్రమిస్తాయని హెలన్ దొరసాని ఋజువుచేసింది. మనం పెట్టే నమస్కారంలో ఈ బాధలేదు. కరచాలనం మనసంప్రదాయం కాలేదు. దూరంగా ఉండండని ఆచారాలను పాటించేవారిని వెక్కి రించేవారీ చిన్నవిషయాన్ని గుర్తించినా చాలు (ఈ).

మనచేతులద్వారా, కండ్లద్వారా, పాదాలద్వారా ఆకాశశక్తి Ethereal fluid) ప్రవహిస్తోందని శాస్త్రవేత్తలంటున్నారు. అది

తలనుండి, మనోవృత్తులనుండి, స్నాయువులవెంబడి ప్రవహిస్తోందని శ్లైమేరియన్ దొరగారిమాట (ఉ) ఒక్కొక్కరిచూపు, స్పర్శ, భావన అపకారం చేస్తాయని, కొందరివి ఉపకారం చేస్తాయన సిద్ధాంతంపై ఈ మడి, దడి ఏర్పడ్డాయి. తల్లి, తండ్రి, బంధువు, వైద్యుడు, పుణ్యాత్ముడు, హంస, నెమలి, చిలుక, చకోరపక్షుల చూపులు భోజనం చేసేటప్పుడు ఉత్తమమని, అన్నదోషాన్ని పోగొడతాయని, హీనులు, దీనులు, ఆకలిగా బాధపడేవారు, నాస్తికులు, నపుంసకులు, కోడి, పాము, కుక్క, మొ॥ నవి చూస్తూఉంటేగా తినకూడదనే శ్లోకాలున్నాయి. చకోరపక్షి అన్నంలోని విషాన్ని ఇట్టే పట్టేస్తుందని మత్స్యపురాణం. విషాన్నంచూస్తే దానికండ్లలో మార్పు వస్తుందట, ఎర్రబడతాయట. పూర్వపురాణ గ్రంథాల్లో ఇవి ఉండేవని కావ్యాలలో వర్ణనలున్నాయి.

పండుగలు - ఆహారనియమాలు -

వినాయకచవితినాడు ఉండ్రాళ్ళు ఒంటికి బలాన్నిచ్చి మేహశాంతిని కలిగిస్తాయని, పిత్తదోషం పోతుందని వైద్యశాస్త్రం. ఇందులోవేసే బెల్లం దీర్ఘశక్తిని కలిగిస్తుంది. వాతపిత్తాలను పోగొడుతుంది. 21 పత్రాలు పూజలోకి రావడం అర్థం ఉంది. మారేడు, ఉమ్మెత్త, ఉత్తరేణి, తులసి, గన్నేరు, గరిక మొ॥ నవి అనేకరోగాలను పోగొడతాయి.

సంవత్సరాది-వేపపూత - మశూచి వసంతసంభవా, పాపరుజా అనే శ్లోకాలున్నాయి. మశూచి వసంతఋతువులో వస్తుంది కాబట్టి అది రాకుండా ఉండడానికి వేపపూత తినాలి.

(మా పండుగలు శ్రీ రాణి నరసింహచయనులుగారు)

ధనుర్మాసం - ఈ మాసంలో రాత్రి ఎక్కువగాఉండి పగలు తక్కువగా ఉంటుందికాబట్టి తగిన ఆహారంలేకపోతే రసాదిధాతువుల

కెండించి రోగాలను కలిగిస్తుంది. కాబట్టి ప్రొద్దున్నే భోజనంచేయడం, గోవుపిడకలమంటదగ్గర చలికాచుకోవడం, నలుగు ఆరోగ్యాన్నిస్తాయి. గోవుకి వర్చస్సును వృద్ధిచేసేగుణం ఉంది. సంక్రాంతినాడు గోధుమలు, మినుములు, చెఱకు తినడం మంచిది. నలుగు కఫాన్ని పోగొడుతుంది. వాతశ్లేష్మాలను నువ్వులనూనె పోగొడుతుందని వైద్యశాస్త్రం. 'ఉద్వర్తనం కఫహరం' 'తైలం వాతశ్లేష్మహరాణాం శ్రేష్ఠం' (పై పుస్తకంనుండి)

శయనఏకాదశి - ఉత్థానఏకాదశి :- ఈ తిథులలో విష్ణువు పడుకుంటాడని, లేస్తాడని అంటారు. విష్ణువు పడుకోవడం, నిద్రలేవడం ఏమిటి? మనమాదిరిగా ఆయన ఉంటాడా? జఠరాగ్నిరూపంలో ఉన్నవిష్ణువు ఆషాఢశుద్ధ ఏకాదశినాడు నిద్రిస్తాడు. భాద్రపదశుద్ధ ద్వాదశినాటికి వామనుడై పుడతాడు. వామనజయంతి ఈ మాసంలోనే ఉంటుంది. ఆషాఢమాసంనుండి జఠరాగ్ని మందంగా ఉంటుందికనుక చాతుర్మాస్యవ్రతాలు చేసి ఆహారంలో అనేకనియమాలు పాటిస్తారు. అగ్నిబలం తగ్గడంచేత వర్షాకాలంలో వాతం మొ|| నవి వృద్ధిపొందుతాయి. కాబట్టి ఆహారనియమాలేర్పడ్డాయి.
(పై పుస్తకంనుండి)

కార్తికమాసం-దీపాలు - వర్షఋతువులో భూమియొక్క ఆవిరిచేత గాలి చెడిపోయిఉంటుంది. ఇట్టిగాలిని పీల్చడంవల్లరోగాలు పుడతాయి. లక్క, పసుపు, అతివస మొ|| విషాన్ని పోగొట్టే ద్రవ్యాలను నిప్పుమీదవేసి పుట్టినపొగచే వాతావరణాన్ని శుభ్రం చేయాలని వైద్యగ్రంథాలు. (పై పుస్తకంనుండి)

ఈ మాసంలో పంటలు బాగా ఎదిగిఉంటాయి. రెక్కలపురుగులు పంటలపై పెట్టు గ్రుడ్లనుండి క్రిములుపుట్టి పంటలను నాశనం

చేస్తూ ఉంటాయి. ఆ రెక్కలపురుగులు దీపాలచే ఆకర్షింపబడి పంటచేలను వదిలిరావడంచే సస్యరక్షణ జరుగుతుంది. ఈ మాసంలో అరటిదొప్పలలో దీపం పెట్టి నీళ్ళలో వదులుతూ ఉంటారు. నీటిలో తేలే దీపాన్ని **Light trap** అంటారు. ఈనాడు వ్యవసాయశాఖ వారుకూడా ఈ విధంగా దీపాలు పెట్టండని రేడియోద్వారా ప్రచారం చేస్తున్నారు. (చూ. పూజాకుసుమాలు)

కాశీలో ఇష్టమైన పండునుగాని వదిలిపెట్టడం - పుణ్యక్షేత్రాలలో ఈ ఆచారం ఉంది. కామక్రోధాలను విడిచిపెట్టాలిగాని ఇవి వదిలితే ఫలంలాభమని వేళాకోళంచేస్తారు. నిజమే దానికి మొదటమెట్టు ఇది. నాలుకను అదుపులో పెట్టడానికి ఆచారం.

తలనీలాలీయ్యడం - కామంపై అదుపును సూచిస్తుంది. జుట్టుంటే తాను అందమైనవాడినని గుర్తిస్తాడు. ఆ భావాన్ని కొంత కాలమైనా పారద్రోలేది ఈ ఆచారం.

ఆవుపేడ - మధుకైటభుల మేదస్సువల్ల భూమికి మేదిని అనిపేరు వచ్చిందని, దానిని పవిత్రం చేయడంకోసం పేడతో అలుకుతారని నారదపురాణం. ఇది నమ్మనివారుకూడా ఈ మాటలను గుర్తించండి బ్రిటిష్ మెడికల్‌పత్రికలో డా॥ టి. స్టెఫనిడెస్ దీని గొప్పదనాన్ని గుర్తించారు. 1917లో మెసిడోనియాలో ఒకనికి పొత్తికడుపులో గాయం ఏర్పడింది. ఆవుపేడను కట్టాడట. పూర్తిగా రోగం నయమైందని తేలింది. స్పైన్ దేశంలో ఒకరకమైన జ్వరం **(puerperal fever)** పోగొట్టడానికి ఆవుపేడను కడతారట. రేడియో ధార్మికవాతావరణంనుండి **(Radiational hazards)** ఇది రక్షిస్తుందని రష్యాశాస్త్రజ్ఞులు కనుగొన్నట్లు వార్త. (చూ. భవన్స్ జర్నల్ 1-20-1974) ఇందులో రేడియం ఉందని వారు కనుగొన్నారు.

గంగాజలం :- ఒక ఫ్రెంచివైద్యుడు, డా॥ డి. హేవల్ దీనిపై పరిశోధన చేశాడు. కలరావ్యాధిఉన్న రోగి క్రిములను గంగా జలంలోవేసి కొన్ని గంటలు పూర్తిగా నశించాయని ఋజువుచేశాడు. ఒక బ్రిటిష్ వైద్యుడు డా॥ సి. యస్. నెల్సన్‌గారు ఒక చక్కని విషయాన్ని అందించారు. కలకత్తానుండి ఇంగ్లండునకు ప్రయాణం చేస్తున్నప్పుడు చాలా మురికిగాఉన్న హుగ్లీనది నీటిని తీసికొనివెళ్లి నప్పుడు ఇంగ్లండు వెళ్ళేవరకు నీరు శుభ్రంగా ఉంటోంది. కాని ఇంగ్లండునుండి తీసికొనివచ్చే నీరు నిలువఉండడంలేదని అంటాడు. విదేశాలలోకూడా కొన్ని చర్మరోగాలను పోగొట్టడానికి గంగాజలం వాడుతున్నారని ముహద్దిరమ్ జి. పి. రసియా వ్రాస్తున్నారు.

(మా భవన్స జర్నల్ 1-20-1974)

నిలువఉన్న నీటిని, కొన్నిరోజులు నిలువఉన్నపత్రాలను విడిచిపెట్టండి. కాని గంగకు, తులసికి చద్దిదోషం లేదని యమసంహిత అంటోంది (ఊ) దానినీరేకాదు. అందుపుట్టిన మట్టికూడా అనేకరోగాలను పోగొట్టి కాంతిమంతమైన దేహాన్నిస్తుందని భారతం (ఋ). ఇట్లా ఆ నీరు, దానిపైనుండివచ్చేగాలి, స్పర్శ, చివరకు నామస్మరణకూడా పాపాలను పోగొడతాయని పురాణాలన్న మాటలు పిచ్చిమాటలా? గంగ కేవలం నీళ్ళలా కనబడలేదు. అది ఋషులకు ఒక జ్ఞానప్రవాహంలా కనబడింది. "జ్ఞానప్రవాహో విమలాచ గంగా." భారతదేశంలో క్రిమిశాస్త్రజ్ఞులున్నారా? ఈ గంగలో ఇంతశక్తి ఉందని ఎట్లా కనుగొన్నారు? మనం కళ్లు తెరవనప్పుడు ఆ దేశంలో బ్రహ్మాండమైన నాగరికత ఉందని హాంకిన్స శాస్త్రజ్ఞుని పరిశోధనలగురించి మార్క్‌ట్వైన్ వర్ణించాడు (ఋా).

స్త్రీలు-రజస్వలాదోషం :- స్త్రీ బయటఉన్నపుడు దూరంగా ఉంచుతాం. ఆ రోజులలో ఆమెరక్తంలో "మెనోటాక్సిన్" అనే పదా

ర్థం ఉంటుందని, ఈ మెగాలివల్ల పువ్వులుకూడా వాడిపోతాయని **Schiek** దొరగారు పరిశోధన చేసినట్లు ఒక అమెరికాపత్రికలో 1921 మే మాసంలో ప్రకటింపబడింది. (ఇ)

తిలకం :- కనుబొమలమధ్యనున్న ప్రదేశాన్ని అవిముక్త క్షేత్రమని కూర్మపురాణం అంటోంది. భ్రూమధ్యంలో, నాభియందు, హృదయంలో, తలలో, సూర్యునియందు, కాశీయందు అవిముక్త క్షేత్రం ఉంది. (ఈ) దానిని గుర్తుచేయడమే దీని లక్ష్యం. కనుబొమలమధ్య కొంతమంది గంధంపెట్టి బొట్టు పెట్టుకుంటారు. ఇది చల్లదనాన్నిస్తుంది. మనస్సునకు, శరీరానికి చల్లదనం కలుగుతుంది.

శివునకు మూడవనేత్రం ఉందని నమ్ముతాం కదా! ఇది జ్ఞాననేత్రానికి గుర్తు. టిబెట్టులామాలు ఒక తాంత్రికమైనపద్ధతిచే [illegible]మైన శస్త్రచికిత్సచే దీనిని తెరుచునట్లు చేస్తారట. ఈ స్థానాన్ని [illegible] ఉండండని గుర్తుకోసం బొట్టు. చిత్కళకు గుర్తు. ఊర్ధ్వపుండ్రాన్ని ఒట్టి నుదిటి మధ్యస్థానం విష్ణుస్థానం. వైష్ణవులు ధరించే నిలువు బొట్లు త్రిమూర్తులకు, మూడువ్యాహృతులకు (భూః, సువః, [illegible]) మూడు వేదాలకు, మూడగ్నులకు, 3 అవస్థలకు, జీవాత్మ పరమాత్మ, అంతరాత్మలకు గుర్తులని వాసుదేవోపనిషత్తు. ఆపైన బొట్టువల్ల ఆకర్షణ కూడా ఉంది. విధవలకు ఆకర్షణతో నిమిత్తంలేదుకాబట్టి వారికి బొట్టు లేదన్నారు. లేజర్ కిరణాలను ఎర్రని కెంపుద్వారా పంపిస్తే ఎక్కువకాంతి వస్తోంది. అట్లే ఎర్రని కుంకుమబొట్టుపై సూర్యకాంతి ప్రసరించగా కనుబొమలమధ్యనున్న ఇడాపింగళనాడులు సూర్యకాంతిని గ్రహించి ప్రాణశక్తిని శరీరానికి అందిస్తాయి.

ఆధారాలు

అ: తస్య ఫలాని తపసానదన్తు మాయాన్త యాశ్చ బాహ్యా అలక్ష్మీః

(అ) నామావాస్యాయాం చ పౌర్ణమాస్యాం చ స్త్రియముపేయాత్
యదుపేయాన్నిరింద్రియః స్యాత్

(ఇ) చూ ధర్మవిజ్ఞాన్. (ఈ) చూ ధర్మవిజ్ఞాన్.

(ఉ) చూ . The mysterious power which operates through the hand — Kalpaka —

(ఊ) వర్జ్యం పర్యుషితం తోయం వర్జ్యం పర్యుషితం దలం
అవర్జ్యం జాహ్నవీతోయం అవర్జ్యం తులసీదళః

(ఋ) జాహ్నవీతీరసంభూతాం మృదం మూర్ధ్ని బిభర్తి యః
బిభర్తి రూపం సోఽర్కస్య తమోనాశాయ కేవలం

(ౠ) (More tramps Abroad - 343-344 Pages)

(ఌ) From the American Journal of Clinical Medicine, May 1921
(చూ ధర్మవిజ్ఞాన్)

(ౡ) భ్రూమధ్యే నాభిమధ్యేచ హృదయేచైవ మూర్ధని
యథాఽవిముక్తమాదిత్యే వారణస్యాం వ్యవస్థితం
(కూర్మ. 29.61)

(5) హోమాలవల్ల రోగాలు పోతాయా ?

అగ్నిహోత్రాలని, హోమాలని, యజ్ఞాలని, యాగాలని, ఏవేవో పేర్లుపెట్టి జనాన్ని మూఢవిశ్వాసంలోముంచి, తమ కడుపులు నింపుకోవడానికి బ్రాహ్మణులు పన్నినపన్నాగంతప్ప వేరేమీ లేదని కొందరి అభిప్రాయం. వీటినిమిత్తం కొన్నివేలు, లక్షలు ఖర్చుపెట్టేబదులు బీదలకు అన్నదానం చేయడం మంచిది. ఇది నేటి ధోరణి. మన సంస్కృతిని మనం మర్చిపోతున్నా కొంతమంది పాశ్చాత్యులు మనలను మేల్కొలుపుతూనే ఉన్నారు.

నిత్యం అగ్నిహోత్రంచేయడంవల్ల వాతావరణాన్ని ఒక సమస్థితిలో (Balance) ఉంటుందని, ఇది చెట్లకు, పక్షులకుకూడా సంతో

మం కలిగిస్తుందని, తుష్టిని, పుష్టిని సమకూరుస్తుందని, దీని భస్మంతో మందులు చేసుకోవచ్చని, పంటలు పండించుకోవచ్చని అమెరికాకు చెందిన యు. ఎస్. సత్సాంగ్ మాటూను ఖ్యారీరాత్నర్ దొర పేర్కొన్నారు. ఈ దొరగారు చేసిన పరిశోధనలనుసరించి ఫిబ్రవరి హిందూ (1981) పత్రిక ప్రకటించింది. 4-9-1981 ఇండియన్ ఎక్స్ప్రెస్ పత్రిక ఆస్ట్రేలియా దంపతులైన క్లాస్, మోనికా దంపతుల పరిశోధనలను ప్రకటించింది. భూమండలాన్ని ఆవరించి సమస్తప్రాణులకు ప్రయోజనం సమకూర్చే ఒక పల్చని వాతావరణపుపొర ఉంది. దానిని ఓజోమండలం అంటారు. దీనికి ఎటువంటిమార్పు కలిగించినా వాతావరణంలో విపరీతమైన మార్పులు వస్తాయని "Light towards divine path" అనే పుస్తకంలో శ్రీ వసంత పరంజిపే వ్రాశారు. రేడియోధార్మికధూళి, ధ్వని కాలుష్యం, విషవాయువుల ప్రభావంవంటి వాటినుండి మనం రక్షించుకోవాలని పత్రికలలో చదువుతున్నాం. పై వాటివల్ల పైనచెప్పిన ఓజోమండలానికి భంగం ఏర్పడుతోంది. పై వాటివల్ల వచ్చే దోషాలను పోగొట్టేది ఈ అగ్నిహోత్రవిధానమేనని పై దొరలు ఋజువుచేశారు. సప్తగిరిపత్రిక ప్రకటించింది.

యజ్ఞంవల్ల మేఘం, ఆ మేఘంనుండి వర్షం, ఆ వర్షంనుండి అన్నం, ఆ అన్నంవల్ల ప్రజలు పుడుతున్నారనే గీతావాక్యం ప్రసిద్ధం. యజ్ఞంవల్ల మేఘం ఏర్పడడం ఏమిటి? ఇది నేటిసైన్సు ఒప్పుకోదు. పొగ, వెలుగు, నీరు, గాలి (ధూమజ్యోతిస్సలిలమరుతాం సన్నిపాతః) యొక్క కలయికయే మేఘమని కాళిదాసు. సూక్ష్మమైన పొగ వేఘంగా ఏర్పడుతుందేమో! పరిశోధన చేయవలసిన విషయం. ఈ హోమం సూర్యుణ్ణిపొంది, సూర్యునివల్ల వర్షం ఏర్పడుతుందని మనుస్మృతి అంటోంది. ఇదీ నేటిసైన్సుకి అందడంలేదు.

ఛాందోగ్య ఉపనిషత్తులో (5 అధ్యా. 5 ఖండ) ఆనందగిరి, పౌరాణికులిట్లా అంటారని ఒకశ్లోకం ఉదాహరించారు (అ) యజ్ఞంవల్ల వచ్చే మేఘం ద్విజులకు (మొదటి మూడువర్ణాలకు) మంచిదని, దావాగ్నినుండిపుట్టిన మేఘం అడవులకు మంచిదని, శ్మశానంనుండి పుట్టినది అమంగళమని, అభిచారం (చేతబడి మొ॥) వల్ల ఏర్పడిన మేఘం, ప్రాణులను నశింపచేస్తుందని వ్రాశారు. హోమంలోవేసే నేయి, సమిధలు, ఓషధులు, రత్నాదులువల్ల ఒక అపూర్వశక్తి పుట్టి దేశం సుభిక్షంగాఉంచే మేఘాలవల్ల లాభంకలుగుతుందని పూర్వులు నమ్మారు. ఒక మిరపకాయ కుంపటిలో వేస్తే కొంతప్రాంతంవరకు దానిఘాటు ఉంటోందా లేదా? అట్లాగే అదీ అని ఎందుకనుకో కూడదు? పంజాబునుండి ఒకవ్యక్తి, ఇంగ్లండువెళ్ళి వరుణయజ్ఞం చేసినట్లు అక్కడ వర్షంకురిసినట్లు పత్రికలలో చదివాంగదా! 4, 5 సంవత్సరాలవెనుక తిరుపతిలో శ్రీ నారాయణజియ్యర్‌గారు సహస్ర హోమకుండ క్రతువును నిర్వహించడం, వెంటనే 3 రోజులవరకు కుంభవృష్టి కురవడం మొ॥ సంఘటనలు జరిగాయి. పత్రికలలో పడింది. అయినా యాంత్రిక తాంత్రికశక్తులను చిన్నచూపు చూడకుండా పరిశోధనలు చేయిస్తే క్షేమం.

ఆ ధా ర ం

అ: యజ్ఞధూమోద్భవంత్వభ్రమ్ ద్విజానాం చ హితం సదా
దావాగ్ని ధూమసంభూతమభ్రమ్ వనహితం స్మృతం
మృతధూమోద్భవంత్వభ్రం అశుభాయ భవిష్యతి
అభిచారాగ్ని ధూమోత్థం భూతనాశాయ వై ద్విజః.

(6) అతీంద్రియ శక్తులున్నాయా?

మనబుద్ధికందనివి, మనశక్తికిమించిన కొన్ని కొన్ని చిత్రవిచిత్రమైన సంఘటనలను చూస్తూఉంటాం. వింటూ ఉంటాం,

వీటినే అతీంద్రియశక్తులంటారు. ఇవేమీలేవు, ఉంటే చూపించండి, లక్షరూపాయల బహుమతి ఇస్తామని కొందరు సవాలుచేస్తూ ఉంటారు. ఈ శక్తులందరిదగ్గర ఉండవు. ఆ శక్తులున్నవాళ్ళదగ్గరకు వెళ్ళి ఆ సవాలుచేస్తే తెలుస్తుంది.

సరిగమలు రానివాడు ఎం. ఎస్. సుబ్బులక్ష్మిగారితో సభ పెడుతున్నా, రమ్మని సవాలుచేస్తే ఆమె రాకపోతే నాతో సంగీత సమాప్తిట్టని పిలుచుకొన్నట్లుంటుంది. ఇంకా శాస్త్రీయంగా చెప్పాలంటే ఒకవ్యక్తి తాను మహావాదినని అన్నాననుకోండి. అవతలివాడు, గుడ్డవిప్పి చూపిస్తేగాని నమ్మనన్నడం ఎట్టిదో పైవిషయమూ అంతే. వీరు నమ్మకపోతే ఆ సిద్ధులు చూపించేవారికి నష్టంలేదు. ఒకపనిమీద ఒకరిదగ్గరకు వెళ్ళినప్పుడు, భయభక్తులతో ఎట్లా వెడతామో అట్లాగే తెలుసుకోవాలనే జిజ్ఞాసతో, సాధనతో ఉన్నవారికి తెలుస్తాయిగాని కసితో, కపటంతో కర్రలుచేతపట్టేవారిని పట్టించుకోరు.

శారీరకభాష్యంలో శంకరులిట్లా అంటారు. దేవతలకు రూపాలున్నాయని, వారితో వ్యాసాదిమహర్షులు మాట్లాడినట్లుగా పురాణాలలో వింటున్నాం. ఇది అబద్ధమని ఈనాటివారంటే ఎలా? ప్రపంచంలో అనేకవింతలు జరుగుతూ ఉంటాయి. చిత్రవిచిత్రమైనది ప్రపంచం. ఈనాడు క్షత్రియుడు, మొత్తం ప్రపంచాన్ని పరిపాలించలేదంటే శాస్త్రాలలో రాజసూయయాగం ప్రస్తావన ఎందుకున్నట్లు? (సమ్రాట్టనే పదం ఎందుకున్నట్లు?) ఈనాడు వర్ణాశ్రమాలనియమాలు పాటించడంలేదు కనుక అనాడూకూడా లేదంటే ఎలా? ఆ నియమాలనుచెప్పి శాస్త్రాలు వ్యర్థంగా చెప్పాయా? అట్లాగే ఈనాటివారు చూడలేనంతమాత్రాన ఆనాటివారు దేవతలను చూడలేదనడంకూడా అటువంటిదే. పతంజలి, యోగశాస్త్రంలో, ఇష్ట

దేవతాసాక్షాత్కారం ఉంటుందని వ్రాశారు. అణిమ మొదలగు సిద్ధులుంటాయని వ్రాశారు. పంచభూతాలను జయించినవారు అనేక సిద్ధులను పొందవచ్చని వేదాలు చెబుతున్నాయని సుదీర్ఘంగా చర్చించారు.

ఏ అవతారపురుషుని జీవితచరిత్రచూసినా, ఏ మహాత్ముని జీవితం చూసినా వారుచెప్పే బోధనలకన్న ఈ శక్తులు జనాన్ని ఆకర్షించాయి. ఎందుకు చూపించినట్లు? మాయలో పడవేయడానికికాదు. దూడను దగ్గరకురమ్మంటే రాదు. దానికి పచ్చగడ్డిచూపిస్తే దగ్గరకు వస్తుంది. అట్లాగే కొన్నిశక్తులనుచూపించి, ఇదికాదని మహాశక్తిని చూడండని హెచ్చరించటంకోసమే వాళ్ళాపనులు చేస్తారు. రాజకీయావిరంగాలలో ఎట్లా మోసముంటుందో ఈ రంగంలోను మోసంచేసేవాళ్లున్నారు. శక్తులుచూపించేబాబాలను వెక్కిరించడం తేలిక. కాని వాళ్లు కొన్ని లక్షలమందికి ఆత్మశాంతిని అనుగ్రహిస్తున్నారు. అదీ అబద్ధం అంటావా? ఇంకొకడు ఆనందం అనుభవిస్తున్నానంటే లేదనిచెప్పడానికి మనకున్న అధికారమేమిటని ఎందుకు ఆలోచించరు? వాళ్లుచూపించేవి గారడీలన్నా, వారిపేరుతో ఉన్న వైద్యాలయాలు, విద్యాలయాలుకూడా గారడీయేనా? ఎందరో పతితులు, భ్రష్టులు, వ్యసనపరులు తమ జీవితాలను సరిదిద్దుకోవడంకన్న మించిన సిద్ధి ఏముంది? ఈ విమర్శించేవారు సంఘానికి తామెంత సేవచేస్తున్నామో ఆత్మవిమర్శ చేసుకుంటే మంచిది. సరే!

సిద్ధిమసూద్‌ఖాన్ అనే నవాబు శ్రీశ్రీశ్రీ రాఘవేంద్రస్వామివార్ని పరీక్షించాడు. ఒక పళ్లెంలో మాంసంపెట్టి దానిపై గుడ్డకప్పి స్వామికిచ్చాడు. వారు దానిపై నీళ్ళుచల్లగా పండ్లు,

పువ్వులుగా, మారాయి. ఆశ్చర్యపడి మంత్రాలయప్రాంతాన్ని (కర్నూలుజిల్లా) జాగీరుగా ఇచ్చాడు. అది కొన్నివందల ఎకరాల్ల భూమి. ఈనాములు రద్దుచేసేసందర్భంలో, దీనినికూడా కలుపుతుందామని ఈస్టిండియాకంపెనీవారు ప్రయత్నించారు. సర్ థామస్‌మున్రో విచారణాధికారిగా మంత్రాలయం వచ్చాడు. అంతకుముందే స్వామి సజీవసమాధిలో ఉన్నారు. సమాధినుండి స్వామి కనబడి ఇంగ్లీషులో మాట్లాడినట్లు, మంత్రాక్షతల నిచ్చినట్లు, దానిని వండి ప్రసాదంగాతిన్నట్లు గెజెట్‌లో ప్రకటింపబడింది. అది ఈనాటికీ ఉంది. ఏమంటాం!

రామణమహర్షిసందర్భంలో ఒక వ్యాసాన్ని వ్రాస్తూ 'థియోసాఫిస్ట్' జర్నల్ సంపాదకుడు ఎన్. రామకృష్ణన్‌గారు అరుణాచల స్వామి మహర్షి స్వామి రైపుచేసిన వ్యాసాన్ని చ్చేరని (4-5-1970 జర్నల్) ఆశ్చర్యపడ్డారు. అక్కడ రైపుచేసేయంత్రంగాని, చెప్పినపుడు వ్రాసే లేఖకుడుగాని లేరని పేర్కొన్నారు. ఇక షిర్డీసాయి, సత్యసాయి గురించి కొన్ని వేల కథ లున్నాయి.

'భారతీయసంస్కృతి ఔర్ సాధనా' అనే హిందీగ్రంథంలో డా॥ గోపీనాథకవిరాజ్ గారు యోగుల అలౌకికశక్తులగురించి పేర్కొన్నారు. శ్రీ వేదవ్యాసగారు వ్రాసిన సోవియట్ రష్యాలో ఆధ్యాత్మికపరిశోధనలపై పుస్తకాన్ని చూడండి. మనదేశంలో నేకాదు, ముఖ్యంగా రష్యాలో అనేకదేశాలలో అలౌకికవ్యక్తులున్నారు. రష్యాపరిశోధనలగురించి 4, 5 సంవత్సరాలు వెనుక బ్లిట్జ్ పత్రిక కొన్ని వార్తలపాటు ప్రకటించింది. ఉల్ఫ్‌మెస్సింగ్ ఒక ఆశ్చర్యకరమైన వ్యక్తి. అనుపమానిమని ప్రసిద్ధిపొందిన స్టాలిన్ ఎదుట, ఐన్‌స్టీన్, గాంధి, ఫ్రాయిడ్ వంటి మహాత్ములఎదుట అనేక అలౌకికశక్తులను చూపిం

చాడు. బ్యాంకు కోశాధికారి ఎదుట ఒక తెల్లకాగితం చూపించి దానిని చెక్ అని భ్రమింపచేయడం, 60వేల రూబుళ్ళను తీసికొని వచ్చి స్టాలిన్‌కి చూపించడంవంటి వాటిని కొన్నివందలు చేశాడు. అవతలవ్యక్తియొక్క మనస్సును తనఅదుపులో పెట్టడం బుద్ధికి అందేదికాదు. సాధనకు లొంగేది. రోజా అనే రష్యాయువతి పుట్టు గ్రుడ్డి. ఎదురుగా ఒకచిత్రపటాన్ని ఉంచితే చేతివేళ్ళసాయంతో చిత్రంలోఉన్న మనిషి దుస్తుల రంగుల్ని చివరకు మెడకు కట్టుకొనే 'టై' యొక్క రంగును చెప్పింది. సోవియట్ సైన్సు ఎకాడమీవారు అనేకమైన నిశితపరీక్షలు పెట్టినా నెగ్గింది. ఆమెయొక్క స్పర్శజ్ఞానం అతీతమని నిర్ధారణచేయక తప్పలేదు. అది కళ్ళులేనిచూపని, చర్మంతో దృష్టి అని రకరకాలుగా వర్ణించారు.

వాళ్లు మనిషిలో ఒక సూక్ష్మశరీరం ఉందని గ్రహించారు. కంటికి కనిపించని కాంతిని కిర్లియన్ అనే రష్యాశాస్త్రజ్ఞుడు ఫోటో తీశాడు. దానికే కిర్లియన్ ఫొటోగ్రఫీ అంటారు. మనుష్యులకేకాక ఈ సూక్ష్మశరీరం నోరూ వాయీలేని చెట్లకుకూడా ఉంటుందని ఋజువుచేశాడు. **Meritorious Inventor** అనే బిరుదును సోవియట్ రష్యాదేశం ఇతనికిచ్చింది. ఈ ఫొటోగ్రఫీని ఆధారంగాచేసి కొన్ని నేరస్థులను చాలా సులభంగా గుర్తుపట్టవచ్చునని, రోగాలను నిర్ణయించడంలోకూడా చాలా పనికివస్తుందని రష్యావారు ఋజువు చేస్తున్నారు. మనలోఉన్న ప్రేమ, ద్వేషం, కామం మొ॥వాటికి కూడా ఫొటోలు తీస్తున్నారు. రకరకాల రంగులలో అవి కనిపిస్తున్నాయి. ప్రతిప్రాణికి ఒక కాంతివలయం చుట్టూ ఉంటుందని ఆ ఫొటోగ్రఫీ ఋజువుచేస్తోంది. జడపదార్థంచుట్టూకూడా ఉంటుందని కూడా తెలుస్తోంది. కాబట్టి దీనిని ఆత్మయని భ్రమించరాదని ప్రసిద్ధనాస్తికులైన డా॥ కోవూరుగారు సవాలుచేశారు. అయితే

డా॥ జగదీశచంద్రబోస్, ప్రాణివర్గానికి, జడపదార్థాలకు తేడాలేదని అన్నింటా ఒకే ఒక చైతన్యం ఉందని, ఇది ఏనాడో ఋషులు 30 శతాబ్దాల వెనుక కనుగొన్నారని చెప్పి, ప్రయోగాలద్వారా ఋజువు చేసిన విషయాన్ని మర్చిపోకూడదు. **"How can we draw a line of demarcation and say, here the physical ends, and there the physiological begins ? Such absolute barriers do not exist "**

"**Bioplasmic energy** అని రష్యా, ఛెకొస్లోవేకియా శాస్త్రజ్ఞులు, ఒక ప్రాణశక్తి ఉందంటున్నారు. ఆధునిక శాస్త్రజ్ఞులు ఘనపదార్థాన్ని ఘనపదార్థంగా భావించడంలేదు. కంపనాలుగా అణువుల సముదాయంగా భావిస్తున్నారు. డా॥ గెన్నడీ సెర్జియేవ్ అనే రష్యా శాస్త్రజ్ఞుడు ఒక యంత్రాన్ని కనుగొని జడపదార్థాలలో కూడా ఈ ప్రకంపనలను చూపిస్తున్నారు. **"Energy can never be destroyed. Therefore, our energy imprints are preserved, technically, for all eternity",**

1958లో **Peter Hurkos**ను, ఇంగ్లాండ్ కాంగ్రెస్వారు (ప్ర. 79) కలిసిపోయిన వస్తువులను ఒక పెట్టెలో పెట్టి ఇందులో ఏముందో చెప్పాలని సవాలు చేయగా వాటినిగూర్చి చెప్పినట్లు వార్త. (సాగా మిత్ర . 1983 జనవరి) మనిషి చిత్రపటాలను చూసి వారి స్థితిగతులను చెప్తున్నాడు. అంటే శక్తికి నాశనం లేదన్నమాట. ఆ శక్తిని చూపిస్తున్నాడు క్లిరియన్. కనబడే స్థూలశరీరం కాక, సూక్ష్మశరీరం కూడా ఉందని మనం అన్నాం. రెంటికీ పోలికను గమనించండి.

కీరో అనే వ్యక్తి ఒక గొప్పసాముద్రికవేత్త. 1928లో న ప్రపంచభవిష్యత్తు (**World predictions**) అనే పుస్తకం వ్రాశాడు. అందులో అనేక సంఘటనలను పేర్కొన్నాడు. బ్రిటిష్ ప్రభుత్వంలో సేనాధిపతిగా పనిచేసిన లార్డ్ కిచ్‌నర్‌కి జలగండం ఉందని, బెల్జియం రాజు లియోపాల్డుకి రాజ్యం పోతుందని, ముందుగా ఫలానాలో జు

విక్టోరియామహారాణి చనిపోతుందని, ఇరాన్ రాజులపై హత్యాప్రయత్నాలు, భారతదేశవిభజన, స్వాతంత్ర్యంరాక, ఇజ్రాయిల్ రాబోవు సంవత్సరాలలో అగ్రగామిగా ఉంటుందని ఎన్నో విషయాలు పేర్కొన్నాడు. [illegible] ఆస్కార్ వైల్డు మరణాన్ని, బోయర్ యుద్ధం, ఇటలీ హంబర్టు రాజు మరణాలవంటివి ముందుగానే ఊహించాడు. ఋజువయ్యాయి.

అమెరికాలో డిక్సన్ సతి, కెన్నడీగురించి, అతనిహత్యగురించి, రష్యాదేశం, రోదసిలో ఉపగ్రహం ప్రయోగించడాన్ని, కృశ్చేవ్ ఎంతోకాలం పదవిలో ఉండడని ముందుగానే ప్రకటించింది. 17వ శతాబ్దంలో మదర్ షిప్టన్ అనే యోగిని, ప్రపంచభవిష్యత్తు గురించి చెప్పింది. సెప్టెంబరు 1965లో రీడర్స్ డైజస్టు పత్రికలో డిక్సన్‌సతి వ్రాసినవి జరిగాయి. (చూ. మనదేశము సంస్కృతి). 1508లో పుట్టిన నాస్ట్రడామస్ అనే యోగి, రెండవ హెన్రీమరణాన్ని, ఫ్రెంచి విప్లవాన్ని, లూయిస్ మరణాన్ని, లండన్‌లో వ్యాపింపబోయే ప్లేగువ్యాధిని, నెపోలియన్ ఉత్థానపతనాలను, రెండుప్రపంచయుద్ధాలను ఏనాడో ఊహించాడు.

ఈ అతిలోకశక్తులగురించి రష్యావారు చాలా పరిశోధనలు చేస్తున్నారు. " **Psychic Discoveries Behind the Iron Curtain** " "**New Soviet Psychic Discoveries**" గ్రంథాలలో హెన్రీక్రిస్, విలియం డిక్ ఇక్కెంటిని పేర్కొన్నారు. నినాకులాజినా అనే రష్యా వనిత 500 గ్రాముల బరువుగల 'వస్తువుల్ని' మానసికశక్తి ద్వారా కదల్చగలదు. (చూ. మిర్రర్. జనవరి 1983). అమెరికాకుచెందిన **Ingo Swana, Petprice** అనేవారు కాలిఫోర్నియా **Standard Research Institute**లో రష్యా, చైనా రహస్యస్థావరాలను తమ మానసిక శక్తి ద్వారా కనుగొన్నప్పుడు తమరహస్యాలు బట్టబయలయ్యా

యని ఒక సెక్యూరిటీ ఆఫీసరు గోలపెట్టాడు. "Hell, there is no security left" (ఆంధ్రపత్రిక)

2-10-1960 భవన్స్ జర్నల్‌లో శ్రీ కె. ఎమ్. మున్షీగారు నిమెకరోలిబాబా గురించి స్వానుభవాన్ని పేర్కొన్నారు. ఉత్తర ప్రదేశ్ గవర్నరుగా మున్షీ అవుతారని పాండేగారికి చెప్పడంవంటివి అనేకం. జగద్గురు పూరీశంకరస్వామి ఒక చిత్రమైనవిషయంచెప్పారు. (10-1-1971 ఆంధ్ర పత్రిక). ఫ్రాన్సులో ఒక బాలిక మాతృభాష సరిగ్గా మాట్లాడలేదు. ఆమెకు జ్వరం వచ్చింది. కొన్ని నెలలు తెలియని స్థితిలో మంచంమీద పడిఉంది. ఒకనాడు అప్రయత్నంగా మాట్లాడింది. కొన్నిమాటలు జర్మన్, హిబ్రూ, ఆఫ్రికాలలో ఉన్న కొన్నికొన్ని భాషాపదాలు, ఇట్లా అనేక భాషలను మాట్లాడింది.

అజీత్ సింగ్ జబ్బాల్, రాయపూర్‌లో జనంముందు మానసిక శక్తి ద్వారా అదృశ్యకిరణాలను ప్రసరింపచేసి ఒక దూదివత్తిని వెలిగించాడు. ప్రమిదలో వత్తి ఉంది. నూనె లేదు. దూది కాలినవాసన కూడా వచ్చింది. (ఈనాడు. 5-9-'80)

మనదేశంలో హిప్నాటిజమ్, మెస్మరిజమ్‌వంటి వశీకరణ విద్యలుండేవి. ఈజిప్టులో కూడా ఉండేవి. వీటిని వారు **Sleep Temples** అంటారట. హిప్నాటిజంను కేసులలో ఒకకళగా వుండే విషయంలో బ్రిటన్‌లో నిషేధింపబడింది. అయితే దీనిని ఒక వైద్యంగా 1955 బ్రిటిష్‌వైద్యసంఘం, 1958లో అమెరికా వైద్య సంఘం గుర్తించాయి. మత్తుమందులేకుండా శస్త్రచికిత్సలు దీనివల్ల సాధ్యం. అనేకరోగాలను కుదురుస్తున్నారు. గ్రహణశక్తిని పెంపొందించుకొనే వారికికూడా ఇది ఉపయోగపడుతుందని డా॥ వాన్ పెల్ట్ (ఈ వైద్య సంఘాధ్యక్షులు) అంటున్నారు.

శృంగేరిపీఠాధిపతులైన నృసింహభారతీస్వామి, శ్రీ. చంద్రశేఖరభారతీస్వామివంటి మహాత్ముల జీవితాలలో అనేక ఆశ్చర్యకర సంఘటనలు జరిగాయి. పాల్ బ్రంటన్ వ్రాసిన A search in secret India' వంటి పుస్తకాలను చదవండి. నరసింహస్వామి అనే యోగి సయనైడ్ మింగినా చావకపోవడాన్ని చూసి డా॥ సి. వి. రామన్ వంటివారు ఇది సైన్సుకి అందడంలేదన్నారు. ఆ పుస్తకంలో ఉంది.

చివరిమాట - బజారులో నకిలీబంగారం సరుకులు ఎక్కువ. అసలుబంగారం ఏ ఒక్క చోటునో ఉంటుంది, అట్లాగే నకిలీయోగులు హెచ్చు. అసలు యోగి లేడంటే ఎలా? సిద్ధపురుషుడు ఈ సవాలు చేసేవారిని పట్టించుకోడు. నకిలీవాళ్లు సవాలుచేసేవార్ని చూసి ఎక్కడికో పారిపోతారు. 24 కేరట్ల బంగారం లేదంటే ఎలా? శక్తులను చాలామంది చూపించరు. పైదూడ - పచ్చగడ్డిపోలికమాదిరిగా కొంతమంది చూపిస్తారు.

(7) దేవాలయాలపై బూతుబొమ్మలా ?

పరమపవిత్రంగా భావింపబడే ఆలయాలపై బూతుబొమ్మలేల ? సందేహం. మసీదులపైగాని, చర్చిపైగాని, గురుద్వారాలపైగాని ఎక్కడా లేవు, మనఆలయాలపై ఎందుకున్నట్లు? అయినా ఆ సేతుహిమాచలంలోఉన్న అన్ని ఆలయాలలోను లేవు. కొన్నింటిపై ఉన్నాయి. కారణం పూర్తిగా తెలియకపోయినా క్రిందటి అభిప్రాయాలను మీ ముందుంచుతున్నా.

(1) శిల్పులు తమ శిల్పసౌందర్యానికి దిష్టిదోషం తగులకుండా ఈ బూతుబొమ్మలను ప్రధానంగా ఒకిన్నా ఆలయాలలో చెక్కి ఉట్లు ఒక అభిప్రాయం. (చూ. చ. **T. Elmore, Dravidian Gods in Modern Hinduism**) ఇది అంత తృప్తికరంగాలేదు.

పోనీ ఒకబొమ్మను చెక్కి వుంచారు. కొన్ని ఆలయాలలో చాలా ఉన్నాయి కదా!

(2) ఇది మామూలు జనాన్ని ఆకర్షిస్తుంది. ఏదో ఒకవిధంగా భగవంతుని మందిరానికి రావడానికి వీలు కలిగిస్తుంది. ఈ మిషతోనైనా వస్తాడని మరొక వాదం. (చూ. **Alain Danielow, article in Margd, 1948**). ఇదీ రుచించడం లేదు.

(3) ఇది సాధకుని లేదా భక్తుని పరీక్ష చేస్తాయని మరొక వాదం. టిబెట్టులో లామాలకు కొన్ని పరీక్షలు జరుగుతాయట. కేవలం వివిధ భంగిమల్లో ఉన్న బొమ్మలను చూపించి మనస్సు చలించిందో లేదో అని పరీక్ష చేస్తారట. ఆపైన నగ్నంగా స్త్రీలను చూపిస్తారు. కొంతకాలం ఈ పరీక్ష కొనసాగుతుందట. మనస్సులో వికారాలు లేనప్పుడే దీక్ష ఇస్తారట. (చూ. **Harrison Foreman Through Forbidden Tibet**) అట్లే స్త్రీ పురుషులు కలుసుకున్నట్లు చూసినా మనస్సు చలించకుండా ఉండగలిగేందుకు ఇది సన్యాసులకు పరీక్ష వంటిది. గృహస్థులే కాకుండా సాధువులు, సన్యాసులు కూడా ఆలయదర్శనం చేసికొంటారు కదా!

(4) ఈ మిథున శిల్పాలను ఆలయాల్లో చెక్కాలని శాస్త్రాలు చెబుతున్నాయి కనుక చెక్కడం ఉందని శ్రీ గంగోలిగారి అభిప్రాయం. ఇట్టి ప్రతిమలను చెక్కాలని వైఖానస కాశ్యపజ్ఞానకాండలో (ప.32) భోజుని సమరాంగణ సూత్రధారంలో, వరాహమిహిరుని బృహత్సంహితలో అగ్నిమత్స్యపురాణాలలో, హయశీర్ష పాంచరాత్రంలో ఇట్లా శిల్ప గ్రంథాలలో ఉన్నమాట వాస్తవం. శాస్త్రాలు ఇట్లా చేయవలసింది, ఇట్లావద్దని శాసిస్తాయి కాని కారణాలు చెప్పవు. చెప్పావసరం లేకపోయినా. శాస్త్రం చెప్పిందని అన్నప్పటికీ హేతువులకోసం పెనుగులాడుతూ ఉంటారు మానవులు. వీరికి ధర్మ, అర్థ, కామ,

మోహిస్తుందని విష్ణుశర్మ తన గ్రంథంలో చెప్పిందని శ్రీవార
రాసి వారంటున్నా అసంతృప్తి మిగిలిపోయింది.

(5) ఖజురహోవంటి ప్రాంతాలలో ఈ బొమ్మలు కౌల, కాపాలికుల తాంత్రిక ఆచారాలను, సాధవలను వ్యక్తీకరిస్తున్నాయని ప్రమోద్‌చంద్రగారి అభిప్రాయం. (చూ. **Koula Kapalika Cults in Khajuraho**) భవభూతి వ్రాసిన మాలతీమాధవంలో, సోమదేవుని కథాసరిత్సాగరంలో, క్షేమేంద్రుని గ్రంథాలలో రాజశేఖరుని కర్పూరమంజరిలో, కృష్ణమిశ్రుని ప్రబోధచంద్రోదయంలో, మధ్యయుగాలకు చెందిన పుస్తకాలలో ఈ కాపాలికుల భ్రష్టమైన ఆచారాలు వర్ణింపబడ్డాయని, తంత్రాచారాలు ప్రబలినరోజులలో ఈ ఆలయనిర్మాణం సాగిందని అతని అభిప్రాయం. తంత్రాలను, అందులో ముఖ్యంగా వామాచారతంత్రాలను నిందించినవారు లేక పోలేదు. పంచమకారాలతో (మధువు = కల్లు, మైథునము = స్త్రీ సంపర్కంవంటివి) పూజచేసే విధానం శక్తికి దారితీస్తుందని, ఈ ఆచారాలను గట్టిగా నిరసించి తంత్రమార్గంలో దక్షిణాచారాన్ని, వైదికమైన సంప్రదాయాన్ని ప్రవేశపెట్టి జాతికి నీతిమార్గాన్ని అందించినఘనత ఆదిశంకరులకు దక్కింది. అయినా ఈ ఆచారాలు నేటికీ కొన్ని చోట్ల బెంగాలు, అస్సాంవంటి ప్రాంతాలలో ఉన్నాయి. భోగాలద్వారానే యోగం సిద్ధిస్తుందని వీరి వాదం. బ్రహ్మజ్ఞానం పొందడానికి, యోగికి శారీరకంగా, మానసికంగా సంయోగం ఉంటుందని, ఇది వారికి ముక్తినిస్తుందని కొన్ని వామమార్గతంత్రాలంటున్నాయి. ఇట్టి శారీరకయోగం సన్యాసులలో క్రిందితరగతికి చెందినవారికి ఉందని, ఇది పై మెట్టునెక్కిన అవధూతలకు లేదని, శక్తితో (స్త్రీ) కూడినప్పుడు లతాసాధన అంటారని, ఈ సాధనను గూర్చి శివసంహిత (పుట 45) ప్రాణతోషిణి (పుట 618) గాంధర్వ

తంత్రం (పుట 60) కౌలావళి (పుట 29) గ్రంథాలలో ఉందని స్టెల్లా క్రేమరిస్చ్ దొరసాని అంటోంది. లతా చెట్టుని పెనవేసుకున్నట్లు నీవు నన్ను ఆలింగనం చేసికో అని అథర్వవేదంలోని మాట (1-8-4) లేతమామిడిచెట్టును మాధవీలత పెనవేసుకొన్నట్లు పార్వతి శివునితో ఉన్నట్లు యోగవాసిష్ఠంలో నిర్వాణప్రకరణంలో 18వ సర్గలో 2వ శ్లోకం.

"షట్పదశ్రేణిశిరసా యూనోర్నవ్యస్తనస్తని
విలాసినీ శరీరార్థే లతా సహకారైవ."

ఈసాధనలను నగ్నంగా ఆ బొమ్మలు చూపిస్తాయని వాదసారాంశం. భోగంద్వారా యోగాన్నిపొందడం, ఒక కొండకొననుండి మరొక కొండకొనపై మూకపం వంటిదని, చేరితే సంపన్నే చేరుతాడు, లేదా పడిపోతే ఎన్నిజన్మలైనా పతనంనుండి లేవలేడని రామకృష్ణ పరమహంసగారన్నట్లు వినికిడి. ప్రసిద్ధమతాచార్యులు, ఇట్టిసాధనలను అంగీకరించలేదు.

(6) త్రిపాఠీగారున్నారు ఈ వాదాన్ని ఖండించారు. తలగొరిగించినట్లున్న బూతుబొమ్మలు దిగంబరులను (జైనులలో ఒక శాఖ) సూచిస్తాయని, ఇది జైనమతంపట్ల అసహ్యభావం కలిగించడానికి ఇంతకన్న వేరేమార్గం లేదని అన్నారు. (**The Erotic Scenes of Khajuraho and their probable Explanation**).

(7) ఈ పైసిద్ధాంతం పూర్తిగా మనం త్రోసివేయడానికి వీలులేదని, అయినా కొన్నిబొమ్మలకు ఇది వర్తించినా చాలా బొమ్మలపట్ల ఇది వర్తించదని విద్యాప్రకాశ్ గారి వాదన.

(చూ. **Khajuraho P. 154**)

(8) ఇది ఉపనిషత్తులలో చెప్పిన ఆత్మ పరమాత్మల ఐక

మిశ్యాన్ని సూచిస్తోందని రాధాకమల్ ముఖర్జీవంటివారి అభిప్రాయం. (చూ. The Cultural and Art of India P. 80-81) బృహదారణ్యకంలో నాల్గవఅధ్యాయంలో (8 బ్రా. 22) గాఢమైననిద్రలో స్త్రీతో పురుషుడు కూడినప్పుడు మైమరచిపోయినట్లు జీవుడు పరమాత్మలో లీనమై ఉంటాడని చెప్పబడింది. బ్రహ్మానందానికి ఒక పోలికగా చెప్పబడింది. అందే మొదటిఅధ్యాయంలో నాల్గవ బ్రాహ్మణంలో (3-4) ప్రజాపతి ఒంటరిగా ఉన్నాడని, లోకంలో ఒంటరిగా ఉంటే సంతోషంలేదని, తనసంతోషంకోసం రెండవవస్తువైన స్త్రీని కోరాడని తాను రెండుగా మారాడని (స్త్రీ పురుషులుగా) అప్పుడు పతియని పత్నియని రెండుపేర్లు ఏర్పడ్డాయని సృష్టికది ప్రారంభమని చెప్పబడింది. ఈ శిల్పాలు స్త్రీ పురుషుల, జీవాత్మ పరమాత్మల ఐక్యానికి గుర్తు. ఒక గుర్తే కనుక ఐతే ఇంత విశృంఖలంగా వాడాలా? వివిధభంగిమలతోకూడిన ఆ మూర్తులేమిటని మళ్ళీ ప్రశ్న పుడుతోంది.

(9) ఇది కామశాస్త్రాన్ని బోధిస్తోందని మరొకవాదం. దేవాలయం సర్వవిద్యలకు, సర్వకళలకు కేంద్రం. స్త్రీపట్ల కామం బలీయమైనది. కామం లేకపోతే సృష్టిలేదు. ఇది అన్నిప్రాణులకు సాధారణమైన ధర్మం. కామశాస్త్రమని ప్రత్యేకంగా వాత్స్యాయన మహర్షి వ్రాశాడు. అందులో స్త్రీ పురుషులు కలుసుకొనేటప్పుడు రకరకాలభంగిమలు, ముద్రలు అనేకం ఉన్నాయి. ఇతరస్త్రీలను ఎట్లా వశపరచుకోవాలో కూడా అందులో చెప్పబడింది. ఋషి ఇట్లా వ్రాస్తాడా? ఇట్లా వ్రాయవచ్చాయని సందేహం కలుగుతుంది. దీని ప్రయోజనమేమిటి? వైద్యంలో అన్నిజంతువుల మాంసాల గుణగుణాలు వర్ణింపబడతాయి. అందులో కుక్కమాంసంగురించికూడా ఉంటుంది. అంతమాత్రంచేత కుక్కమాంసం తినండని చెప్పడం

లక్ష్యంకాదు. ఇతరస్త్రీలు పురుషుని ఎట్లా లోబరుచుకుంటారో, లేదా పురుషుడు ఇతరస్త్రీలను తనవలలో ఎట్లా వేసుకుంటాడోనని చెప్పడంకోసం, భ్రమప్రమాదాలనుండి రక్షించడంకోసం శాస్త్రం ఉంటుందికాని అట్లా చేయండని చెప్పడంకోసం కాదు. ఆపైన ఇంద్రియవిషయాలపట్ల వైరాగ్యమే ప్రయోజనంగా కలది కామశాస్త్రమని మహిమ్నస్తవంలో మధుసూదనసరస్వతీస్వామివారు వ్రాసినట్లు శ్రీ వారణాసివారు పేర్కొన్నారు. ఇదంతా (కామం) దుఃఖంలోకే దారితీస్తుందిసుమా అని హెచ్చరిస్తోంది.

ఈబొమ్మలు కామశాస్త్రానికి ఉదాహరణలుగా ఉన్నాయని, కామాన్ని సేవించినతర్వాత దైవదర్శనానికి లోపలికిరండని హెచ్చరించడంకోసం, సంపూర్ణకామశాస్త్రాన్ని జనులకు బోధించడంకోసం ఉన్నాయని వాదసారాంశం.

(10) సృష్టిని అనుకరించడంగాక ప్రతిప్రతిమలోను దైవత్వాన్ని చూపించడమే లక్ష్యంగా భారతీయశిల్పులు భావించారు డా॥ ఆనందకుమారస్వామిగారి అభిప్రాయం. ప్రేమ అంతా దైవికమైనదే. అసహ్యకరమైన అశ్లీలకరమైన భావాలను కల్గించదు, భారతీయ దాంపత్యం పరమపవిత్రమైనదని సర్ మోనియర్ విలియమ్సుగారు సంస్కృతనిఘంటువులో వ్రాశారు. ఇది శక్తిశివ సమ్మేళనంగా భావించారని, ఇది బుద్ధసిద్ధాంతంలోకూడా ఉందని, శక్తి - ఆదిబుద్ధులసమ్మేళనంవల్ల బోధిసత్త్వాలు - ప్రపంచం ఏర్పడినట్లుందని, జీవుని నివేదన, లేదా ఆత్మార్పణాన్ని ఈబొమ్మలు సూచిస్తున్నాయని డా॥ ఆనందకుమారస్వామిగారి వివరణ.

(11) ప్రాచీన వాఙ్మయాన్ని పరిశీలిస్తే కొన్నివందలశ్లోకాలు శృంగారసంబంధంగా ఉన్నాయని, శృంగారాన్ని నీచంగా చూడ

లేదని, కొన్నివందల సంవత్సరాలనుండి వస్తున్నపద్ధతే ఇందులోనూ ఉందని 'ఖజురహో' వ్రాసిన విద్యాప్రకాశ్ గారి అభిప్రాయం.

(12) మానవు డనుభవించేది పశువులు అనుభవించేది ఆనందమే సుమా అని గుర్తుచేస్తున్నాయి ఈ ప్రతిమలని మరొక వాదం. స్త్రీపురుషులు కలిసినపుడు చూస్తూఉన్నా, లేదా జంతువులు క్రీడిస్తూ ఉన్నపుడు చూచినా అసహ్యకరమైనభావం కలుగుతుంది. కాని ఉద్రేకాన్ని ఎవ్వడూ పొందడుకదా! ఇట్టి అసహ్యభావం కలిగించి వైరాగ్యభావాన్ని మనసులో బాగా నాటడంకోసం ఈ ప్రతిమ లున్నాయని వాద సారాంశం. ఇట్లా ఎన్నో అభిప్రాయాలున్నాయి. ఆలోచించండి. (ఆధారం - ఖజురహో - శ్రీ విద్యాప్రకాశ, **Hindu Temple - Stella Kremrish**, కామశాస్త్రం, **The great Liberation**).

8. రాళ్ళూ రప్పలూ దేవుళ్ళా?

అప్పయ్యదీక్షితులవారు మూడుతప్పులను క్షమించుమని పరమేశ్వరుణ్ణి ప్రార్థిస్తారు. (1) ఆకారం లేనివాడికి ఆకారాన్ని పెట్టి పూజించడం, (2) వర్ణింప వీలులేనివాణ్ణి స్తోత్రాలుచేయడం, (3) అన్నింట ఉన్నవానిని తెలిసికొనలేక గుళ్లు, గోపురాలకు వెళ్ళడం అనే తప్పులు. ఆయనచెప్పింది సబబే. కాని అందరూ అట్లా భావించగలరా?

అర్జునుడు, కృష్ణుడుచూపిన విశ్వరూపసందర్శనం భరించలేకపోయాడు. మామూలుగా కనబడుమని ప్రార్థించాడు. అంటే మన కన్నులు అనంతమైనశక్తిని చూడలేవు. సూర్యుణ్ణి చూడలేం. కాని సూర్యకాంతి కావాలి. పైవాడు కనబడినా, కనబడకపోయినా ఆయన అనుగ్రహిస్తుంటే చాలు.

పరమేశ్వరునకు సకలరూపం, నిష్కలరూపం రెండు ఉంటాయి. పాలలో నేయి, నువ్వులలో నూనె, పండులో రసం, కట్టెలో అగ్నిమాదిరిగా పరమాత్మ ఉంటాడని, పైవాటిని మథిస్తే అయా వస్తువులు మనకు దొరుకునట్లుగా సకలరూపం సాక్షాత్కరిస్తుందని, మథించనిసందర్భంలో ఆ వస్తువే నిష్కలంగా ఉంటుందని మరీచి కల్పంలో ఉంది. (అ)

పై చెప్పిన పరమేశ్వరస్వరూపం అమూర్తంగా, సమూర్తంగా రెండురకాలుగా ఉంటుంది. అమూర్తం అంటే అగ్నియందు ఆహుతివేసి పూజించడంఅని, సమూర్తం అంటే విగ్రహపూజ అని అంటారు. పూజ మూడు రకాలుగా ఉంటుందని, మనసుతో చేసేది, హోమరూపంతో చేసేది, విగ్రహపూజ అని వైఖానసశాస్త్రం చెబుతోంది. (ఆ)

ఒక బిందువుకు, ఒడ్డుపొడుగులూ, కొలతలూ ఉండవని తెలిసినా లెక్కలు తెలిసినవాడు ఒక్కచుక్కతో గుర్తిస్తున్నాడు. అట్లాగే ఊహించలేనిదాన్ని విగ్రహంపెట్టి పూజిస్తున్నాం. బిందువునకు గుర్తుగా చుక్కనుపెట్టడా గణితశాస్త్రవేత్తకే తప్పడంలేదు. ఇక విగ్రహపూజలో తప్పేమిటి ?

విగ్రహనిర్మాణం అంటే శాస్త్రప్రకారం నిర్మాణం. చేసే పూజావిశేషాన్నిబట్టి, సాధకుని విశ్వాసాన్నిబట్టి దేవతాసాన్నిధ్యం ఏర్పడుతుందని కులార్ణవతంత్రం (ఇ). విగ్రహప్రతిష్ఠలలో ప్రాణప్రతిష్ఠ ఉంటుందని మర్చిపోకూడదు.

పైన అందరూ ఒకేవిధంగా ఉన్నారా ? భిన్నభిన్నమైన స్థాయి లిగిఉండడం మన ఎరుకలోనిదే. వారినే ఉత్తమ, మధ్యమ, అధమ అధికారులని అంటారు. వేదవేత్తలకు అగ్నిలో, బుద్ధిమంతులకు హృదయంలో, సామాన్యులకు విగ్రహాలలో, ఆత్మవేత్తలకు

అన్నింట పరమేశ్వరారాధన ఉంటుందని కులార్ణవతంత్రం వివరించింది. (ఈ)

ధ్యానం రెండు రకాలని ఒకటి సూక్ష్మంఅనీ, రెండవది స్థూలమని రుద్రయామళం చెబుతోంది. మంత్రిమయదేహాన్ని భావించడం సూక్ష్మమనీ, విగ్రహారాధన స్థూలమనీ ఉంది.

కళ్ళముందు ఒక మూర్తిని ఉంచుకోకుండా మనస్సునకు ఏకాగ్రత కుదరదని,మనవాళ్ళు ఈనియమం పెట్టారు. (ఉ)మనకోసం, అంటే తానుకన్న సంతానంకోసం ప్రేమతో తానే విగ్రహరూపంలో వస్తాడని శ్రీప్రశ్నసంహితవచనం (ఊ)

భాగవతంలోని కపిలదేవహూతిసంవాదాన్ని చూపిస్తూ విగ్రహారాధన ఖండింపబడిందని అంటూఉంటారు. కాని అక్కడున్న దేమిటి? అన్నిప్రాణులపట్ల తిరస్కారం, ద్వేషం చూపిస్తూ 'నన్ను' పూజించినా నేను ఇష్టపడననిఉంది. ఈ మాటలు భూతదయయొక్క గొప్పదనాన్ని చాటుతున్నాయి. ఇంకా ఏమనిఉంది? అన్నిప్రాణులలోఉన్న నన్ను తమ తమహృదయాలలోకూడా ఉన్నట్లు గ్రహించనంతవరకు ప్రతిష్ఠింపబడిన విగ్రహాలలో పూజించాలని ఉంది. (ఋ)

లోకంలో తమతమ పోలికలనుబట్టి చిత్రపటాలలో ఉన్నది నేనే అని మాటిమాటికి చూసుకుంటున్నామా లేదా! అట్లాగే శాస్త్రంప్రకారం చేసిన ఆలయాలలో దేవతలకుకూడా ప్రతిష్ఠలనుబట్టి అభిమానమేర్పడుతుందని ఒకమెట్టుఎక్కి చెప్పినవారు ఉదయనాచార్యులవారు. ఇక అర్చారూపంలో విగ్రహరూపంలో వెలుస్తానని భగవానుడే చెప్పినట్లు బ్రహ్మాండపురాణవచనం (ౠ)

ఇక విగ్రహాలలో రాయిరప్పను చూస్తున్నామా? త్రాటిని పాముగా భావించినవాడికి, నిదానంగాచూస్తే త్రాడే కనిపిస్తుంది కాని పాము కనబడుతుందా? అట్లే కదలని మెదలని పలుకని రాతిపై

మనస్సును లగింపచేసినవాడికి ఆ జడరూపం మటుమాయమై చైతన్య రూపమే కనిపిస్తుంది.

నారాయణుని రూపాలు పర, వ్యూహ, విభవ, అంతర్యామి అర్చారూపాలలో ఉంటుందని వైష్ణవులంటారు. పర అంటే వైకుంఠంలో ఉండేరూపం. వ్యూహమంటే సృష్టి, స్థితి, సంహారాలు చేసే రూపం. విభవమంటే జగత్తుయొక్క క్షేమంకోసం తనను తానుగా స్వీకరించిన అవతారాలు. అంతర్యామి అంటే ప్రతిప్రాణిలో నివసించే రూపం. బ్రహ్మాండానికి పైనున్న నీరుపూరాదిగా పరరూపం చిక్కదు. వ్యూహరూపాలైన వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ రూపాలను క్షీరసముద్రంతో పోల్చారు. అదీ చిక్కడం దుర్లభం. రామకృష్ణావతారాలు నదీప్రవాహంలా ఉంటాయి. ప్రవాహం ఉన్నప్పుడు ఆయాతీరాలలో ఉండేవారికి లభిస్తాయి. అల్లే ఆ అవతారాలు ఆయాకాలాలలో ఉన్న ప్రజలకు ఉపయోగిస్తాయి. నేలలో ఉన్న నీటిని త్రవ్వడానికి కష్టపడవలసివచ్చినట్లే లోపలఉన్న అంతర్యామిని పొందడం కష్టం. ఇక విగ్రహరూపంలో దేవునిమూర్తి అందరికీ అందుబాటులో ఉంటుంది. కనుకనే విగ్రహపూజకింత ప్రాధాన్యం వచ్చింది. ఈ అర్చారూపం (విగ్రహపూజ) పరమపదాన్నిస్తుందని మరీచికల్పం అంటోంది.

ఇట్టివిగ్రహపూజను, మనలో బ్రహ్మసమాజమతస్థులు, ఇతర మతస్థులు ద్వేషిస్తూ ఉంటారు. ఏమనగలం? మక్కాకు మహమ్మదీయులు వెళ్ళడంగాని, జెరూసలంకు క్రైస్తవులు వెళ్ళడంగాని ఒకరకమైన విగ్రహారాధనకాదా? అన్నింట ఉండేవాడికోసం అక్కడకే ఎందుకు వెళ్ళాలి? వివేకానంద జీవితంలో ఒకసంఘటన జరిగింది. ఒక మహారాజు విగ్రహాలను పూజించేవార్ని నిందిస్తూ ఉండేవాడట. స్వామి వెళ్ళి ఆ రాజుయొక్క తండ్రిపటాన్ని తెమ్మనమని దానిపై

ఊయకుండని సేవకులతో అన్నారట. ఎవ్వరూ ముందుకు రాలేదు. పటంమీద ఉమ్మివేస్తే నామీద ఎందుకువేశావని పటంలోని మూర్తి అడగడంలేదుకదా అని స్వామి ప్రశ్నించారట. చచ్చిపోయినవ్యక్తిని గుర్తుచేసేది పటం అని, అన్నింట ఉండేవాణ్ణి గుర్తుచేసేది విగ్రహమని ఆ కథాతాత్పర్యం. పరమహంస యోగానంద ఒక చక్కని మాటన్నారు. ఈశ్వరుని రాతిబొమ్మలో పూజిస్తే అది విగ్రహారాధన అనిపించుకోదు. పరమాత్మనుండి దూరంగాఉంచే అధికారం, డబ్బు, కీర్తికాంక్ష అనేవాటిని పూజించేవారే నిజమైన విగ్రహారాధకులని చెప్పారు.

కనుక వారివారి అధికారాన్నిబట్టి, రుచినిబట్టి, మానసిక స్థాయినిబట్టి రకరకాలైన పూజావిశేషాలను చెప్పడం ఈ మతంలోని ప్రత్యేకత. ఇందులో నిర్గుణోపాసన ఉంది. సగుణోపాసన ఉంది. ఇందులో సాకారపూజ ఉంది. నిరాకారపూజ ఉంది. ఒకేశక్తిని స్త్రీ రూపంలోను, పురుషరూపంలోను, ఏరూపం లేనట్లుగాను ధ్యానించడం ఉంది.

ఈనాటి దేవాలయవిధానం, తు, చ, తప్పకుండా వేదంలో ఉందనడం సందేహమేకాని విగ్రహారాధన లేకపోలేదు. గరుడచయనంలో ఇటుకలనుపేర్చి ఇట్లా స్తోత్రం చేస్తారు. 'సుపర్ణోఽసి గరుత్మాన్ పృథివ్యాం సీద.' అందమైన రెక్కలతోకూడిన గరుత్మంతుడా అని సంబోధిస్తారు. మరొక ఉదాహరణ. మేడిశాఖను గంధర్వునిగా పూజించి పెళ్లయినతర్వాత మూడురాత్రులు దంపతుల మధ్యలో ఉంచడం దానిపై గంధర్వుడుంటాడనే భావనయే కారణం. అపరకర్మలో ఆ పదిరోజుల్లోను శిలను పూజిస్తారు. అందు చనిపోయిన జీవుడుంటాడనేభావన కారణం. అట్లే శ్రాద్ధంలో

నియమింపబడిన భోక్తలను విశ్వేదేవతలుగా, పితృదేవతలుగా పూజించడం అనాదినుండి ఉంది. ఇట్లాఎన్నైనా చూపవచ్చు. దీని కంతటికీ మనభావనయే మూలం. శాస్త్రం ప్రమాణంకూడా.

(9) జాతిబొమ్మలకు రత్నాలతో పూజలా?

ఒకమూల ప్రజలు ఆకలితో, దారిద్ర్యంతో అలమటిస్తూ ఉంటే దేవుడికీ అలంకారాలెందుకు? ఆ డబ్బుతో వైద్యాలయాలు, విద్యాలయాలు, పరిశ్రమలు స్థాపించకూడదా? ఎంతపెచ్చి, ఎంత వెట్టి ఈ జనానికి? మానసికంగా పూజిస్తే చాలదా? ఇటువంటి 90 ప్రశ్నలు వేస్తూ ఉంటారు, ఆస్తికులుకూడా. ఇక నాస్తికులు వేసే ప్రశ్నలు సవాలక్ష.

పై మెట్టు ఎక్కినవాడు క్రిందమెట్టులోఉన్న వాణ్ణి పైకి తీసికొని రావాలంటే కాస్తవంగి చేతిని అందీయాలి. ఆధ్యాత్మికసాధన చిలుక పలుకులువల్లిస్తే వచ్చేదికాదు. చిక్కేదికాదు. సైస్థాయినిమనశాస్త్రాలు చెప్పకపోలేదు. నూటికి 99 మంది అడుగుమెట్టులో అట్టడుగుమెట్టులో ఉన్నవారే. ఇంద్రియాలే సాధనాలు, ప్రాణాలే సేవకులు, షట్కమలాలే పువ్వులు, శరీరంలోఉన్న అగ్నిలో ధూపం, జీవకళలే దీపాలు, ఆనందమే నైవేద్యం, లోనున్న సూర్యచంద్రజ్యోతులే ఆరతులు, బ్రహ్మరంధ్రంలోఉన్న పరమాత్మను సేవించడమే ఈశ్వరసేవఅని చక్కని భావంతో అందించిన సీతారామాంజనేయ సంవాదం ఎందరికి అర్థం అవుతుంది? ఎందరికి అనుభవంలోకి వస్తుంది? ఆత్మయే నీవు. అమ్మవారే బుద్ధి. ప్రాణములు సేవకులు. శరీరమే ఇల్లు. ఇంద్రియవిషయములను అనుభవించడమే పూజ, నిద్రయే సమాధి, నా నడకలే ప్రదక్షిణం, నా మాటలే నీకుచేసే స్తోత్రాలు, నేనేదిచేసినా నీఆరాధనమే అనే ఆదిశంకరులవారివాణి చెవిలోపడినా మనహృదయాలలోకి ఇంకు

తుందా? ఇంతదు. మరి ఎందుకు? నిమ్మదిగా నిమ్మదిగా ఆ మెట్టు ఎక్కడానికే. అందుకోవడానికే!

ఊగిసలాడే మనస్సును కట్టడానికే అనేకసాధనాలు, పూజా విశేషాలు, ఆలయాలు నిర్మింపబడ్డాయి. వీటి నిర్మాణ విశేషాలను, ఇక్కడచేసే పరమార్థాన్ని వివరించడం ప్రస్తుతవిషయం.

దేవాలయనిర్మాణం ఒక క్రమపద్ధతిలో ఉంటుంది. మనశరీరానికి, ఆలయానికి అభేదం కలిగించి అందులోఉన్న మూర్తి మనలో ఉన్న ఆత్మజ్యోతియే యని సామాన్యులకు తెలియచేయడమే దీని లక్ష్యం. మనశిరస్సే శిఖరం. కంఠం గర్భగుడి. మండపం కడుపు. ప్రాకారం మోకాళ్ళుపిక్కలు. గోపురం పాదం. జీవుడు ధ్వజమని చక్కనిరూపకల్పనతో సుప్రభేదాగమవచనం వినండి (౮)

ఆలయాలలో కొన్నింట పంచప్రాకారాలు, ఇంకా కొన్నింట సప్తప్రాకారాలుంటాయి. ఎందుకు? వీథిగోడకు ధ్వజస్తంభానికి మధ్య ఒక ప్రాకారం. ధ్వజస్తంభంనుండి పెద్దిమంటపానికి మధ్య ఒకటి. దానికి గర్భాలయానికి ముందున్నగది ఒకటి. ఆ గదికి గర్భాలయానికి మధ్య ఒకటి. ఆ గర్భాలయంలో స్వామిమూర్తి ఉంటుంది. ఇక మన శరీరంలో ఐదుకోశా లున్నాయి. కోశం అంటే పర. ఒక పరలో మరొకటి ఉంటుంది. వాటినే అన్నమయ, ప్రాణమయ,మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయకోశా లన్నారు. ఇక మనశరీరంలో హృదయమనే పుండరీకం ఉంది. దానిదగ్గర సుషుమ్నానాడి ఉంటుంది. అది 72 వేల నాడులలో ముఖ్యం. ఆ నాడియొక్క నాళంలో అగ్ని. ఆ అగ్నిమధ్యలో ఒక శిఖ వెలుగుతూ ఉంటుంది. ఆ శిఖమధ్యలో పరమాత్మ ఉంటాడు. మనలో పై చెప్పిన కోశాలలో చిట్టచివరికోశం ఆయనకు దగ్గరగా ఉండేచోటు. దానిని వెద కండని గుర్తుచేసేదే ఈ దేవాలయనిర్మాణం. ఇది ఈ మతంలోని

ప్రత్యేకత. ఒకటవతరగతి చదువుకునేవాణ్ణి చివరితరగతివరకూ నిమ్మదిగా నిమ్మదిగా తీసికొనివెళ్ళడమే మన మతలక్ష్యం.

మనకు కనబడే శరీరం ఆలయానికి బైటఉండే ప్రాకారంవంటి దని, మనస్సు, బుద్ధి, చిత్తం, అహంకారంతో కూడిన అంతఃకరణ చతుష్టయం ప్రాకారంయొక్క లోపలిభాగమని, హృదయమనే పద్మం గర్భాలయంవంటిదని, హృదయంలోఉన్న జ్యోతి మూల విరాట్టని మరొకవివరణ.

-ఇక దేవాలయాలలోజరిగే పూజలలోని పరమార్థం -

ఉత్సవవిగ్రహాలను ఎందుకు ఊరేగిస్తారు? ప్రతిష్ఠించిన మూర్తిని మూలవిరాట్టని, ఊరేగించేమూర్తిని ఉత్సవవిగ్రహమని తెలుసుకదా! దేవాలయానికి రానివారినికూడా పరమేశ్వరుడున్నా డని గుర్తుచేయడానికి ఆయన అనుగ్రహం పొందండని మనలను మేల్కొల్పడానికి ఇది ఏర్పాటుచేయబడింది. ఇక లోపలికి వెళ్ళి చేసే పూజలు -

ఆలయంలో నందిని ఎందుకుముట్టుకుంటారు? నంది శివ స్వరూపమని, ధర్మస్వరూపమని ప్రమాణాలతో విగ్రహ శిల్పరహ స్యంలో చివర చెప్పాను. ఇంకా ఇది మనలోఉన్న పశుత్వానికి గుర్తుగా భావించవచ్చు. కొమ్ములు పట్టుకొని వెనుకనున్న అండాన్ని ముట్టుకొని కొమ్ములమధ్యనుండి లోపలఉన్న మూలవిరాట్టును చూడడం ఆచారం. అంటే పశుత్వాన్ని అదుపులోపెట్టి వాణ్ణి చూస్తున్నామన్నమాట.

గంటలెందుకు వాయిస్తారు? అంటే దేవుడికి చెప్పడా? కాదు. రాక్షసశక్తులు పోవాలని, దైవశక్తులు రావాలనే ఉద్దేశ్యంతో వాయిస్తారు. యోగశాస్త్రంలో మనస్సు నిలపడానికి లోపల ఎడ

తెగని ఒక ప్రణవనాదం వినిపిస్తుందని ఉంది. ఆ నాదం వినడం లక్ష్యమని ఈ ఘంటానాదం తెల్లిచేస్తోంది.

పాదుకలు నెత్తిమీద ఎందుకు పెడతారు? ఇక స్వామికి నమస్కరించిన తర్వాత అర్చకస్వామివారి పాదుకలను మననెత్తిమీద పెడతారు. దేవాదిదేవులు నీ పాదాలను పూజించారు. అట్టి పాదాలు నా నెత్తిమీద పెట్టవయ్యా యని అడుగుతున్నాం. శత్రువువచ్చి పాదాలుపట్టుకుంటే వాణ్ణి క్షమిస్తాం. కాబట్టి కోపాన్ని పోగొట్టేది, దయను కలిగించేది, మనలను రక్షించేది పాదం. ఈ స్వామి పాదుకలను గ్రహిస్తే ఆయన అనుగ్రహం కలుగుతుంది.

షోడశోపచారపూజ? ఎవరైనా మనఇంటికివస్తే మనం ఎట్లా ఆదరిస్తామో, అట్లాగే పరమేశ్వరుని ఆరాధించడంకోసం 16 రకాలైన పూజాంగాలున్నాయి. అంతటా ఉన్నవాణ్ణి పిలువడం ఏమిటి? ఏ వాసనా లేనివాడికి గంధం సమర్పించడమేమిటి? స్వయంగా ప్రకాశించేవాడికి దీపం చూపించడమేమిటి? ఎల్లవేళలా తృప్తిగా ఉండేవాడికి ప్రత్యేకంగా నైవేద్యం అర్పించడం ఎందుకు? అన్నిచోట్ల ఉన్నవాడికి ప్రదక్షిణా లెందుకు? అని అనేక సందేహాలుకలుగుతాయి. దీనికి మండలబ్రాహ్మణోపనిషత్తు ఏనాడో సమాధానం చెప్పింది. సగుణారాధననుండి నిర్గుణారాధనకు మెట్లను కట్టింది.

ధ్యానం అంటే తనను గురించి, తానెవరో, ఎందుకు వచ్చాడో, ఎక్కడికి పోతున్నాడో ఆలోచించడం ధ్యానం. అన్ని కర్మలు విడిచిపెట్టి మనస్సును లీనంచేయడం ఆవాహనం. ఆయనే అన్నిటికి ఆధారమనే నిశ్చయజ్ఞానమే ఆసనం. ఉన్మనీభావమే పాద్యం ఏ వృత్తి లేకుండా మనస్సును అరికట్టడం అర్ఘ్యం. అమృతవృత్తియే స్నానం. దయ, సంతోషం అనే మంచి వాసనలనే సంస్థా

రాలచే రాగద్వేషాలనే చెడ్డ వాసనలను నశింపుచేసి అన్నిట ఆయన ఉన్నాడనడమే గంధం. వడ్లగింజలు మొలకెత్తుతాయిగాని బియ్యపు గింజలు మొలకెత్తవుకదా! అట్లే కర్మవాసనలనుండి దూరంగా ఉండి, మళ్ళీ పుట్టుక, చావు ఉండకూడదనే భావనతో పూజించడమే అక్షతలతో చేసే పూజ. దోషాలులేని మనస్సు నర్పించడమే పుష్పం. చెడ్డవాసనలను మంచివాసనలతో పోగొట్టుకోవడం ధూపం. చిత్తమనే ప్రమిదలో వైరాగ్యమనే చమురుపోసి, భక్తి అనే వత్తి వేసి, జ్ఞానమనే అగ్నితో దీపాన్ని వెలిగించడం, మనస్సనే అరణి క్రిందపెట్టి, ఓంకారం అనే అరణిని పైనఉంచి ధ్యానమనే మథనం చేస్తే జ్ఞానాగ్ని పుడుతుందని మరొకవచనంకూడా ఉంది. తనకు వాడివల్లనే సమస్తసంపదలొచ్చాయని వాడిది వాడికి అర్పించడం నైవేద్యం. నిశ్చలంగా ఉండడమే ప్రదక్షిణం. వాడే నేనని ఉండడం నమస్కారం. మౌనంగా ఉండడం స్తోత్రం. సర్వసంతోషమే విసర్జనం అని స్థూలంగా ఆ ఉపనిషత్తు తాత్పర్యం.

ఇంకా కొన్ని వివరణలు అహింస, ఇంద్రియనిగ్రహం, దయ, ఓర్పు, శాంతి, తపస్సు, ధ్యానం, సత్యమనేవి నిజమైన పుష్పాలని, ఆ పుష్పాలతో పూజిస్తేనే అది విష్ణువునకు ప్రీతికరమని మరొక వచనం ఉంది.

ధూపం - అగరువత్తితో వెలిగించి చూపించడం మామూలు పద్ధతి. మనం చేసే పుణ్యకర్మసంబంధమైన వాసనను ఆయన వాసన చూస్తాడు. (శ్రా)

నైవేద్యం :- గీతావాక్యాన్నిబట్టి మనం చేసే అన్నిపనులను భగవంతునికి అర్పించడం నివేదన. ఏదైనా సభ జరుగుతూఉంటే కార్యదర్శి నివేదన అని అంటాం కదా! అంటే కార్యదర్శి తినిపిస్తున్నాడని అర్థం కాదుకదా! జరిగినవి చెబుతున్నాడు. ఇట్లా నివేదిం

చడం వల్ల మనకు యజ్ఞఫలం వస్తుందని గీతావాక్యం. దేవతలు చూసి తృప్తిపడతారని ఛాందోగ్యం అంటోంది. (ఎ)

మంత్రపుష్పం :- పూజఅంతా అయ్యేసమయంలో మంత్రపుష్పం చదువుతాము. మంత్రాలచే పవిత్రమైన మనస్సనేపుష్పాన్ని పరమేశ్వరునకు అర్పించడం మంత్రపుష్పం. హృదయంఅనేపద్మంలో ఉన్న అంతరాత్మను సేవించాలని, ఆయనే బ్రహ్మ, ఆయనే శివుడు, అతడే హరి, ఆయనే ఇంద్రుడు, అయనే అక్షరుడు, పరముడని పూజిస్తున్నాం.

హారతి - కర్పూరం ఎట్లా హరించిపోతుందో అట్లే మనసును హరింపచేయడం.

కొబ్బరికాయ లెందుకు ? కొబ్బరికాయకు, మన శరీరానికి సంబంధం ఉంది. ఇది శరీరాన్ని అర్పించడంవంటిది. బొండంపై చర్మం- మనచర్మం; పీచు-మాంసం, పెంకు-ఎముక, కొబ్బరి-మజ్జ అనేధాతువు, నీరు - మనలో అమృతరసం, 3 కళ్లు-ఇడ, పింగళ, సుషుమ్న అనే నాడులని శ్రీ బుద్ధుకుటుంబరావుగారు పెక్కు ఆరాధనావిశేషాలను పేర్కొన్నారు.

తలనీలాలిచ్చుట - మనపేలజుట్టు పైవాడికి కావాలా? శిరస్సునర్పించడానికి ప్రతినిధిగా దీనినిస్తాం. అహంకార నిర్మూలనం లక్ష్యం.

ఆధారాలు

అ :- తద్బ్రహ్మణో నిష్కలః సకలశ్చస్వభావః.. నిష్కలః పరమాత్మనోఽన్యన్న కించిదస్తీతి, క్షీరేసర్పిః, తిలేతైలం, పుష్పేగంధః,ఫలేరసః,కాష్ఠేఽగ్నిరివ,అంతర్బహిశ్చతత్సర్వం వ్యాప్యాకాశోపమః..సకలః కాష్ఠేఽగ్నిః మథనాత్ జ్వలన్నివ ధ్యాన మథనేన భక్త్యాసంకల్పనాత్ సకలో భవతి.

అ :- మానసీ, హోమపూజాచ, బేరపూజేతి స్త్రిధా.

ఇ :- అభిరూప్యాచ్చ బింబస్య పూజాయాశ్చ విశేషతః
సాధకస్య చ విశ్వాసాత్ సన్నిధా దేవతాభవేత్. 6-76-

ఈ :- అగ్నౌ తిష్ఠతి విప్రాణాం హృది దేవో మనీషిణాం
ప్రతిమా స్వల్పబుద్ధీనాం సర్వత్ర విదితాత్మనాం 9-44-

ఉ :- నచరూపం వినా దేవో ధ్యాతుం కేనాపి శక్యతే
—విష్ణుసంహిత (29-55)

ఊ :- యుష్మాకం ప్రీతయేఽహం వై బింబరూపం సమాస్థితః

ఋ - అర్చాదావర్చయేత్తావదీశ్వరం మాం స్వకర్మకృత్
యావన్నవేద స్వహృది సర్వభూతేష్వవస్థితం.

(ౠ) - భూలోకే భారతేవర్షే కర్మభూమ్యాం సురోత్తమ
అర్చావతారరూపేణ శ్రీభూమిభ్యాం సమన్వితః
అధునా అవతరిష్యామి గ్రామే గ్రామే గృహే గృహే

(ఌ) - శీర్షం శిఖరమిత్యాహుః గర్భగేహం గళాంతరం
మండపం కుక్షిమిత్యాహుః ప్రాకారం జానుజంఘయోః
గోపురం పాదమిత్యాహుః జీవస్తు ధ్వజముచ్యతే

(ౡ) - యథావృక్షస్య సంపుష్పితస్య దూరాద్గంధోవాతి, ఏవం
పుణ్యస్య కర్మణో దూరాద్గంధోవాతి

(ఎ) - సహైవ దేవాదృష్ట్యాతృప్యంతి

10. దేవాలయాలు సాధించిన దేమిటి?

ఏది సాధించలేదని ప్రశ్నిస్తున్నాను. అవి జాతికి గుండె కాయలతో సమానం. విజ్ఞానకేంద్రాలే కాదు, వినోదకేంద్రాలు కూడా. పారమార్థికజీవితాన్ని మలచడంకాదు, ఐహికజీవితాన్ని కూడా తీర్చిదిద్దే కేంద్రాలు. ఎందరో దాతలు తమ తను మాన

పాశ్రాలను సర్వస్వం త్యాగం చేశారు. ఎందరో శిల్పులు, కళా కారులు అహర్నిశలు కైంకర్యం చేశారు. ఈ జాతికి మూలకేంద్ర మైన ఆలయవ్యవస్థను ఛిన్నాభిన్నం చేయాలని ఎందరో ప్రయత్నిం చారు. కొంతవరకు కృతకృత్యులయ్యారు. ఆ వటవృక్షాన్ని నరికారు. ఆకులను త్రుంపినవాడొకడు, రెమ్మలను, కొమ్మలను విరిచిన వాడొకడు. అయినా అది మొలకెత్తుతూనే ఉంది. కారణం దాని వేరు బలీయంగా ఉండడమే. చరిత్రపుటలను తిరగవేస్తే ఈ దాడుల్ని చూసి గుండెలు బ్రద్దలవుతాయి. కళ్ళు చెమ్మగిల్లుతాయి. పూర్తిగా భద్రించేసుకోలేకపోయామేమిటని మన పూర్వుల అశక్తతను చూసి బాధపడుతాం. ఇంత పెనుగాలివీచినా, ఇంకా నిలబడ గలిగిందే అని ఆశ్చర్యపోతాం. హిందువుల దేవుడంటే కసిఉన్నా మతంతో సంబంధం లేని శిల్పకళాఖండాలనుకూడా కరకు కత్తులతో నర కడం అమానుషమని ఆక్రోశిస్తాం. దేవతావిగ్రహమూర్తుల్లో ఒక దానికి చెవి, ఒకదానికి ముక్కు, ఒకదానికి కాలు విరిగితే చూసి బావురుమంటాం. సరే! ఏమిటి దీని గొప్పదనం ?

దేవాలయాన్ని సప్తసంతానాలలో ఒకటిగా పేర్కొన్నారు. పరమ పుణ్యప్రదమని విశ్వసించారు. రాజపరివారంమాదిరిగా దేవా లయ పరివారంకూడా 72 నియోగాలుగా విభజింపబడడం దీని ప్రత్యేకత. ఇది ఒక్క బ్రాహ్మణులకేకాదు అనేక వర్ణాలవారికి, కళాకారులకు ఉపాధిని ప్రసాదించింది. పౌరాణికకథలతో ఉన్న శిల్పాలు, చిత్రాలు నేటికీ ఆనందాన్ని, ఆశ్చర్యాన్ని కలిగిస్తు న్నాయి. ఇందులో ఉచితంగా విద్యను దానంచేసేవారు. ఒక్కొక్క శాస్త్రానికి ఒక్కొక్క మంటపం ఉండేది. వేదవిద్య లేకాకుండా రస, రసాయన, ఖడ్గ, యోగ, ఘుటిక, (ఇంద్రజాలం) మంత్రవాద, ధాతువాద, ధూమ్రవాద, గరుడవాద (పక్షిశాస్త్రం), రసవాద

మొ॥ అనేకశాస్త్రాలకు అవకాశం కల్పించినట్లు ఒక నెల్లూరుశాసనం చెబుతోంది. విద్యాస్థానాలను ఆనాడు ఘటికాస్థానాలనేవారు. 1912 మద్రాసు ఎపిగ్రఫీ రిపోర్టులో 110 శాసనంలో ఒకరాజు పాఠశాల నిమిత్తం క్రొత్తగా పన్నులు వేసాడని ఉంది. 210 శాసనంలో ఒక గ్రామాన్నే పాఠశాల నడుపుటకు దానం చేశాడట. 1911 రికార్డులో 233 సంఖ్యగల శాసనంలో రోజూ 54 మందికి భోజనం, విద్యార్థులకు, అధ్యాపకులకు భోజనవసతులనిమిత్తమై 44 గ్రామాలను ఒకరు ధారాదత్తం చేసినట్లుంది. 1917 రిపోర్టులో అన్నివర్ణాల వారికి అన్నంపెట్టాలని ఉంది. 1023 సం॥ నికి చెందిన రాజేంద్ర చోళునికాలంలో ఒకపాఠశాలకు, వసతికి, 340 విద్యార్థుల భోజన నిమిత్తం దానాలున్న శాసనాలున్నాయి. 1915 రికార్డులలో 182 సంఖ్యకల శాసనంలో ఒకవైశ్యుడు విద్యార్థుల వసతిగృహం, ఒక వైద్యశాల నిర్మించినట్లు, ఆ వైద్యాలయంలో 15 పడకలున్నట్లు ఒకవైద్యుడు, శస్త్రచికిత్సకుడు, నర్సులు, పరిచారకులున్నట్లుంది. కొన్నింటిలో గర్భిణీస్త్రీలకు సుఖప్రసవం నిమిత్తం సూతికాగృహాలు కూడా ఉండేవి. ఇట్లా చేశానని కాకతిగణపతిదేవచక్రవర్తి గురువైన విశ్వేశ్వర శివదేశికుడు తన మల్కాపురశాసనంలో పేర్కొన్నాడని, పైవాటితోపాటు ఈ విషయాన్ని పేర్కొన్నవారు శ్రీ నేలటూరి వేంకటరమణయ్యగారు.

ప్రతి దానశాసనంలో ఈ శ్లోకం ఉంటుంది.

"స్వదత్తాద్ద్విగుణం పుణ్యం పరదత్తానుపాలనం
దానాత్స్వర్గమవాప్నోతి పాలనాదచ్యుతం పదం."

అంటే దానంవల్ల స్వర్గసుఖంవస్తే దాన్ని చెడకుండా కాపాడినవారికి అనంతపదం వస్తుందనిచెప్పిన మాటను గుర్తిస్తే ఎంత

భద్రంగా కాపాడుకోవాలో అర్థం అవుతుంది. నేటిధర్మకర్తలు తప్పక గుర్తుంచుకోవాలి. దానం ఇచ్చినది మళ్ళీ తీసికోవడమంటే కూతుర్ని ముట్టుకోవడమేననికూడా శ్లోకాలున్నాయి. దేవద్రవ్యం దొంగిలించడాన్ని మించినపాపాలు లేవనే పంక్తు లున్నాయి. ఇవి న్యాయస్థానాలుగా (దైవసన్నిధిలో అబద్ధంచెప్పడంతప్పని ఆనాడు నమ్మేవారుకనుక), మతచర్చలకూడలిగా, అన్నదానకేంద్రంగా, వైద్యాలయాలతో, విద్యాలయాలతో కలకలలాడుతూ ఉండే ప్రదేశంగా కొన్నివందల ఉదాహరణలను పేర్కొనవచ్చు. వేలకొద్దిఉన్న దేవాలయాలలోని శిల్పసంపదను చెప్పడం అసాధ్యంకనుక కొన్నింటినిమాత్రమే వివరిస్తాను. వారిసాంకేతికనైపుణ్యం ఈనాటికీ అంతు చిక్కడంలేదు. పశ్చిమ? ఒరిస్సా? — వర్ణైయపురంమాధేరలోని సూర్యదేవాలయంలోను, అరసవల్లిసూర్యాలయంలోను ఏడాదికి ఒకటి రెండుసార్లు ఎక్కడో ఉన్న మూలవిరాట్టుపై సూర్యకిరణాలు పడడం, పానగల్లులో ఛాయాసోమేశ్వరస్వామి ఆలయంలో ఒక వస్తువునకు 2, 3, 6 నీడలు పడడం, సామర్లకోట భీమేశ్వరాలయంలో ఉయ్యాలమంటపాన్ని ఆనుకొన్నరాతిని ఊపితే ఉయ్యాలలా ఊగడం, హంపీక్షేత్రంలోని సంగీత స్తంభాలు, రామప్పగుడిలోని నీళ్ళలోతేలే పెద్ద పెద్ద ఇటుకలు, శృంగేరిలో ఒక్కొక్క రాశిలో సూర్యుడున్నపుడు, అక్కడున్న 12 స్తంభాలలో ఒకే స్తంభంమీద కాంతిపడడం, బృహదీశ్వరాలయంలో 192 అడుగుల ఎత్తుగల గోపురపునీడ బయట ఎక్కడా పడకుండా ఉండడం- ఇటువంటివి కొన్నివందల చిత్రవిచిత్రాలతో కూడిన శిల్పసంపదకు ఎవరు విలువకట్టగలరు!

(11) దేవుడికి ప్రతిఏటా పెళ్ళేమిటి? పుట్టినరోజునపెళ్ళా?

మనకు పెళ్ళిళ్లుగాని రాతిబొమ్మలకు పెళ్ళిళ్లా! అదైన ప్రతి ఏటానా! వెఱ్ఱిలోకమంటాడు నాస్తికమహాశయుడు. ప్రతిఏటా ఏతిథి

నాడు వివాహమైనదో ఆనాడు వివాహోత్సవం జరుపుకోవాలని గృహ్యసూత్రాలలో ఉంది. కాని ఈ నియమం దేవతలపట్ల లేదు.

ఉదా :- రాముడు పుట్టినరోజునే పెళ్లి చేస్తారు. ఇదేమిటి? విష్ణువుయొక్క అవతారమైన రాముడు అవతరించినపుడే అమ్మవారు కూడా అవతరిస్తుంది. వారిద్దరు సూర్యుడు, సూర్యకాంతి, పువ్వు-దానిపరిమళం, రత్నం- దానికాంతివంటి విడదీయరాని సంబంధం కలవారు. రామాయణంలో "అనన్యా రాఘవేణాహం భాస్కరేణ యథా ప్రభా" అనే శ్లోకం పై మాటనే స్థిరపరుస్తుంది. రాముడు పుట్టిన వెంటనే సీత పుట్టినట్లులేదు. ఆయనకు ఆమెకు 7 సంవత్సరాల వ్యవధి ఉందికదా అని శంక. లోకంలో పురుషునివయస్సు ఎక్కువ, స్త్రీ వయస్సు తక్కువగాఉన్నపుడే వారిద్దరికి పెళ్లని ఉండడంచేత సీత రామునితో అవతరించినా చిన్నదిగాఉన్నట్లే ఉంటుంది. ఇది ఋషులవంటివారికే తెలుస్తుంది. ప్రకృతి, పురుషుడు కలిసియుంటా రనేసత్యాన్ని తెలియపర్చడంకోసం పుట్టిననాడే పెళ్లి చేయాలనే ఆచారం పుట్టింది. వారి జయంతులనాడే వివాహఉత్సవాలు జరిపిం చాలని కామికాగమంలో ఉందని పెద్దలు చెప్పగా విన్నాను. ప్రస్తు తం ప్రమాణం చూపించలేకపోతున్నాను.

ఇక రెండవసందేహం :- రాతిబొమ్మలకు పెళ్ళేమిటి? ఆయ నకు పెళ్ళిచేసినా చేయకపోయినా ఏమనడు. అది మనకోసం. ప్రతి బింబంలోబొట్టు కనపడాలంటే బింబానికి (లేదా ముఖానికి) బొట్టు పెట్టాలికదా! ఆయనబింబం. మనం ప్రతిబింబాలం. నీలోనిజీవుణ్ణి సంతోషపెట్టాలనుకుంటే నరహరిని పూజింపుమని శంకరాచార్యుల వారన్నారు.

"త్వత్ప్రభుజీవప్రియమిచ్ఛసిచేన్నరహరిపూజాం కురు సతతం
ప్రతిబింబాలంకృతి ధృతికుశలో బింబాలంకృతిమాతనుతే."

(12) విగ్రహాలను పాడుచేస్తే వలుకుతున్నారా?

అనేక దేవాలయాలు, ఎందరో విదేశీయుల చేత ధ్వంసంచేయ బడినట్లు చరిత్రలో ప్రతిష్ఠుట సాక్ష్యం ఇస్తోంది. ఎన్ని దండ యాత్రలు జరిగినా మళ్ళీమళ్ళీ కడుతూనేఉన్నాం. ఏనాడో ముక్క చెక్కలైన సోమనాథ ఆలయాన్ని స్వాతంత్ర్యం వచ్చాక మళ్ళీ నిర్మించుకున్నాం. ఎక్కడెక్కడ నాశనమయ్యాయో చెప్తే కొన్ని వందల పుటలు వ్రాయవలసి వస్తుంది. ఈనాటికీ అనేక ఆలయాలలో అమూల్యమైన విగ్రహాలు దొంగిలింపబడుతున్నాయి. అజ్ఞానానికి, ఆశకు అంతులేదు. పాడుచేసేవారిని, దొంగిలించేవారిని దేవుడుంటే ఎందుకు శిక్షించడని ప్రశ్న.

శక్తులు రెండు రకాలు. ఒకటి స్వయంగా కనబడేది. రెండ వది ఇతరులద్వారా ప్రకటింపబడేది. దీనినే ఇంగ్లీషులో Active, Passive అని అంటారు. స్వయంగా కనబడేశక్తి అవతా రాలలో ఉంటుంది. రెండవ శక్తిని మంత్రాలద్వారా, క్రియల ద్వారా, శ్రద్ధాభక్తులద్వారా ఆవాహన చేస్తున్నాం. విగ్రహాలలో ఉన్న శక్తి తనంతట తాను పనిచేయదు. ఈ శక్తినినడిపే మరొక వ్యక్తి ఉండాలి. నిప్పు ఉందనుకోండి. అది తనంతట తాను కాల్చదు. తనంతట తాను అన్నాన్ని వండదు. ఇళ్ళను తగుల బెట్టదు. అట్లాగే విగ్రహాలలోని శక్తి వరాలను ఈయదు, శాపాలను పెట్టదు. ఆ అనంతశక్తిపట్లచూపే మన భావతీవ్రతనుబట్టి తగిన ఫలం వస్తుంది. అప్పైన శక్తియొక్క ప్రభావం ఉండనే ఉంది. తురుష్కులు దండయాత్రచేసినప్పుడు, రాయిలా, రప్పలా పడి ఉన్నావు. నిన్ను నువ్వు రక్షించుకోలేవా? అని ఒకకవి నారసింహా శతకం వ్రాస్తే, ఆ విగ్రహంనుండి లక్షలకొద్దీ తుమ్మెదలువచ్చి తరిమాయని, ఆ ప్రదేశం తుమ్మెదలమెట్ట అయిందని ఒక కథ.

ఇక్కడకూడా ఆశవి భావతీవ్రత. నిప్పుపైనీళ్లు చల్లేమనుకోండి, కాని నిజంగా నాశాన్నిపొందిందా? ఒక వేడిఆవిరి వస్తోంది. అది మహాగ్నిలో కలిసిపోయింది. అల్లే దురాచారాలను పాటిస్తే ఆశక్తి అక్కడ ఉండదు. ఆపైన తిట్టేవాడు, పట్టేవాడు ఆశక్తి సంతానమే కదా! వారి వారి కర్మానుగుణంగా తగినఫలా లుంటాయి.

(13) ప్రసాదా లెందుకు ?

వండుకొన్నది స్వామికి నివేదనచేస్తే అదే ప్రసాదం. లేక పోతే వట్టిఅన్నం. ఎందుకు నివేదనచేయాలో లోగడ వివరించాను. ఆలయాలలో అన్నమేకాకుండా అనేకవస్తువులను నివేదన చేస్తారు. అవి భక్తులకు ఇస్తూఉంటారు. వాటిని అంగించి భక్తులు రకరకాలైన రోగాలను పోగొట్టుకుంటూ ఉంటారు. కోట్లాదిప్రజలు, అనాది నుండి వస్తున్న ఆచారాలను పాటించడం మూర్ఖత అవుతుందా! నాకంటికి కనబడేది నమ్ముతాను మిగిలినది నమ్మనేవారలమాటలు నిజమా? కొన్నింటిని పేర్కొంటాను.

గురువయూర్ దేవాలయంలో (కేరళ) కృష్ణవిగ్రహం ఉంది. కొన్నాళ్ళక్కడ ఉండి కృష్ణునికి అభిషేకంచేసిన నూనెను కొద్దిగా లోపలకు తీసికొంటే కీళ్ళనొప్పులు పోతాయని నమ్మకం. నారాయణ భట్టాతిరికి అట్లాపోయిందని ఆ వెనుక నారాయణీయం అనేగ్రంథాన్ని రచించాడని, ఆ గ్రంథాన్ని కేరళలో కొన్ని వేలమంది నిత్యం పారాయణ చేస్తారని విన్నాను. పాతాళఅంజనం అనేరాతితో ఆ విగ్రహం మలచబడిందట. దానిని ఇంగ్లీషులో **Black bismuth, Magnatic iron stone, Sulphuret of Antimony** అని అంటారు. ఈ రాతి శక్తి ఆ నూనెలో ప్రవేశిస్తుంది.

కేరళలోనే షెర్తల్లి తాలూకాలో 'తిరువిళ్లూ' అనేగ్రామం ఉంది. పేతబడి, పేగులబాధలు మొ॥ బాధలతోకూడిన జనం

ఇక్కడకువస్తూ ఉంటారు. పూజారిగుడిచుట్టూ మొలిచే ఓషధిని తీసి కొనివచ్చి అన్నపాలలో ఆ రసాన్నిపోసి స్వామికి నివేదన చేస్తాడు. భక్తులు ఖాళీకడుపుతో ఉండి ఆ రసాన్ని త్రాగి గుడిచుట్టూ ప్రదక్షిణంచేస్తారు. మూడవప్రదక్షిణం పూర్తయ్యేలోగా కక్కుకుంటారు. తరువాత వారికి అన్నంపెడతారు.

ఫకరీపు అనేగ్రామం అంబలపూర్ఘూతాలూకాలో ఉంది. అక్కడ ఒకనూనెను తయారుచేస్తారు. అది కీళ్ళనొప్పులు, క్షయ, రక్తదోషాన్ని పోగొడుతుందట. సంవత్సరానికి ఒకమాటే తయారు చేస్తారు. అందరూ ఓషధులు తీసికొనివస్తారు. వాటిని దంచి ఆ రసాన్ని నూనెలోపోసి మరగకాస్తారు. అదేసమయంలో పాయసాన్ని వండుతారు. పాయసంపైన పెట్టుకట్టినపుడు ఆ నూనెకూడా త్రాగిం దని నమ్మి, దానిని వడబోసి నూనెను భక్తులకు అందిస్తారు.

ఎట్టుమనూర్ దేవాలయంలో ఒకపెద్ద దీపస్తంభం ఉంది. దానిపై పళ్లాన్నిఉంచి కాటుకనుచేసి కంటిరోగాలకు వాడతారు. మూర్ఛతో బాధపడేవారుకూడా ఇక్కడ కొన్నాళ్లుండి ప్రసాదాలు తింటూ రోగాలను పోగొట్టుకుంటారట.

వైద్యనాథదేవాలయంలో ఒకమండలంరోజులు (40 రోజులు) భక్తులుండి అక్కడఉన్న నీళ్ళను త్రాగుతూ దేవాలయంలో ఇచ్చే విభూతిప్రసాదాన్ని ఒంటికి పూసుకొని, కొంత నోట్లో వేసుకొని తమ చర్మరోగాలను పోగొట్టుకుంటూ ఉంటారట.

తంజావూరుజిల్లాలో ఎట్టికుడిగ్రామంలో ఆనందవల్లీదేవి ప్రసాదంగా ఉప్పు, మిరియం ఇస్తారు. చర్మరోగాలను పోగొట్టేశక్తి దానిలో ఉంది.

వడక్కుండిఆలయంలో 2,000 సంవత్సరాల నేతిని ప్రసాదంగా ఇస్తారు. నేయి ఎంత ప్రాతదైతే అంత మంచిది.

పెక్కు ఓషధులున్న చెంగల్పట్టు జిల్లాలోని వేదగిరి ఆలయ ప్రదక్షిణం అనేక రోగాలను పోగొడుతుందిట. ఇట్లా ఓషధులు, గాలి, క్షేత్ర, తీర్థమాహాత్మ్యాలు, విశ్వాసం, మానసిక అశాంతికి విరుగుళ్ళు. (ఆధారం - భవన్స్ జర్నల్)

(14) తీర్థం నీళ్లేకదా! ఏమిటి దీని ఘనత ?

నీళ్ళే శంఖంలోపోస్తే తీర్థం అవుతున్నాయి. ఇట్లా తీసికొంటే వాతపిత్తదోషాలు పోతాయని వైద్యశాస్త్రం అంటోంది. బలాన్ని, కాంతినికూడా ప్రసాదిస్తుంది. స్వామి తీర్థాన్ని పుచ్చుకొనేవాడు ఆరోగ్యంగా ఉంటాడని, పరమేశ్వర సాయుజ్యాన్ని పొందుతాడని, తులసితోకూడిన సాలగ్రామతీర్థం అన్ని రోగాలను పోగొడుతుందని పరమపురుష సంహిత వచనం. (అ)

మూడుసార్లు తీర్థాన్ని తీసికొంటారు. ఒకటి శరీరశుద్ధికి, రెండవది ధర్మసాధనకు, మూడవది పరమపదం కోసం. కాలంకాని కాలంలో మరణించకుండా, దుష్టమైన తిథులలో పోకుండా ఉండడం కోసం, రోగాల్ని, పాపాల్ని హరించుమనే ప్రార్థనతో తీర్థం తీసికొంటారు. ఈ నీళ్ళలో వేసే పటికబెల్లం, ఏలకులు మొ॥ వాటిశక్తిని గురించి వేరే చెప్పనవరం లేదనుకుంటాను. తులసి అనేక రోగాలను పోగొడుతుందికదా!

ఆ ధా రా లు

అ :- భగవత్పాదతీర్థంతు నిత్యం యః పిబేత్ నరః
ఆరోగ్యవాన్ సదా భూత్వాసాయుజ్యం లభతే మమ
సాలగ్రామశిలావారి తులసీదళసంయుతం
సర్వరోగాదిశమనం సర్వపాపహారం భవేత్.

15. లింగపూజంటే పురుషలింగాన్ని పూజించడమా?

స్త్రీ పురుషుల అవయవాలకు గుర్తుగా పానవట్టం, దానిపై లింగం ఉందని, ఇది మర్మావయవపూజయని చాలామంది ఆధునికులు వాదిస్తున్నారు. అనేక చరిత్రపుస్తకాలలో ఉంది. ఈ వాదానికి బీజాలువేసిన మహానుభావులు కొంతమంది తెల్లదొరలు. ఇది ఆర్యులుచేసే పూజకాదని, ద్రావిడుల పూజయని, కాలక్రమంగా అందరూ ఆచరించారని వారి వాద సారాంశం. వేదంలో శిశ్నదేవ అనే పదం ఉందని, అంటే లింగాన్ని పూజించేవారని అర్థమని మరికొందరి వాదన. ఏనాడు ఆ బీజాలు నాటారో కాని అవి మహావృక్షాలై ఊడలుదిగి అన్ని పుస్తకాలలోను వ్యాపించాయి. ఈ శబ్దాన్ని ఏ ప్రాచీన వ్యాఖ్యానకర్త అట్లా వ్యాఖ్యానించలేదు. ఇంద్రియ నిగ్రహంలేనివారని, శిశ్నోదరపరాయణులని అర్థం చెప్పేరు. అంతేకాని లింగాన్ని పూజించేవారనికాదు. (అ) ఇక్కడ దేవశబ్దం దేవుడని చెప్పదు. క్రీడించుట అని అర్థం. ఇక పై రెండవవాదం: ఒకవేళ లింగాన్నే కనుక పూజచేస్తే ఈ దురాచారాన్ని ఆర్యులు తీసికొంటూరా? కనుక అదీ కుదరదు.

ఏ పురాణం చూసినా ఇది మూడులోకాల సారమా? లేక పాలసముద్రంనుండి పుట్టిన అమృతపుముద్దయా? లేక వెలుతురు యొక్క మొలకయా, లేక ముక్తికాంతయొక్క కొప్పా? లేదా మోక్షలక్ష్మియొక్క క్రీడా కందుకమా (బంతి) లేదా సంసారమనే చీకటినిపోగొట్టే సూర్యబింబమా? అని గానం చేశారు. (అ) కాని ఎవ్వరూ పురుషలింగమని వర్ణించలేదు.

శివలింగం అంటే శివునియొక్కలింగం అని అర్థం చెప్పకూడదు. శివుడే లింగం, శివలింగం, స్వయంగా ప్రకాశిస్తూ సమస్త

పదార్థాన్ని తెలుపుదుచేసేది లింగమైంది. ఇంకా ఇతడు సమస్తాన్ని గుర్తు చేస్తాడుకాని ఇతనిని గుర్తు చేసేది ఏదీలేదు (ఇ) అన్నీ ఇందులో లీనం అవుతున్నాయికనుక లింగం, సర్వప్రపంచానికి కారణంగా ఉన్నాడుకనుక లింగం. ఇది జ్ఞానమయమని ఇంకా ఇది అవ్యక్తం, ఆనందస్వరూపం, తరుగు పెరుగూ లేనిదని, అట్టిలింగంకలవాడు శివుడని కూర్మపురాణవాక్యం (ఈ) గుర్తుచేసేది లింగం. పరబ్రహ్మను గుర్తుచేసేది (ఉ).

సత్త్వరజస్ తమోగుణాలతో ఉండే ప్రకృతికి గుర్తుగా పీఠం, దానిపై నిరాకారబ్రహ్మనికి గుర్తుగా లింగం ఉంటుంది. ఈ రెంటిని కలిపి ప్రాణాట్టమంటారని పానవట్టం అనడంతప్పని ప్రాణ = చిచ్ఛక్తి (జ్ఞానశక్తి) అట్టం=శివుడని శ్రీ ఉప్మాకనారాయణమూర్తిగారి వివరణ. ఆయనకు కాళ్లు లేకపోయినా నడుస్తాడు. చేతులు లేకపోయినా గ్రహిస్తాడు. కన్నులు లేకపోయినా చూస్తాడు. చెవులు లేకపోయినా వింటాడనే ఉపనిషత్తు చెప్పిన అర్థాన్ని (ఊ) లింగరూపంలో చూస్తున్నాం. పరబ్రహ్మనికి ఆదిగాని అంతం లేదని సూచించడం కోసం ఇది ఏర్పాటైంది. శివలింగానికి ఆదిఏది అంతమేది? లింగములు (గుర్తు) లేనివాడు అన్నిగుర్తులకు మూలంగా ఉన్నాడు. కనబడే ప్రకృతి ఈ అలింగునినుండే పుట్టినట్లు లింగపురాణం (ఋ).

దేవతలను విగ్రహాలరూపంలో పూజిస్తున్నాంకదా ? శివుణ్ణి లింగరూపంలో విగ్రహరూపంలో ఎందుకుపూజిస్తున్నట్లని సందేహం. సకల, నిష్కలరూపాలు రెండూ ఉన్నవాడు శివుడు. ఇతర దేవతల ఆవిర్భావం సాకారంతోనే ఉందని, ఈయనకు సాకారంగాను, లింగరూపంగాను పూజ ఉంటుందని ప్రమాణాలున్నాయి.

ఈ లింగం మూలపీఠం, ఊర్ధ్వపీఠం, శిరస్సు అని మూడు రకాలుగా విభజింపబడి ఉంటుంది. మూలపీఠం బ్రహ్మను, ఊర్ధ్వ పీఠం విష్ణువును, శిరస్సు ఈశ్వరుణ్ణి తెలుపుతాయి. అనేకప్రమాణా లనుబట్టి (బూ) పీఠంమీద గుండ్రంగా ఉండేది తలగాని, మానవ లింగం కాదు. అపైన ఆలయాలలో ఈ లింగానికి త్రిపుండ్రం, బొట్టు పెడతారు. కొన్ని ఆలయాలలో కళ్లున్నలింగా లుంటాయి. లింగంమీద జటాజూటం, చంద్రరేఖనికూడా అలంకరిస్తారు. అంతే కాని చెడ్డభావాన్ని ఇది కలిగించడంలేదు.

బ్రహ్మ, విష్ణువులు ఎవరికివారే గొప్పవారమనుకుంటూ ఉండగా మధ్యలో శివుడు జ్యోతిరూపంలోఉన్న లింగంగా వచ్చి నట్లు ఆ జ్యోతిర్లింగంయొక్క ఆది, అంతం తెలుసుకోవడంకోసం ఇద్దరూ హంస, వరాహరూపంలో బయలుదేరినట్లున్న కథ మనకు తెలిసినదే. ఎవ్వరూ ఆ లింగంయొక్క ఆది, అంతాన్ని కనుగొన లేకపోయారంటే పరబ్రహ్మానికి ఆది, అంతం లేదని మనకు తెలివిడి చేయడంకోసంఉన్న దాకథ. అపైన తెలుసుకుందామనే అహంకారం పనికిరాదని గుర్తుచేస్తోంది. ఈ కథనుబట్టి లింగం అంటే జ్యోతి అనే కదా అర్థం!

రాజతరంగిణిలో శివుడు తనవివాహసందర్భంలో లింగపూజ చేసినట్లుంది. (ఇ) అది తనలింగాన్ని పూజించినట్లు అర్థమా? నిరా కార నిర్గుణపరబ్రహ్మాన్ని తాను పూజిస్తూ మనబోంట్లకు ఉపదేశం చేయడంకోసం పూజించినట్లుగా అర్థంచెప్పాలికదా!

ఉత్తరకాండలో రావణుడు, బంగారులింగాన్ని ధరించి కైలా సంలోఉన్న ఈశ్వరునితో యుద్ధానికి సిద్ధపడినట్లుంది. అంటే లింగాన్ని పూజించే రావణుడు, తనుపూజించే లింగం, కైలాసంలో శివుడూ ఒకటుకాదనే అజ్ఞానంలో ఉన్నట్లేకదా! ఈ భేదభావం పోగొట్టడంకోసం ఈశ్వరుడు, రావణునితో పోరాటం సాగించాడు.

గుడి మల్లంలోఉన్న శివలింగాన్ని చూచి లింగాన్నిబట్టి లింగ పూజ ఏర్పడిందని టి. ఎ. గోపీనాథరావుగారి వంటివారు (Hindu Iconography II 1. 55 to 57) వ్రాసినా ఆసేతు హిమాచలంలో ఉన్న ఈశ్వరలింగాలనుచూస్తే పురుషలింగం అనేభావన రాదు.

అయితే దారుకావనంలో శివునిలీలలు అసహ్యాకరంగా ఉన్నాయికదా అని శంకిస్తున్నారు. దీనినిబట్టి లింగపూజ యేర్పడిం దని చాలామంది వాదిస్తున్నారు. స్త్రీల చంచలస్వభావం, పతివ్ర తల ధీరత్వం చూడడంకోసం శివుడు పార్వతితో విహరించినట్లు శివ పురాణ ధర్మసంహితలో ఉంది (ఝా) శివుడు భిక్షాటనమూర్తిగా తిరుగుతూఉంటే మునిభార్యలు అతనిఅందాన్ని చూసి వెంటబడ్డారు. మునులు కోపపడి రాళ్ళతో, కర్రలతో చితుకబాదారు. వాళ్ళు వినా అనకుండా రక్తంకారే శరీరంతో అరుంధతి ఇంటికి వెడతాడు. ఆమె ఆదరిస్తుంది. మళ్ళీ ఋషిభార్యలు వెంటబడతారు. ఇతనిలింగం పడి పోవుగాక అని ఋషులు శపిస్తారు. అది తేజోమయలింగంగా మారింది. లోకం చీకటిమయమైంది. పడిపోయిన జ్యోతిర్లింగం అగ్నితో సంచరిస్తూ ఉంటే ఋషులు భయపడతారు. జ్యోతి ర్లింగాన్ని పూజించండని ఆకాశవాణి పలుకుతుంది. అంతేనేకాని అతని మానవలింగాన్ని పూజించండని చెప్పదు. ఇది గమనించాలి విమర్శించేవాళ్ళు.

మరొకప్రమాణం చూపిస్తాను. కూర్మపురాణంలో ఉత్తర విభాగంలో 37వ అధ్యాయంలో ఈ దారుకావన విహారం ఉంది. ఇంద్రియవిషయాలనుండి మునులను మరలించడంకోసం దారుకా వనంలో ప్రవేశించినట్లు స్పష్టంగా ఉంది (ఎ) ఈశ్వరుని భార్యగా విష్ణువే వెళ్ళినట్లుంది (9 శ్లో) చివర మునులతో మీరు కేవలం

యోగాన్ని (కర్మయోగాన్ని, కేవలం కర్మలను) ఆశ్రయించారుకాని సాంఖ్యాన్ని (జ్ఞానాన్ని) విడిచిపెట్టారని ముముక్షువులను మరలించడం కోసం ఈ మార్గం చేపట్టానని ఈ వేషంలో వచ్చానని అంటాడు. (130-131 శ్లో) (ఏ) శివలీలావిలాసం వ్రాసిన నిశ్శంకు కొమ్మన వంటివారు విశృంఖలంగా వ్రాశారు. వీరి మాటలను ప్రమాణంగా తీసికొని బూతులు అంటకట్టవద్దని మనవి. కొంతమంది తెల్లదొరలు ఇది బూతుకాదని సమర్థించారు. సేమ్యూల్ జాన్సన్, ఎమ్. విలియమ్సువంటివారుకూడా కొంతిమంది అపార్థం చేసుకున్నారని ఘోషించారు. (ఐ)

ఆధారం, కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు వ్రాసినవికూడా ఉపకరించాయి.)

ఆ ధా రా లు

అ - శిశ్నేన దీవ్యంతి క్రీడంతి ఇతి శిశ్నదేవాః - విద్యారణ్యము
శిశ్నదేవాః-శిశ్నేన నిత్యమేవ ప్రకీర్ణాభిః స్త్రీభిస్సాకం
క్రీడన్త ఆసతే, శ్రౌతాని కర్మాణి ఉత్సృజ్య - నిరుక్తం

ఆ - త్రిలోకీసారసర్వస్వం పిండీభూతమిదం కిల
కింవా పీయూషపిండోఽయముద్గతః క్షీరనీరధేః
ఆత్మావబోధమహసః కిమసౌ ప్రథమాంకురః
నిర్వాణలక్ష్మ్యాః కిమథ కేశపాశస్సుపుష్పయన్
నిశ్శ్రేయసశ్రియః కింవాఽఽనందక్రీడనకందుకః
సంసారమోహతిమిరభిదురః కిమసౌ రవిః

— కాశీఖండం - అ. 11

ఇ - శివ ఏవ స్వయంలింగం, లింగం గమకమేవహి
శివేన గమ్యతే సర్వం, శివోనాన్యేన గమ్యతే

ఈ :- పీఠమంబామయం సర్వం శివలింగం చ చిన్మయం
అవ్యక్తం లింగమిత్యాహురానందం జ్యోతిరక్షయం
వేదామహేశ్వరం దేవమాహుర్లింగినమవ్యయం - అ. 26

ఉ - లింగ్యతే జ్ఞాయతే అనేనేతిలింగం
లింగం తల్లింగనాద్బ్రహ్మన్, బ్రహ్మణః పరమంవపుః
— కూర్మపురాణం

ఊ :- అపాణిపాదో జవనో గృహీతా పశ్యత్యచక్షుస్సశృణోత్యకర్ణః

ఋ - అలింగోలింగమూలం తు అవ్యక్తం లింగముచ్యతే
అలింగః శివఇతి ఉక్తో లింగం శైవమితిస్మృతం
- లింగపురాణ 3-1

విగ్రహో జగతాంలింగమే అలింగాదభవత్ స్వయం - 3-4

ౠ:- కంఠాదుపరిమూర్ధాంతం శాంభవం స్థానముచ్యతే
— వరాహోపనిషత్తు

శిరసా చ సదానిమ్నం మనోజ్ఞం లక్షణాన్వితం
— మత్స్యపురాణం

ౡ :- చూ Saivism in South India P-56

ౡ - సకామానాం మునీనాం తు చాపల్యం స్త్రీజనస్య చ
పతివ్రతానాం ధైర్యంతు గృహస్థాశ్రమిణాం తదా
హాస్యం నక్తవ్రతానాం దర్శయిత్వా మహీతలే
సదారస్సగణః పశ్చాత్తత్రైవ అంతర్ధధేహరః
— పురాణదిగ్దర్శన్. శివ. పు. ధర్మసంహిత. అ. 10

ఎ :- తేషాం ప్రవృత్తివిన్యస్తచేతసామథశూలధృక్
ఖ్యాపయన్ సమహాదోషం యయౌ దారువనంహరః (4 శ్లో)

ఏ :- భవంతః కేవలం యోగం సమాశ్రిత్య విముక్తయే
విహాయ సాంఖ్యం విమలమకుర్వంతపరిశ్రమం

ఏతస్మాత్ కారణాత్ విప్రా నృణాం కేవలధర్మిణాం
అగతోఽహమిమం దేశం జ్ఞాపయన్ మోహసంభవం.

ఏ :- The least exclusive sect of Saivas is that which worships Siva under the emblem of Linga, a very old cult, and in general by no means the immoral one it has been represented — Samuel Jhonson's Oriental Religions and their relation to Universal Religion-"He is now generally worshipped all over India under the well known and often misunderstood symbol of the Linga." — M. Williams

(18) కుక్క, నక్కలు దేవతల వాహనాలా ?

మూడుకండ్లతో, నాలుగుచేతులతో, పదిముఖాలతో వికారంగా కన్పించే దేవతావిగ్రహాల రహస్యాన్ని కొద్దిగా వివరిస్తాను. మనకీ సందేహాలు కలుగుతాయని ఏనాడో పరాశరమహర్షి విష్ణుధర్మోత్తరపురాణాలలో వివరించాడు. నేననువదించిన విగ్రహాశిల్ప రహస్యంలో లేనివిషయాలనుమాత్రమే పరిచయం చేస్తున్నాను. ఒక్కొక్క ఆయుధాన్ని, వాహనాన్ని, ఆసనాన్ని, ఆకారాన్ని ఇట్లా భావించి తరించాలని పెక్కుపురాణాలు అక్కడక్కడ సూచించాయి. అవి ఇచ్చే సందేశాలను గమనించకుండా, అవి వేటికి గుర్తులో గుర్తించకుండా హేళనచేయడం ఏంసబబు? ఒక్కొక్క ఉద్యోగస్థుడు ఒక్కొక్క వేషం వేసుకుంటాడు. ఆ వేషాన్ని చూడగానే వీడు ఫలానావాడని గుర్తిస్తున్నాం. ఆ వేషంలేకపోతే పని జరుగదా అని ప్రశ్నిస్తున్నామా? సన్యాసులకు కాషాయివస్త్రాలెందుకు? విషాదాన్ని సూచిస్తూ నల్లబ్యాడ్జీలెందుకు? లయన్సుక్లబ్బువారు సింహంబొమ్మగల గుర్తులనెందుకు ధరిస్తున్నారు? రక్తచందనం, పూసుకొని ఎఱ్ఱబట్టలుకట్టి, మందారమాలలు వేసుకొని యుద్ధాలలో సైనికులుచేసేస్వైరవిహారం ఏమనిగుర్తుచేస్తోంది? అన్నింటికి అర్థం ఉన్నట్లుగానే విగ్రహాల వాహనాలకు, ఆకారాలకు పరమార్థం ఉంది.

హరిభట్టు అనువదించిన మత్స్యపురాణంలో ఒకటవఆశ్వాసంలో విష్ణువిగ్రహాన్ని తిలకించండి -

జలతత్త్వంబగు శంఖంబును, తేజస్తత్వంబగు సుదర్శనంబును, నభ (ఆకాశ) స్తత్వంబగు నందకంబును, వాయుతత్త్వాబగు శార్ఙ్గంబును, కర్మమయంబులగు బాణాబులును ధరించి కాలస్వరూపంబగు గదను కేలబూని నిత్యానపాయిని (ఎల్లప్పుడు విడిచిపెట్టనిది) యైన లక్ష్మీరూపంబగు యోగమాయను ఆశ్రయంబై "అనిఉంది. తేలికగా అర్థం అవుతోందికదా!

పాంచరాత్రానికి చెందిన పరమసంహితలో 3 అధ్యాయంలో (17 శ్లో) విష్ణువిగ్రహవిశేషం -

పద్మం సృష్టిబీజానికి గుర్తు. చక్రంస్థితికి, గద- సంహారానికీ, శంఖం ముక్తికి సంజ్ఞలు (అ)

మత్స్యపురాణంలోనే రుద్రవిగ్రహం - "అ రుద్రునకు తేజస్తత్వంబగు మహాశూలంబును, ఆకాశతత్త్వంబగు డమరుకంబును, వాయుతత్త్వంబగు వృషభవాహనంబును నొసంగెనంతం దత్తమో మాయారూపంబై రుద్రాణీ యనంబరగిన సంహారశక్తి .. ..." ని పైవిష్ణువు రుద్రునకిచ్చినట్లుగా ఉంది.

కాళీమాత నల్లగా ఉండడానికి కారణం, మహానిర్వాణతంత్రం చెప్పింది. (13 ఉల్లాసం. 5 శ్లో) అన్నిరంగులు నలుపులో కలిసిపోతాయి. అన్నిభూతాలు కాళిలో కలిసిపోతాయని కాళి లేకపోతే కాలంలేదని ఉంది. (అ)

మృత్యువిగ్రహంలో ఖండపరశు వుంటుంది. అట్లే యముని చేతిలోకూడా. అంటే అఖండమైనకాలాన్ని ఖండంగా చేస్తున్నారని, లేదా ఖండకాలం వారిచేతిలో ఉంటుందని భావించాలని సుబాల

ఉపనిషత్తువాక్యం. ఇట్లా భావించి పూజించాలని ఆ విగ్రహాలు గుర్తుచేస్తున్నాయి.

ఆధారాలు

అ :- సృష్టిబీజం, తథాపద్మం చక్రం స్థితినిబంధనం
గదాసంహార బీజం తు శంఖం ముక్తినిబంధనం.

ఆ .- శ్వేతపీతాదికో వర్ణో యథాకృష్ణే విలీయతే
ప్రవిశంతి తథాకాల్యాం సర్వభూతాని శైలజే.

(17) తీర్థయాత్ర లెందుకు?

ఇవి ఇతరమతాలలో ఉన్నాయా? హిందూమతానికేనా పరిమితం? వినోదయాత్రలకు తీర్థయాత్రలకు తేడాఉందా? ఇవి ఎట్లా పాపాన్ని పోగొడతాయి? ఆరోగ్యసూత్రాలేమైనా ఇందులో ఉన్నాయా?

పురాణాలలో తీర్థయాత్రలగురించి కొన్నివేల శ్లోకాలున్నాయి. నీరంతా ఒకటైనా, మట్టిఅంతా ఒకటైనా ఒక్కొక్క నీటిలో, ఒక్కొక్క ప్రాంతంలో ఒక విశేషశక్తి ఉంటుంది. పురుషులందు పుణ్యపురుషులు వేరయా యన్నట్లు కొన్నికొన్ని ప్రాంతాలకు నీటినిబట్టి, క్షేత్రాన్నిబట్టి మహాత్ముల సంచారాన్నిబట్టి ఒకవిశిష్టత, ఒక విలక్షణత సమకూరుతూ ఉంటుంది. మనశరీరంలోనే కుడిచెవి, కుడిచేయి పవిత్రమని శాస్త్రాలు చెబుతున్నాయి. అట్లాగే కొన్ని ప్రాంతాలు పుణ్యాన్ని కలుగచేస్తాయని పద్మపురాణవచనం (ఉత్తర ఖండ. 237. 25-27) (అ)

విదేశాలలో విశ్రాంతికోసం, వినోదంకోసం, ప్రశాంతవాతావరణంకోసం వెడుతూ ఉంటే ఇక్కడ ఆత్మశాంతికోసం యాత్రలున్నాయి. తీర్థప్రదేశాలు రోగాలనుకూడా పోగొడతాయని మనమే

కాదు ఇతరదేశస్థులుకూడా నమ్ముతున్నారు. నోబుల్ బహుమతి పొందిన లౌయిస్ కారెల్ (Louis Carell), ఫ్రాన్సులో లౌడ్రెస (Loudres) ప్రాంతం కొన్నిరోగాలను పోగొడుతుందని వ్రాశాడు. ఇటీవల మానససరోవర్ కి వెళ్ళినయాత్రికులు, ఆ నీళ్లు చర్మరోగాలను పోగొడుతున్నాయని ప్రకటించినట్లు పత్రికావార్త.

నీళ్ళను స్తోత్రంచేసే శ్లోకాలు మంత్రాలు కోకొల్లలు. నీరు సమస్తదేవతలుండే చోటని తైత్తిరీయసంహిత (2. 6. 8. 3.) అంటోంది. (అ) అప్పైన మనం స్నానం చేసేటప్పుడు ఆరోగ్యం కోసమేకాక దైవభక్తితో నీటిని దేవతగా భావించి చేస్తాం. భక్తి లేకుండాచేసే స్నానాన్ని కాకిస్నానం అంటున్నాం. నూతినీటితో స్నానం చేసినా గంగాదినదులను ఆవాహనంచేసి స్నానం చేస్తున్నాంకదా!

క్రతువులకన్న తీర్థయాత్రలు గొప్పవని అరణ్యపర్వంచెప్పినా (82. 13. 17) మనస్సు, వాక్కు, శరీరం నియమబద్ధంగా ఉంచిన వానికి, అహంకారం లేకుండా విద్యాతపస్సులతో కాలంగడిపే వానికి, తనమాదిరిగా ఇతరులను చూసేవానికి, ఉన్నదాంట్లోనే తృప్తిపడేవానికి, మోసంలేనివానికి, వెట్టిగా తిననివానికి, దానాలు పట్టనివానికి తీర్థయాత్రలవల్లవచ్చే ఫలం ఉంటుందని నీతిసూత్రాలు ప్రాధాన్యాన్నికూడా చెప్పింది. (అరణ్య. 82. 9. 12)

ఇన్నిగుణాలు అందరిలోను లేకపోయినా అవిలేనివారి నుద్దేశించి తీర్థయాత్రలు కల్పింపబడ్డాయి. విశ్వాసంతో, ఇంద్రియనిగ్రహంతో తీర్థయాత్రలుచేయాలంటోందివాయుపురాణం(77.125,127) ఇవి మనశ్శుద్ధికోసం ఏర్పడ్డాయని స్కాందపురాణం (1. 1. 31. 37)

ఇవి పాపంచేసినవాడి పాపాన్ని పోగొట్టడానికి, పుణ్యాత్మునికి ఇంకా పుణ్యం కలిగించడంకోసం ఉన్నాయని, ఇవి అన్నివర్ణాలవారికీ ఉన్నాయని విష్ణుధర్మోత్తరపురాణం గట్టిగా చెప్పింది. (3. 273.7)

మనిషి క్రూరుడై, మోసగాడై, ఇంద్రియలోలుడై ఉండి తీర్థాలలో మునిగినా వాడికి ముక్తిలేదంటూ స్కాంద, పద్మపురాణా లొకపోలికను చెప్పాయి. నీళ్ళలో చేపలు పుడుతున్నాయి, చస్తు న్నాయి, అంతమాత్రంచేత వాటికి ముక్తి వస్తోందా? దానం, యజ్ఞం, తపస్సు, పైపైన శౌచం, తీర్థయాత్రలు, చదువు- ఇవన్నీ తీర్థాలుకావని మనస్సు శుద్ధంగా లేకపోతే వీటివల్ల ప్రయోజనం సున్న అని ఘోషిస్తున్నాయి. (ఇ) కల్లుముంత ఎన్నిసార్లు కడిగినా ఎట్లా శుద్ధికాదో క్రూరుడైనవాడు ఎన్నియాత్రలు చేసినా అంతేనని బ్రహ్మపురాణవచనం. (25-4-6)

ఆత్మ నదివంటిది, సంయమనం (నిగ్రహం) అనే నీటితో ఉంటుంది. సత్యప్రవాహంకది. శీలమనే ఒడ్డుతో, దయ అనే అలలతోకూడిన ఆత్మ, నీటితో శుద్ధి పొందదని వామనపురాణం (ఈ) (43-25) పైపురాణవాక్యాలు చేరేచోటుని చూపిస్తున్నాయి.

ఇంకా ఏవేవి తీర్థాలో మనవిచేస్తాను. అగ్నిహోత్రం, దేవాలయం, వేదపఠనం జరిగేచోటు, గోశాల, సోమపానంచేసేవారుండే ఇల్లు, రావి ఉండేచోటు, పురాణపఠనంజరిగే స్థలం, గురువుండే ఇల్లు, పతివ్రత ఉండే నివాసం- అన్నీ తీర్థాలే అని పద్మపురాణవచనం (2-39. 56-61)

గృహస్థు చేయవలసిన ధర్మాలను విడిచిపెట్టి తీర్థయాత్రలు చేయాలని ఎవ్వరూ అనలేదు. అట్లాచేస్తే పుణ్యంలేదని కూర్మపురాణ వాక్యం. (2-44. 20-23)

జ్ఞానయోగంవల్ల విష్ణువు నుపాసించలేనివారికి గతిఏమిటని ప్రశ్న. (పరమసంహిత 25 అధ్యాయం). తీర్థాలు వారిని శుద్ధిచేస్తాయని,జ్ఞానం కలిగినా సన్న్యాసం పుచ్చుకోనివారికికూడా ఇవి ఉద్దేశింపబడ్డాయని జవాబు.

ఇవి అన్నిమతాలలో ఉన్నాయి. క్రైస్తవుల యొర్డేనునది గొప్పతీర్థం. ఇది పాలస్తీనాదేశంలో ఉంది. క్రైస్తవమతగురువులు క్రైస్తవమతాన్ని ఇచ్చేముందు నీటిలో స్నానంచేయిస్తారు. దానిని వారు బాప్టిజమ్ (Baptism) అంటారు. అట్లే మహమ్మదీయులకు మక్కాపట్టణంలో జంజం అనే తీర్థం ఉందట. దాంట్లో ప్రతిఏటా స్నానం చేస్తారట. ఇట్లా అనేకమతాలలో ఉందని, మనశ్శుద్ధి ప్రధానమని, జ్ఞానయోగంలేనివారికి సామాన్యులకు ఇవి ఉద్దేశింపబడ్డాయని, వీటివల్ల అనేకరోగాలు పోతాయని సారాంశం.

ఆధారాలు

అ - యథా శరీరస్యోద్దేశాః కేచిన్మేధ్యతమాః స్మృతాః
తథా పృథివ్యా ఉద్దేశాః కేచిత్ పుణ్యతమాః స్మృతాః
ప్రభావాదద్భుతాద్భూమేః సలిలస్య చ తేజసా
పరిగ్రహాన్మునీనాం చతీర్థానాం పుణ్యతా స్మృతా.

ఆ - ఆపో వై సర్వాదేవతాః

ఇ - సత్యంతీర్థం క్షమాతీర్థం . తీర్థానాముత్తమంతీర్థం
విశుద్ధిర్మనసః పునః జాయంతే చ మ్రియంతే చ
జలేష్వేవ జలౌకసః నగచ్ఛంతి తే స్వర్గమవిశుద్ధ
మనోమలాః దానమిజ్యా తపఃశౌచం తీర్థసేవా
శ్రుతం తథా, సర్వాణ్యేతాన్యతీర్థాని యది భావో నవిర్మల
— స్కాంద, కాశీఖండం 6-28-45

ఈ :- ఆత్మానదీసంయమతోయపూర్ణాసత్యావహాశీలతటాదయోర్మిః
తత్రాభిషేకం కురు పాండుపుత్ర న వారిణా శుద్ధ్యతి
చాంతరాత్మా.

(18) అమావాస్య ఎందుకు పవిత్రమైనది ?

నెలలో 30 రోజు లుండగా ఒక్క అమావాస్యకే ఎందుకు పవిత్రత ?

ఈనాడు సూర్యచంద్రులు కలుస్తారు. మన కంటికి చంద్రుడు కనబడడు. చంద్ర సూర్యులే జీవాత్మ పరమాత్మలుగా మన ప్రాచీన పుస్తకాలలో వర్ణింపబడింది. సూర్యుడుగాని, పరమాత్మగాని స్వయంగా ప్రకాశిస్తారు. అన్నింటిని ప్రకాశింపచేసేశక్తి సూర్యునికి ఉంది కాని, సూర్యుని ప్రకాశింపచేసేది ఏదీలేదని మంత్రాలంటు న్నాయి. కాని జీవాత్మగాని, చంద్రుడుగాని స్వయంగా ప్రకాశిం చరు. సూర్యకాంతి చంద్రునిలో ప్రతిబింబించినప్పుడే చంద్రునికి కాంతి ఏర్పడుతోంది. అల్లే పరమాత్మ శక్తి లేకపోతే జీవుడు నిలబడ లేడు. ఈ భావాన్ని యోగశిఖోపనిషత్తు పేర్కొంది. (అ) కాబట్టి సూర్యచంద్రుల కలయిక జీవాత్మ, పరమాత్మల కలయికను గుర్తు చేస్తోంది. కాబట్టి ఇది పర్వదినం. ఇంకా సూతసంహితలో ఒక మాట ఉంది. (అ) మనలో ఎడమ ముక్కులో ఇడానాడి ఉంటుంది. కుడి ముక్కులో పింగళ అనే నాడి ఉంటుంది. ఇడలో ప్రాణాన్నినడిపే వాడు చంద్రుడు. పింగళలో ప్రాణాన్నినడిపేవాడు సూర్యుడు. ఈ రెండింటికి యోగం ఎప్పుడు కుదిరితే అది అమావాస్యఅని తాత్ప ర్యం. అపైన ఈ తిథి పితృదేవతలకు ప్రీతికరం. జీవాత్మను, పరమా త్మను కలుపమంటోంది అమావాస్య.

ఆధారం .- శ్రీ కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు.

అ - సూర్యాచంద్రమసోర్యోగో జీవాత్మపరమాత్మనోః ఏవంతు
ద్వంద్వజాలస్య సంయోగో యోగ ఉచ్యతే
ఆ - ఇడాపింగళయోస్సంధిః యదా ప్రాణస్సమాగతః, అమావాస్యా
తదా ప్రోక్తా దేహే దేహభృతాంవరః.

(19) రుద్రాక్ష లెందుకు ధరిస్తారు?

రుద్రాక్షమాలలు, తులసీమాలలు, పిండికట్లు ఇవన్నీ భక్తుడని చాటుకోవడానికి వేసే వేషాలని కొంతమంది వేళాకోళం చేస్తారు. ఆ వేసుకున్నవాణ్ణి చూస్తే మనంకూడా ధరించాలనే భావం పుడుతుంది. అవన్నీ అడుగడుగునా పరమేశ్వరుణ్ణి గుర్తుచేస్తున్నాయి. పై వేషం మన మనస్సుపై ప్రభావాన్ని చూపిస్తుంది. మాసిన, చినిగినబట్ట కట్టినప్పుడు, కొత్తబట్ట వేసుకొన్నప్పుడు మన మనస్సులో మార్పు కలగడం లేదా? మనస్సులో ఉండాలిగాని పై వేషాలేమిటని కొందరి భావన. నిజమే మనస్సే ప్రధానం. కాని పై వేషంకూడా దానికి దోహదం చేస్తుంది. ఒక పోలీసుఅధికారి ఇంట్లో ఒకవేషం వేసుకుంటాడు. కార్యాలయానికి వెళ్లేటప్పుడు తగినవేషం వేస్తాడు. అప్పుడతనిలో మార్పు తప్పక ఉంటుంది. అట్లా ఎందుకనుకోకూడదు?

రుద్రాక్షలు అమ్లత్వాన్ని, ఉష్ణత్వాన్ని కలిగిస్తుందని క్రిములను పోగొడుతుందని, విషానికి విరుగుడని (germicidal) పోషకమని (రుచ్యత్వ=tonic) నీచభావాలు దగ్గరకురావని ఆయుర్వేదం అంటోంది. దేవుడు, దెయ్యమని నమ్మనివాళ్ళకు నాలుగు మాటలు.

విభూతిని, రుద్రాక్షను ధరించకుండాచేసే శివపూజ నిష్ఫలమని లింగపురాణం. త్రిపురాసురులను సంహరించే సందర్భంలో ఈశ్వరుని కంటినుండికారిన దయాబిందువులే రుద్రాక్షలుగా మారాయని పురాణాలంటున్నాయి. రుద్రాక్ష ఎంత పెద్దదైతే అంత

మంచిదని, నర్మదలో దొరికే సాలగ్రామం ఎంత చిన్నదైతే అంత మంచిదని మేరుతంత్రం అంటోంది. సమస్త పాపాలు పోతాయని యోగసారం అంటోంది.

రుద్రాక్ష 14 రకాలుగా దాని ముఖాలనుబట్టి ఉంటుంది.

పంచాక్షరితోగాని, త్ర్యంబక మంత్రంతోగాని 108 సార్లు అభిమంత్రించాలి. పంచగవ్యంతోగాని, (గోమూత్రం, ఆవుపేడ మొ॥) శివాభిషేకజలంతోగాని కడిగి ధరించాలి.

వీటిని తల, చేతులు కంఠం మొ॥ అవయవాలపై ధరించాలి. 25 గాని, 27 గాని, 108 గాని సంఖ్యలున్న రుద్రాక్షలను మెడలో ధరించాలి. 27 రుద్రాక్షలమాలను మెడలో ధరిస్తే అనంత ఫలమని పద్మపురాణం. పై మాటలు సూచించనివారు వైద్యగ్రంథంలో చెప్పిన గుణాలనుకూడా నమ్మకపోతే వారికొక నమస్కారం. దీనిమూలం బ్రహ్మయని, నాళము విష్ణువని, ముఖం రుద్రుడని, ఇందు సర్వ దేవత లుంటారని శివకల్పంలో ఉన్నమాట. (భవన్స్ జర్నల్)

(20) గోవుయొక్క గొప్పదనం గుర్తించాలా?

ఇన్ని జంతువు లుండగా గోవుయొక్క గొప్పదనం ఏమిటి? ఒక ప్రసిద్ధ నాయకుడు గోవుకి, గాడిదకు తేడా లేదని, మాంసాహారంకోసం దానిని చంపినా తప్పులేదని అన్నారు. ఏం చేయగలం. కాలమహిమ.

గోవు, గంగ, గాయత్రి – అను మూడు 'గ'లపై ఈ భారత దేశం ఆధారపడిందని ఒకరు చమత్కరించారు. గోవుని స్తోత్రంచేసే వేలకొద్ది మంత్రాలు, శ్లోకాలూ ఉన్నాయి. గో శరీరంలో 33 కోట్ల దేవతలు ఉంటారని, మన విశ్వాసం. ఇది నమ్మినా నమ్మక పోయినా ఆర్థికంగా, ఆరోగ్యసూత్రాలరీత్యా దీని ప్రాధాన్యమైనా

గుర్తిస్తే చాలు. అఘ్న్య=చంపతగనిది, అనే పదం వేదంలో చాలా సార్లు వస్తుంది. ఇట్లా ఎందుకన్నారు!

మేడమ్, ఆర్. గుర్విక్, అనే రష్యాశాస్త్రజ్ఞురాలు మనిషికి 3500 కాలరీలు కావాలని, కనీసం 2000 కాలరీలైనా కావాలని అందులో 400 కాలరీలు పాలవల్ల లభిస్తుందని, కాని భారతీయునకు సగటున 103 వరకే వస్తోందని వెల్లడించింది. ఆవు తనజీవితకాలంలో 4,75600 మందికి పాలనిస్తోందని దయానందసరస్వతి లెక్కకట్టారు. ఎద్దు వెయ్యిమణుగుల ఆహారధాన్యాలనిస్తోందని అన్నారు. అట్టి ఆవుల, ఎద్దులమాంసం ఎంతమందికి పొట్టనింపుతుందో ఆలోచించండి.

శ్రీ ఎమ్. వి. కృష్ణప్ప అనే మైసూరుమంత్రి జబల్పూర్ కాంగ్రెసుసభలో మాట్లాడుతూ రైళ్ళ నుత్పత్తిచేసే చిత్తరంజన్, ఎరువులకర్మాగారంఉన్న సింద్రీ, బ్రహ్మాండమైన 'ఏరే' పాల ఉత్పత్తికేంద్రం—ఈ మూడు ఆవులో ఉన్నాయని అన్నారు. (అ)

క్రిములను లేకుండాచేసేశక్తి (Antiseptic) ఆవుపేడలో ఉందని శాస్త్రజ్ఞులు ఋజువుచేశారు. ఇందులో ఫాస్ఫరిక్ ఆసిడ్, సిలికానైట్రజన్ వంటి వున్నాయని శాస్త్రజ్ఞులంటున్నారు. ధాతు, నేత్ర, హృదయరోగాలను పోగొట్టేశక్తి గోమయంలో ఉందని వైద్యశాస్త్రం. శీతాన్ని పోగొట్టేశక్తి గోమయంలో ఉండడం వల్లనే విభూతిని ధరిస్తారు. ప్రసవించిన స్త్రీకి గోమూత్రాన్నిస్తే గర్భశుద్ధి ఏర్పడుతుందని ఆయుర్వేదం అంటోంది. ఇది విషమజ్వరాలను, ఆమ్లపిత్తాదులను పోగొడుతుంది. గోమూత్రంతో కండ్లను తుడుచుకుంటే నేత్రరోగాలు పోతాయి. కుష్ఠరోగాన్ని పోగొడుతుంది. ఆయుర్వేదంలో గోమూత్రం, ఉష్ణవీర్యకరమని, దీప్తిని కల్గిస్తుందని, బుద్ధికి మంచిదని, కఫ, వాయు, శూల, గుల్మ, ప్లీహ, ఉదరరోగ,

శ్వాస, కాస, పాండు నేత్రరోగాలను దరికి రానీయదని ప్రమాణ వాక్యా లున్నాయి.

నల్లావు పాలు త్రిదోషాలను, పచ్చని ఆవుపాలు వాతపిత్తాలను, ఎఱ్ఱావుపాలు వాతాన్ని పోగొడుతుంది. ఆవుపాలు, అతిమూత్రాన్ని, ప్రమేహాన్ని మొ॥ రోగాలను పోగొడుతుంది. సంతానమిచ్చే శక్తి గోసేవలో ఉంది. దిలీపుని కథ దానికుదాహరణ. ఆవుని ముట్టుకుంటే కూడా ఆయువు వృద్ధిపొందుతుందని దేవీపురాణం (11 అధ్యాయం) (అ) గోమూత్రంలో గంగ ఉందని, పేడలో లక్ష్మి ఉందనిచెప్పే మహాభారతవచనం, ఈ పైమాటలు విన్నతర్వాత చాద స్తంగా వినిపిస్తోందా? (ఇ)

కనుకనే ఆవులను చంపవద్దని, ఈ సమస్య స్వరాజ్యసమస్యతో సమానమని, కొన్నిసందర్భాలలో అంతకంటే ఎక్కువని ఆవుని రక్షించలేని హిందువు హిందువని పిలువబడతాడా యని గోహత్యకు నరహత్యకు భేదంలేదని గాంధీగారన్నమాటలు, ఎంతమందికి విన బడుతున్నాయి? (ఈ) హిందువులను, మహమ్మదీయులను కలిపి ఉంచేది గోవధ నిషేధమని డా॥ ఎస్. జీలానీగారిమాట. షియా ముస్లిము సమావేశం లక్నోలో జరిగినపుడు గోవధను నిర్మూలించా లని తీర్మానించింది. ఇరాక్‌కుచెందిన షియా మతాధిపతియైన అగా మోహిన్ హకీంగారు ఈ దేశంలో గోవధను నిషేధించినప్పుడే మత సామరస్యం ఉంటుందని అన్నారు. మహమ్మద్ ప్రవక్త తనభార్యతో ఆవుపాలు ఆరోగ్యానికి మంచిదని, నేయి ఔషధంతో సమానమని, దానిమాంసం రోగాన్ని కలిగిస్తుందని అన్నట్లు చెబుతారు. 30-12-1966 న భారతీయ క్యాథలిక్ క్రైస్తవసంఘంవారు గోవధను నిషేధించాలని తీర్మానించారు. బర్మాలో, నేపాల్‌లో నిషేధించినా ఈ దేశంలో నిషేధింపబడకపోవడం దురదృష్టం.

ఆధారాలు

అ :- that the cow has combined in itself the locomotive factory of Chittaranjan, the fertilizer plant of Sindri, and the Arey Milk Colony"

ఆ :- గోస్పర్శనం ఆయుర్వర్ధనం.

ఇ :- మయా, గవాం పురీషం వై శ్రియాజుష్టమితి శ్రుతం- అనుశాసనపర్వం.

ఈ :- In my opinion, the question of cow protection is in no way less significant than the question of Swarajya In certain respects I consider it a more important question than even the question of Swarajya. As for myself, Cow-slaughter and man slaughter are one and the same thing .... what sort of a Hindu is that who is not prepared to lay down his life for saving the Cow ?

(21) యజ్ఞంలో చేసే హింస హింసకాదా?

చాలాకాలంనుండి కర్మకాండను ద్వేషించేవాళ్ళు, యజ్ఞాలు హింసతో కూడినవని, హింసతో కూడినవన్నీ [illegible] నెట్లా కలిగిస్తుందని ప్రశ్నిస్తూఉన్నారు. [illegible] మేకలను చం[illegible] వాటికి స్వర్గం వస్తుందనిచెప్పేవారు, తామునుగాని, లేదా వారికొడుకుల్నిగాని చంపుకొని లేదా చంపి స్వర్గాన్ని పొందవచ్చుకదా! అట్లా ఎందుకు చేయడంలేదు? ఈ యజ్ఞాలు మాంసంతినడానికి ఒకమిషకాదా? ఇట్లా చాలాప్రశ్నలు వేస్తూనేఉన్నారు. కొన్నింటికి దినచర్యలో హోమం అనే ప్రకరణంలో సమాధానంవ్రాశాను. కొన్నింటికి ఇప్పుడు చెబుతాను.

దర్భలను కోసినపుడుకూడా ఇది దేవతలనిమిత్తమై ఇట్లా చేస్తున్నాను, తనకుకాదని కోయాలని వేదమంత్రాలన్నాయి. అట్లా అంటే పాపం అంటదని అంటోంది వేదం. ధాన్యాన్ని దంపినపుడు

కూడా హింసగా లెక్క-పెట్టారు. పండ్లుతోముకునేపుల్లను కోసినపుడు కూడా ఆ చెట్టుని ప్రార్థించిమరీకోయాలన్నారు. కత్తిపీట, సన్నికల్లు, పొయ్యి, నీటికుండ, చీపురుకట్ట మొ॥ వాటిని వాడేటపుడు అనేక జంతువులు చచ్చిపోతాయికాబట్టి ఆ పాపం పోవడానికి పంచమహా యజ్ఞాలు చేయండని గట్టిగాచెప్పినవేదం, యజ్ఞంలోచేసిన హింస హింస కాదంటోంది! ఎట్లా సమర్థిస్తారు?

ఒకడు భార్యతో సంసారంచేసి పిల్లల్నికంటున్నాడు. వాడే కనుక ఒక కన్నెపిల్లతో వెళ్లినప్పుడు ఏమంటాం? ఆమెను బలాత్కరిం చినప్పుడు మానభంగంచేసాడని అంటున్నాం. అది తప్పు. అదేపని భార్యతోచేసినపుడు తప్పులేదుకదా! అట్లాగే మిగిలినచోట్ల హింస మైనా యజ్ఞంలోచేసినది హింసకాదనడం సబబుగాలేదా!

ఆపైన అన్నియజ్ఞాల్లో ఈ బలిఉందా? దర్శపూర్ణమాసలనే యాగాల్లో పశువులను చంపరు. పశుయాగాలలోనే ఉంటుంది.పంచ మహాయజ్ఞాలలో పశుహింస లేదు. పశుయాగాలలో ఇష్టంవచ్చిన పశువులను వేయడానికి వీలువేదు. నిరూఢపశుబంధయాగంవంటి వాటిల్లోకూడా ఒక్క- పశువుకన్న ఎక్కు-వవేయరు. ఈ యాగం ప్రతిరోజూ ఉండదు. ఏడాదికి ఒకటిరెండుసా ర్లుంటుంది.

మాంసంతినడానికే యజ్ఞాలున్నాయా? రకరకాల మనుష్యు లుంటారు. సాత్త్వికి, రాజసిక, తామసిక ప్రకృతులుకల అంద రికి ఉత్తమగతులు కావాలి. రాజసిక, తామసిక యజ్ఞాలలో హింస ఉన్నట్లు కనిపిస్తుంది. పోనీ హింసే అందాం. వాళ్ళ ప్రవృత్తిని తగ్గించడం యజ్ఞంద్వారానే సాధ్యం. ఎట్లా? వారిని ఒక్క-మాటే వాళ్ళ మార్గాలను విడిచిపెట్టి సాత్త్వికయజ్ఞాలు చేయండంటే చేయరు. మాంసం తినాలనుకుంటే యజ్ఞంచేసి, దేవతలకు నివేదనచేసి దానిని ప్రసాదరూపంగా తినండన్నారు. యజ్ఞశేషాన్ని తిన్నవాడు సర్వ

పాపాలనుండి విముక్తుడౌతున్నాడని గీత అంటోంది. (అ) వాడే క్రమక్రమంగా ఆ యజ్ఞాలను విడిచిపెట్టి సత్త్వగుణాన్ని వృద్ధిచేసుకొని ఉత్తమలోకాలనుపొందుతున్నాడు. స్వర్గాన్నే కాక మోక్షాన్ని లక్ష్యంగా చెప్పింది వేదం.

స్త్రీతో సంసారసుఖం, మాంసంతినడం, మద్యపానం- ఇవన్నీ లోకంలో స్వభావాలు. వీటిని అనుభవించండని ఏ వేదమూ చెప్పనవసరం లేదు. కాని వీటినుండి దూరంగా ఉంచడంకోసం వివాహమని, యజ్ఞమని కట్టుబాట్లుచేశారు. వివాహంవల్ల కామసుఖం ఒడిదుడుకులు లేకుండా సాగుతుంది. ఒక నియమంప్రకారం మాంసం తినాలని, సురను సేవించాలని, కాని వీటికి దూరంగాఉండడంమంచిదని భాగవతం అంటోంది. (అ) క్రమక్రమంగా వీటిని విడిచిపెట్టి అంతరయజ్ఞాన్ని చేస్తాడు. అంటే ఆత్మ యజమానుడని, శ్రద్ధ భార్యయని, శరీరం సమిధయని, వక్షఃస్థలం యజ్ఞవేదికయని, వెంట్రుకలే దర్భలని, శిఖ వేదమని, హృదయం యూపస్తంభంఅని,కామమే నేయి యని, కోపం, పశువని, తపస్సు అగ్ని యని, ఇంద్రియ నిగ్రహం దక్షిణ అని నారాయణోపనిషత్తులో చెప్పినట్లుగా చేస్తాడన్నమాట. ఇది అంత వెంటనే పట్టుబడేదికాదు.

16 ఉపచారాలతోచేసే పూజలలో బలి ఒకటి. లోపలఉన్న ఆర్గురు శత్రువులను (కామం, క్రోధం మొ!!) బలి ఈయడం ఉత్తమ పద్ధతి. రెండవరకంవారు వీటికి ప్రతినిధులుగా కామరూపమైన మేకను, మోహరూపమైన దున్నపోతును బలిఇస్తారు. మనం ఏది ఇష్టమనుకుంటున్నామో దానిపై మోహాన్నివిడిచి వస్తువులను అర్పించడం ఒకటి. దేవత ఏది ఇష్టపడితేఅదిఈయడం ఒకటి. దేవత గ్రహించినా గ్రహించకపోయినా అర్పించడమే లక్ష్యంగా ఈ యజ్ఞంలో ఉంటుంది. ఫలం ఉన్నా లేకపోయినా శాస్త్రం

చెప్పిందే కాబట్టి ఫలాన్ని కోరకుండా కేవలం కర్తవ్యాన్ని నిర్వహించే పద్ధతి ఉత్తమం. అసలు యజ్ఞంఅంటే దేవతను ఉద్దేశించి ద్రవ్యాన్ని త్యాగంచేయడం ద్వారా తనను అర్పించుకోవడానికి ప్రతి [illegible] ఉన్నాయి.

దేవీపూజలలో మరణ, మోహన, ఉచ్చాటన మొ॥వాటిని వేదమంత్రాలులేకుండా పూజించడం తామసికమైనపూజ. వామాచారం (కల్లు, స్త్రీ మొ॥ వాటితో చేసేపూజ) పద్ధతి వేరు. దక్షిణాచారంలో పశుబలి లేదు. కాని గుమ్మడి, చెఱకు, నిమ్మరసంతో బలి ఉంటుంది. రాజసిక తామసికపూజల్లో పశుబలి ఉంటుంది. మహాకాలసంహితలో సాత్వికాధికారి పశుబలి నీయవద్దని, జీవహత్య చేయవద్దని, చెఱకు మొ॥ ఫలాలతో బలి ఈయాలని, బియ్యపు పిండితో పశువులబొమ్మలుచేసి బలి ఈయాలని ఉంది. (ఇ) కామ క్రోధాలనే రెండు పశువులను బలి నీయమంటోంది మహానిర్వాణ తంత్రం. (ఈ)

యజ్ఞాన్ని తిట్టేవారు ఇందులోదాగిన త్యాగభావనను మర్చిపోతున్నారు. గీతనుబట్టి జపం, తపం, ఏకాగ్రత, విద్య, వేదాధ్యయనం, దానం మొ॥ వాటిని అంతా యజ్ఞంగా భావించారు. (ఉ) నిత్యయజ్ఞాలు, నైమిత్తికయజ్ఞాలు చిత్తశుద్ధికోసం ఏర్పడ్డాయి. కోరికతో చేసే యజ్ఞాలమాట అట్లా ఉంచండి. వేదవేత్తలు వేదాధ్యయనంద్వారా, యజ్ఞాలద్వారా, దానాలద్వారా, నిష్కామమైన తపస్సుద్వారా బ్రహ్మను తెలిసికొంటున్నారని, (ఊ) ఇది మహోత్తమమైన శ్రేష్ఠతమమైన కర్మమని వేదం అంటోంది. పంచమహాయజ్ఞాలవల్ల, యజ్ఞాలవల్ల బ్రాహ్మమయమైన శరీరం ఏర్పడుతుందని స్మృతు లంటున్నాయి. (ఋ)

యజ్ఞంలో, అగ్నిలో వేసింది దేవతల కెట్లా చెందుతుందని శంక. అగ్నిద్వారా దేవతలకు చెందుతుందనే వేదవాక్యాన్ని నమ్మనివారు ఇది గుర్తించండి. మనం పన్నులను హైదరాబాద్ కి వెళ్ళి కడుతున్నామా? మన గ్రామంలో ఉన్న కరణం మునసబుల కే కడుతున్నాం కదా! అట్లాగే పైదికూడ.

యజ్ఞంచేస్తే యజమాని ఒక్కడికే క్షేమంగాక మొత్తం సమాజకల్యాణానికే అని గుర్తించండి. నా కాయుష్యం, నా కారోగ్యం అని చేయడు. ప్రజాపతి యజ్ఞంతో మానవులను సృష్టించి మీరు దీనివల్ల వృద్ధిపొందండి. ఇది మీ కోరికలను తీరుస్తుంది. ఈ యజ్ఞం అనే కామధేనువు సమస్తమైన కోరికలనుతీరుస్తుందనిఅన్నట్లు గీతా వాణి.యజ్ఞాలు చేసి దేవతలకుఆహారాన్ని (హవిస్సును) ఇయ్యండి, వారు మిమ్ములను అనుగ్రహిస్తారు, పరస్పర క్షేమంకోసం ఈయజ్ఞాలను కొనసాగించండని చెప్పేమాటలు వట్టిమాటలుగావు. హోమాల వల్ల రోగాలు పోతాయా అనే ప్రకరణంలో చెప్పినట్లు శాస్త్రీయమైన పద్ధతిలోకనుక చేస్తే సకాలంలో వర్షాలుపడడం, వాతావరణ కాలుష్యంపోవడం మొ॥ ఫలాలుకూడా వస్తాయి. హింస ఉన్నట్లు చెప్పినా ఇది హింసగాదని సారాంశం. ఒకవేళ హింస ఉందన్నా క్రమక్రమంగా హింసనుండి దూరమై సాత్త్వికమైనయజ్ఞాలు చేయడానికి ఇవి మార్గాలని సారాంశం. ఇక యజమాని మేకలను కోసే బదులు కొడుకునిచంపి హోమం చేయవచ్చుకదా అనేప్రశ్న మిగిలింది. శాస్త్రం అట్లా చెప్పలేదని సమాధానం. ఒకకంటికి జబ్బు చేస్తే మరో కంటికి శస్త్రచికిత్సచేయాలని కోరడం ఎటువంటిదో అట్టిదే పైదికూడా.

ఆధారాలు

అ :- యజ్ఞశిష్టాశినస్సంతో ముచ్యంతే సర్వకిల్బిషైః

అ :- లోకే వ్యవాయామిష మద్యసేవా నిత్యాస్తు జంతోర్న
తత్రచోదనా
వ్యవస్థితిస్తాసు వివాహయజ్ఞ సురాగ్రహైరాసు నివృత్తిరిష్టా
ఇ :- సాత్త్వికో జీవహత్యాం హి కదాచిదపినాచరేత్
ఇక్షుదండం చ కూష్మాండం తథా వన్యఫలాదికం
క్షీరపిండైః శాలిచూర్ణైః పశుం కృత్వా చరేద్బలిం.
ఈ :- కామక్రోధా ద్వౌ పశూ ఇమావేవ మనసా బలిమర్పయేత్
కామక్రోధా విఘ్నకృతౌ బలిం దత్వా జపం చరేత్.
ఉ - ద్రవ్యయజ్ఞాః తపోయజ్ఞాః యోగయజ్ఞాస్తథాపరే
స్వాధ్యాయ, జ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః
ఊ - తమేతం వేదానువచనేన బ్రాహ్మణావివిదిషంతి, యజ్ఞేన,
దానేన తపసా౽నాశకేన
ఋ :- మహాయజ్ఞైశ్చ యజ్ఞైశ్చ బ్రాహ్మీయం క్రియతే తనుః

(22) వర్ణాలు అడ్డుగోడలుకావా?

వర్ణాలతో మనదేశం కుళ్ళిపోయింది. ఇవి అభ్యుదయానికి అడుగడుగునా ఆటంకం కలిగించాయి. ఈ కుళ్ళునుండే అస్పృశ్యత పుట్టింది. గుణాన్ని గుర్తించకుండా పుట్టుకకేపట్టంకట్టి ఎక్కువతక్కువలను సృష్టించి అడ్డుగోడలనుపెట్టిన ఈ వ్యవస్థ మారనంతవరకు మనకు కళ్యాణంలేదు. ఇది బ్రాహ్మణులు, తమపెత్తనం చెలాయించడానికి వేసిన ముసుగు. ఇది నేటిధోరణి. అసలీవ్యవస్థయొక్క బాగోగులను విచారణచేద్దాం.

సృష్టిఅంతా ఒకవిధంగా ఉందా? నీరంతా ఒకటైనా సముద్రపునీటిని త్రాగుతున్నామా? నదినీటికి, కాలువనీటికి, చెఱువు నీటికి, నూతినీటికి తేడాలేదా? గాలిఅంతా ఒకటైతే కొన్నికొన్ని

రోగాలుపోవడానికి సముద్రప్రాంతాలలో ఉండండని వైద్యులెందుకు చెబుతున్నారు? మట్టిఅంతా ఒకటైతే కాశ్మీరులోనే కుంకుమ పువ్వు, కాకినాడలో ఆ పంట లేకపోవడానికి కారణం? కాకినాడలోని కొబ్బరి, కాశ్మీరులో లేదేమిటి? బియ్యంఅంతా ఒకటైతే అన్నిధాన్యాలు ఒకేధరలో ఎందుకుండవు? జంతువర్గాన్నలొకేరీతిలో ఉంటాయంటే కుక్కలే దొంగల్ని పట్టుకుంటున్నాయి కాని కోళ్ళకా శక్తి ఉందా? ఆ కుక్కలలోకూడా కొన్నికుక్కలకే ప్రత్యేకశిక్షణ ఇస్తున్నారుకాని ఊరకుక్కలు ఆ శిక్షణకు నోచుకోకపోవడం దేమిటి? శరీరంలో కుడిచేతితో కొన్నిపనులు, ఎడమచేతితో కొన్నిపనులెందుకు చేస్తున్నారు?

ఇది ఎవరి కుతంత్రం? మనిషిలో, మ్రానులో, రాయిలో, రప్పలో, ఏనుగులో పీనుగులో తేడాలు లేవా?

ఈ వర్ణవిభజన ఇక్కడేఉందికాని ఇతరదేశాలలో, ఇతర మతాలలో లేదుకదా! అని ప్రశ్నిస్తున్నారు. మానవుడెక్కడ పుట్టినా, ఏమతంలోపుట్టినా, ఏకాలంలోపుట్టినా ఈ తేడాలను పాటిస్తూనేఉన్నాడు. 'ఫ్రెండ్స్ నాట్ ఫోస్' అనేపుస్తకంలో జనరల్ అయూబ్ ఖాన్ మహమ్మదీయులలో సుమారు 600 తెగలువరకున్నాయని అంటాడు. వాటిలో సయ్యద్, పఠాన్, మొఘల్, టర్కు, షేక్, అహమ్మదీయ, షియా, సున్ని, బొహ్రా తెగలులేవా? ఆదిలో వారిలో వర్ణవిభజనవంటిది లేకపోయినా తేడాలు పాటిస్తున్నారని రైట్ అనే దొర జనాభాలెక్కల అధికారిగాపనిచేసి 1911లో వెల్లడించాడు. అట్లాగే డా॥ హట్టన్ దొర 1913లో జనాభాలెక్కల అధికారిగాపనిచేసి వారిలో బట్టలునేసే జోలా, రాజపుత్రులై మహమ్మదీయులుగామారిన లాల్ ఖానీ, గొడ్డి, మిరాసివంటి వర్ణాలున్నాయని పేర్కొన్నాడు. షియా, సున్నీశవాన్నికూడా ముట్టుకోడు. శ్వాది

యాని మహమ్మదీయులను మిగతా మహమ్మదీయులు, మహమ్మదీయులుగానే పరిగణించరని ట్రూత్ పత్రికవార్త (Truth II 309) ఉన్నతవర్గానికి చెందిన ముస్లిములకు, మిగిలిన శాలు, జోల, నిశారీలతో సంబంధాలు లేనట్లు, ఒక ఉత్తరప్రదేశ్ లోనే 20 ముస్లిమ్ వర్గభేదాలున్నట్లు ఆ పత్రిక ప్రకటించింది (Truth IV 156).

ఇక క్రైస్తవులలో ప్రొటెస్టెంటు, క్యాథలిక్ వంటి పెక్కువిభేదాలున్నాయి. వీరంతా పుట్టుకనుబట్టి గుర్తింపబడుతున్నారా? లేదా పెరిగి పెద్దయినతరువాత ఆయాశాఖకు చెందినవారమని అంటున్నారా? క్యాథలిక్ దంపతులకు పుట్టినవాడు క్యాథలిక్ అని, మియా దంపతులకుపుట్టినవాడు మియాయని జనాభాలెక్కలలో పరిగణింపబడుతున్నాడు. అమెరికాలోపుట్టినవాణ్ణి అమెరికాదేశస్థుడని భారతదేశంలోపుట్టినవాణ్ణి భారతీయుడనిఅంటున్నాం. మనం మరొకదేశానికి వెళ్ళినవెంటనే అక్కడ మనకు పౌరసత్వం ఈయడంలేదు. కొన్ని సంవత్సరాలు మననడవడినిచూసి ఇస్తున్నారు. ఇదంతా పుట్టుకను బట్టి ఆధారపడినదికదా!

అటువంటప్పుడు పుట్టుకనుబట్టి ఇక్కడ వర్ణాలేర్పడ్డాయని అనేవాళ్ళను ఎందుకు ఆక్షేపించాలి? కొంతమంది వృత్తులనుబట్టి కులాలేర్పడ్డాయని, ఇవి ఆదిలో లేవని వాదిస్తున్నారు. జన్మనుబట్టి కాదని గట్టిగా వాదిస్తున్నారు. ఎప్పుడీవ్యవస్థ ఏర్పడిందో వాళ్లూ చెప్పలేకపోతున్నారు. భిన్న అభిప్రాయాలను వెల్లడిస్తున్నారు. భిన్న భిన్న సంస్కారాలుకలిగిన పుట్టుకకు కారణం సహజలక్షణం అని అంటున్నారు. నాలుగువర్ణాలూ గుణకర్మలనుబట్టి సృష్టింపబడ్డాయనే గీతావాక్యం రానివారుండరు. గుణకర్మలు ఈ జన్మలోనివా? గత జన్మలోనివా? మనిషి పుట్టినతర్వాత వ్యక్తీకరించే గుణకర్మలనుబట్టి వర్ణాలుండడం సబబుకాని గత జన్మగుణకర్మాదులనుబట్టి కాదని

కొందరివాదన. అయితే బట్టలుతికినపుడు చాకలని, గడ్డంగీసుకొన్నపుడు మంగలని, పంచాంగం విప్పినపుడు బ్రాహ్మణుడని పిలుస్తూపోతూఉంటే ఒకజన్మలోనేకాదు ఒకరోజులోనే భిన్నభిన్నవర్ణాలతో ఆ మనిషిని పిలువవలసివస్తుంది. ఇట్లా ఉంటుందా! ఇట్లాఉంటే వర్ణవిభజనకు అవకాశమే ఉండదుకదా! ముందు కారణం, తరువాత కార్యం ఉంటుంది. అగ్గిపుల్లగీయడం కారణం, మంటపుట్టడంకార్యం. అట్లాగే జీవులు వారివారి గుణాలను (సత్త్వరజస్తమోగుణాలు) బట్టి కర్మలనుచేస్తూఉంటే వారివారి వర్ణాలు నాచేత నిర్ణయింపబడుతాయని గీతావాక్యం. జీవులకర్మ, ఈశ్వరునిపనిముట్టు మాయ, ఈశ్వరుడు కారణం అంటున్నాం. పూర్తిగా జడమైనకర్మ సృష్టించలేదు. జడమైన న్యాయశాస్త్రం శిక్ష విధించలేదు. ఇక న్యాయాధిపతి ఊరకే శిక్షలను విధించడు. నేరస్థుని నేరాన్నిబట్టి న్యాయశాస్త్రాన్ని ఆధారంగాచేసికొని న్యాయాధిపతి శిక్ష విధించడం ఉన్నట్లుగానే పుట్టినప్రజలపట్ల రాగద్వేషాలులేకుండా తగినజన్మలనిస్తాడని మన సిద్ధాంతం. లేకపోతే దేవుడే సృష్టిస్తే రకరకాలప్రాణివర్గం ఎందుకుంటుంది? అంటే ఈశ్వరుడొకవిధంగా కర్త, ఒకవిధంగా అకర్త. ఈ గీతాసిద్ధాంతమే కొంపత్రవ్విందని ఇప్పటినుండే వర్ణవిభజన ఏర్పడిందని ఆధునికులవాదన. వేదాలలో లేవని వారివాదన. వేదాలలో కొన్నివందలమంత్రాలలో రకరకాలవర్ణాలు పేర్కొనబడ్డాయి. సరే ఈ జన్మకు ముందటిజన్మయొక్క గుణకర్మలు కారణం అంటే దానికి కారణం ఏమిటని మరలప్రశ్న. అసలు మొదటిపుట్టుకకు కారణం లేదుకదా అని మళ్ళీప్రశ్న. ఒకకర్మకు మరొకకర్మ, దానికింకొకటి కారణం- ఇట్లా వెనుకకు వెనుకకు వెడితే ఇది అనాదిగా ఉంటుంది. ఈ సృష్టి నిన్నమొన్న పుట్టిందికాదు. అనేకకోట్ల సంవత్సరాలనుండి వస్తోంది.

అయ్యా! ఒకయంత్రంలో పెద్దచక్రాలు, చిన్నచక్రాలున్నట్లుగానే సమాజంలో రకరకాలమనుష్యులుంటారని ఒప్పుకుంటాం. నోట్లోవేసిన అన్నం కడుపులోకివెళ్ళి మొత్తం శరీరఅవయవాలకు పుష్టినిస్తున్నట్లుగానే సమాజంలో రకరకాలవృత్తులుకలవారు చేసే రకరకాలైన పనులవల్ల మొత్తం సమాజానికి క్షేమం కలుగుతుందని ఒప్పుకుంటాం. కాని ఈ పుట్టుకతోనే ఒకడు బ్రాహ్మణుడు, ఒకడు వైశ్యుడని ముద్రవేయడం ఏంబాగుంది? అనేప్రశ్న మిగిలింది. పుట్టుకననుబట్టి కాకపోతే దారినపోయే దానయ్యనుపిలిచి యుద్ధం చేయమని కృష్ణుడు చెప్పకుండా, నీవు క్షత్రియుడవుకాబట్టి నీధర్మం యుద్ధంచేయడం నీవిధియని అర్జునునితో ఎందుకుచెప్పాలి? పుట్టుక కారణం కాకపోతే గర్భాష్టమంలో (పుట్టుకనుండి ఏడవయేట) బ్రాహ్మణునకు ఉపనయనం జరగాలనేమాటలకు అర్థంకుదురుతుందా? అయితే కృపాచార్యులు, ద్రోణాచార్యులు బ్రాహ్మణులుకదా వారెందుకు యుద్ధంచేశారని మళ్ళీ ప్రశ్న. తమ తమధర్మాలను ఆచరించలేనప్పుడు మరొకవర్ణంయొక్క వృత్తిని చేపట్టవచ్చుని, ఇవి తాత్కాలికంగా అనుసరించినా తప్పులేదని శాస్త్రాలంటున్నాయి కాబట్టి.

పుట్టుకతోనే వృత్తిని నిర్ణయించి మనిషిని ఒకరాటకు కట్టివేయడం బాగుందా? ఈరోజున అందరికీ సమానఅవకాశాలు కల్పించాము, ఎవరు ఏవృత్తినిచేపట్టినా తప్పులేకుండా చేశామని అంటున్నాం. కాని నిరుద్యోగులసంఖ్య పెరుగుతూనే ఉందికదా! ఈ పరిస్థితిని పూర్వులెట్లు పరిష్కరించారు! ఆ వ్యవస్థ ఈనాటివారికి తప్పుగా కనబడినా, పరంపరగావస్తున్న వృత్తిలో నైపుణ్యం సంపాదించడానికి, ఒకరివృత్తిలో మరొకరు చొరబడకుండా ఉండడానికి, ద్వేషాలు పెరుగకుండా సామరస్యంతో జీవించడానికిది ఏర్పడింది.

ఉద్యోగం ఒక జన్మహక్కుగా ఇందులో ఉంటుంది. ఉద్యోగంచేసే వాడితోబాటు ఉద్యోగం చేయలేనివారికికూడా భృతిఉంది.

ఆనాటి వర్ణధర్మాలు నేడున్నాయా? లేవు. ఈనాడు కంచం పొత్తుఉందికాని, మంచంపొత్తు భిన్నవర్ణాలలో లేదని ఒప్పుకుంటున్నాం. అయితే ఈ పేర్లెందుకు? ఒకనాడు పాలిచ్చి వట్టిపోతే వట్టిపోయిన ఆవేఅని అంటున్నాంకాని దానిని వట్టిపోయినగేదె అని అనడంలేదు. అట్లాగే నామమాత్రబ్రాహ్మణులు, నామమాత్రక్షత్రియులు- ఇట్లా అన్నివర్ణాలూనూ. అసలైన బ్రాహ్మణధర్మాలు భిన్నవర్ణంలోఉన్న వ్యక్తిని బ్రాహ్మణుడని ఎందుకు పిలువకూడదు? బ్రాహ్మణధర్మాలు కలిగినవాడని పిలుస్తాంగాని కేవలం బ్రాహ్మణుడని అనం. తప్పేమిటి? మరిపుట్టుకతో అందరూ శూద్రులని అనే మాట ఉందికదా! శూద్రులంటే శూద్రునితో సమానులని అర్థం చెప్పాలి. గాంధీగారిని జాతిపిత అని పిలుస్తున్నాం. అంటే 60 కోట్ల మందిని ఆయనకన్నాడని అర్థంచెబుతున్నామా? తండ్రితో సమానుడని అర్థం.

ఈ వర్ణాలు మరొకదేశంలో లేవుకదా! దేవుడనేవాడు ఈ నాలుగువర్ణాలను ఇక్కడే సృష్టించాడా ? మిగిలిన ఖండాలలోని దేవుడు వేరా ? అని శంక. ఇది కర్మభూమియని, మిగిలినవి భోగ భూములని ఒక సమాధానం. మనం ఎక్కణ్ణుంచో వచ్చామని అనే వారికి చెప్పడం కష్టం. మనం ఇక్కడవాళ్ళమని, ఇక్కడినుండే మానవులు మిగిలిన ప్రాంతాలకు వెళ్లారని ఋజువుచేయగలను. వైదికాచారాలు పాటించకుండా వెళ్ళినవాళ్లే మిగతా జాతులని విశ్వసించేవారికి పై ప్రశ్న పుట్టదు.

వర్ణాలనుబట్టి గౌరవం ఏర్పడిందా? రాముడు, కృష్ణుడు క్షత్రియవంశంలో పుట్టారుకాని బ్రాహ్మణవంశంలో కాదుకదా!

క్షత్రియులైనంతమాత్రాన వారు అవతారపురుషులు కాలేదా? గుహుడు, శబరి బ్రాహ్మణవర్ణానికి చెందినవారు కాదుకదా! రాక్షస కులంలో పుట్టినంతమాత్రాన మండోదరిని, విభీషణుని పూజించడం మానామా? బ్రాహ్మణుడైనంతమాత్రాన రావణుని పూజిస్తున్నామా? మండోదరిని పంచకన్యలలో చేర్చి రోజూ స్మరిస్తూ పూజిస్తున్నాంకదా! విదురుణ్ణి, ధర్మవ్యాధుణ్ణి, నేటి ముమ్మిడివరం బాలయోగిని పూజించడంలేదా? పూజ్యతకు కులంతో నిమిత్తం లేదు. ఎక్కడ రాక్షససంపద ఉందో దానిని గౌరవించడం లేదు. ఎక్కడ దైవీగుణాలున్నాయో అక్కడ గౌరవం. వారివారి ధర్మాలు కాపాడుకోవడంకోసం, ఇహపరలోక సౌఖ్యాలను పొందడం కోసం ఈ వర్ణవ్యవస్థ. శుక్రనీతిలో (అ. 2.55) చెప్పిన ఒక ముఖ్యమైనమాటను తప్పక గమనించండి. (అ) సత్కర్మల నాచరించడం, శీలం, గుణాలవల్లనే గౌరవప్రదనం కాని, జాతి కులాల వల్ల కాదు. వివాహంలోను, భోజనవిషయంలోనే ఇది ఫలానా కులం, ఇది ఫలానా జాతి అనే పట్టింపని స్పష్టంగా ఉంది.

ప్రాచీనగ్రంథాలలోనే మంచి కర్మలు, శీలం మొ॥ లక్షణాలున్నవాడిని బ్రాహ్మణుడనాలని, బ్రహ్మజ్ఞానంకలవాడే నిజమైన బ్రాహ్మణుడని ఒకచోట, కాదయ్యా పుట్టుకతోపాటే ఈ వర్ణాలని మరొకచోట ఉందికదా! దీనినెట్లా సమర్థిస్తారు?

తపస్సు, వేదాధ్యయనంతోపాటు పుట్టుక కలిగినవానిని బ్రాహ్మణుడనాలని పాతంజలభాష్యంలో ఉంది. పైవి రెండు లేక పోయినా పుట్టుక ఒకటిమాత్రమేఉంటే వాడు జాతిబ్రాహ్మణుడని ఉ. వి. (అ) జన్మవల్లనే పూజింపతగినవాడు బ్రాహ్మణుడని (ఇ) ఉపాసనపర్వం చెప్పినా నైతికగుణాలకు ప్రాధాన్యం ఈయకపోలేము. సత్యం, నిగ్రహం, తపస్సు, దయ, అహింస, ధర్మనిరతి-

ఇవే మనిషిని ఉత్తమగతిని పొందించేవి కాని కేవల వర్ణం, కులం కాదని వనపర్వం (181-42-43) అంటోంది. (ఈ) ఈ లక్షణాలు శూద్రునిలో ఉండి, బ్రాహ్మణునిలో లేకపోతే శూద్రుడు శూద్రుడు కాడు, బ్రాహ్మణుడు బ్రాహ్మణుడూ కాడని శాంతిపర్వం. (ఉ) పై లక్షణాలు చండాలునిలో ఉన్నా అతనిని బ్రాహ్మణునిగా లెక్కించాలని వృద్ధగౌతమ వచనం. (ఊ)

పూర్వం ఒక వర్ణంవారు మరొక వర్ణంగా మారడం ఉండేదా? భారతంలో (అనుశాసన-30) క్షత్రియులైన వీతహవ్యుడు, అరిష్టనేమి (శల్య 39.36-37), సింధుద్వీప, దేవాపి, విశ్వామిత్రుడు, సరస్వతీనదీతీరంలో బ్రాహ్మణ్యాన్ని పొందారని ఉంది. విశ్వామిత్ర, మాంధాత, సంకీర్తి, కపి, పురుకుత్స, అరిష్టసేన, అజామీఢుడు మొ॥ బ్రాహ్మణ్యాన్ని పొందినట్లు వాయుపురాణం (29-111-114 vol. II). బ్రాహ్మణుడు శూద్రస్త్రీని వివాహమాడి ఆడపిల్లను కంటే, మళ్ళీ ఆ ఆడపిల్ల బ్రాహ్మణుని వివాహమాడితే మరల పుట్టినది, మళ్ళీ బ్రాహ్మణ్ని వివాహమాడితే, ఇట్లు 7 తరాల తరువాత శూద్రుడు బ్రాహ్మణుడౌతాడని, అట్లే బ్రాహ్మణుడు శూద్రుడౌతాడని, ఇది మిగిలిన క్షత్రియ, వైశ్యులకుకూడా ఇంతేనని మనుస్మృతి వచనం. కాని ఆనాటి నియమాలు ఈనాడు లేకపోవడంచేత ఈ పద్ధతిని కలిలో అంగీకరించలేదు.

వర్ణాలు ద్వేషాన్ని రెచ్చగొడుతున్నాయని కొందరంటారు. జాతినిబట్టి శత్రుత్వం ఉండదు. (ఋ) సంఘంలో ఉన్న ద్వేషాలకు మానవునిలోని స్తోభగుణం, దురాశవంటివే కారణమని దుర్యోధనుడే అన్నాడు. తెల్లవాళ్ళు నీగ్రోలను ఎందుకు ద్వేషిస్తున్నారు? కమ్యూనిష్టులు, కమ్యూనిష్టులు కానివారిని, కమ్యూనిష్టులు కానివారు కమ్యూనిష్టులను ఎందుకు తిట్టుకుంటున్నారు? ఒకేమతానికి చెందిన

ఇరాన్, ఇరాక్ ప్రజలు యుద్ధం ఎందుకు చేస్తున్నట్లు? బంగ్లాదేశ్‌ని పాకిస్థాన్, పాకిస్థాన్‌ని బంగ్లాదేశ్ ఎందుకు ద్వేషించింది? యూదులను జర్మనీ, ఎందుకు ఊచకోత కోసింది? పొరుగువాణ్ణి ప్రేమించమన్న మతానికి చెందినవారి దేశాలలో రెండు ప్రపంచమహాయుద్ధాలెందుకు జరిగాయి? హిరోషిమా, నాగసాకీలపై అణుబాంబు లెందుకు విసిరారు? అక్కడేమైనా మనవంటి వర్ణవ్యవస్థ ఉందా?

మనదేశంలో క్రైస్తవమతం పుచ్చుకొన్నవారిలోకూడా ఈ వర్ణవిచక్షణ కనిపిస్తోంది. అగ్రవర్ణక్రైస్తవులు, పంచమక్రైస్తవులతో కలిసి ఉండడాన్ని ఒప్పుకోవడంలేదు. (ట్రూత్. 3.785) తెల్లదొరలు, మన క్రైస్తవులతో దూరంగా ఉండడాన్ని కోరేవారు. (ట్రూత్, 4.261) చివరికి శ్మశానస్థలాలుకూడా వేరేఉండాలని అభిలషించేవారు. ఇటీవల మీనాక్షీపురంలో మారిన హరిజన ముస్లిమ్‌లను ఇంతకుముందుమారినవారు చిన్నచూపు చూసినట్లు పత్రికలలో వార్త. దీనికంతా ఏది కారణం? పై గుణాలే కారణం.

వర్ణవిభజన ఉండడంవల్లనే విదేశీయులు మనల్ని ఆక్రమించారని ఒకవాదం. పరాక్రమంలో మిగతాజాతులకు మనవాళ్ళు తీసిపోతారా? అలెగ్జాండరు, పురుషోత్తముని ఓడించినట్లు చెబుతున్నా ఆయనే ఈయనను పొగడినట్లు చరిత్ర చెబుతోంది. మనవాళ్ళ చావు దెబ్బలకు తట్టుకోలేక గ్రీకులు పారిపోలేదా? (చరిత్ర మరోవిధంగా చిత్రించినా) వర్ణవిభజనకాదు, ఓటమికి కారణం. మరి శత్రువుల ఎత్తుగడలు, అధర్మయుద్ధాన్ని అధర్మంతో త్రిప్పి కొట్టలేకపోవడం, ఆధునికఆయుధాల లోపం, కొంతవరకు శాంతిని విపరీతంగా బోధించిన బౌద్ధమతప్రభావం మొ॥నవి కారణాలు. కాలక్రమేణ శత్రువు

లను గెరిల్లాపోరాటాలవంటి వానినవలంబించి మరాఠీవారు మహమ్మదీయసేనలను త్రిప్పికొట్టగలిగారు.

పానిపట్టుయుద్ధంలో బాబరు గెలిచినా, తరువాత సంగ్రామ్ సింగ్ అనే రాజపుత్రునితో యుద్ధంచేసినప్పుడు సింగ్‌ని అతికష్టం మీద ఓడించగలిగాడు. రాణాప్రతాప్, మొగల్‌రాజులకు పూర్తిగా లొంగిపోయాడా? మహమ్మద్‌ప్రవక్త చనిపోయిన ఒక శతాబ్దానికి ముస్లిమ్‌లు అరేబియా, సిరియా, పాలస్తీనా, ఇరాక్, టర్కీ, ఉత్తరఆఫ్రికా, స్పైన్, పోర్చుగల్, కాస్పియా, ఆఫ్ఘనిస్తాన్‌లను గెలిచినా భారతదేశాన్ని పూర్తిగా జయించడానికి 500 సంవత్సరాలుపట్టిందికదా! ముందు సింధుదేశప్రాంతాన్ని ఆక్రమించినా వెంటనే తరుమబడ్డారు. యూరప్‌లో అనేకదేశాలు 5, 6 శతాబ్దులు వారిచేతుల్లో ఉన్నాయి. అస్సాములో వాళ్ళు ప్రవేశించినప్పుడు మనవాళ్లు నదీగమనాన్ని అడ్డగించి వారిని తరిమికొట్టారు. వారి నాయకుడు మీర్‌జుమ్లా నిరాశతో మరణించాడు. అయినా ఆదశలో అస్సాం వారికి హస్తగతంకాలేదు. మరాఠీవారు మహమ్మదీయులకు గుణపాఠం చెప్పలేదా? వర్ణాలులేని యూరప్‌ను సులభంగా జయించగలిగిన మహమ్మదీయులకు ఈ భారతదేశం సులభంగా కొరుకుడు పడిందా? శకులను, హూణరాజులను మనం తరుమలేదా? ముస్లిములు హిందూరాజులతో సంధిప్రయత్నాలు చేయలేదా? గూర్ఖాలు వర్ణాన్ని పాటిస్తారుకదా! తెల్లదొరలరాజ్యంలో అంతకుమించిన మిలటరీదళం ఉందా? బహమనీరాజులకు ప్రక్కలోబల్లెంలా రెండు శతాబ్దాలు విజయనగరసామ్రాజ్యం బావుటానెగురవేయలేదా? ఇక రెండవపానిపట్టుయుద్ధంలో హేము అనే హిందువుయొక్క నాయకత్వంలోనేపఠాన్లున్నారు. ప్లాసీయుద్ధంలో ముస్లిమ్‌లపక్షాన మోహన

లాల్ అనే హిందువున్నాడు. అంటే మనవాళ్ళే మనకు శత్రువులయ్యారు.

అనైకమత్యం అనేది ఒకవర్ణానికి మరొకవర్ణానికి కాదు. ఒక వర్ణంలోనే ముసలం పుట్టడంవల్లనే అని గ్రహించండి. ఉదా - జయచంద్‌వల్లనే పృథ్వీరాజును ఘోరీ ఓడించగలిగాడు. ప్రతాప్‌సింగ్, రాజామాన్‌సింగుల కలహంవల్లనే అక్బరు పంటపండింది. లక్ష్మణసేన్‌మహారాజుదగ్గర పశుపతి అనే బ్రాహ్మణుడుండేవాడు. ఇద్దరూ బ్రాహ్మణులే. వారికలహంవల్ల విదేశీయులు బెంగాల్‌ను ఆక్రమించగలిగారు. వర్ణవ్యవస్థను అంగీకరించని బౌద్ధమతం పశ్చిమపంజాబ్‌లో తూర్పుబెంగాల్‌లో ప్రవేశించినప్పుడు, వారంతా బౌద్ధులుగా మారిన తరువాతనే ఇస్లామ్‌మతానికి ఎక్కువ అవకాశం చిక్కింది. బౌద్ధమతం అడుగుపెట్టని ప్రాంతాలలో ఇస్లామ్‌వ్యాప్తి తక్కువే. జావాద్వీపం, హిందూరాజ్యంగా, శైలేంద్రమహారాజు పరిపాలించినపుడు బాగానే ఉంది. బౌద్ధమతం ప్రవేశించినతరువాత ఇస్లాంచేతిలోకి వెళ్ళింది. కాని నేటికీ వర్ణవ్యవస్థఉన్న బలిద్వీపంలో ఎక్కువగా ప్రా

ఈ వర్ణవ్యవస్థనుండే ఎందరో మహాత్ములు పుట్టారు. ఒక్కొక్క వర్ణం వృత్తికళలను పోషించడంవల్లనే ఆ అజంతా శిల్పాలు, ఆ ఎల్లోరా, ఆ గుళ్ళు, ఆ గోపురాలు, ఢక్కామస్లిన్‌లు, నేటికీ త్రుప్పుపట్టని ఇనుపస్తంభాలు, ఆ కట్టడాలు ప్రపంచప్రఖ్యాతిని పొందాయి.

వర్ణాహంకారంలేదా? అంటే లేదని, ఈ దేశస్థులంతా పరమపవిత్రులని అనడంలేదు. రాగద్వేషాలు, అసూయలు, సర్వసామాన్యం. ధర్మ, భక్తి, జ్ఞానాల ఆధిక్యాన్ని గుర్తించినపుడు, ఆచరణలో పెట్టినపుడు ఈ వర్ణాహంకారం దానంతట అదేపోతుంది.

అద్వైత సన్న్యాసికి వర్ణం ఉందా! ఇటువంటివి వర్ణాలని రామకృష్ణ పరమహంసగారన్నారు. ఊకతో కూడివున్నగింజను నేలలో నాటితే అది మొక్కైనప్పుడు దానంతటఅదే పోతుంది. ఒకదశలో ఉంటాయి, ఒకదశలో పోతాయి. వర్ణాలను రూపుమాపాలనేవారు పై వాటిని ప్రబోధిస్తే బాగుంటుందని శ్రీ కామకోటివారి హెచ్చరిక. జ్ఞానులను, భక్తులను ఏ కులానికి చెందినవారినైనా గౌరవిస్తున్నాం. వర్ణాహంకారం కలిగియుండండని ఏ శాస్త్రం చెప్పలేదు. భాగవతంలో గుఱ్ఱానికి, ఆవునకు, గాడిదకు, చండాలునకు సాష్టాంగనమస్కారం చేయుమని ఆదేశం. అంటే అహంకారం పోవడానికే ఇది. (బ్రూ) ఆచరణలో ఉందా అంటే సందేహమే. సూత్రాలను వల్లించాం కాని ఆచరణలో పూజ్యంకావడంవల్లనే మనకు పతనం. ఎవడైనా ఈ సృష్టిలో తాను తక్కువని భావించినపుడు ప్రగతి, ఎక్కువని భావించినపుడు పతనం. శ్రీరంగంలో ఒక సంప్రదాయం ఉంది. ఎవరికైనా దేవాలయసంప్రదాయాలతో స్వాగతంపలికినపుడు 'నాయన్నేన్' అని అవతలవాడనాలట. అంటే కుక్కకన్న తక్కువని అర్థం. ఇదే భావం శైవ, వైష్ణవ నాయనార్ల, ఆళ్వార్ల భక్తుల గానాలలో వినిపిస్తుందని శ్రీ కామకోటిస్వామివారిమాట.

కట్టెలమోపును కట్టేటపుడు నాలుగైదుకట్టెలను విడివిడిగా చిన్న చిన్నత్రాళ్ళతో బిగించి మొత్తం మోపును ఒక పెద్దత్రాటితో కడితే ఎట్లా జారిపోకుండా ఉంటాయో అట్లాగే వర్ణాలనుకట్టి, వైదికధర్మంఅనే పెద్ద త్రాటితో పూర్వులు కట్టేరని వారన్నారు. ఆ మాటలలోని పరమార్థాన్ని గుర్తించండి.

ఒక ఇంటిలో రకరకాల గదులుంటాయి. ఒకటి చిన్నది, ఒకటి పెద్దది, ఒకటి దీర్ఘచతురస్రం, ఒకటి నలుచదరంగానున్నంత

మాత్రాన ఇంటిగదులకు సామరస్యం లేదంటామా? ఒకగది మరొక గది పోట్లాడుకుంటున్నాయా?

రక్తం అంతా ఒకటేకదా, బ్రాహ్మణులలోనిది ఎఱ్ఱరక్తం, మరోవర్ణంవారిది తెల్లరక్తమా? అనే ప్రశ్న. రక్తంఅంతా ఒకటని సామాన్యుని జ్ఞానం. ఇందులో నాలుగురకా లుంటాయని నేటి సైన్సు చెబుతోంది. (7) లియోన్ నార్మెట్ (Leon Normet) ఋజువుచేశాడు. ఎవరికైనా ప్రమాదంవస్తే రక్తం కారిపోయినపుడు దగ్గరబంధువుల రక్తాన్ని ఎక్కిస్తున్నారుకాని దారినపోయేవ్యక్తుల రక్తాన్ని ఎక్కించడంలేదుకదా! అట్లా ఎక్కిస్తే రోగి మరణిస్తాడని అంటున్నారు. కనుకనే వంశం శుద్ధంగా ఉండాలని కులాలని, గోత్రాలని ఏర్పాటుచేయడంలోని ప్రత్యేకత ఇదియని గుర్తించండి.

ఈ వ్యవస్థ అనేకమైన శత్రువుల దాడులనుండి, ప్రకృతి వైపరీత్యాలనుండి తట్టుకోవడంలోను, ఒక స్థిరత్వాన్ని కల్గించడంలోను ప్రతివ్యక్తికి వృత్తివిషయంలో హామీఇవ్వడంలోను ఇది ఉపకరించిందని, వర్ణాలులేకపోతే ఈ దేశాన్ని ఊహించలేమని గట్టిగా వాదించినవారు సిడ్నీలో అనే దొర. (చూ A vision of India) అట్లే సర్. డబ్ల్యు. లారెన్స్ (చూ The Indian Thinker 15-11-1945) సమర్థిస్తాడు. అనేకదేశాలకన్న భారతదేశం ఉన్నతిలో ఉండడానికి కారణమని అనిబిసెంటు దొరసాని వాదించింది. ఇది శుద్ధవంశానికి దోహదం చేసిందని ఎల్. జె. సెడ్గ్విక్ పేర్కొన్నారు. (చూ Census of Bombay Presidency vol. VIII) బెన్నట్, సర్ హెన్రికాటన్, డబ్ల్యు. వాట్స్, సర్ జాన్‌వుడ్ రాఫ్ (చూ - Truth vol. IV No. 42 Page 698) దొరలు శ్లాఘించారు. తిట్టినవారూ లేకపోలేదు. ఎంతవరకూ ఈ వ్యవస్థ ఉంటుందో అంతవరకే హిందూదేశం, హిందూదేశంలా

ఉంటుందని పర్ జార్జిబర్డ్‌వుడ్ వంటివా రనకపోలేదు. (శా) ఇది ఎవరూ నెత్తినరుద్దినదికాదని, భూమికి ఆకర్షణశక్తి ఎంత సహజమో ఇది ఈ సంఘంలో అంత సహజమని, దీనిని నాశనంచేయడంగాక, ఇందులో లోపాలను సరిదిద్దుకోవాలని యంగ్‌యిండియాపత్రికలో గాంధీగారి హితోపదేశం. (ఎ)

నామమాత్రంగాఉన్నవ్యవస్థ బలంఉంటే ఉంటుంది. కసితో దాన్ని పెకలించాలని ప్రయత్నించడం వ్యర్థం. ఆర్థికసమస్యలను పరిష్కరించడం ముఖ్యం. (ఆధారం ఆరాధన, ట్రూత్ మొ॥)

ఆధారాలు

అ - కర్మశీలగుణాః పూజ్యాః తథా జాతికులేనహి
నజాత్యా నకులేనైవ శ్రేష్ఠత్వం ప్రతిపద్యతే
వివాహే భోజనే నిత్యం కులజాతివివేచనం.

ఆ - తపఃశ్రుతం చ యోనిశ్చ ఏతద్ బ్రాహ్మణకారకం, తపః
శ్రుతాభ్యాం యోహీనో జాతిబ్రాహ్మణ ఏవ సః - 2-2-6

ఇ - జన్మనైవ మహాభాగే బ్రాహ్మణో నామ జాయతే
నమస్యః సర్వభూతానామతిథిః ప్రసృతాగ్రభు - 35-1

ఈ - సత్యం దమస్తపో దానమహింసా ధర్మనిత్యతా
సాధకాని సదా పుంసాం నజాతిర్నకులం నృప.

ఉ - సత్యం దానమథాద్రోహ ఆనృశంస్యం త్రపా ఘృణా
శూద్రే చైతద్భవేల్లక్ష్మ ద్విజే తచ్చ న విద్యతే
నవై శూద్రో భవేచ్ఛూద్రో బ్రాహ్మణో న చ బ్రాహ్మణః

ఊ .- నజాతిః పూజ్యతే రాజన్గుణాః కల్యాణకారకాః
చండాలమపి వృత్తస్థం తం దేవా బ్రాహ్మణం విదుః

ఋ :- నాస్తి వై జాతితశ్శత్రుః పురుషస్య విశాంపతే
యేన సాధరణవృత్తిః స శత్రుః నేతరో జనః

ఊ:- ప్రణమేద్ దండవత్ భూమౌ అశ్వ చాండాల గో ఖరం
ఋ :- ధర్మవిజ్ఞాన్. 328 పుట—
ౠ :- So long as the Hindus hold to the caste system India will be India, on the day they break it the glorious peninsula will become an East-end of Anglo-Saxon Empire.
ఎ :- To day Varnasrama Dharma and Hinduism are misrepresented and denied by its voteries. The remedy is not destruction but correction.

(28) శూద్రులను అణగద్రొక్కలేదా?

శూద్రులకు చదువుసంధ్యలు లేకుండా చేశారు. దాస్య వృత్తిలో ముంచారు. వారిని హీనంగా చూశారు. ఎంగిలికూటిని పెట్టారు. ఒకవర్ణాన్ని పుట్టుకనుబట్టి ఎక్కువగా, ఒకవర్ణాన్ని తక్కువగా చూపించే సంస్కృతిని పొగుడుతున్నావా?

పరమేశ్వరుని భక్తులు శూద్రులుకారని, భాగవతులని, హరి భక్తిలేనివారే శూద్రులని, భక్తుడైన శూద్రునిగాని, కిరాతునిగాని, చివరకు కుక్కమాంసం తినేవాడైనా జాతినిబట్టి అగౌరవంచేసేవాడు నరకానపడతాడని ఒక ప్రమాణవాక్యం.(అ) అట్లే వరాహపురాణం కూడా (ఆ) విష్ణుభక్తుడు ఏకులానికిచెందినవాడైనా కులంతో నిమిత్తంలేక సాష్టాంగనమస్కారం చేయమంటోంది పురాణం (ఇ).

బ్రాహ్మణ, క్షత్రియ వైశ్యులతోపాటు శూద్రునకుకూడా కాంతిని ప్రసరింపుచేయుమని తైత్తిరీయసంహితవచనం.

(5. 7. 6. 3-4) (ఈ)

మరిరాజకీయసంఘపరిస్థితులలో పూర్వకాలంలో ఇతనిస్థానం ఎట్టిదో వివరిస్తాను.

అనాదినుండి శూద్రులు, పైమూడువర్ణాలకు సేవచేస్తూ ఉండేవారు. ఈ సేవ అనేపదాన్ని చూచేవాడిదృష్టిపై ఆధారపడి

ఉంటుంది. కేవలం, వీరిని సంఘం నీచంగా చూసిందని గట్టిగా వాదిస్తూఉంటే సమాధానం చెప్పలేంగాని, మరోకోణంతో చూస్తే వీరు సమాజసేవక మూలస్తంభాలై, త్యాగమూర్తులై, నిరహంకారులై తమజీవితాన్ని ధారపోశారని అనవచ్చు. తిలక్ మొ॥వారు ఆనాడు **Servants of Hindu Society** అనేవారు. ఈ హిందూ సంఘానికి సేవకులం అని సగర్వంగా చాటుకొనేవారు. మాజీరాష్ట్రపతి సంజీవరెడ్డిగారు ఈ దేశానికి నేను మొదటిపౌరుణ్ణి అనకుండా నేను మొదటిసేవకుణ్ణి అని ప్రకటించారు. సేవకులంటే మరివీధులూడుస్తారని అర్థంచెబుతామా! ఇక్కడొకమాట తప్పక గుర్తించాలి. మిగిలిన మూడువర్ణాలకు సేవచేయడం ఎప్పుడంటే పైమూడు వర్ణాలు సంపూర్ణమైన సభ్యతతో, ఆర్యమర్యాదలతో ఉన్నపుడే సుమా! ఏమాత్రం వారిలో తేడావచ్చినా సేవ చేయనవసరంలేదు. శూద్రులు సత్కర్మలు చేస్తూఉంటే వారిని అవమానించడం తప్పని గౌతమధర్మసూత్రాలపై 'ఆర్యాఽనార్యయోః —' ఆదిగాగల సూత్రంపై హరదత్తాచార్యులవారు వ్యాఖ్యానించారు. (ఉ) ఆ ఆర్యమర్యాద ఏనాడో పోయింది.

పైమూడువర్ణాల సేవవల్ల పొట్టగడవకపోతే వడ్రంగం, చిత్రలేఖనం మొ॥ వృత్తులను చేపట్టవచ్చని వాయుపురాణం (8.171)లో ఉంది. (ఊ) అట్లే శంఖస్మృతికూడా. (ఋ) నారదస్మృతిలో, క్లిష్టపరిస్థితులలో క్షత్రియవైశ్యకర్మలను చేయవచ్చని అనుజ్ఞ. యాజ్ఞవల్క్యుడు వైశ్యవృత్తిని స్వీకరించడంగాని, లేదా శిల్పాదులతో జీవించవచ్చునిగాని అంటాడు. వాణిజ్యం, పశువులను మేపుట, శిల్పం మొ॥ చేయవచ్చని భారతవచనం (ౠ) విక్రయంకూడా చేయవచ్చని ఉశనసుడంటాడు (ఌ) కాళికాపురాణంలో తేనె, చర్మాలు, లక్క, మద్యం, మాంసం మినహాయించి మిగిలినవాటిని అమ్మడం,

కొనుగోలుచేయడం చేయవచ్చని ఉంది. చర్మవాద్యాలు, మృదంగ వాద్యాలు, నృత్యగీతాలను ప్రధానంగాచేసుకొని జీవించవచ్చని దేవలుని వాక్యాన్ని మితాక్షరివ్యాఖ్య పేర్కొంది. (1.20) ఉశనసుడు, సర్వశిల్పకర్మలకు వీరికి అధికారం ఉందని చెప్పాడుగదా! శిల్పం అంటే ఆభరణాలు తయారుచేయడంతోపాటు నృత్యగీత వాద్యాలుకూడా. ఇవి గురుసమీపంలో నేర్చుకోవాలని బృహస్పతివాక్యం. యాజ్ఞవల్క్యస్మృతికిచెందిన మితాక్షరివ్యాఖ్యలో శిల్పం అంటే ఆయుర్వేదం అనికూడా ఉంది (2.184). ఇతనికిఅంటే శీలవంతుడైన శూద్రునకు వేదమంత్రాలను విడిచిపెట్టి వైద్యశాస్త్రం చదివే అనుజ్ఞను సుశ్రుతం (సూత్రస్థానం) ఇచ్చింది. (ౠ).

ధర్మజ్ఞుడై, మంత్రాలులేకుండా పంచమహాయజ్ఞాలుచేస్తూ ఉత్తమమైనఆచరణతోకూడిఉంటే అతడుఇహలోకంలోపరలోకంలో కల్యాణాన్ని పొందుతాడని మనువంటాడు (ఎ) ఇతడు తనధర్మాలను ఆచరిస్తూ నాయందు భక్తికలిగిఉంటే ఋషులు కనిపెట్టుకొని యున్నా వారిని విడిచిపెట్టి శూద్రునకే సాక్షాత్కరిస్తానని స్మృతికౌముదియందున్న వరాహవచనాన్ని శూద్రకమలాకరం పేర్కొంది. (ఏ) ఇతడు తనధర్మాన్ని ఆచరిస్తే గంధర్వలోకానికి వెడతాడని పైఠీనసిస్మృతి. (ఐ)

అయితే వేదం చదవడానికి ఎందుకు వద్దన్నారు? ప్రజాపతి, గాయత్రీఛందస్సుతో బ్రాహ్మణుని, త్రిష్టుప్ఛందస్సుతో క్షత్రియుని, జగతీఛందస్సుతో వైశ్యుని సృష్టించాడని, ఏ ఛందస్సుతోనూ శూద్రుని నిర్మించలేదు కనుక ఇతనికి వేదాధికారం లేదన్నారు. (ఒ) అంతమాత్రంచేత ఇతిహాసపురాణాలను వినకూడదని ఎవ్వరూ అనలేదు. స్త్రీలకు, శూద్రులకు, కేవలం పేరునకుమాత్రమే చెలామణిఅవుతున్న బ్రాహ్మణులకు వేదాధికారం లేకపోయినా

పరమకృపతో భారతాన్ని వ్యాసుడందించినట్లు భాగవతంలో ఉంది. (ఓ) కల్పతరువనే గ్రంథం పురాణాలు చదవడానికి, పురాణమంత్రాలు పఠించడానికి శూద్రులకు అధికారం ఉందని వ్రాసింది. విదురుడు, ధర్మవ్యాధుడు మొదలగువారు గతజన్మలసంస్కారంవల్ల బ్రహ్మవిద్యలో ఆరితేరిన సంఘటనలు లేకపోలేదు. వీరు శుక్లయజుర్వేదానికి సంబంధించిన గృహ్యసూత్రాలప్రకారం కర్మలు చేయాలని శూద్రకృత్యతత్త్వం అంటోంది.

వైదికమైన అగ్నులు శూద్రునకుకూడా ఉన్నాయని కొందరనగా కొందరు లేవంటున్నారని భరద్వాజ శ్రౌతసూత్రంలో ఉన్నట్లు మిగతావాటితో దీనిని పేర్కొన్నారు శ్రీ పి. వి. కాణే గారు. (ఔ) అయితే లేవనేపక్షాన్ని 100కి 99 ఒప్పుకొన్నట్లు తెలుస్తుంది. వేదకర్మలు ఆచరించడంవల్ల ఏఫలం వస్తుందో పూర్తకర్మలవల్ల ఆఫలం వస్తుందని ఆ స్మృతులే చెబుతున్నాయి. పూర్తకర్మలంటే బావులు త్రవ్వించడం, చెరువులు ఏర్పాటుచేయడం, దేవాలయాలు కట్టించడం, తోటలు వేయించడం, అన్నదానం, గ్రహణాలలో దానధర్మాలు- ఇవన్నీ వీరికి విధింపబడినవే. రోగులకు సేవచేయడంకూడా పూర్తకర్మని శంఖస్మృతి పేర్కొంది. (అం) పంచమహాయజ్ఞాలు వీరికిఉన్నాయి. శ్రీరామజయరామ జయ జయరామ అనే 13 అక్షరాల మంత్రాన్ని, నమశ్శివాయ అనే పంచాక్షరిని జపించవచ్చని శూద్రకమలాకరంలో ఉంది. వరాహపురాణంలో (128. 22-31) శూద్రునకు భాగవతదీక్ష నంగీకరించింది. అనేక దేవతాస్తోత్రాలను పఠించవచ్చని శూద్రకమలాకరం. హోమాలు, జపాలు లేకుండా వ్రతాలు, ఉపవాసాలు, మహాదానాలు, ప్రాయశ్చిత్తాలు జరుపుకోవచ్చని అందే ఉంది. గర్భాధానం, పుంసవనం, సీమంతం, జాతకర్మ, నామకరణం, నిష్క్రమణం, అన్నప్రాశనం,

చౌలం. (పుట్టువెంట్రుకలు తీయుట) కర్ణవేధ (చెవులు కుట్టించుట) సంస్కారాలు వీరికున్నాయని వ్యాసస్మృతి (1-17).

మిగిలినవర్ణాలకు కఠినినియమాలుంటే వీరిపట్ల అట్లాలేవు. ఉదా :- వీరు నీరుల్లి, వెల్లుల్లి తింటే తినవచ్చును. అనేకవృత్తులను స్వీకరించవచ్చును. కర్మకాండకన్న సులభమైన భక్తిమార్గంలో వీరు తరింపవచ్చు. బ్రాహ్మణులు ఒక తప్పుచేస్తే వారుచేసుకొనే ప్రాయశ్చిత్తంలో 8వ వంతు శూద్రుడుచేస్తే చాలని గోభిలస్మృతి వచనం (అ) తంత్రాలు ఇంకా వీరికి స్వాగతం పలికాయి. వీరికీ స్త్రీలకు కూడా బ్రహ్మగాయత్రి ఉందని నేను సమకూర్చిన దినచర్యలో పేర్కొన్నాను. అదే ఇది :-

"పరమేశ్వరాయ విద్మహే పరతత్త్వాయధీమహి
తన్నో బ్రహ్మప్రచోదయాత్."

వేదమార్గంలో వీరికి సన్యాససంలేకపోయినా తంత్రమార్గంలో ఉన్నట్లు మహానిర్వాణతంత్రంలో ఉంది. కులధర్మం (తంత్రమార్గం) అన్నివర్ణాలవారికి ఉందని ఆ తంత్రమే చెబుతోంది. అట్లే గౌత మీయతంత్రం అన్నది. (క) వేదమార్గంలో ఎక్కువ తక్కువలు కనిపించినా తంత్రమార్గంలో లేదు. తంత్రద్వారాలను తెరవండి.

ఎక్కువమంది శూద్రులు రాజులైనట్లు చరిత్ర సాక్ష్యం. శూద్రసైన్యాన్ని కౌటిల్యుడు పేర్కొన్నాడు. చంద్రగుప్తుని మొదలుకొని శూద్రులే ఈ దేశాన్ని ఏలుతారని విష్ణుపురాణం అంటోంది. (ఖ) ఆనాటినుండి నేటివరకు, విధానసభలలోగాని, లోక్ సభలోగాని వారిసంఖ్యే హెచ్చు. మంత్రులసంఖ్యలో ఈనాటికీ వారిదే పైచేయి. రాజసభాసభ్యులనుగూర్చి 4 బ్రాహ్మణులు, 8 క్షత్రియులు, 21మంది వైశ్యులు, ముగ్గురుశూద్రులు, ఒక సూతుడుండాలని భారతం. (గ) రాజామాత్యులలో నల్గురుబ్రాహ్మణులు,

నల్గురుశూద్రులే ఉండాలని భారతం. మంత్రివర్గంలో బ్రాహ్మణుల కన్న వైశ్యుల, శూద్రులసంఖ్య హెచ్చుగా ఉండేదని రాధాకుముద్ ముఖర్జీగారన్నారు (ఘ) పీష్వాలు మంత్రివర్గంలో శూద్రులనుకూడ గ్రహించినట్లు ఎలిఫిన్‌స్టన్ దొరగారు వ్రాశారని, విశ్వగుణాదర్శంలో శూద్రప్రభువులదగ్గర లేఖకులుగా బ్రాహ్మణులున్నట్లుందని, రసార్ణవ సుధాకరంలో సంస్కృతంలో మాట్లాడదగినపాత్రలలో శూద్రులు కూడా ఉన్నారని శ్రీ కాశీభట్టవారు పేర్కొన్నారు. విదురుని మంత్రిగా భీష్ముడు నియమించినట్లు భారతసాక్ష్యం ఉండనేఉంది.

కొన్నిసందర్భాలలో బ్రాహ్మణుడు శూద్రునినుండి విద్య గ్రహించవచ్చని మనుస్మృతి (2. 242).

పూర్వం రాజునకు పట్టాభిషేకసమయంలో అన్నివర్ణాలవారు అనేకతీర్థాలనుండి తీసికొనివచ్చిన నీటితో అభిషేకం చేసేవారని 'శూద్రశ్చావరముఖ్యాశ్చ' అనేశ్లోకంలో ఉంది.

పెద్దవాడైన శూద్రునకు చిన్నవయస్సులోఉన్న బ్రాహ్మణుడు లేచి గౌరవాన్ని చూపించాలని గౌతమధర్మసూత్రాలంటున్నాయి. "తథాఽన్యః పూర్వః పౌరోఽశీతికా వరః శూద్రోప్యపత్యసమేన".

పూర్వగ్రంథాలలో కొన్ని నిందాపూర్వకమైన వాక్యాలు లేకపోలేదు. వాటికోనమస్కారం. ఈనాడు ఇంచుమించు అందరూ శూద్రులే. ఎక్కువతక్కువలు భ్రమ.

ఆధారాలు

అ .- నశూద్రా భగవద్భక్తా విప్రా భాగవతా స్మృతాః
సర్వవర్ణేషు తేశూద్రా యేహ్యభక్తా జనార్దనే

శూద్రం వా భగవద్భక్తం నిషాదం శ్వపచం తథా
వీక్షతే జాతిసామాన్యాత్స యాతి నరకం పరః

అ - మద్భక్తాన్ శూద్రసామాన్యాదవమన్యంతి యే నరాః
నరకేష్వవతిష్ఠంతి, వర్ష కోటిర్నరాధమాః

ఇ - యః పశ్యతి శుభాచారం వైష్ణవం వీతకల్మషం
యస్మిన్ కస్మిన్ కులే జాతం ప్రణమేద్దండవద్భువి

ఈ - శుచం నో దేహి బ్రాహ్మణేషు శుచం రాజసు నస్కృధి,
శుచం విశ్యేషు శూద్రేషు మయిధేహి రుచారుచం

ఉ - బ్రాహ్మణాదిరనార్యకర్మా చేన్న శూద్రః పరిచరణీయః,
శూద్రోప్యార్యకర్మా చేదనార్యకర్మ భిరిగరిత్రైర్జాత్య
పక్షేణ నావమన్తవ్య ఇతి.

ఊ శిల్పజీవం భృతించైవ శూద్రాణాం వ్యదధాత్ప్రభుః

ఋ - శూద్రస్య ద్విజశుశ్రూషా సర్వశిల్పానివాప్యసి (1.5)

ౠ - వాణిజ్యం పాశుపాల్యం చ తథా శిల్పోపజీవనం
శూద్రస్యాపి విధీయంతే యదావృత్తిర్నజాయతే

శాంతి 295. 4

ఌ - శూద్రస్య ద్విజశుశ్రూషా సర్వశిల్పాని వాప్యథ
విక్రయః సర్వపణ్యానాం శూద్రకర్మ ఉదాహృతం

ౡ - శూద్రమపి కులగుణసంపన్నం మంత్రవర్జమనుప
నీతమధ్యాపయేత్

ఎ - ధర్మేప్సవస్తుధర్మజ్ఞాః సతాం వృత్తిమనుష్ఠితాః
మంత్రవర్జం నదుష్యంతి ప్రశంసాం ప్రాప్నువంతిచ
యథా యథాహి సద్వృత్తిమాతిష్ఠత్యనసూయకః
తథా తథేమంచాముంచ లోకం ప్రాప్నోత్యనిందితః

ఎ - శూద్రశ్చర్మణి వై దేవి ద్విజత్వం తు సమాచరేత్
త్యక్త్వా ఋషిపహ్రాణి శూద్రమేవతు యామ్యహం

ఐ - గాంధర్వం శూద్రస్య స్థానం

ఒ - గాయత్ర్యా బ్రాహ్మణమసృజత, త్రిష్టుభా రాజన్యం, జగత్యా వైశ్యం, న కేనచిత్ ఛందసా శూద్రమిత్యసంస్కార్యో విజ్ఞాయతే— వసిష్ఠస్మృతి 4. 3

ఓ - స్త్రీశూద్రద్విజబంధూనాం త్రయీ న శ్రుతిగోచరా
ఇతి భారతమాఖ్యానం మునినా కృపయా కృతం 1-4. 25

ఔ - విద్యతే చతుర్థస్య వర్ణస్య అగ్న్యాధేయమిత్యేకే నవిద్యత ఇత్యపరం (5-2-8)

అం - రోగిణాం పరిచర్యా వృత్తమిత్యభిధీయతే

అః - విప్రార్థం క్షత్రియస్యాస్యాద్వైశ్యానాం తు తదర్థకం
తదర్థమేవ శూద్రాణాం ప్రాయశ్చిత్తం విదుర్బుధాః

క - సర్వవర్ణాధికారశ్చ నారీణాం యోగ్య ఏవచ

ఖ - కౌటిల్య ఏవచంద్రగుప్తం రాజ్యే అభిషేక్ష్యతి
అతఃపరం శూద్రాః పృథ్వీం భోక్ష్యంతి

గ - చతురో బ్రాహ్మణాన్, వైద్యాన్ ప్రగల్భాన్ స్నాతకాన్ శుచీన్

క్షత్రియాంశ్చ తథా చాష్టౌ బలినః శస్త్రపాణినః
వైశ్యేన విత్తేనసంపన్నాన్ ఏకవింశతి సంఖ్యయా
త్రీంశ్చ శూద్రాన్ వినీతాంశ్చ శుచీన్ కర్మణి పూర్వకే
అష్టాభిశ్చ గుణైర్యుక్తం సూతం పౌరాణికం తథా

ఘ .- In the councils of ministers, there were more Vaishyas and Sudras than Brahmins "self Government in Ancient India."

(24) దేశపతనానికి బ్రాహ్మణుడు కారణంకాదా?

సంఘంలో రకరకాలైన తేడాలను సృష్టించి మనిషిని మనిషి నుండి విడదీసినవాడు బ్రాహ్మణుడు. అనాదినుండి పెత్తనం చెలాయించి సంఘాన్ని నడిపినవాడు బ్రాహ్మణుడు. తనను పూజించాలని, తనకు దానంచేస్తే స్వర్గంవస్తుందనే బూటకపువ్రాతలు వ్రాసి, స్వర్గం, నరకం, పాపం, పుణ్యం అనే పేర్లుపెట్టి మూఢవిశ్వాసాలను రెచ్చగొట్టి సంఘాన్ని అధోగతిలోనికి లాగినవాడు బ్రాహ్మణుడు. చాలాకాలంక్రితమే "అష్టాదశమహాపాపి, బ్రాహ్మణుడనే" పుస్తకాలు చెలామణి అయ్యాయి.

శ్రుతులు, స్మృతులు, పురాణాలు, ఇతిహాసాలు- ఇవన్నీ వారి బుద్ధినుండి పుట్టిన విషవృక్షాలని ఉగ్రవాదుల అభిప్రాయం.

వాళ్లు స్వార్థంతో వ్రాసుకుంటే తమకే ఆస్తి,వ్యాపారం, అధికారం (రాచరికం) చెందాలని వ్రాసుకున్నారా? ముష్టిఎత్తుకొని బ్రాహ్మణుడు బ్రతకాలని వ్రాసుకుంటారా? (అ) దరిద్రుడై ఉండాలని ఎవరైనా వ్రాసుకుంటారా? (ఆ) లేచిందిమొదలు నిద్రపోయే వరకు 90 నియమాలతో బ్రాహ్మణుడు జీవించాలని ఎందుకు వ్రాసుకోవాలి? మిగతా వర్ణాలపై బ్రతికేవాడు మిగతావర్ణాలను అణగద్రొక్కాలని ప్రయత్నం చేస్తాడా? ఒకవేళ ప్రయత్నించినా ఎంతకాలం సాగుతుంది?

ఆనాటి సమాజాన్ని తిలకించండి. ఒకేఒక తప్పుకి శూద్రునకు 8 రెట్లుశిక్షపడితే, వైశ్యునకు 16రెట్లు, క్షత్రియునకు 32రెట్లు, బ్రాహ్మణునకు 64 రెట్లు, 128 రెట్లవరకు శిక్ష నెందుకు విధించారు? (ఇ) ఎంత జ్ఞానవంతుడైతే అంత ఎక్కువగా శిక్ష ఉంటుందనికదా తాత్పర్యం!

బ్రాహ్మణుడు రాజ్యం చేయలేదని శతపథబ్రాహ్మణవచనం. (ఈ) అశ్వమేధయాగంలో బ్రాహ్మణుడు, క్షత్రియుడు కలిసి గానం చేయాలన్నారు. ఇద్దరు బ్రాహ్మణులు పనికిరాదట. ఎందుకంటే బ్రాహ్మణుని దగ్గర లక్ష్మి ఉండదని, ఇష్టపడదని వేదమే చెప్పింది. (ఉ)

కర్మ, జ్ఞానం, జన్మ, ఈ మూడు కలిసినప్పుడే పూర్ణబ్రాహ్మణుడని అనుశాసన పర్వం. కర్మజ్ఞానాలులేని బ్రాహ్మణునకు దానం నిష్ఫలమని మనువంటాడు. కర్రతో చేసిన ఏనుగు, చర్మమయమైన మృగం ఎట్లా పనికిరావో, స్త్రీపట్ల నపుంసకుడు, గోవుపట్ల గోవు ఎట్లా నిష్ఫలమో అట్లే వేదనకుయోగ్యతలేని బ్రాహ్మణునకుచేసే దానం నిష్ఫలమని అన్నాడు. (ఊ) వ్రతాలను ఆచరించకుండా, వేదాలను చదువకుండా, ఏ బ్రాహ్మణులు భిక్షను స్వీకరిస్తారో వారిని శిక్షించాలని పరాశరస్మృతి, ప్రాయశ్చిత్తకాండలో ఉంది. (ఋ) ధార్మికుడు కానివానికి దానంచేస్తే ఆ దానం చేసినవాడు ఆ దానం పుచ్చుకొన్నవాడు నరకానికి పోతారని పరాశరస్మృతి వచనం. (ౠ) నీళ్ళలో మలమూత్రాలను నెట్టివేసినట్లుగా ప్రజల పాపాలనే మలమూత్రాలను బ్రాహ్మణునిలో పడవేయాలని స్మృతి వచనం. (ఌ) సన్మానాన్ని విషంగా, అవమానాన్ని అమృతంగా బ్రాహ్మణుడు భావించాలనే మనుస్మృతి వచనం విమర్శించేవారు చూశారా? (ౡ)

లోకంలో ఇతరవర్ణాలు జీవించినట్లు జీవించకుండా విశిష్టంగా ఇతడు బ్రతకాలని, కుటిలత్వం, అబద్ధం, డంగాలతో ఉన్నవృత్తితో జీవించకూడదని స్మృతిగొప్ప హెచ్చరిక. (ఎ) బ్రాహ్మణశరీరం సుఖంకోసం పుట్టలేదు. ఈ జన్మలో అనేక నియమాలతో దుఃఖ-

లతో కూడి ఉంటుంది. పరలోకంలో నిత్యసుఖాన్ని పొందడం కోసం పుట్టిందని శాంతిపర్వం.

దొంగితనం, అసూయ, ఇతరులను పీడించడం, మత్స్యమాంసాలను అమ్ముకొని జీవించేవాడు నిషాదబ్రాహ్మణుడని, బ్రహ్మతత్త్వం తెలియక కేవలం యజ్ఞోపవీతం ఉందని గర్వించేవాడు పశుబ్రాహ్మణుడని అత్రిస్మృతి హెచ్చరించలేదా? (ప) మంత్రాలు వచ్చిన అన్ని యాగాలు ఇతరుడు చేయడానికి అధికారం ఉందా? లేదు. సౌత్రామణి, సత్రియాగాలు బ్రాహ్మణులే చేయాలి. రాజసూయం, అశ్వమేధం వీరు చేయడానికి వీలులేదు.

మిగతా వర్ణాలవారికి ఎక్కువ శిక్షలని, వీళ్ళకు మరణదండం లేకుండా వ్రాసుకొన్నారని, పన్నులు పడకుండా చూసుకొన్నారని ఒకవాదం.

బ్రహ్మహత్య చేసినా, మద్యం త్రాగినా, బంగారాన్ని దొంగిలించినా బ్రాహ్మణుని నుదిటిపై కాల్చి గుర్తు వేయాలని, దేశం నుండి తరిమాలని, గౌ. ధర్మసూత్రం (1-10-18-19) అదే మృచ్ఛకటిక నాటకంలో బ్రాహ్మణునకు విధింపబడిన శిక్ష. అట్లే యాజ్ఞవల్క్య (2-270) నారద, శంఖస్మృతులలో ఉంది. వీరికి తల గొరిగించాలని, దేశంనుండితరమాలని, గాడిదపై నెక్కించిఊరేగించాలని, నుదిటిపై గుర్తులువేయాలని మితాక్షరివ్యాఖ్యలోనున్న వచనం (2-304) రాజాంతఃపురాలలో ప్రవేశించడం, శత్రువులను రాజుపైకి ఉసికొల్పడం మొ॥ పనులు బ్రాహ్మణుడుచేస్తే నీటిలోముంచి వీనిని చంపవలెను శిక్షయని కౌటిల్యు డంటాడు. బ్రాహ్మణవధను చాలామంది నిషేధించినా కాత్యాయనుడు చంపవచ్చని అనుజ్ఞనిచ్చాడు. (యాజ్ఞస్మృతి 2_281 పై విశ్వరూపవ్యాఖ్య). భ్రూణహత్య, దొంగితనం, బ్రాహ్మణస్త్రీని శస్త్రంతో చంపడం, అమా

యజమానురాలైన స్త్రీని చంపడంవంటివి చేస్తే మరణాన్ని విధించారు. మృచ్ఛకటిక నాటకంలో చారుదత్తునకు కొరతవేయాలని తీర్పు చెప్పారుకదా! ఆతతాయియైన బ్రాహ్మణుని చంపవచ్చని వసిష్ఠ ధర్మసూత్రాలలో ఉంది. క్షత్రియవృత్తిలో ఉన్న బ్రాహ్మణుని చంపితే బ్రహ్మహత్య రాదని ఉద్యోగపర్వం.

ఇక పన్నులు లేవా? పన్నులులేనివాళ్ళు అవును చాలా మంది ఉన్నారు. అన్నివర్ణాల స్త్రీలకు, చిన్నపిల్లలకు, విద్యార్థులకు, తపస్సులో ఉన్నవారికి, గ్రుడ్డి, మూగవారికి, సన్యాసులకు మొ॥ వారికి పన్నులు లేవట శ్రోత్రియునకు పన్నులేదని ఆపస్తంబధర్మ సూత్రం. (2-10-26-11-17) అన్ని వేదాలు చదివినవారు, అన్నింట బ్రహ్మను చూచువారు బ్రాహ్మసములని, మూడు వేదాలు చదివిన వారు దేవసములని వీరినుండిమాత్రము పన్నులు వసూలు చేయ కూడదని, మిగిలిన క్షత్రసములైన, వైశ్యసములైన బ్రాహ్మణుల నుండి ధనాగారంలో డబ్బులేనపుడు పన్నులు వసూలుచేయాలని శాంతిపర్వంలో ఉంది. (76-2-10)

పూర్వసంఘం ఎందుకు వీరిని గౌరవించింది? అసలు అందరూ మూర్ఖులా? మానవచరిత్ర పుట్టినప్పటినుంచి అందరి మనస్సులను ఆకర్షిస్తూ వారిచేత గౌరవాన్నిపొందుతూ ఇతర దేశస్థులచేత కూడా ఉత్తమమైన వర్ణం అంటూ కొనియాడబడ్డారని హంటర్ దొర అభిప్రాయం. (౧) మానవజాతికి అందించిన సంస్కారం వల్లనే వారికి అంత ఉన్నతస్థానం లభించింది. (౨) ధర్మానికి కట్టుబడి, తపస్సే ప్రధానంగా కలిగిఉన్నారు కాబట్టే ఈ దేశంలో పుట్టిన బ్రాహ్మణునినుండి సమస్తమానవులు ఆచారవ్యవహారాలను తెలుసుకోవాలని మను అంటాడు. (౩)

1800 సంవత్సర ప్రాంతానికి చెందిన మార్కో-పోలో వాళ్ళు అసత్యం మాట్లాడరని అంటాడు (ఔ) థామస్‌మారిస్ వ్రాసిన పుస్తకాలలో 5వ సంపుటంలో మతవిషయంలో ప్రజలకు మార్గదర్శకులుగా ఉంటూ పౌరవ్యవహారాలలో రాజులకు ఉపదేశాలిస్తూ, కళంకంలేని జీవితాన్ని గడుపుతూ నిరాడంబరంగా బ్రతికారుకాబట్టే రాజునుండి పేదవరకూ అందరిమన్నలను పొందారని అంటాడు (అం) ఎంతమంది దండయాత్రలు చేసినా గ్రామజీవితం నిన్న మొన్నటి వరకు చెక్కు-చెదరకుండా ఉండటానికి వారు వేసినమార్గాలే అని సర్ జార్జిబర్డ్‌వుడ్ అంటాడు. ఇట్లా ఎన్నైనా పేర్కొ-నవచ్చు. అపారమైన వాఙ్మయాన్ని తరతరాలనుండి అందించి రక్షిస్తూఉండడం వల్లనే ఇతనికింత గౌరవం. విజ్ఞానధురంధరుడేకాక దానిని ఆచరణలో ఉంచడంవల్లనే సంఘం గౌరవించింది. కాలక్రమేణ ఇతరవర్ణాలు భ్రష్టం అయినట్లుగానే ఇతడూ పతనంచెందాడు. మంచికి మార్గదర్శకంగా ఉండేవాడు చెడ్డపనులకు ముందు నడుంబిగించాడు. కనుకనే గోను, జట్టు. బ్రాహ్మణుడు ఒకమాటు పడిపోతే ఇంక పడిపోవడమేనని భారతం అన్నమాటలు అక్షరాల సత్యం. ఈ దేశపతనానికి, ఉచ్ఛస్థితికి ఇతడే కారకుడని ఒకమాటు శ్రీ ఎ. యస్. రామన్ గారితో శ్రీ కామకోటిస్వామివారు ముచ్చటించారు. ఈనాడు బ్రాహ్మణధర్మాలు పాటించేవారు నూటికి ఒకరో ఇద్దరో ఉన్నారు. చివరిమాట. నిన్న మొన్నటి స్వాతంత్ర్యసంగ్రామంలో కొన్నివేలమంది బ్రాహ్మణులు కారాగారశిక్ష లనుభవించి సర్వస్వాన్ని అర్పించినా సంఘం మరిచిపోయింది. కాలమహిమ.

ఆధారాలు

అ - బ్రాహ్మణస్యధనం భైక్ష్యం— మనుస్మృతి

ఆ - దరిద్రో బ్రాహ్మణో దాంతో వేదానాం చైవపారగః

- జాతుకర్ణ్యుడు

ఇ :- బ్రాహ్మణస్య చతుష్షష్టిః పూర్ణంవాపి శతం భవేత్
ద్విగుణాచ చతుష్షష్టిః తద్దోషగుణవిద్ధిసః - మనుస్మృతి

ఈ - నవై బ్రాహ్మణో రాజ్యాయాలం (5-1-1-12)

ఉ - నవై బ్రాహ్మణే శ్రీరమతే ఇతి బ్రాహ్మణోన్యోగాయే
ద్రాజన్యోఽన్యః

ఊ - యథా కాష్ఠమయో హస్తీ యథా చర్మమయో మృగః
యశ్చ విప్రోఽనధీయానః త్రయస్తే నామబిభ్రతి
యథా షండోఽఫలః స్త్రీషు, యథా గౌర్గవిచాఫలా
యథాచాజ్ఞేఽఫలందానం తథా విప్రోఽనృచోఽఫలః

ఋ - అవ్రతాహ్యనధీయానాః యత్ర భైక్ష్యచరాద్విజాః
తంగ్రామం దండయేత్ రాజా చోరభక్తప్రదోహిసః

ౠ - అపచస్యతు యద్దానం దాతుశ్చాస్య కుతఃఫలం
దాతా, ప్రతిగ్రహీతా చ ద్వావేతౌ నిరయగామినౌ

ౡ - అమేధ్యాని చసర్వాణి, ప్రక్షిప్యంతే యథోదకే
తథైవ కిల్బిషం సర్వం ప్రక్షిపేత్ చ ద్విజోత్తమే

ౡా - అసమ్మానాత్ తపోవృద్ధిః సమ్మానాత్ తపసఃక్షయః
అమృతస్యేవచాకాంక్షేత్ అవమానస్య సర్వదా

ఎ - నలోకవృత్తం వర్తేత వృత్తిహేతోః కథంచన
అజిహ్మమశఠాం శుద్ధాం జీవేద్బ్రాహ్మణజీవికాం

ఏ - చౌరశ్చ తస్కరశ్చైవ సూచకోదంశకస్తథా
మత్స్యమాంసే సదా లుబ్ధో విప్రో నిషాద ఉచ్యతే
బ్రహ్మతత్త్వం నజానాతి బ్రహ్మసూత్రేణగర్వితః
తేనైవ చ సపాపేన విప్రః పశురుదాహృతః

ఐ .- **But since the dawn of history, the Brahmins have calmly ruled, swaying the minds and receiving the homage of the**

people and ac^epted by foreign nations as the highest type of mankind in India.

— Dr Sir W.W. Hunter's History of India

౭ – The paramount position which the Brahmins won resulted in no small measure from the benefits which they bestowed to man kind — Indian Empire, P-96, 97

౮ – ఏతద్దేశప్రసూతస్య సకాశాదగ్రజన్మనః
స్వం స్వం చరిత్రం శిక్షేరన్ పృథివ్యాం సర్వమానవాః
(2-20)

౯ – The Brahmins would not tell a ua for anything on earth.

౧౦ – "Brahmins were guide^ of the people in religion, and counsellors of the prince in civil concerns The blameless tenure of their lives, the simplicity of their manners, their temperance, their chastity, their deep theological and political wisdom secured the veneration of the vulgar, and even awed the majesty, seated in splendour upon the Inperial throne

(25) ఆనాటి రాజులు నిరంకుశులుకారా?

ఆనాటి రాజులు విష్ణువుయొక్క అంశతో పుట్టారని జనం నమ్మేవారని, నిరంకుశంగా రాజులు పాలించేవారని, మూఢాభిమానంతో రాజ్యంచేశారని, నేటిప్రజాస్వామ్యవ్యవస్థ ఆనాడుందని చెప్పడం బూటకం అని కొందరు వాదిస్తారు. ఎంతవరకు నిజం?

కొన్నివేలసంవత్సరాల క్రిందకు తిరగదోడడం అసాధ్యమైనా ఏయే ఆచారాలు జాతిని నడిపాయో వివరిస్తాను.

నీళ్ళులేని నదిలా, పచ్చగడ్డిలేని పచ్చికబయలులా, ఆవులులేని గోష్ఠంమాదిరిగా ప్రభుత్వంలేని దేశంకూడా అట్లాగే ఉంటుందని రామాయణం. కనుక ఎవరో ఒకరు పరిపాలించాలి. ఏదో ఒక వ్యవస్థ ఉండవలసిందే. అది ఏ దేశమైనా అంతే!

దైవదత్తఅధికారాలకన్న దేవసంబంధగుణాలు కలిగియుండడంవల్లనే ఆనాటిరాజులు ప్రజలమనస్సులను ఆకట్టుకొనేవారు. "ప్రజలపట్ల పెత్తనం చెలాయించడంకాదు. వారికి ప్రభువును కాను. తిరుగుబాటుచేసేవారిపట్ల, తప్పుచేసేవారిపట్లనే నా అధికారం" అనేమాటలు వింటే ఆ ఆదర్శస్వరూపం అవగతమౌతుంది. (అ) లోకాన్ని పూజించడంకోసం సౌఖ్యాన్ని, స్నేహం, దయ మమకారాలను, చివరకు సీతనుకూడా విడిచిపెట్టడానికి వెనుదీయనన్న రామునిమాటలు అన్నికాలాలకు వర్తిస్తాయి. (ఆ) నేను ప్రజలకు ద్రోహంచేస్తే నా పుణ్యంఅంతా పోవుగాక అని రాజు పట్టాభిషేకసమయంలో అనేవాడు. (ఇ) పరమేశ్వరభావనతో రాజు ప్రజలను చూడాలని భారతం అంటోంది. (ఈ) రాజు పరతంత్రుడే కాని స్వతంత్రుడు కాడంటోంది భారతం (ఉ). గర్భిణి తనలోపల ఉన్న పిండాన్ని ఎట్లా రక్షించుకుంటూ ఉంటుందో రాజట్లే ప్రజలను పాలించాలని భారతం (ఊ).

నేను రక్షిస్తానని వాగ్దానంచేసి గద్దెనెక్కినరాజు, ప్రజలను రక్షించలేకపోతే అతణ్ణి పిచ్చికుక్కనుచంపినట్లు చంపాలట (ఋ). పిల్లలు తమతండ్రిదగ్గర నిర్భయంగా ఉన్నట్లు ప్రజలట్లా రాజుదగ్గర ప్రవర్తించేట్లుగా రాజు చూడాలట (ౠ). పైచెప్పిన గర్భిణిలో చెప్పినపోలిక చెబుతూ ప్రజలు సురక్షితంగా లేనప్పుడు ముక్కుమూసుకొని జపంచేయడంవల్ల లాభంలేదని, ప్రజలు రక్షింపబడితే ఆ రాజ్యం స్వర్గంతో సమానమని, రక్షింపబడకపోతే నరకంతో సమానమని అగ్నిపురాణం (225 అధ్యా. 8 శ్లో) హెచ్చరించింది. (ఌ) శిక్షింపకూడనివారిని శిక్షించినా, శిక్షింపతగినవారిని శిక్షింపకున్నా రాజునకు అపకీర్తియేకాక నరకంకూడా వస్తాయి. (ౡ) ధర్మంప్రకారం ప్రజలను పాలిస్తే ఆ రాజును దైవాంశసంభూ

తునిగా పేర్కొంటూనే, విపరీతంగా ప్రవర్తించినవానిని రాజు శాంతతో పుట్టినట్లుగా భావించాలని శుక్రనీతిసారం పేర్కొంది (౨). ప్రజలను పీడించేవారిగతి ఏమవుతుందో యాజ్ఞవల్క్యుడు చెప్పాడు. ప్రజలను పీడించడంవల్ల పుట్టినసంతాపంనుండి పుట్టినఅగ్ని రాజ్యాన్ని, వంశాన్ని, సంపదను నాశనంచేస్తుంది. (౩) రాజు దండింపతగిన వారిని దండించకుండా విడిచిపెడితే శూలాలతో చేపలను గుచ్చే జాలరులమాదిరిగా బలవంతులు, బలహీనులను బాధపెడతారుసుమా! అనేమాటలూ ఉన్నాయి. దానితోపాటు రాజు అపరాధంచేస్తే అతనికి విధించేశిక్ష సామాన్యునికి విధించేదండంకంటె వేయిరెట్లు ఎక్కువని మనుస్మృతి (౪).

దిలీపునిగురించి రఘువంశంలో కాళిదాసొక మాటంటాడు. ప్రజలను రక్షించడం, భరించడమేకాకుండా వినయాధానంకూడా చేసేవాడని అంటాడు. అంటే నీతిసంబంధమైన ఆధ్యాత్మికసంబంధమైన ఉత్తేజాన్ని కలిగించడం ప్రధానకర్తవ్యంగా భావించాడన్న మాట. ప్రజలు వినీతులైతే (సుశిక్షితులైతే) ప్రజలను పాలించడం తేలిక. మతవిషయాల ఆధిపత్యంకూడా రాజునకు ఉండేది.

వర్ణాశ్రమాలను రక్షించేబాధ్యత ఆనాడు రాజుకుండేది. ఈనాడీమాటలు విరుద్ధంగా కనిపిస్తాయి. సంఘంలోగాని, మతవిషయాలలోగాని మార్పులు తీసికొనిరావాలంటే ఈనాడు చేతులెత్తే జనం నిర్ణయించినట్లు నిర్ణయించడంగాక విద్వాంసులతోకూడిన పరిషత్తులు నిర్ణయిస్తూ ఉండేవి. దానిపై రాజుయొక్క పర్యవేక్షణ ఉండేది. ఇట్లా ఏనుగుపాదంలో మిగతాజంతువులపాదాలు ఇమిడిపోయినట్లుగా రాజధర్మంలో అన్నిధర్మాలు ఒదిగిపోయేవి (౫). ఆ రాజధర్మంకూడా వేదధర్మానికి లొంగిఉండేది. ఒక మహాయాగం తలపెట్టినపుడు పురోహితుడు రాజును ఒకధర్మదండంతో స్పృశించే

వాడని భారతం అంటోంది. అంటే నీకన్న ఈ ధర్మం గొప్పది సుమా అని హెచ్చరిస్తూ ఉండేవారు.

ఆనాడు పోలీసురాజ్యంలేదు. ఏనష్టంవచ్చినా అది రాజుచేసిన తప్పిదంవల్లనే వచ్చిందని నమ్మేవారు. ఈతిబాధలకుకూడా రాజే కారణం అనడం ఈనాటివారికి వేళాకోళంగా కనిపించినా ప్రజలకు రాజ్యానికి, రాజునకు ఉన్నసంబంధంమాత్రం గుర్తించండి.

రాజ్యం ప్రజలసొత్తులను రక్షిస్తూ ఉండేది. ఎక్కడైనా దొంగతనం జరిగితే ఆ దొంగను పట్టలేకపోతే దొంగిలింపబడిన వారికి నష్టపరిహారం చెల్లించడం ఉండేది. (ఓ) ఈనాడు ప్రతిరోజు పత్రికలలో దోపిడీలు, దొంగతనాలు జరుగుతున్నా 100కి 99 దొర కకపోయినా తిరిగి డబ్బు చెల్లిస్తున్నారా? ఆలోచించండి.

అధికంగా పన్నులు వసూలుచేయవలసివస్తే రాజు ప్రజలకు నివేదించాలని భారతం. ఇతరదేశాలవాళ్ళు దేశాన్ని ఆక్రమిస్తు న్నారు, వారిని అడ్డుకోవాలంటే డబ్బీయండి, ఈ ఆపద తీరిన తర్వాత మీడబ్బును మీకిస్తాననేవాడు రాజు. (ఔ) ఆరోవంతు పన్ను వసూలుచేస్తూ ఉండేవారు. సూర్యుడు తనకిరణాలచే నీటిని పీల్చుకొని మళ్ళీ హెచ్చురూపంలో వర్షాన్నిస్తున్నట్లుగా సూర్య వంశరాజులుండేవారని కాళిదాసు వర్ణిస్తాడు. (అం)

తోటమాలి చెట్లకు నీళ్ళుపోసి, వాటినిపెంచి పువ్వుల్నికోసి మాలలు గ్రుచ్చినట్లుగా రాజు ప్రజలనుండి పన్నులు వసూలుచేయాలే గాని చెట్లను వేరుతో పెకలించి కాల్చి బొగ్గులు అమ్ముకునేవాడుగా ఉండకూడదని మరోహెచ్చరిక (అః) ప్రజలను పన్నులువేసి పీడించ డం, పాలు ఎక్కువగా రావాలని పొదుగును కోయడంవంటిదని భారతంలో పోలిక. బ్రహ్మకల్పులనుండి, దేవకల్పులనుండిమాత్రమే రాజు కప్పం తీసికోకూడదని భీష్ముడంటాడు.

శత్రుస్త్రీలు జయించినవారికి చెందరు. తిరిగి వారిని ఇచ్చివేయాలి. బందీఅయిన రాజును కొడుకుమాదిరిగా చూడాలనడం భారతీయసనాతనధర్మం. ఈమాటలు అగ్నిపురాణంలో 285 అధ్యాయంలో ఉన్నాయి (క). ఇది జీవితంలో పెట్టినవాడు శివజీమహారాజు.

ఇంటినుండి బయటకు వెళ్ళలేని స్త్రీలను, విదేశాలలో భర్తలున్న స్త్రీలను, తప్పనిసరి జీవితంకోసం పనులుచేసేవారి కష్టసుఖాలను విచారించి వారిని గౌరవించి భృతిని కల్పించాలని చాణక్యనీతి.

ప్రజలనుండి వచ్చినసొమ్ము ప్రజలకే చెందాలనే సిద్ధాంతాన్ని అమలుపర్చినట్లు అనేకదృష్టాంతాలను చూపవచ్చు. హర్షుడు, ప్రయాగలో జరిగే కుంభమేళాలో తనదగ్గరఉన్న ధనాన్ని పంచిపెట్టేవాడు. రాజసూయయాగం చేసినతర్వాత ధర్మరాజు మామూలుమనిషిలా మారడం, విశ్వజిద్యాగంచేసి రఘుమహారాజు సర్వస్వాన్ని ధారపోయడంవంటివి లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి.

మిగిలిన దేశాలమాదిరిగాకాకుండా ఈ దేశంలో ప్రజలను పీడించే నియంతృత్వంలేదని ఒక ఆంగ్లగ్రంథంలో ఉంది. (ఖ) ఏ ధర్మాన్ని ఆధారంగాచేసుకొని ప్రజలను రాజు శిక్షిస్తున్నాడో అదేధర్మం అతనిని శిక్షిస్తుందని ప్రొఫెసర్ ఫ్రీమన్ పేర్కొన్నాడు. (గ) అధికారులుచెప్పిన మాటలకన్న రాజు, ప్రజలమాటలకే విలువనీయాలని కామందకుని నీతిసారం. ప్రజలతీర్పు గొప్పది. గడ్డి వెంటితో కడితే సింహాన్నైనా బంధింపవచ్చని ఆ సందర్భంలో హెచ్చరించాడు. కనుకనే రాజు మారువేషంలో ప్రజలసమస్యలను పరిశీలించడం చాలాకాలంనుండి మనదేశంలో వస్తున్న ఆచారం. ప్రజలకు రక్షణ ఉండాలని, ప్రజలందరు ఇంద్రియనిగ్రహంతో, శాంతితో,

సుఖంతో జీవించాలని రాజు కోరుకోవాలని ఒక అశోకశాసనంలో ఉన్నమాట. (ఘ)

ఇట్లా ధార్మికంగా పాలించేకాలంలో ధర్మాన్ని అలసతగా భావించి కొన్ని కుతంత్రాలతో విదేశీయులు దాడిచేశారు. ఆధునికమైన యుద్ధసామగ్రి లేకపోవడం, అనైకమత్యంవంటి దోషాలతో పాటు మితిమీరిన ఔదార్యంచూపడంకూడా మనపతనానికి కారణమైంది. వెఱ్ఱి మంచితనంకూడా ప్రమాద హేతువే అని గాంధీగారు పోయినపుడు బెర్నార్డుషా అన్నట్లు (జ) మన పతనానికి, చరిత్ర మారిపోవడానికి ఇది హేతువైంది. శత్రువు శరణంటే ఎన్ని కష్టనష్టాలొచ్చినా రాజపుత్రవీరులు శత్రువుకు అభయదానం చేసేవారని కల్నల్ టాడ్ అంటాడు. మహమ్మదీయులు ఒక హూణుడు. ఓడిపోయినపుడు మనవాళ్ళచే క్షమింపబడి మరుసటి సంవత్సరం శరణిచ్చిన రాజుపైనే దండయాత్రచేయడం, ఘోరీకథ చాలామందికి తెలిసున్నదే.

ఆనాడు ప్రజాస్వామ్యవ్యవస్థ ఉండేదా అనుప్రశ్న మిగిలింది. నేటి పద్ధతుల పునాదులు ప్రాచీనదేశంలో ఉన్నట్లుఒక్కమాటలు రాధా కుముద్‌ముఖర్జీ వ్రాసిన **'Self Government in Ancient India'** చదివితే తెలుస్తుంది.

"సభ, సమితులను ప్రజాపతియొక్క కవలపిల్లలని అథర్వవేదం. కనుక పరిషత్తులకు ఆనాడు గుర్తింపుఉండేదని స్పష్టమౌతోంది కదా! ఈ పద్ధతికికూడా స్ఫూర్తి నిచ్చినది ఋగ్వేద మంత్రం. సంగచ్ఛధ్వమ్=కలిసివెడదాం, సంవదధ్వం=ఒకేమాట మాట్లాడుదాం, సమ్మనః=ఒకేమనస్సుతో ఉందాం, సమచిత్తం=ఒకే హృదయంతో ఉందాం, సమానమంత్రాః=ఒకేఆలోచనతో,

సమానాంఽకూతి: = సమానమైన ఆశలతో, ఆశయాలతో మెలగు దాం అనేమాటలు నాటికీ నేటికీ వర్తిస్తాయి. ఎక్కువమంది అభిప్రా యాలకు విలువనిచ్చినట్లు 'వరిష్ట' అనే పదం సూచిస్తోంది. అన్ని అధికారాలు ఒకేచోట కేంద్రీకరింపబడకుండా వికేంద్రీకరణవిధానం ఉండేది. స్థానికపరిపాలనావ్యవస్థ ఉందని చెప్పడానికి కుల, జాతి, శ్రేణి, పూగ, జనపదం అనే పదా లుండడమే తార్కాణం. నికాయ, గణ, సంఘశబ్దాలు కొన్నికొన్నికూటాలకు గుర్తుగా ఉం డేవి. మతసంబంధమైనదానిని నికాయం అనేవారుట. ఇందులో ఒకరు ఎక్కువ (ఉత్తర), ఒకరు తక్కువ (అధర) అనే భేదా లుం డేవి కావు. ఈ దేశం ఒకే సార్వభౌమునిక్రింద కొంతకాలంఉన్నా అనేక గణరాజ్యాలు తలఎత్తాయి. ఇవి స్వాతంత్ర్యానికి చిహ్నం. శాక్యులు, లిచ్ఛవులు, వృష్ణులు వారివారి రాజ్యాలను స్థాపించారు. చాణక్యుడు వీటిని తాత్కాలికంగా అణచివేసినా అవి మళ్ళీ మొల కెత్తాయి. నేడు స్పీకర్ లేదా సభాపతి అని పిలిచేవ్యక్తిని వినయ ధార అనడం, తీర్మానాన్ని జ్ఞప్తి అనడం నేటి వోటుని ఛంద అని పేర్కొనడం, చెక్కముక్కలతో ఉన్న వోటును శలాక అనడం, నేటి పార్టీలను వర్గాలని, నేటి కోరంను సమగ్రఅని, మధ్యవర్తుల సం ఘాన్ని ఉద్వాహికసభ అని పిలవడం మనకు ఆశ్చర్యాన్ని కలి గిస్తుంది. నేటి పార్టీలమాదిరిగానే వాసుదేవవర్గం, అర్జునవర్గం అనేవి ఉండేవి. రిపబ్లిక్ వ్యవస్థ భారతకాలంలో ఉన్నట్లు స్పష్టం". (జాగృతి)

ఈనాడా రాచరికం లేకపోయినా ప్రాచీన గ్రంథాలలో ఉండే మూలసూత్రాలు అన్ని కాలాలకు, అన్ని దేశాలకు వర్తి స్తాయి.

ఆధారాలు

అ :- I have no power over the subjects of my kingdom; I am not their Lord or Master, I have jurisdiction over those who revolt or do wrong.

— Quoted by Ronald Shay, 'The Heart of Aryavarta'

ఆ - స్నేహం దయాం చ సౌఖ్యం చ యది వా జానకీమపి
ఆరాధనాయ లోకస్య ముంచతో నాస్తి మే వ్యథా

ఇ :- యాంచరాత్రీమజాయేహం యాంచ ప్రేతాస్మి తదు
భయమంతరేణేష్టాపూర్తం మే లోకం సుకృతమాయుః
ప్రజాంవృంజీథా యది తే ద్రుహ్యేయం"

— ఐతరేయబ్రాహ్మణం

ఈ :- పాలయిష్యామ్యహం భౌమం బ్రహ్మ ఇత్యేవాచాసకృత్

ఉ :- పరతంత్రాః సదా రాజా కుతో రాజ్ఞః స్వతంత్రతా

ఊ :- యథా హి గర్భిణీ హిత్వా స్వం ప్రియం మనసోనుగం
గర్భస్యహిత మాధత్తే తథా రాజ్ఞాప్యసంశయం
వర్తితవ్యమ్ కురుశ్రేష్ఠ!

ఋ :- ససంహార్యనిహంతవ్యః శ్వేవసోన్మనఅతురః

ౠ :- పుత్రా ఇవ పితృగేహే విషయే యస్య మానవాః
నిర్భయా విచరిష్యంతి సరాజా రాజసత్తమః -భారతం

ఌ :- నిత్యం రాజ్ఞా తథా భావ్యం గర్భిణీ సహధర్మిణీ
యథా స్వం సుఖముత్సృజ్య గర్భస్య సుఖమావహేత్
కిం యజ్ఞైః తపసా తస్య ప్రజాయస్య నరక్షితాః
సురక్షితాః ప్రజా యస్య స్వర్గస్తస్య గృహోపమః
అరక్షితాః ప్రజాయస్య నరకం తస్య మందిరం

ౡ :- అదండ్యాన్దండయన్ రాజా దండ్యాంశ్చైవాప్యదండయన్
అయశో మహదాప్నోతి నరకం చాధిగచ్ఛతి

ఎ .- మోహా ధర్మపరో రాజా దేవాంశోఽప్యశ్చరాత్మసం
అంశభూతే న్యస్మాల్లోపి ప్రజాపీడాకరో భవేత్

ఏ - ప్రజాపీడనసంతాపాత్ సముద్భూతో హుతాశనః
రాజ్యం కులం శ్రియం ప్రాణాన్ నాఽదగ్ధ్వావినివర్తతే.

ఐ - కార్షాపణం భవేత్ దండ్యో యత్రాన్యః ప్రాకృతోజనః
తత్ర రాజా భవేత్ దండ్యః సహస్రమితిధారణా

ఒ - యథా ఽజస్ హ స్తిపదే పదాని సంలీయంతే సర్వసత్త్వో
ద్భవాని
సర్వే ధర్మాః సర్వ ధర్మేషు యుక్తాః సర్వే లోకారాజధర్మే
ప్రతిష్ఠాః — భారతం

ఓ - ప్రత్యాహర్తుమశక్తస్తు ధనం చోరైర్హృతం యది
స్వకోశాత్ తద్ధిదేయం స్యాదశక్తేన మహీంక్షితా
— యాజ్ఞవల్క్య స్మృతి

ఔ - ప్రతిదాస్యే చ భవతాం సర్వం చాపం భయక్షయే

అం - సహస్రసంఖ్యాయుతాన్యుత్సృష్టుం ఆగతైహి రసం రవిః

అః - సుష్పపుష్పితం విచినుయాత్ మూలచ్ఛేదం నకారయేత్
మాలాకార ఇవారామే న యథాంగారకారకః

క - తస్య స్త్రియో నస్స్యాపి తాస్త్రాశ్చ పుత్రాశ్చ
శక్యం ప్రాక్ర ముక్తుం సుప్రీనాః పరిపాలయేత్

ఖ - Among the Aryans there has never arisen that all Controlling despotism which blots out man, as in Egypt, Babylon, China, among the Mussalman and Tartar tribes, or if it has appeared, it has not been long duration

— Comparative legal Philosophy, P 120

క – Professor Freeman observes that the king was always regarded as subject to dharma and punishable by the same law by which he punished others
— The American Journal of Comparative Law Vol VIII (1959) P 29-43.

ఖ – An Asokan edict reads :- "His sacred Majesty desires that all animate beings should have security, self-Control, peace of mind and joyousness

గ – It is too dangerous to be too good

(26) ఆనాటి స్త్రీలకు చదువూ సంధ్యలు లేవా?

ఆనాటి స్త్రీలకు విద్యాగంధంలేదని, పాశ్చాత్య సంపర్కం వల్లనే ఈనాడు పురుషులతో స్త్రీలుకూడా చదువుకున్నారని అంటున్నారు. గతచరిత్ర పుటలను తిరగవేస్తే ఎంతోమంది విదుషీమణులు సాక్షాత్కరిస్తారు.

విశ్వవార (5-28) అపాల (8-91) రోమశ (1-126) లోపాముద్ర (1-179) అమ్భృణివాక్ (10-125) కాక్షీవతి ఘోషా (10-39) మొ॥ పెక్కుస్త్రీలు మంత్రాలను దర్శించినట్లుగా ఋగ్వేదంలో ఉంది. బ్రహ్మవాదినులని, సద్యోవధువులని రెండురకాలుగా స్త్రీలుండేవారు. బ్రహ్మను చింతించి వాదించేవారు, తెలిసికొన్నవారు బ్రహ్మవాదినులు. విహాహంచేసికొనే స్త్రీలను సద్యోవధువులనేవారు. బ్రహ్మవాదినులకు ఉపనయనం, అగ్నికార్యం, వేదాధ్యయనం, ఇంట్లోనే భిక్ష ఉండేది. ఈ అర్థంవచ్చే శ్లోకాలు యమస్మృతిలో, హారీతస్మృతిలో ఉన్నాయి (అ). సద్యోవధువులకు కూడా ఉపనయనంవంటిది ఉండేది (ఆ). ఈ ఆచారం పార్శీమతస్థులలో ఇంకా ఉందని, దానిని 'నవజాత్' అంటారని శ్రీ [illegible] బసుగారంటున్నారు. బృహద్దేవతాగ్రంథం, బ్రహ్మవాదిని రోమశా (రోమశుని కూతురు) వంటివారిని పేర్కొంది.

ఊర్వశి, యమి, సర్పరాజ్ఞి, ఇంద్రాణి మొ॥ స్త్రీలు సంవాదాలలో పాల్గొన్నట్లు వేదంలో దాఖలా లున్నాయి.

నిత్యం జరిగే ఋషితర్పణంలో గార్గివాచక్నవికి, వడవా ప్రాతిథేయికి, సులభామైత్రేయికి నీళ్ళు విడిచిపెట్టాలని అశ్వలాయన గృహ్యసూత్రంలో ఉన్నమాట (3-4).

ఇక గృహ్యసూత్రాలలో పరిస్థితి ఎట్లాఉందో చూద్దాం. 'ద్యులోకంధ్రువం, అట్లే నేనుకూడా భర్తృగృహంలో స్థిరంగా ఉందును గాక' అను అర్థమిచ్చే "ధ్రువం ద్యాః ... ధ్రువాహం పతికులే భూయాసం" మంత్రాన్ని పెళ్ళికూతురు చదవాలని గృహ్యసూత్రాలలో ఉంది.అట్లే "ప్రమేపతియానః కల్పతాం"అనే మంత్రం స్త్రీ చదవాలని గోభి. గృ. (2-1-19-20) అంటోంది. "సరస్వతీ ప్రేదమవ" అనే 21 మంత్రాలను భార్యాభర్తలు కలిసి చదవాలని కొందరంటారని కాఠకగృహ్యసూత్రం (25-28)లో ఉంది.

కఠశాఖను చదివినస్త్రీని కఠి అనాలని, బహ్వృచశాఖను (వేదశాఖను) చదివినస్త్రీని బహ్వృచి అనాలని పాణినిమహర్షి సూత్రీకరించాడు. ఆచార్యా, ఉపాధ్యాయా అనేపదాలు అధ్యాపకత్వంచేస్తున్న స్త్రీలకే వర్తిస్తాయని, ఆచార్యాని, ఉపాధ్యాయాని అనేపదాలు ఉపాధ్యాయుని భార్యపట్ల వర్తిస్తాయని పాణిని పేర్కొన్నాడు. దానిపై పతంజలిమహర్షి కొంతమంది స్త్రీలట్లా ఉండేవారని ఆపిశల, ఔదమేఘ్యా అనే స్త్రీలను పేర్కొన్నాడు. ఆపిశలి అనే వ్యాకరణవేత్త వ్రాసిన వ్యాకరణాన్ని పఠించినది ఆపిశలా అవుతుందని, ఔదమేఘ్యా అనే స్త్రీదగ్గర చదువుకున్నవారు ఔదమేఘాః అని పిలువబడతారని వ్రాసాడు. పాణినికివ్రాసిన కాశికా వృత్తివ్యాఖ్యానంలో కాశకృత్స్న వ్రాసిన మీమాంసా శాస్త్రాన్ని చదివినది కాశకృత్స్నా అవుతుందని ఉంది.

బృహదారణ్యక ఉపనిషత్తులో విద్వాంసురాలైన స్త్రీ పుట్టే ఉపాయం ఉంది. నువ్వుల అన్నం వండి నేతితో కలిపి తినాలని చెప్పబడింది.

వచక్నుకూతురైన గార్గి-యాజ్ఞవల్క్యుల సంవాదం, జనక మహారాజు కొలువులో జరిగినట్లు ప్రసిద్ధం. (బృహ. 3-6, 3-8). అందే యాజ్ఞవల్క్యమైత్రేయిసంవాదం ఉంది. ధనధాన్యాలుకాని, పాడిపంటలుకాని శాశ్వతంకావని, ఆత్మసిద్ధిని అనుగ్రహించుమని అర్థించిన మైత్రేయిమాటలను వింటర్నిట్జ్ వంటి పాశ్చాత్యులు చదివి ఆశ్చర్యచకితులయ్యారు. భిక్షుకి సులభా-జనకులసంవాదం భారతంలో ప్రసిద్ధం. రామాయణంలో శబరి, సిద్ధాతపసిగా పేర్కొన బడింది. ద్రౌపది పాండవులతో రాజకీయాలగురించి జరిపినసంభాషణ, శిఖధ్వజునితో (భర్తతో) చూడాల సంభాషణ, భర్తను ఆత్మతత్త్వం ఒంటబట్టిందా లేదా అని పరీక్షచేయడంవంటివి తలమానికలు.

ఐతరేయబ్రాహ్మణంలో "గాంధర్వగృహీతాకుమారి" ప్రస్తావనఉంది. (5-25-4) అగ్నిహోత్ర సమయాన్నిగురించి ఉన్న వివాదంలో ఈమెతీర్పును పాటించారు.

మహాభారతంలో వనపర్వంలో ఒక బ్రాహ్మణుడు, కుంతికి అథర్వవేదంలో ఉన్న మంత్రాన్ని ఉపదేశించినట్లుంది (ఇ). 7వ శతాబ్దానికి చెందిన బాణభట్టు ఒకస్త్రీని బ్రహ్మసూత్రంలో ఉన్నట్లు వర్ణిస్తాడు (ఈ).

భవభూతి, మాలతీమాధవంలో నాయికానాయకులతండ్రులు, బాల్యంలో కామందకితో ఒకేగురువుదగ్గర చదివినట్లు వ్రాశాడు. రాజశేఖరుని సూక్తిముక్తావళిలో విజ్జ, సీతవంటి కవయిత్రుల రచనలున్నాయి.

అనాటిస్త్రీలు నృత్యగీతాదికళలలో ప్రావీణ్యం, ప్రవేశం కలిగినట్లు చాలాప్రమాణాలున్నాయి (ఉ). ఒకపుడు గంధర్వులు దేవతలనుండి సోమాన్ని దొంగిలించారట. గంధర్వులకు పాటలంటే ఇష్టమని, స్త్రీలోలురని తెలిసికొని, దేవతలు వాగ్దేవతకు నృత్య గీతాలను నేర్పించారట. ఆమె వీణనుపట్టుకొని నృత్యగీతాలతో గంధర్వులను వశంచేసుకొని సోమాన్ని దేవతలకిచ్చినట్లుగా ఉన్న కథ శతపథబ్రాహ్మణంలో ఉంది. (3-2-4) అందులోనే ఉద్గాతలు (సామగానం చేసేవారు) తమభార్యలుచేస్తున్న గానాన్ని ఆలాపిస్తు న్నారని ఉంది (XIV 4-3-2). వాత్స్యాయనుడు రాకముందే 64 కళలను స్త్రీలు అభ్యసించాలని కామసూత్రాలలో చెప్పినమాట.

అనాటి స్త్రీలకు యుద్ధవిద్యకూడా తెలిసినట్లు ఆధారాలు న్నాయి. భర్త ఆజ్ఞను పురస్కరించుకొని నముచిభార్య యుద్ధంలో పాల్గొన్నట్లుగా ఋగ్వేదమంత్రా లున్నాయి. విశ్పల యుద్ధంలో పాల్గొంది. ఆమెకు కాలు విరిగింది. ఇనుపకాలిని అమర్చారట. "అయోమయీజంఘా" అనేపదం సూచిస్తోంది. ఇది అనాటి శస్త్ర చికిత్సనుకూడా సూచిస్తోంది. కొంతమంది స్త్రీలకు సైనికశిక్షణ కూడా ఉన్నట్లు దాఖలాలున్నాయి. మెగస్థనీస్, చంద్రగుప్తుని భవనాన్ని స్త్రీలు రక్షిస్తున్నట్లుగా పేర్కొన్నాడు. జావలిన్ ని విసిరే స్త్రీలను పతంజలి తన మహాభాష్యంలో 'శక్తికీ' అనేపదంతో పేర్కొన్నాడు.

కుట్టు, అల్లకంవంటికర్మలు లేదా విద్యలు స్త్రీల సొత్తేనని శత. బ్రా. (XII, 7-2-11) (ఊ). ఊలుదారాలతోకూడిన అల్లి కలను పేశకర్మ అనేవారు. ఆ కర్మనుచేసే స్త్రీని పేశకరీ అనేవారు. కుర్చీలలో మంచిమంచి ఆసనాలుండినట్లు 'హిరణ్యకూర్చ, హిరణ్య కశిపు' అనేమాటలు ఐతరేయబ్రాహ్మణంలో ఉన్నాయి. అద్దకం

ఉండేది. అర్థకంచేసి స్త్రీని రాజయింతే అనేవారు. బుట్టలు అల్లడం, చాపలు, తాళ్ళనుపేడం, నూలు తీయడంవంటి కళలను అభ్యసించేవారు.

స్త్రీ నాయకురాలుగాఉన్న రాజ్యంలో ఉండకూడదని (స్త్రీ నాయకే నవస్తవ్యం) గరుడపురాణం అన్నా (11-5-62) చరిత్ర పుటలను తిరగవేస్తే ఎంతోమంది రాజ్యాలనేలినట్లు స్పష్టం.

ఆ ధా రా లు

అ - పూర్వకల్పే కుమారీణాం మౌంజీబంధనమిష్యతే
అధ్యాపనం చ వేదానాం సావిత్రీవచనం తథా -యమస్మృతి

ఆ - సద్యోవధూనాం తు ఉపస్థితే వివాహే కథంచిత్ ఉపనయనం కృత్వా వివాహః కార్యః

ఇ - తతస్తమువద్యాంగీం గ్రాహయామాస సద్విజః
మంత్రగ్రామం తదా రాజన్ అథర్వశిరసి శ్రుతం
- 305-20

ఈ - బ్రహ్మయూ జేణ పవిత్రీకృతకాయాం

ఉ - నృత్తం గీతం స్త్రీణాంకర్మ,

ఊ .- తత్ వా ఏతత్ స్త్రీణాం కర్మ యత్ ఊర్ణసూత్రం కర్మ

(27) స్త్రీలను హీనంగా చూశారా?

స్త్రీలను హీనంగా చూశారని, బానిసగా భావించారని కొందరంటారు. సర్వదా ఆమెను పూజించారని కొందరంటారు. ఏదినిజం?

పరమాత్మ తనను రెండుగా విభజించుకున్నాడని, అందులో సగం పురుషుడుగా సగం స్త్రీగా మారాడని దేవీభాగవతవాక్యం(అ) ఇట్టి సగభాగం అనాదినుండి హీనంగా చూడబడిందా? ఒకటిరెండు చోట్ల తప్ప పురుషసంతతినే కోరుకున్నట్లు వేదంలో ఉంది. వీరులైన

కొడుకులు కావాలనే ప్రార్థనలు లెక్కకు మిక్కిలిగా ఉన్నాయి. పెళ్లైన వెనుక మరొకకుటుంబానికి స్త్రీ చెందడం, యుద్ధాలలో, పిండ ప్రదానాలలో ఆమెకున్న అనర్హత, వైధవ్యాదిదోషాలు, అను కూలుడుగానిభర్త దొరికితే అనేకకష్టాలు, ఇంకా పెక్కుబాధలకు ఆమె గురికావలసివస్తోందికాబట్టి పురుషసంతతినే ఆనాటివారు కోరు కొని ఉండవచ్చు. అంతమాత్రంచేత హీనంగా చూశారంటారా?

దేవీభాగవతంలో స్త్రీలను పూజించాలని, వారు మహా ప్రకృతియొక్క అంశలతో పుట్టారని, వారిని అవమానించడం ప్రకృ తిని అవమానించడమేనని, భర్త, పిల్లలు కలిగినస్త్రీని పూజించడం పల్ల అమ్మవారిని పూజించడంవంటిదని, గౌరీపూజ, కుమారీపూజ చేయడంవల్ల ఆయుర్దాయం, బలవృద్ధి, శత్రునాశనం, ధనధాన్య సమృద్ధి సమకూరుతాయని, నారినిబట్టలతో, అలంకారాలతో పూజించాలని ఉంది. (అ) ఆమాటలను గమనించండి.

ఇక ధర్మార్థకామాలకొరకు వివాహం ఉద్దేశింపబడింది. యజ్ఞయాగాదులద్వారా దేవతలను తృప్తిపరచడం, మంచిసంతానం వల్ల పితృఋణం నుండి విముక్తిని పొందడం మొ॥ లక్ష్యాలే వివా హానికి కారణాలు. భార్య పుత్రరూపంలో తనకు మరల జన్మనిస్తోంది. ఆమెను వివాహమాడకపోతే ధర్మార్థకామాలనుండి భ్రష్టుడౌతున్నాడు. వేదాలను చదవకుండా, పుత్రులను కనకుండా, యజ్ఞాలను చేయ కుండా మోక్షాన్ని కోరేవాడు భ్రష్టుడని మనుస్మృతి (6-37) ఇదంతా భార్యాధీనం. తుదకు అమృతత్వాన్ని ప్రసాదించేది భార్య కావడంచేత ఆమెకు విశేషగౌరవం ఇచ్చారు. భార్య లేకపోతే యజ్ఞంచేయడానికి అర్హత లేదన్నారు (ఇ). భార్య భర్తలో సగ భాగంగా భావించారు. (తై. బ్రా. 3-3-3-5). వీరి సంబంధం ఇహలోకానికేకాక పరలోకానికికూడా చెందింది. ఎక్కడచూసినా

అనుకూలదాంపత్యంకోసం, పరస్పర ప్రేమకోసం ప్రార్థనలున్నాయి. "సఖాసప్తపదాభవ" అనే సప్తపదిమంత్రంలో మనమిద్దరం స్నేహితులమని, కలిసియుందామని, ఇద్దరిమనస్సులొకటి కావాలనే కోరికను గమనించండి. ప్రేమ ఉన్నంతవరకే దాంపత్యమని అనకుండా దాంపత్యం ఉన్నంతవరకు ప్రేమతో ఉండాలనే సంప్రదాయం మనది. పురుషుడు తన జీవితాన్ని భార్యకెట్లా అర్పిస్తున్నాడో గమనించండి. వివాహమంత్రాలలో "భర్తనైన నా నెత్తినెక్కు" అని అంటాడు (మూర్ధానం పత్యురారోహ) అంటే శరీరంలో శిరస్సు ఎంత ప్రధానంగా ఉంటుందో అట్లా ఆమె ఉండాలని కోరికను వెల్లడిస్తున్నాడు. 'సమ్రాజ్ఞీభవ' అనేమంత్రంవల్ల "అత్తమామలకు, ఆడపడుచులకు రాణివికా" అని పెండ్లికొడుకంటున్నాడు. ఇక్కడ అధికారాన్ని చెలాయించాలని చెప్పడంకాదు. వారినందరిని ఎల్లప్పుడూ రక్షిస్తూ ఉండాలిసుమా అనే హెచ్చరిక.

సహానం, లజ్జ, వినయం మొ|| లక్షణాలు స్త్రీసహజాలవటం చేత బాహ్యప్రపంచంతో ఎక్కువసంబంధాలు లేకుండా చేశాయి. చాంచల్యం, క్రౌర్యం మొ|| వారి కుంటాయనే మంత్రాలు లేకపోలేదు. అయినా వారికెట్టి గౌరవాన్ని ఇచ్చారో మనవిచేస్తాను. స్త్రీని చంపకూడదు (శత. బ్రా. 11-4-3-2) స్త్రీని చంపినవాడు ప్రాయశ్చిత్తం చేసుకున్నా అతనితో సంబంధంకూడదు. (మను 11-190) స్త్రీని చంపినవాణ్ణి చంపాలి. (మను 11-232) దొంగలు కూడా స్త్రీని చంపరాదని శాంతిపర్వం (185-14). స్త్రీలకు దారి ఇయ్యాలి. పతితునియొక్క కూతురు పతితకాదు, పతితునియొక్క కొడుకు పతితుడే (ఆప. ధ. సూ 2-6-13-4). ఒక తప్పునకు పురుషుడుచేసే ప్రాయశ్చిత్తంలో స్త్రీ సగం చేస్తేచాలు. (విష్ణు. ధ.

సూ. 64-88) పైవర్ణంవారు క్రిందవర్ణంవారి స్త్రీలను చేసుకుంటే అనులోమవివాహం. క్రిందివర్ణంవారు పైవర్ణాలస్త్రీలను చేసుకోవడం ప్రతిలోమం. అట్టి ప్రతిలోము స్త్రీలుతప్ప మిగిలినస్త్రీలనుండి పన్నులు లేవు. (ఆప. ధ. సూ. 2-10-26). స్త్రీలు నావదాటినపుడు డబ్బు ఇవ్వనవసరంలేదు. క్రొత్తగా పెళ్ళయినవారికి, గర్భిణులకు అతిథుల కన్నా ముందుగా అన్నంపెట్టాలి (మను. 3-114). స్త్రీ ధనం కొడుకులకన్నా కూతుళ్ళకే చెందుతుంది (యాజ్ఞ. 2-26) ఆచారవిషయంలో స్త్రీలతో సంప్రదించాలి (ఆప. ధ. సూ. 2-11-29-15). వ్యభిచరించిన మాత్రంచేత స్త్రీని విడిచిపెట్టకూడదని, ఇతరునివల్ల గర్భం కలిగితేమాత్రం విడిచివేయవచ్చునని, ఆమెకు ఋతుస్రావంతోనే శుద్ధియని యాజ్ఞవల్క్యునిమాట (1-73). ఒకసారి వ్యభిచరించినా ఆమెను విడిచిపెట్టరాదని పరాశరుడనకపోలేదు (?-35). తండ్రి పతితుడైతే వదిలిపెట్టవచ్చుగాని తల్లి పతితఐతే వదిలిపెట్టకూడదు (వసి. ధ. సూ. 13-47). ఆమెతో మాట్లాడకుండా అన్నిసదుపాయాలు కల్పించాలి (బౌధ. ధ. సూ. 2-2-48). తల్లిదండ్రుల మధ్యలో వివాదంవస్తే కొడుకు తల్లిపక్షాన్నే అవలంబించాలని, మాతృఋణం తీర్చుకోలేడని శంఖలిఖితస్మృతి. గురువులలో ఆచార్యునకు గౌతముడు గౌరవం ఇచ్చినా తల్లికే అందరు స్మృతికర్తలు ప్రాధాన్యం ఇచ్చారు. ఉపనయనంలో ముందే మాతృభిక్ష. సన్న్యాసి ఎవరికీ నమస్కరించకూడదు. కాని తల్లికి నమస్కరించాలి. అట్టికొడుకునకు తండ్రి నమస్కరించడం మన సంప్రదాయం. చెడ్డకొడుకు పుట్టవచ్చుగాని చెడ్డతల్లి పుట్టదని ఆదిశంకరులవాణి. మాతృఋణాన్ని తీర్చుకోలేమని, ఒక్క సౌత్రామణి అనే యజ్ఞంవల్లనే సాధ్యమని శంఖలిఖితస్మృతి చెబుతోంది. తండ్రికన్నా, భూమికన్నా తల్లి గురుతరమని అనుశాసనపర్వం (105-14-16).

ఎవరిశాపమైనా త్రిప్పుకోవచ్చుగాని, తల్లిశాపం త్రిప్పడం సాధ్యం కాదని, ఆమెను గౌరవించాలని ఆదిపర్వం 37 అధ్యాయంలో ఉంది.

వ్యభిచారం విషయంలో ఎవరిది తప్పని విచారణచేస్తూ స్త్రీది తప్పుకాదని, పురుషునిదే తప్పని శాంతిపర్వం (267-38) తీర్పు చెప్పింది. చాతుర్మాస్యక్రతువులో ఒకటైన వరుణప్రఘాసలో యజమానురాలు తనప్రియునిగురించి చెప్పినా ఆమెను విడిచిపెట్టకూడదని తైత్తి. బ్రా. 1-65.

ప్రాచీనసాహిత్యంలో స్త్రీలను నిందించిన మాటలులేవా అని అడుగుతారు. లేకపోలేదు. అసత్యానికి మారుపేరుగా స్త్రీని మైత్రాయణిసంహిత (1-10-11) పేర్కొన్నా, స్త్రీల చిత్తం చంచలంగా ఉంటుందని ఋగ్వేదంలోఉన్నా (8-33-17) స్త్రీలు అబలలని, దాయభాగం వారికి లేదని తైత్తి. సంహిత అన్నప్పటికీ వారిని పూజించాలనే వాక్యాలు కోకొల్లలు. ఈ నిందించే [illegible] లేమిటి? నిందించే మాటల తాత్పర్యం నిందించడంలో కాదు. అట్లా ఉంటారు, వారిని జాగరూకతతో రక్షించాలి సుమా అని తాత్పర్యం. ఇవి పాతివ్రత్యప్రశంసగా భావించాలి. [illegible] సంస్కృతంలో నహినిందాన్యాయం అంటారు. లేకపోతే స్త్రీలు [illegible] చోట దేవతలు క్రీడిస్తారని మను వెందుకంటాడు? (ఈ). [illegible] పెద్దఇల్లు ఉన్నా అందు భార్యలేకపోతే దానిని గృహమని పిలువరు, అది అరణ్యంతో సమానమనేమాట లెందుకున్నాయి? (ఉ). ఎవరు దైవికమైన చుట్టమని యక్షప్రశ్నలో యక్షుడడిగితే భార్యే దైవికమైన చుట్టమని ధర్మరాజు చెప్పడం గాని భార్యను నిందించినట్లుందా? కలకంఠి కన్నీరొలికిన సిరి యింట నుండనొల్లదు సుమతీ! అనే పద్యం మనకందరికీ తెలిసిందేకదా! అన్నిమాటలుగా స్త్రీ ఉందని చెప్పడంకాక దోషాలులేకుండ, పతిచేత సేవింపబడే

స్త్రీ మాదిరిగా అగ్ని ఉన్నాడని ఋషి గానం చేశాడు (ఊ). భగవంతుని స్త్రీరూపంలో పూజించడం ఏ మతంలోనైనా ఉందా? [illegible] ఉంది. స్త్రీ ఎల్లవేళలా స్త్రీ కాదు. పురుషుడు పురుషుడూ కాడు. ఆత్మజ్ఞాన దశలో స్త్రీ, పురుషునిగానే పరిగణింపబడుతుందని ఆ విషయం శాస్త్రంలో ఉందా? (ఋ) స్త్రీలను కొట్టడం, నిందించడం, అసహ్యంగా చూడడం మొదలైనవి ఆత్మహితాన్ని కోరే శాలీ [illegible] విడిచిపెట్టాలని నారదమునిమాటలు (83-19). ఇట్లా ఎన్నైనా చూపవచ్చు. ఈ అనంతసాహిత్యంలో స్త్రీలను గట్టిగా సమర్థించినవాడు వరాహమిహిరుడు. సన్యాసం పుచ్చుకున్నవారే స్త్రీలను నిందిస్తున్నారని, శాస్త్రాన్ని పురుషులు సరిగా పాటించరని స్త్రీలే పాటిస్తారని, దొంగను పట్టుకొన్నపుడు దొంగయే దొంగ దొంగ అని అరిచినట్లుగా పురుషులలో తప్పులున్నా స్త్రీలనే తప్పు పడుతున్నారని, స్త్రీ పోతే భర్త బాధపడడంలేదుకాని, పురుషుడు మరణిస్తే చితిలో సహగమనం చేసేది స్త్రీయే యని గట్టిగా నొక్కి వక్కాణించాడు.

ఫిమన్‌ఫ్రమెన్ గ్రంథకర్తలైన హెన్రీ థామస్, డేన్ లీ థామస్ అమెరికాలో విప్లవం రాకపూర్వం స్త్రీలు బహిరంగ సభలలో మాట్లాడినా శిక్షింపబడేవారని, కొన్నిసందర్భాలలో ఉరిశిక్షకూడా విధింపబడేదని వ్రాశారు. కాని ఈ దేశంలో ఆ పరిస్థితులున్నట్లు చూపగలరా? ఒక ఐక్యరాజ్యసమితి ప్రతినిధి, ఇతర దేశాలనుండి ఎంతమంది వస్తున్నా ఒక్క ఇండియా దేశం నుండి స్త్రీ ప్రతినిధులు ఎక్కువగా ఉన్నారని, కొన్నిసంఘాలకు అధ్యక్ష స్థానంలోకూడా వస్తున్నారని పేర్కొన్నాడు. ఈనాటి పత్రికలలో పడే మానభంగాలవార్తలు జాతికి కళంకమే!

ఆధారాలు

అ :- "స్వేచ్ఛామయః స్వేచ్ఛయా చ ద్విధా రూపో బభూవ హా
స్త్రీరూపో వామభాగాంశో దక్షిణాంశః పుమాన్ స్మృతః"

ఆ :- సర్వాః ప్రకృతిసంభూతా ఉత్తమాధమ మధ్యమాః
యోషితామవమానేన ప్రకృతేశ్చ పరాభవః
రమణీ పూజితా యేన పతిపుత్రవతీ సతీ
ప్రకృతిః పూజితా తేన వస్త్రాలంకారచందనైః
కుమారీచాష్టవర్షా యా వస్త్రాలంకార చందనైః
పూజితా యేన విప్రేణ ప్రకృతిస్తేన పూజితా
కుమారీ పూజితా కుర్యాద్ దుఃఖదారిద్ర్యనాశనం
శత్రుక్షయం ధనాఽఽయుష్యం బలవృద్ధిం కరోతి వై.

ఇ - అయజ్ఞో వా ఏష యోఽపత్నీకః

ఈ - యత్ర నార్యస్తు పూజ్యన్తే రమన్తే తత్ర దేవతాః

ఉ - నగృహం గృహమిత్యాహుః గృహిణీ గృహముచ్యతే
గృహంతు గృహిణీహీనం అరణ్యసదృశం భవేత్

ఊ - అనవద్యా పతి జుష్టేవ నారీ- బుక్ - 1-73-౩

ఋ - స్త్రియస్సతీః తా ఉమే పుంసః ఆహుః

(28) ఆనాటి స్త్రీలకు స్వేచ్ఛ ఉందా ?

గట్టులేని ప్రవాహం, హద్దూపద్దూలేని స్వాతంత్ర్యం అనర్థానికి మూలం. పరిమితమైన స్వాతంత్ర్యం స్త్రీకి ఉంది. అపరిమితమైన స్వాతంత్ర్యం పురుషునకుకూడా లేదు. ఎంతవరకు స్వేచ్ఛ ఉందో మనవిచేస్తాను. స్త్రీకి స్వాతంత్ర్యం లేదని 'న స్త్రీ స్వాతంత్ర్యమర్హతి' అని మనువెందుకన్నాడు? బాల్యంలో తండ్రి, యౌవనంలో భర్త, వార్ధక్యదశలో కొడుకు రక్షించాలని ఎందుకన్నాడు? వీటిని చర్చించేముందు అసలు స్త్రీ ప్రకృతి, పురుష ప్రకృతికి ఎట్లా భిన్నంగా ఉంటుందో నాలుగుమాటలు వ్రాస్తాను.

పుట్టుకలోనే తేడా ఉంది. పురుషునిలో కేటబాలిక్, స్త్రీలో ఏనబాలిక్ భావాలు అధికంగా ఉంటాయి. శరీరనిర్మాణంలో, క్రియలలో మానసిక భావాలలో ఈ తేడా ఉంది. పురుషునిలో అస్థిపంజరం యొక్క ఆధిక్యం ఉండగా, స్త్రీలో గర్భాశయం ఆధిక్యం వహిస్తుంది. మజ్జ, పేశములయొక్క క్రియలు పురుషునిలో ఎక్కువగా ఉండగా స్త్రీలో తక్కువ. మస్తిష్కం, బుద్ధికిసంబంధించిన క్రియలు పురుషునిలో ఎక్కువగా ఉండగా స్త్రీలో సహజంగా ధారణాశక్తి ఎక్కువ (అ). బుద్ధిసంబంధమైన పనులు చేయడంలో పురుషుడు ముందడుగు వేస్తూ ఉంటే, స్మరణశక్తిలో స్త్రీకి ప్రాధాన్యం. సాహసం, ఉద్యమం, లక్ష్యసిద్ధికై పరిశ్రమ, తపన పురుషునిలో హెచ్చు. ఇవన్నీ కేటబాలిక్ భావానికి చెందినవని, సహనం, త్యాగం, సమర్పణభావం- ఇవన్నీ ఏనబాలిక్ భావానికి చెందినవని, ఇవి స్త్రీలలో హెచ్చని సైన్సు చదివినవా రంటున్నారు (ఆ). వస్తువిశ్లేషణ చేయడంలో విషయాలను బాగా విమర్శించడంలో పురుషునికి ఆధిక్యం ఉండగా, సహజగుణాలలో, సహజజ్ఞానంలో స్త్రీకి ఆధిక్యం ఉంటుందని పాశ్చాత్యులు నిర్ధారణ చేశారు (ఇ).

అసలు మనస్సునకే రెండుశక్తు లుంటాయి. ఒకటి విషమశక్తి (Negative) రెండవది సమశక్తి (Positive). భావావేశాలకు సంబంధించినది విషమశక్తి. బుద్ధికి సంబంధించినది సమశక్తి. అట్లాగే శరీరంలో కుడిచేయి సమశక్తికి, ఎడమచేయి విషమశక్తికి సంబంధించింది (ఈ). ఈ రెండుశక్తులలో ఒకదాన్ని ఒకటి పోషింపుకుంటూ ఉంటాయి! రెండూ అవసరమే. అయితే ఏది దేనికి లోబడి ఉండాలి! మనవాళ్లు స్త్రీని Better half అని పురుషుని Worse half అని అనకుండా స్త్రీని మాయాస్వరూపిణి యని, ప్రకృతియని

పిలిచారు. పరమపురుషునిచేతిలో మాయ ఉంటుంది. అట్లాగే స్త్రీ పురుషునివశంలో ఉంటుంది. సృష్టిరహస్యాన్నిగుర్తించి, మానవ ప్రకృతి ననుసరించి కొన్ని కట్టుబాట్లు పూర్వులు చేశారు. స్త్రీలో ఉన్న సమర్పణభావం, త్యాగభావం గుర్తిస్తే స్వాతంత్ర్యం అనే మాటకే అవకాశం ఉండదు. అనుసరించి ఉండడానికే ప్రాధాన్యం. పరస్పరప్రేమలో ఎక్కువ తక్కువలనే మాటలే వినబడవు. పరస్పర సుఖదుఃఖాలలో అద్వైతమేకాని ద్వైతభావన ఉండదని భవభూతి వాక్యం (ఉ) గుర్తిస్తే స్త్రీ తన స్వాతంత్ర్యాన్ని కోల్పోయి నట్లుగా భావించనే భావించదు. భర్తను అనుసరించడమే అంద మంటాడు లేవిస్ మోరిస్ (ఊ).

ఈ సంప్రదాయం తెలియనివాళ్ళు స్త్రీలను బానిసలుగా చూశారని అంటారని, ఖైదీలుగా, వంటింటి బానిసలుగా మార్చా రని వాపోతారుగాని ఆనాటి రాజపుత్రస్త్రీలు తగిన స్వేచ్ఛను, గౌరవాన్ని, సంతోషాన్ని అనుభవించినట్లు చెప్పగలనని కల్నల్ టాడ్ అంటాడు. భారతదేశంలో స్త్రీలు బానిసలుకారు, మనదేశం కన్న ఆ దేశంలో కుటుంబంలో వారి ప్రభావం, పెత్తనం ఉన్నా యని థామస్ మన్రో అంటాడు (ఋ). అన్నిదేశాలలోకన్న భారత దేశంలోని స్త్రీలను గౌరవభావంతో చూస్తారని విల్సన్‌దొరగా రం టారు (ౠ). భారతస్త్రీలు మర్యాదకలిగినవారని, సిగ్గుబిడియాలు కల వారని, ఇంట్లోపెత్తనం వారికి లేకపోలేదని, పాశ్చాత్యదేశాలలో స్త్రీలపట్ల వ్యవహరించే తీరుకన్న భారతదేశంలోని పద్ధతి భిన్నంగా, విలక్షణంగా ఉండడమేకాక సరియైనపద్ధతిగాతోస్తోందని సర్ లెపెల్ గ్రిఫిన్‌దొరగా రంటారు. ఇట్లా ఎన్నైనా పేర్కొనవచ్చు.

అనాదినుండి ఎంతోమంది విదుషీమణులు, కవయిత్రులు, మంత్రాలను దర్శించినవారు వీరనారీమణులు అక్కడక్కడఉన్నా

స్వాతంత్ర్యంకన్న రక్షణకే ప్రాధాన్యం మనవాళ్ళిచ్చారు. వండిన పదార్థాలకు రక్షణలేకపోతే కుక్కల, కాకుల పాలవుతుందని, అట్లే స్త్రీకి స్వేచ్ఛఉంటే దుష్టురాలవుతుందని, వర్ణసంకరం కలుగుతుందని ఇంచుమించు అందరూ అన్నారు (౨). ఇక పరిమితమైన స్వేచ్ఛనుగూర్చి మాట్లాడుకుందాం.

ఆనాటిస్త్రీలు సభలు చేసేవారు. దానికి సంసదమని పేరు. [తై. సం. 2.5-1-5] వారు పురుషులున్నసభలలో పాల్గొంటున్నట్లు దాఖలాలున్నాయి. ఉదా - గార్గి-యాజ్ఞవల్క్యులసంవాదం.గృహకృత్యాలలోమునిగితేలుతూఉండడంవల్ల చాలాతక్కువఉదాహరణలే చూపగలం.కొన్నిమంత్రాలనుబట్టి,కొన్నికులాలవారుపొట్టపోషించుకోవడంకోసం రాజాస్థానాలలో వృత్తులను చేపట్టడంకూడా ఉండేది. స్త్రీలుయుద్ధాలలో పాల్గొన్నట్లు విశ్పల, ముద్గలానికథలు వెల్లడిస్తున్నాయి. అవైనా అక్కడక్కడమాత్రమే. వ్యభిచారాన్ని గట్టిగా నిషేధించారు. వ్యభిచారంవల్ల పుట్టినవానికి వైదికకర్మలుచేయడానికి అధికారంఉండేదికాదు. ఎల్లవేళల భర్తతోకూడి ఉండాలనే ఉద్దేశ్యంతో అశ్మారోహణం (సన్నికల్లు త్రొక్కించుట) వివాహంలో ఉంది.ఆమెనురాతిపై నెక్కించి రాయిలా స్థిరంగా ఉండాలని వరుడు కోరుకుంటున్నాడు (తైత్తిమం. ప్ర. 1-5). పిల్లలకు పేరుపెట్టేటపుడు ఆమె అభిప్రాయం తెలుసుకోవాలనిఉన్నా (ఆ. గృ. 15-6-8) దత్తత చేసుకోవడానికిగాని, ఇయ్యడానికిగాని ఆమెకు అధికారం లేదు. (వసిష్ఠ. 15-5) భర్త అనుమతికావాలి. ఎప్పుడూ స్త్రీని రక్షించలేరని, డబ్బును కాపాడడం, వ్యయంచేయడం, గృహకార్యాలు, భోజనాదికార్యక్రమాలలో ఆమెనుంచాలని వారంతట వారే రక్షించుకోవాలని మనువంటాడు (9-10-11-12).

మత స్వేచ్ఛ :-

భర్తతోకూడని యజ్ఞంకాని, వ్రతంకాని, అతని అనుమతి పొందని ఉపవాసంగాని లేదు. యాగాదులు ఇద్దరూ కలిసిచేయడం ఉంటుందికాని విడివిడిగా చేయరు. భార్యలేనివానికి యజ్ఞంచేయడానికే అర్హతలేదని చెప్పుకున్నాం కదా! కొన్నిమంత్రాలను యజ్ఞంలో స్త్రీ పఠించడానికి అర్హత కలిగిఉంది. ఇవి ఏమిటో ఇంతకుముందు వివరించాను. కాని పురుషుడే ప్రధానకర్త. ఇక పితృకర్మ చేసేవాడు కూడా పురుషుడే. వివాహంతప్ప అన్నిసంస్కారాలు ఆమెకు పురాణశ్లోకాలతోనే జరిపించాలి (మను. 9-18). పురుషునికి ఉపనయనం ఉండగా, పతిసేవనే గురుకులవాసంగా, గృహకృత్యాలే అగ్నికార్యంగా చెప్పారు (మను. 2-67). ఆమె ప్రతిసాయంకాలం మంత్రాలులేకుండా బలులు వేయవచ్చు. అది వైశ్వదేవంతో సమానము (మను. 3-121) అయితే ప్రేతకర్మ, శ్రాద్ధాలు స్త్రీ పురుషులకు మంత్రపూర్వకంగానే ఉంటాయి. ధర్మవిషయంలో స్త్రీ అస్వతంత్రురాలని గౌతముని వాక్కు (18-1). సన్యాసినిగా మారడానికి అధికారంలేదు (అత్రి 135). భార్య పాపాన్ని భర్త పంచుకుంటాడుగాని, భర్తపాపాన్ని భార్య పంచుకుంటుందని ఎక్కడా లేదు. అపైన భార్యచేసేపుణ్యాంవల్ల భర్తను పాపాన్నుండి రక్షిస్తుందని స్మృతికర్తలన్నారు. భర్త ఆజ్ఞనుపాటించే స్త్రీ, భర్తచేసే ధర్మంలో సగము పొందుతుందట. పతిశుశ్రూషచేత స్వర్గాన్ని అలంకరిస్తుంది. పతి అజ్ఞనుపొంది విడిగా పుణ్యాన్ని సంపాదించవచ్చు. (విష్ణు. పు. 164-14-16).

వారికి గౌరీపంచాక్షరీమంత్రం ఉంది. జపం, తపస్సు, తీర్థసేవ, సన్యాసం, మంత్రసాధనం, దేవతార్చనము అనే ఆరూ

స్త్రీలు పతితలవడానికి మార్గాలని సంప్రదాయం చెప్పినా తంత్రాలలో కొంత స్వేచ్ఛ లేకపోలేదు. తంత్రాలప్రకారం స్త్రీ గురుత్వం వహించవచ్చు. స్త్రీనుండి దీక్ష శక్తిమంతమనీ, తల్లినుండి ఐతే ఎనిమిదిరెట్లు ఫలం ఇస్తుందని తంత్రసారం చెబుతోంది. తాంత్రికపూజ స్త్రీలకుకూడా ఉందని గౌతమీయతంత్రం (౭). వారికి తంత్రగాయత్రి లేదా బ్రహ్మగాయత్రి ఉందని ఇంతకుముందు వివరించాను. పూర్వకల్పాలలో వేదమంత్రాలను చదవడానికి అధికారం ఉన్నా, వారి ఇంద్రియదౌర్బల్యాన్ని గుర్తించి కాలంమారినకొద్దీ వద్దన్నారు. స్వరప్రాధాన్యం కలిగిన వేదమంత్రోచ్చారణను వారికి రాను రాను నిషేధింపబడింది. స్వరం తప్పితే అనర్థానికి దారితీస్తుందని 'ఇంద్రశత్రుర్వర్ధస్వ' అనే కథ చెబుతోంది. ఇంద్రుణ్ణి చంపడానికి త్వష్ట అనే ప్రజాపతి హోమంచేస్తాడు. స్వరం తప్పుగా ఉచ్చరించడంవల్ల ఇంద్రునిచే చంపబడుటకు అర్హమైన వృత్రుడు పుట్టినట్లు వేదంలో ఒక కథ ఉంది. వారిని నిరింద్రియాలని మనువంటాడు. ఆ మాటకు అసంపూర్ణమైన ఇంద్రియములు కలవారని అర్థం చెప్పకోవాలి.

ఆపైన వేదమంత్రాలవల్ల ఎట్టిఫలం వస్తుందో పురాణశ్లోకాలవల్ల, నామజపంవల్ల అదేఫలం వస్తుందని చెప్పారుకదా! కనుక మాకు వేదాధికారం లేకుండా చేశారని బాధపడనవసరంలేదు. పురాణాలలో లేనివి వేదాలలో ఉన్నాయని చూపించగలరా?

ఆడవారికి ఆస్తిహక్కు ఉందా?

కొడుకులతోపాటు కుమార్తెలకు వాటా ఉన్నట్లులేదు. ఎవరైతే పితృకర్మలుచేస్తారో వారికే ఆస్తిచెందడంవల్ల వారికి వాటా ఉండదన్నారు. స్త్రీలు వస్త్రాది అలంకారాలచే పూజింపబడేవారు. (ఋక్. సం. 8-31-౫) అయితే పెళ్ళికానిపిల్లలకు కొంతభాగమిచ్చే

ఆచారం ఉండేది. ఎంతో స్పష్టంగా చెప్పలేం. వివాహకాలంలో తండ్రి మొదలగువారిచ్చేది, అత్తింటికి వెళ్ళేటపుడిచ్చేది, ప్రేమతో భర్త భార్యకిచ్చేది, ఆయాసందర్భాలలో సోదరులు మొ॥ వారిచ్చే స్త్రీ ధనం ఆరురకాలుగా ఉండేది. (మను. 9-194). భర్త ధనాన్ని ఆర్జించడం, దానిని భార్య నిర్వహించడంమాత్రమే ఉండేది. ఖర్చు చేయడంలో ఆమెకు స్వతంత్రం లేకపోలేదు. జాగరూకతతో ఖర్చు పెట్టాలి (మను. 5-150). పరదేశం వెళ్ళేటపుడు భర్త భార్యకు డబ్బిచ్చి వెళ్ళాలి. కాకపోతే నూలువడకడం మొ॥ వృత్తులచే ఆమె కుటుంబాన్ని పోషించుకోవచ్చు (మను. 9-75). తండ్రి చని పోయినతర్వాత కుమారులు పంచుకునేటపుడు తల్లికికూడా కొడుకులతోబాటు భాగంవస్తుంది (యాజ్ఞ. 2-1[illegible]). కొడుకులు లేకపోతే మాత్రం తండ్రిఆస్తి కుమార్తెలకు వస్తుంది. కొడుకేకాదు కూతురు కూడా పున్నామనరకంనుండి రక్షిస్తుందని పుత్రిక అనేశబ్దం చెబు తోంది. అంటే ఈమెకుపుట్టిన బిడ్డలవల్లకూడా తాతగారికి [illegible] లోకాలన్నమాట. కన్యలకు మాతామహధనంనుండి కొంత [illegible] లని మనువు (9-193). తల్లిధనం తల్లిఅనంతరం కుమార్తెలు పంచు కోవాలి (మను. 9-121). సోదరులు తమ వాటాలలో [illegible] నాల్గోవంతు పెళ్ళికాని ఆడపిల్లలకు ఇయ్యాలి (మను.9-11[illegible]). [illegible] ధనంలో దానధర్మాలు చేయడానికి కొద్దిపాటి అధికారం లేకపోలేదు. ఇట్లా హక్కు తక్కువగా ఉన్నా ధనాన్ని సంపాదించడంలో ఉన్న కష్టాలనుండి స్త్రీలను రక్షించారు స్మృతికర్తలు. స్త్రీ ధనాన్ని దొంగిలించడం మహాపాపమని మనువంటాడు (౬-౫౨).

మళ్ళీపెళ్ళి ఉండేదా ?

భర్త పోయినతర్వాత వారు సహగమనం చేయడంగాని లేదా సంతానం ఉంటే వారిని కనిపెట్టుకొని ఉండడంగాని ఉండేది.

ఇద్దరూ విడిచిపెట్టి ఉండకూడదని (తైత్తి. బ్రా. 1.1.10-2) ఉండడంవల్ల మళ్ళీపెళ్ళి ప్రశక్తిలేదు. సంతానం లేకపోతే అనాడు భర్త సోదరునివల్ల సంతానం కనవచ్చు. దీనిని దేవరన్యాయం అంటారు. ఒకసారిగాని, ఇద్దరుగాని కలిగేటంతవరకుమాత్రమే మఱిదితో సంబంధం (మను. 9-61) పిల్లకన్నతర్వాత వారిద్దరూ మామ, కోడలిగా జీవించాలని, చాలా నియమాలతో కలుసుకోవాలని ఉంది. ఒంటికి నేతినిగాని, నూనెనుగాని పూసుకొని సంగమించాలి (నారద. 82). భర్త చనిపోయినా, బ్రతికిఉండి సంతానం లేకపోయినపుడు పెద్దలనుమతించినపుడు, భర్తయొక్క గోత్రానికి చెందినవాడు, లేదా సపిండుడు, లేదా సగోత్రుడైనవానితోమాత్రమేసంగమం. నియోగింపబడినవాడు ఇదియొక ధర్మంగా భావించి మాట్లాడకుండా, చుంబనాదులులేకుండా, కేవల కామభావనతో కాకుండా సంగమించాలి. ఈ పద్ధతే పాండురాజాదుల పుట్టుకకు కారణం. ఇది కత్తిమీాది సామువంటిది. కలియుగములో అంత శుద్ధమనస్సు కలిగినవారుండరనే దృష్టితో దీనిని పనికిరాదన్నారు. ఆనాడుకూడా ఇది నిర్బంధంకాదు. చేస్తే చేయవచ్చు. ఈ పద్ధతినికూడా నిందించినపూర్వులు లేకపోలేదు. ఈ పద్ధతికి మళ్ళీపెళ్ళికి సంబంధం లేదు. 'నష్టేమృతే .' అనే శ్లోకం (ఎ). పరాశరస్మృతిలో ఉందని ఆ శ్లోకాన్నిబట్టి మళ్ళీ పెళ్ళిచేసుకోవచ్చని ఆధునికసంస్కర్తలమాట. ఈ శ్లోకానికి భర్త మరొకదేశం వెళ్ళి తిరిగి రాకపోయినా, చనిపోయినా, సన్యాసియైనా, నపుంసకుడైనా, పతితుడైనా స్త్రీలు మరొకభర్తను వివాహం చేసుకోవచ్చని పరాశరస్మృతిలో ఉందని సంస్కర్తలమాట. ఇట్లా అర్థం చేసుకుంటే ఏకపత్నీవ్రతం అనేమాట గంగలో కలుస్తుంది. పిల్లనిస్తామని వాగ్దానంజరిగినతరువాత వివాహం జరుగకపోతే (పై కార

త్రాలవల్ల) తిరిగి పెళ్ళిఉంది కాని ఒకమాటు పెళ్ళయిన స్త్రీ విష యం కాదని విద్యారణ్యులు వ్యాఖ్యానించారు. ఈ యుగానికి కాదు, మిగిలినయుగాలకు చెందినదని వ్యాఖ్యానకర్తల అభిప్రాయం. సప్త పది అయ్యేలోపుగా చేసుకోవాలని కొందరు, పురుషసంయోగం లేక పోతే అని మరికొందరు, గర్భం ధరించనంతవరకని కొందరంటున్నా రని భిన్నభిన్న అభిప్రాయాలను స్మృత్యర్థసారం పేర్కొన్నది. దీర్ఘతమస్సు, పునర్వివాహాన్ని, నియోగాన్ని నిషేధించాడు (ఆది పర్వం 104.34-37). ఒకసారి పెళ్లైతే మళ్ళీ కన్యాదానంగాని, పాణి గ్రహణంగాని ఉండదు (మను. 18-168). భార్యపోతే మళ్ళీ పెళ్ళి చేసుకోవాలని మరల ఆధానం చేయాలని అనడంచేత (మను. 5-168) పురుషుడుచేసికొనే మళ్ళీపెళ్ళి ధర్మహేతువేనని గుర్తిం చండి. ఇది అన్నివేళలా ఉందా? ధర్మకార్యాలలో సహకారం లేన పుడు, స్త్రీ మగసంతానం కననప్పుడుమాత్రమే పురుషునకు మళ్ళీ పెళ్ళని అంగీకరించారు. అకారణంగా రెండవభార్యను చేసుకుంటే మొదటిభార్యకు డబ్బియాలి (యాజ్ఞ. 1-146). భర్త విదేశాలకు పోతే కొన్నిసంవత్సరాలాగి మళ్ళీ పెళ్లిచేసుకోవాలని నారదుడు (98-101 శ్లో) చెప్పినమాట మిగిలినయుగాలకు చెందినదని సంప్ర దాయవాదు లంటున్నారు. ఒక యూపస్తంభానికి రెండుత్రాళ్ళు కట్టవచ్చుగాని, ఒకత్రాటితో రెండు యూపస్తంభాలను కట్టనట్లు గానే పురుషుడు మరల చేసుకోవచ్చని, స్త్రీ మరల చేసికోకూడ దని వేదంలో ఉన్నట్లు పెద్దలమాట.

విడాకు లున్నాయా?

"మమ హృదయే హృదయం తే అస్తు ..." (?) అనే వివాహమంత్రాలవల్ల నా హృదయంలో నీ హృదయం, నా

చిత్తంలో నీ చిత్తం ఉండుగాక, నా వాక్కును ఏకాగ్రతతో విను, నాకు సహచరిగా ఉండుమని వరుడు, వధువును కోరుకుంటున్నట్లు స్పష్టమౌతోంది. ఇక విడాకుల ప్రసక్తి ఎక్కడుంటుంది? పతివ్రతయైన స్త్రీని విడిచిపెట్టరాదు (మనువు 9-95). భార్యను వదిలిపెడితే గాడిదచర్మాన్ని కప్పుకొని "నేను భార్యను వదిలిపెట్టాను. నాకు భిక్షం వేయండని" ఆరుమాసాలు పురుషుడు బిచ్చమెత్తుకోవాలని బోధాయను డంటాడు (1-28-18). చాలా దుష్టగుణాలున్న స్త్రీని వదిలిపెట్టవచ్చు (మనువు). రోగాదులచే బాధపడేస్త్రీని వదిలిపెట్టడం మహాపాపమని దక్షుని మాట. అనుకూలవతి దేవతతో సమానమని, ఆమెతో కాపురం స్వర్గతుల్యమని అతడిమాట. కేవలం ఆడపిల్లలనే కంటూఉంటే ఆమెను వదిలిపెట్టవచ్చనీ, కాని ఆమెను పోషించే బాధ్యతమాత్రం ఉందని అందరూ అన్నారు. భర్త పతితుడైతే అతడు ప్రాయశ్చిత్తాలు చేసికొన్నతర్వాత అతనితో భార్య కాపురం చేయవచ్చును (యాజ్ఞ. 1-77). పుత్రులను కని, అనుకూలంగా ఉన్న భార్యను విడిచిపెట్టరాదని ఆపస్తంబునిమాట (2-11-12). నది సముద్రంలో కలుస్తోంది. నది సముద్రపు నీటిరుచినే పొందుతోంది (మను. 9-22). అట్లే భార్య, భర్తలో లీనమైనపుడు విడాకుల ప్రస్తావన ఉంటుందా? విడాకులగురించి వేదవాఙ్మయంలో లేదు. విడిచిపెట్టడం కొన్ని పరిస్థితులలో ఉన్నా ఆమెను పోషించేబాధ్యత పురుషునిపైనే ఉంది. ఇక భార్య భర్తనువిడిచిపెట్టాలని ఎవ్వరూ అనలేదు. భర్త నపుంసకుడైతే, సన్న్యాసియైతే, వెలివేయబడితే, అతనిని విడిచిపెట్టవచ్చని, ఇంకొకర్ని పెళ్ళాడవచ్చని ఒక్క నారదుడన్నాడు. ఇవి మిగిలిన యుగాలకుచెందిన మాటలని వ్యాఖ్యానకర్తలన్నారు. కౌటిల్యుడుమాత్రం భార్యనుండి తన జీవితానికి ప్రమాదం వస్తుందని భావించినపక్షంలో ఆమెను విడిచిపెట్టవచ్చని, కాని

స్త్రీధనాన్ని తిరిగి ఇచ్చివేయాలని, ఇక భార్యే భర్తను విడిచిపెడితే అతడు తిరిగి డబ్బునీయ నవసరంలేదని (8-8) అన్నాడు. మొదటి నాలుగు వైదికవివాహాలలో విడాకుల ప్రస్తావన లేదని, మిగిలిన నాలుగురకాల వివాహాలలో పరస్పరం అంగీకరిస్తే విడాకులు తీసికో వచ్చని అంటున్నాడు. అనుకూలవతిగా మార్చుకునే బాధ్యతకూడా పురుషునిపైనే ఉంది. ఆమెను లాలించడమేకాదు, శిక్షించడం కూడా అతని కర్తవ్యమే (లిఖిత. 4-16).

సతీసహగమనం క్రూరంకదా!

ఇది మనదేశంలోనే ఉందా? ఇతర దేశాలలోకూడా ఉం డేదా? పూర్వ గ్రీకు, జర్మన్, స్లావ్ జాతులలోకూడా ఇది ఉండేదని స్కార్డర్ (Scharder) వ్రాసిన 'Prehistoric Antiquities of the Aryan People' అనే గ్రంథంలో ఉన్నట్లు శ్రీ పి. వి. కానే తనధర్మశాస్త్రచరిత్రలో పేర్కొన్నారు. సహగమనాన్ని సమర్థించే వేదమంత్రాలు దొరకడంలేదు. 'ఇయంనారీ' అనే పితృమేధ మం త్రాన్నిబట్టి ఈమె నీతో సహగమనంచేయడానికి సిద్ధంగా ఉందని అర్థం వస్తోంది. కాని బ్రతికిఉన్న కొడుకులున్న ఓ స్త్రీ ఇంటికి 'తిరిగిరా' అనే అర్థమిచ్చే 'ఉదీర్ష్వనారి' అనే మంత్రంకూడా అక్కడే ఉంది. ఈ మంత్రాన్నిబట్టి చేయవద్దని స్పష్టం. కాబట్టి సతీసహగమనం తప్పని సరైన విధి కాదని తేలుతోంది. విష్ణుధర్మ సూత్రాలు తప్ప దీనినెవరూ పేర్కొనలేదు. మన్వాదులు మౌనం వహించారు. ఆ సూత్రాలలో భర్తపోయినతర్వాత భార్య చితి ఎక్కడంగాని, లేదా బ్రహ్మచర్యం పాటించాలని వికల్పంగా మాత్రమే ఉంది (ఐ). వికల్పమంటే ఏదో ఒక పద్ధతి అవలం బించడం.

భారతంలో మాద్రి చితి ఎక్కిందికాని కుంతి భర్తపోయిన తరువాత బ్రతికే ఉంది. కృష్ణుని ఎనమండుగురుభార్యలు చితినెక్కినట్లు విష్ణుపురాణం (5-38-2). కౌరవులభార్యలు చనిపోయినట్లులేదు. వసుదేవుని భార్యలు చనిపోయినట్లుంది. దీనివల్ల ఇది రాజవంశాలకే ఈ ఆచారం పరిమితమై ఉండేదని అదైనా నిర్బంధం కాదని తెలుస్తోంది. బ్రాహ్మణియైన కృపిభార్య చనిపోయినట్లు లేదు. వేదవ్యాసస్మృతిలో బ్రాహ్మణి చనిపోవడంగాని లేదా బ్రహ్మచర్యంగాని పాటించాలని ఉంది. ఈ మాటలను ఆధారంగా చేసుకొని మితాక్షరి వ్యాఖ్యానకర్త ఇది అన్నివర్ణాలవారికీ ఉందని అయితే గర్భిణిగా ఉన్నపుడు, పిల్లలున్నపుడు పనికిరాదని పేర్కొన్నాడు. కాని మనుస్మృతిపై (5-157) మేధాతిథివ్యాఖ్య వ్రాస్తూ ఇది శ్యేనయాగంతో సమానమన్నాడు. శత్రువును చంపడానికి శ్యేనయాగం చేస్తారు. కాని ఇది ధర్మంకానట్లే అదికూడా అంతేనని, ఇట్లా చేస్తే ఆత్మహత్య అవుతుందని, పాపమని, శాస్త్రవిరుద్ధమని గట్టిగా వాదించాడు.

మహానిర్వాణతంత్రం దీనినిగట్టిగా నిషేధించింది. ప్రతిస్త్రీ నీ స్వరూపమే. మోహవశాత్తు చితినెక్కిన స్త్రీ నరకాన్ని పొందుతుందని శివుడు పార్వతితో చెప్పినట్లుంది (౭). ఈ మాటలను బలంగా తీసుకొని నడుంకట్టి దీనిని నిషేధించునట్లు చేసినవాడు రాజా రామమోహనరాయ్.

పూర్వసంఘటనలను కొన్నింటిని పేర్కొంటాను. ఒక స్త్రీ సహగమనం చేయడానికి ప్రయత్నించింది. బ్రాహ్మణులు వద్దని వారించారు. తనభర్తపోయాడని, సరోవరంలోని నీళ్ళను, అగ్నిశిఖలను ఒకేవిధంగా భావిస్తున్నానని అన్నట్లు ఒకతమిళపాటను పేర్కొన్నారు డా॥ ఆనందకుమారస్వామి. మరొకపాటలో ఒక స్త్రీ

తనభర్తపోయినపుడు తాను చితినెక్కుతానని, ఇద్దరిచితాభస్మం పట్టడానికి పెద్దకుండ కావాలని దానిని తయారుచేయుమని కమ్మరిని అడిగినట్లు పేర్కొన్నారు. హర్షునికొరకు, తండ్రి పోగా చితి నెక్కవద్దని తల్లిని బ్రతిమాలుతాడు. నేను సింహంవంటి పరాక్రమం కలిగినవానిభార్యనని, తానూ ఆడసింహమునని చితి నెక్కిందట. కబీరు తన పాటలలో ఈ సహగమనాన్ని పరమేశ్వరునిదగ్గర అహాన్ని పోగొట్టుకోవడానికి ఉపమగా, సంకేతంగా పాడాడుట. మహమ్మద్ రిజానహీ, అక్బరుకాలములో ఒక సంఘటనను పేర్కొన్నారు. ఒక స్త్రీ పెళ్ళయిననాడే తనభర్తపోగా చితినెక్కడానికి సిద్ధమైంది. ఆ కవి ఈ విషయంలో హిందువులను తిట్టలేదు. ఆశ్చర్యపడ్డాడు. అక్బరు వద్దని స్వయముగా అడ్డగించాడు. ఆమె వినలేదు. మంటలలో కాలిపోతూ నాకోసం బాధపడవద్దని అందట. ఈ సాహసం తన కాదర్శమని కవి గానంచేశాడుట (౬).

ఈ సంఘటనల నెట్లా సమర్థిస్తాం? ప్రియాతి ప్రియమైన ఒక వస్తువు దూరమైనపుడు బాధను భరించలేక మరణించడం అనుభవంలో ఉన్నవిషయం. ఆ మరణం సహజమైతే ఆ దారివేరు. బలవంతంగా చేతులు, కాళ్ళు కట్టి స్త్రీని చితినెక్కించడం వేరు. మహమ్మదీయుల దండయాత్రలకాలంలో ఎంతోమంది రాజపుత్రస్త్రీలు మానసంరక్షణకోసం అగ్నిలో ఆహుతైపోయిన ఘట్టాలు మనం చదువుకున్నదే! ఆ సందర్భాలలో చితినెక్కడం తప్పని, శత్రురాజుల కామానికి బలికావడం ఉచితమని ఎవ్వరూ వాదించలేదు. ఇటువంటి కొన్నిఘట్టాలు ఆనాటి స్త్రీ పురుషులకు త్తేజాన్ని కల్గించాయి. ఈ ఆచారాలు వెఱ్ఱితలలువేసి బలవంతపుచావులకు దారితీసాయి. కేవల శరీరాన్ని కాల్చుకోవడంకన్న మనస్సును దహింపచేయడం,

కామాది వికారాలకు దూరంగా ఉంచునట్లు చేసుకోవడం, భర్త యొక్క ఆశయాలకు అనుగుణంగా శేషజీవితాన్ని మలుచుకోవడం, మానసిక సహగమనం మహోత్తమం. అయినా ఈ సతీసహగమనమనే ఘోరఆచారానికి స్వస్తి చెప్పినా అప్పుడప్పుడు పత్రికలలో కనిపిస్తూనే ఉంది.

స్త్రీ సమస్యలు :-

ఆధారం :- స్మృతులు - పురాణాలు - శ్రీ పి. వి. కాణే, శ్రీ జోగి రాజేంసు, డా॥ ఆనందకుమారస్వామి, శ్రీ జటావల్లభుల పురుషోత్తం, శ్రీ స్వామి దయానంద మొ॥.

ఆధారాలు

అ, ఆ :- Earnest Haekel's Evolution of Man and Havelock Ellis' Man and woman.

ఇ :- Dr Meyrick Booth's Woman and Society, George Allan and Unwin Ltd.,

ఈ :- The nature and Cultivation of personal Magnetism - Dr. Sheldon Leavitt- Kalpaka-

ఉ .- అస్వాతంత్ర్యం సుఖదుఃఖయోరనుగతం ..

ఊ - To obey is the best grace of women

ఋ :- Their state is not one of slaves to their husbands; they have as much influence in their families as I imagine, the women have in this Country

ౠ :- In no nation of antiquity where women held in so much esteem as amongst the Hindus.

ఌ :- అరక్షితా స్వభావాత్తు కాక పతితా భవేత్
రక్షిత్వైవ యువతీ నారీ స్వేచ్ఛంచా దుష్టతాం వ్రజేత్
పునరేవ కులం దుష్టం తస్యాస్సంసర్గతో భవేత్
— పద్మపురాణం. సృ. ఖండ. 24-25.

ఞా :- సర్వవర్ణాధికారశ్చ నారీణాం యోగ్య ఏవ చ
ఎ - నష్టే మృతే ప్రవ్రజితే క్లీబే చ పతితే పతౌ
పంచస్వాపత్సు నారీణాం పతిరన్యో విధీయతే.
ఏ .- మమ హృదయే హృదయం తే అస్తు మమ చిత్తే చిత్తమస్తు
మమ వాచమేకమనాశ్రుణు, మామేవానువ్రతా సహచర్యా
భవ
ఐ :- మృతే భర్తరి బ్రహ్మచర్యం తదన్వారోహణం వా (24-14)
ఒ .- భర్త్రా సహ కులేశాని నదహేత్ కులకామినీం
తపస్వరూపా రమణీ జగత్యాచ్ఛన్న విగ్రహా
మోహాత్ భర్తృశ్చితారోహాత్ భవేన్నరకగామినీ
— దశ. ఉల్లాస. 79-80

ఓ - Let those whose hearts are ablaze with the Fire of
Love learn coura ge from this pure mayt
Teache me O God, the way of life and enflame my
heart with this Maiden's Fire
— Dance of Siva P-111, 112

(29) ఆడవాళ్ళకు ఆభరణాలెందుకు ?

బంగారువస్తువుల్ని ఆడవాళ్ళు ధరించడంలో అలంకారానికా కేక ఇందులో పరమార్థం ఏమైనాఉందా? ఇందులో ఆరోగ్య సూత్రాలు, మాంగళ్యం, పవిత్రత మొ॥ ఉన్నాయి. బంగారు ఆభరణాలకే ప్రాధాన్యం ఏమిటి ? బంగారం ఆయుర్దాయాన్ని కలిగిస్తుందని "ఆయుష్యం వర్చస్యగ్ం" అనే వివాహమంత్రంలో ఉంది. బంగారానికి నాశంలేదని "అమృతం వై హిరణ్యం" అనే మంత్రం చెబుతోంది. నిప్పులోవేసి కాల్చినా ఇది నశించేదికాదు. ఆనాటి ఆభరణాలు- వాటి పరమార్థాన్ని వివరిస్తాను.

వడ్డాణం :

మన శరీరంలోనే బొడ్డుపైనున్న భాగం పవిత్రమనీ, క్రింద నున్న భాగం అపవిత్రమని వేదమంత్రం చెబుతోంది. స్త్రీలు మేఖల లేదా కటిసూత్రం, లేదా ఒడ్డాణం ధరించడం, పురుషులు మొలత్రాడు కట్టుకోవడం, శరీరంలోని రెండు భాగాలను విడదీయడాన్ని సూచిస్తుంది. నడుము లావెక్కకుండా ఉండడానికి చురుకుదనం తగ్గకుండా ఉండడానికి, గర్భగోళం మందగించి లోపలఉన్న శిశువు పొట్టిగా పుట్టకుండా ఉండడాన్ని అడ్డగించే బంగారుపట్టీయే వడ్డాణం. అయితే బెల్టు కట్టుకోకూడదా అని ప్రశ్న. బంగారాన్ని లోపలకు పుచ్చుకున్నా (భస్మరూపంలో) బంగారాన్ని ధరించినా దానిశక్తి శరీరంలోకి సంక్రమిస్తుంది. చర్మంపై కణుపులువేస్తే సీసంబిళ్ళలు కట్టుకోవడం, కుక్క కరిచినచో కాటుపై రాగి రేకును కట్టడం, రాగిపాత్రలో నీళ్ళు త్రాగడం మొ॥ పద్ధతులనుబట్టి లోహం పైన ధరించినా దానిశక్తి మన శరీరంలోకి ప్రవేశించి రోగాలు నయమవుతున్నాయికదా?

అడ్డబాస లేదా ముక్కర :

ఈనాడిది పెట్టుకోవడం మోటుగా ఉంది. మంగళసూత్రం ఎంత పవిత్రంగా భావించారో దీనిని పూర్వస్త్రీలు అంత పవిత్రంగానూ భావించారు. భాషను అడ్డగించేది కాబట్టి దీనికి అడ్డబాస అని పేరు వచ్చిందని, మాట్లాడేటపుడు పై పెదవిని అడ్డగిస్తూ మితంగా మాట్లాడాలని ఇది సూచిస్తోందని ఉమామహేశ్వర పండితులు వివరించారు. దీనిచివర ఒకముత్యం ఉంటుంది. ముత్యం పై పెదవికి తగిలేటపుడు పై అడ్డబాస గుర్తుకి వస్తుంది. ముక్కుచివర ఇది ఉండడంచేత ముక్కుకొన గుర్తుకు వస్తుంది. ముక్కుకొనపై దృష్టివలన సహజంగా యోగాభ్యాసం అలవడుతుందని వివరించారు. స్త్రీ పురుషులు కలుసుకొన్నపుడు స్త్రీ విడిచినగాలి పురు

షునకు తగిలితే అతని ఆయుర్దాయానికి భంగంకాబట్టి చెడుగాలిని పవిత్రంచేసేది బంగారం కనుక నాసాభరణంగా దీనిని భావించారు. అసలైన స్త్రీలు వంటపెంట కార్యక్రమాలలో మునిగితేలుతూ ఉంటారుకనుక చెడ్డగాలి, దుమ్ము, పొగ మొ॥ వాటివల్లవచ్చే దోషాలను పోగొట్టడంకోసం ఈ ఆభరణం, ఇది ఇటీవల వచ్చిన ఆచారమని మునుపులేదని కొందరంటారు. బ్రహ్మాండపురాణంలో ఉన్న లలితాసహస్రనామాలలో తారాకాంతితిరస్కారినాసాభరణ భాసురాయైనమః అనే ఒక నామముంది. నక్షత్రకాంతులనుకూడా తిరస్కరించే నాసాభరణం కలిగినదానా అని అర్థం. కనుక ఏనాటి నుండో ఈ ఆచారముంది. ఇక్కడే బేసరిగురించికూడా నాలుగు మాటలు చెప్పుకుందాం. ఎడమశ్వాస చంద్రస్వరమని కుడిశ్వాసకు సూర్యస్వరమనిపేరు. ఎడమ ముక్కుకి అర్ధచంద్రాకారమైన బేసరి. కుడి ముక్కుకి మండలాకారమైన ఒంటిరాయిపుడక విధించారు. శ్వాసకు హంస అనిపేరుఉంది కనుక ముక్కుకి హంసనత్తు రూపొందించారు (చూ. ఆరాధన. 1979 మార్చి) పై ముక్కరగురించికూడా ఆపత్రికలో వివరించబడింది. మారుమనువులు (మళ్ళీపెళ్లి) చేసుకునే కొన్నివర్ణాలలో విధవావివాహానికి "ముక్కరనీరు" అని పిలుస్తారుట. మంగళస్నానజలంలో ఓముక్కర వేసి, ఆనీటితో అభిషేకం చేయిస్తారు. అసు వైధవ్యదోషంపోతుందనినమ్మిక. స్నానంతరువాత గాజులు తొడిగించి పెళ్లికూతుర్ని చేస్తారుట.

కాలిమట్టెలు :

వివాహంలో స్థాలీపాకం అనేకర్మఒకటిఉంది. ఆసందర్భంలో స్త్రీచేత ఈ ఆభరణాన్ని ధరింపచేస్తారు. గర్భగోళంలో ఉన్ననరాలకు కాలివ్రేళ్లకు సంబంధంఉంది. అండాలు జారినపుడు మగవాళ్లు కాలిబొటనవ్రేలికి రాగిచుట్టుకట్టుకుంటారుకదా! స్త్రీ త్వం

భంగంలేకుండాఉండాలంటే స్త్రీలుమట్టెలుపెట్టుకోవాలి. స్త్రీకామం కొద్దిగా తగ్గాలంటే కాలి వ్రేలికి ఒరపిడిఉండాలి. సన్యాసులు పాంకోళ్లను వేసుకోవడంలోకూడా ఇదే అభిప్రాయం. కామసంబంధమైన నరం కాలిబొటనవ్రేలికి రెండవవ్రేలికి సంబంధించి ఉంటుంది. ఈ రెండువ్రేళ్లకు ఒత్తిడికలగడంకోసం పాంకోళ్లువేసుకుంటారు (కర్రతోచేసినవి) పూర్తిగా కామనాశం స్త్రీలకు పనికిరాదు కాబట్టి పురుషకామంతో సమానంగా ఉండేటట్లుగా రెండవవ్రేలికి మట్టెలను పెట్టుకుంటారు. దీనివలన యోనికంద (గూడ) రాదని వైద్యశాస్త్రం చెబుతోంది, అపైన ఇది మాంగళ్యచిహ్నం.

రాగిడి - చంద్రవంకలు

ఇవి శిరోమధ్యభాగంలో ధరిస్తారు. బ్రహ్మరంధ్రంగుండా జీవుడు ప్రవేశించాడు కాబట్టి దానిని గుర్తుచేయడం ఒకటి, ఆ ప్రదేశాన్ని పవిత్రంగా ఉంచాలనే భావనతో ధరించడం ఒకటి. యోగుల ప్రాణం వచ్చినదారంటే తిరిగి వెడుతుంది. ఇది యోగాన్ని గుర్తుచేస్తుంది.

కంఠాభరణాలు :

నిత్యం పనిపాటలలో మునిగితేలే స్త్రీలు ఏదోవిధంగా పరమాత్మను గుర్తుచేయడంకోసం ఇవన్నీ ఏర్పడ్డాయి. ఇవి హృదయం వరకూ వ్యాపిస్తాయి. హృదయంలో పరమేశ్వరుడున్నాడు. మనస్సును వాడిపై లగింపచేయాలని మాటిమాటికి ఇవి గుర్తుచేస్తున్నాయి. అపైన గుండెరోగాలను పోగొట్టేశక్తి వీటిలో ఉంది. మెడలో పెట్టుకునే నాను ఆ ప్రదేశాన్ని శుద్ధిచేస్తుంది. నిద్రాసమయంలో జీవుడు కంఠప్రదేశాన్ని చేరుతాడని ఉపనిషత్తు లంటున్నాయి. 'స్వర్ణం పాపప్రణాశనం' అనే మాటనుబట్టి పాపాన్ని పోగొట్టేది బంగారంకనుక స్వప్నంలో చెడ్డకలలురాకుండాకూడా

చేస్తుందని శ్రీ ప్రభాకర ఉమామహేశ్వరపండితులు వివరించారు. వివరాలకు వారు వ్రాసిన 'గృహరాజ్యం' చదవండి.

(30) పెళ్ళి సందేహాలు

మంగళసూత్రం ఎందుకు ?

దీనిని మనం పరమపవిత్రంగా భావిస్తాం. ఇది కొంతమంది అనుకొన్నట్లుగా లైసెన్సుబిళ్ళ కాదు. 'మాంగళ్య తంతునా . . . అనే శ్లోకం చదువుతూ పెళ్ళికొడుకు పెళ్ళికూతురు మెడలో కడుతున్నాడు. నా జీవనానికి గుర్తుగా ఈ మంగళసూత్రాన్ని నీ మెడలో కడుతున్నానని అంటాడు. దేవునికళ్యాణాలలో జగజ్జీవన హేతునా అని ఉంటుంది. అంటే జగత్తు జీవించాలనే కోరికతో అని ఉంటుంది. దీనిని శతమాన మంటారు. నూరుసంవత్సరాలు తక్కువ కాకుండా ఆయుర్దాయం ఉండాలనే కోరికను తెలివిడి చేస్తుంది. తల్లి తరఫువారు గిన్నెపుస్తె, అత్తవారుతరఫువారు ఆకుపుస్తె చేయిస్తారు. అన్నగారిచ్చింది గిన్నెపుస్తె, అత్తవారు తెచ్చింది ఆకుపుస్తె అని చిన్నపిల్లల పాటల్లో ఉంది. ఇవి గౌరీశంకరులకు ప్రతిరూపాలు (ఆరాధన. 1979 మార్చి). వధూవరుల పరస్పరహృదయాలను కలిపిఉంచే బంధమే ఇది. పుట్టింటివారిని అత్తింటివారిని కలిపిఉంచే బంధమే ఇది. మాంగళ్య తంతునా అనేది మంత్రంకాదు, శ్లోకంకదా, ఇది తరువాతవచ్చిన ఆచార మంటారు. గృహ్యసూత్రాలలో లేకపోయినా శౌనకస్మృతిలో, లఘు-ఆశ్వలాయనస్మృతిలో ఉన్నట్లు శ్రీ పి. వి. కాణేగారు పేర్కొన్నారు. నిన్న మొన్నటి ఆచారం కాదన డానికి మరొకఆధారం ఉంది. కామేశబద్ధ మాంగళ్యసూత్రశోభిత కంధరాయై నమః" అని లలితాసహస్రనామాలలో ఉంది. అమ్మవారు, ఈశ్వరునిచేత కట్టబడిన మంగళసూత్రంచే ప్రకాశించే మెడ

గలదని యర్థం. ఈశ్వరుడు హాలాహలాన్ని భక్షించేటపుడు పోతన గారొక పద్యం వ్రాశారు.

మింగెడువాడు విభుండని
మ్రింగెడునది గరళమనుచు మేలని ప్రజకున్
మ్రింగుమని సర్వమంగళ
మంగళసూత్రమ్ము నెంతమది నమ్మినదో.

దీనికి మూలమైన మంత్రం దొరకకపోయినా ఇది ఏనాటి నుండో వచ్చే ఆచారం.

సుముహూర్తంలో జీలకఱ్ఱ-బెల్లం?

వధూవరులు పరస్పరం చూసుకోవడమే సుముహూర్తం. ఈ సమయంలో ఒకరినెత్తిపై మరొకరు జీలకఱ్ఱ బెల్లంకలిపినముద్దను ఉంచుతారు. మంగళద్రవ్యాలు చాలాఉండగా ఇవే ఎందుకని సందేహం. జీలకఱ్ఱ ముసలితనంరాకుండా చేస్తుందని, ఇది మంగళకర ద్రవ్యమని సంస్కారరత్నమాలలో ఉన్నట్లు బ్రిహ్మశ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రిగారు వ్రాశారు. (చూ వేదసారరత్నావళి). ఇతర ద్రవ్యాలకు తీపిని బెల్లం అందిస్తోంది. భూదేవతను అనుభవింపతగిన పదార్థాలను ఇమ్మనిఅడిగే సందర్భంలో (కృ. యజు. సం. 1-1-14) దీని ప్రస్తావన వస్తుందని., చర్దిదోషం బెల్లానికిగాని, బెల్లంతో చేసిన పదార్థాలకులేదని ఇట్టి మంగళకరద్రవ్యాలు పరస్పరం ప్రీతిని కలిగిస్తాయని వివరించారు.

కాడినుండి అభిషేకం?

పెళ్లికూతురునెత్తిమీద దర్భలతో గుండ్రంగాచుట్టిన చుట్ట కుదురునుంచి దానిపై బండికాడియొక్క కుడివైపునందలి రంధ్రంపైకి ఉండేటట్లు అమర్చి శేనసః శేరథః అనే మంత్రంతోనీటినిచల్లుతారు. ఓ ఇంద్రా! ఇరుసురంధ్రంనుండి రథరంధ్రంనుండి కాడిబెజ్జంనుండి

పవిత్రజలాన్ని ప్రవింపచేసి అపాల అనే కన్యకను సూర్యతేజస్సు కలదానిగా చేసినట్లే ఈమెను కూడా చేయాలని అర్థమిచ్చే మంత్రం అది. దీనికొక కథ ఉంది. అత్రిమహాముని కూతురు బొల్లితో బాధపడుతూ ఉండడంవల్ల ఎవరూ వివాహంచేసుకోలేదు. ఆమె పేరు అపాల. ఆమె ఒకరోజు స్నానానికి నదిలోకి దిగి స్నానంచేస్తూఉంటే ప్రవాహ వేగంతో కొట్టుకుపోతూ ఉన్నప్పుడు పైన ఇంద్రుడు కనబడ్డాడు. ప్రవాహంలో సోమలత కనబడింది దాన్ని శాస్త్రప్రకారంగా ఇంద్రునికీయడానికి అవకాశంలేక నోటితో నమిలి ఆ రసాన్ని ఇంద్రునికి అర్పిస్తుంది. ఇంద్రుడు సంతోషపడి రథయుగపు కాడిబెజ్జాలగుండా నీటిని ప్రవింపచేసి ఆమె చర్మరోగాన్ని పోగొట్టినట్లుగానే ఈ పెళ్ళికూతురు కూడా ఎట్టిచర్మరోగం లేకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ అభిషేకం ఉంటుంది.

తలంబ్రాలెందుకు ?

ఇది వివాహంలో చూడముచ్చటగా ఉంటుంది మొదట నాలుగుసార్లు ఒకరితరువాత ఒకరు, ఆపైన పరస్పరం పోసుకుంటారు. కపిలాగ్ంప్రయంతు– అనే మంత్రాలను పఠిస్తూ ఉండగానే నే కోరుచున్న సంతానం వృద్ధిపొందుగాక అని మొదటవపుడు, పాడిపంటలు వృద్ధి చెందాలని వధువు, త్యాగం వృద్ధిపొందుగాక, ధనవృద్ధియగుగాక అనే అర్థాలతో ఈ తంతు సాగుతుంది. ఈ మంత్రాలలో ఒకరిపట్ల ఒకరికి తృప్తి కలిగించేటట్లుగా దేవతలు అనుగ్రహించాలనీ, పశు, యజ్ఞ,సంపద అభివృద్ధికావాలనే ప్రార్థనలుంటాయి అక్షతలతో కదా తలంబ్రాలు! క్షతిలేనిది అక్షత.అంటే నాశనంలేనిదన్నమాట. నాశం లేని వస్తువుతో నాశంలేని సమస్త సంపదలు కావాలనే కోరిక ప్రకటింపబడుతోంది.

సప్తపది

పిల్లికొనుకు ఇల్లికూతుర్ని ఏకమిషే- అనే వేదువాక్యాలచే ఏడడుగులు నడిచిన సఖ్యాన్ని ప్రకటిస్తారు. నన్ననుసరించినడు. [illegible] వల్ల అన్నాన్ని, బలాన్ని, [illegible], కర్మ [illegible], [illegible]వృద్ధిని, ఋతుసంపదను ఋత్విక్[illegible]కలు, [illegible] కోరికలుంటాయి. సఖా సప్తపదా భవ అనే మంత్రాలను [illegible] మనమిద్దరం కలసి ధర్మకార్యాలను చేద్దాం. [illegible] సామవేదాన్ని, నీవు ఋగ్వేదానివి. ఋక్కే సామంగా గానం చేస్తారు. నేను ఆకాశాన్ని నీవు భూమివి, అంటే నేను వీర్యాన్ని ఉంచేవాడిని, నీవు దానిని భరించేదానివి. ఆకాశంనుండి వర్షం. అది నేలమీదపడి ఓషధులు మొలకెత్తుతున్నట్లుగానే సంతానం కనాలని సూచన. నేను మనస్సును, నీవు వాక్కువి. మనస్సులో కలుచుకొన్నదే వాక్కు ద్వారా పైకివస్తుంది. అట్లా మనం కలసి మెలసిఉండాం అనే ఉత్తమ భావాలతో సప్తపది సాగుతుంది. వివాహ మంత్రాలు బూతులని వ్రాసే మహానుభావులున్నారు. కాలమహిమ. ఏంచేయగలం!

అరుంధతీనక్షత్రాన్ని చూపించడం :

రాత్రి నక్షత్రాలు కనబడిన తర్వాత వధూవరులకు ధ్రువ, అరుంధతీ నక్షత్రాలను చూపిస్తారు. స్థిరంగాఉండే ధ్రువనక్షత్రాన్ని (గొడ్డిగా కదలికలేనివా) మనస్సులోకూడా వ్యభిచారంలేని అరుంధతీ నక్షత్రాన్ని చూపించి, అట్లా ఆదర్శంగా జీవించాలనే కోరికను వెల్లడిస్తున్నారు.

యజ్ఞోపవీతం ఎందుకు ? శిఖ ఎందుకు ?

దేవలస్మృతి దీని పరమార్థాన్ని వివరించింది. ఇందులో తొమ్మిది పోగులుంటాయి. మూడుముడులుంటాయి. తొమ్మిదిపోగు

లు తొమ్మిదిమంది దేవతలకు గుర్తులు. 1) ఓంకారము- దాని గుణం బ్రహ్మజ్ఞానం, 2) అగ్ని- తేజస్సు, 3) అనంతుడు- ధైర్యం, 4) చంద్రుడు- అందరికి ప్రీతిని కల్గించుట, 5) పితృగణము- స్నేహ శీలము, 6) ప్రజాపతి- ప్రజారక్షణం, 7) వాయువు- బలం, 8) సూర్యుడు- ప్రకాశం, 9) సర్వదేవతలు- [illegible] -అని గ్రహించాలి. ఒక్కొక్క దేవత ఒక్కొక్క గుణాన్నిస్తుంది. దీనిని వేసుకోవడంచేత ఆయా దేవతలను మనం స్మరిస్తున్నాం. వారి గుణాలను మనయందు ఆరోపణచేసికొంటున్నాం. యజ్ఞనిమిత్తమైన ఉపవీతం కాబట్టి యజ్ఞోపవీతం. ఇది పవిత్రం. ఇది పూర్వం ప్రజాపతికి సహజంగాఉంది. సంపూర్ణ ఆయుర్దాయాన్నిస్తుంది. శ్రేష్ఠమైనది, [illegible] మైనది అనే అర్థం ఇచ్చే "యజ్ఞోపవీతం పరమం పవిత్రం-" [illegible] మంత్రాన్ని చదివి దీనిని ధరిస్తారు, యజ్ఞ[illegible] దేవపూ[illegible] కళ్యాణంకోసం, పరమేశ్వరప్రీతికోసం సమస్త [illegible] చేసే భావాన్ని కలిగిస్తుంది. ఆత్మ హృదయ[illegible] చేస్తుంది. దారంతో మణులను గ్రుచ్చుతాం. [illegible] బ్రహ్మ[illegible] సూత్రంపై ప్రపంచమనేది గ్రుచ్చబడుతుంది. [illegible] గ్రుచ్చబడ్డాయి. దీనిని గుర్తుచేస్తుందని బ్ర[illegible]త్రం.

శిఖ ఎందుకు ?

ఇది ఈనాడు లేకపోయినా అగ్నికి [illegible] జ్ఞానమయమైన శిఖ యని బ్రహ్మోపనిషత్తు. [illegible] పుష్టిని కలిగిస్తుందని ఉంది. "శిఖా బంధం [illegible]" [illegible] కములలో ఉన్న బ్రహ్మ[illegible] చేస్తుంది.

(32) కర్మసిద్ధాంతం మనిషిని క్రుంగదీయలేదా ?

[illegible]ప్రయత్నంవల్ల అన్నీసాధించగ[illegible] కర్మకర్మ అంటూ కూర్చోవడం తెలివితక్కువ. ఈ సిద్ధాంతం చేయవలసినపనులను

చేయకుండా చేస్తోంది, ఏదీ పట్టించుకోకుండా ఉండడానికి, సోమరిపోతుతనానికి, బుద్ధిమాంద్యానికి దారితీస్తుంది. మనుష్యుల్లో ఎక్కువ తక్కువ ను సృష్టించింది- అనేదివాదం.

మనిషి ప్రయత్నంవల్లనే అన్నీ సాధిస్తానంటున్నావు. కాని ప్రతీకోరిక ఎందుకు నెరవేరడంలేదు? తెలివైనవారు, బలంకలవారు, డబ్బున్నవారు, అన్నిపనుల్నీ ఎందుకు సాధించలేకపోతున్నారు? ఇతరులను దోచుకొని ఒకడు సుఖం అనుభవిస్తూఉంటే, ఏపనీచేయకుండా కాలుమీదకాలువేసుకొని అన్నిభోగాలు మరొకడు అనుభవిస్తున్నాడు. ఏకష్టంలేని ముసలితనంగాని, చావుగాని, ఎందుకు వస్తోంది? ఒకడు పుట్టుకతోటే గాయకుడు, చిత్రకారుడు, లేదా కవి అవుతున్నాడు. మరొకడు ఎంత ప్రయత్నంచేసినా ఏమీరావడంలేదేమిటి? వైద్యులచేత అన్నిపరీక్షలు చేయించుకున్నా మామూలుగా ఆరోగ్యం, ఐశ్వర్యంఉన్నా సంతానం కలగడంలేదు కొంతమందికి కారణం? క్షేత్రాన్ని బాగాదున్ని ఎరువులువేసినా పంటలు పండడంలేదేమిటి? అందరు గాంధీమహాత్ములు, అందరూ కాళిదాసులు, అందరూ సి. వి. రామన్ వంటి శాస్త్రజ్ఞులు ఎందుకు కావడంలేదు? ఒకేసమయంలో పుట్టిన కవలపిల్లల్లోకూడా మార్పేమిటి? ఎవరైనా ఫలానా దంపతులకు, ఫలానా రూపంతో, తామకోరుకున్నట్లు పుట్టడం జరుగుతోందా? లేదా ఫలానావాడు కావాలని అనుకున్నా పుట్టబోయేవాడు వీరికోరికలకు అనుగుణంగా ఉన్నాడా?

విశేషప్రతిభకలవారి పుట్టుకకు 'జీన్సు'(మూలకణాలు) కారణమని, వాటివల్ల సృష్టిని తల్లక్రిందులుచేయవచ్చని అంటున్నారు. నోబెల్ బహుమతి పొందినవారి వీర్యాన్ని స్త్రీగర్భంలో ప్రవేశపెట్టి ఉత్తమసంతానం పుట్టేటట్లుచేస్తామంటున్నారు. ఇది సాధ్యమయ్యే

పనికాదని కొందరు శాస్త్రజ్ఞులు ఈసడిస్తున్నారు. పిల్లలుపుట్టినా ఈ శాస్త్రజ్ఞుల కోరికలనుబట్టి పుడతారోలేదో వేచిచూడవలసినవిషయం. జీన్సు కారణమన్నా, ఆజీన్సు ఆవంశంలోనే ఎందుకుండాలి? మరొకవంశంలో ఎందుకుండకూడదు? కృత్రిమమార్గాలలో స్త్రీపురుషులశోణితాన్ని వీర్యాన్ని ఉంచి కొన్ని రసాయనిక ప్రక్రియలద్వారా పిల్లలను పెంచుతున్నారు. వారి భవిష్యత్తుగురించి శాస్త్రజ్ఞులలో ఒక నిశ్చితమైన అభిప్రాయంగాని, ఏకాభిప్రాయంగానిలేదుకదా! అందరూ ఒకేవిధంగాఉండాలని శాసనంచేస్తే ఒకవిధంగా ఉండేటట్లు మార్చగలరా?

ఈ భేదాలకు, చిత్రవిచిత్రసృష్టికి కారణం కర్మ అనిపేరుపెట్టారు మనవాళ్లు. అధ్యాపకుడొకడైనా విద్యార్థులందరికి ఒకేమార్కులు రాకపోవడానికిగాని, తింటున్న ఆహారం ఒకటైనా అందరూ ఆడవాళ్లుగానో, లేదా అందరూ మగవాళ్లుగానో పుట్టకుండా ఉండడానికి కారణంగాని, లేక ఇంకాఇంకా బుద్ధికందని విషయాలకు కారణంగాని తెలుసుకోవాలంటే కర్మమార్గద్వారాలు తెరుద్దాం.

విత్తనాన్నిబట్టి ఫలం. అట్లాగే మంచిపనిచేస్తే మంచిఫలం, చెడుపనిచేస్తే చెడుఫలం చెప్పేది కర్మసిద్ధాంతం. నడుస్తున్నకాలం, గడచినకాలంమీద, రాబోయేది, వర్తమానకాలంమీద ఆధారపడి ఉంటుంది. ఒకదానినుండి మరొకదానిని విడదీయలేం. ప్రపంచంలో ఏదీవిడివిడిగా ఉండదు. ఒకదానికి మరొకదానికి సంబంధంఉంది. అనే మూలసూత్రంపై ఈసిద్ధాంతం ఆధారపడింది. చర్యకు ప్రతిచర్య ఉంటుందనే సిద్ధాంతమే ఇది. ఎవ్వరూ ఏపని చేయకుండా ఒక్కక్షణమైనా ఉండలేరు. కర్మకుప్రతికర్మ ఉంటుంది, ధ్వనికి ప్రతిధ్వని ఉంటుంది. ప్రతికర్మనుండి తప్పించుకోలేం. అంతమాత్రంచేత కర్మచేయకుండాను ఉండలేం. కర్మచేయకుండా ఉండడంకన్న కర్మచేయడం గొప్పదని గీతావాణి.

ప్రతికర్మనుండి (Reaction) తప్పించుకునే ఉపాయం విజ్ఞాని చెప్పలేడు. వేదాంతి చెబుతాడు. ఈశ్వరప్రీతికోసం చేసేకర్మలు బంధించవని జ్ఞాని అంటాడు. ఇది సైన్సుకి లొంగేదికాదు. కోరిక లేకుండా చేస్తే కర్మబంధించదని చెప్పేమాటను తేలికగా కొట్టివేయడం తేలికే, దీనిని ముందింకా వివరిస్తాను.

ఈసిద్ధాంతం ఒక శాపంగా భావిస్తారుకొందరు. ఇది చేసిన మంచి పనులేమిటి? ఇది కష్టాలు వచ్చినప్పుడు మనస్సును నిబ్బరంగా ఉంచుతోంది. ఈ జన్మదుఃఖాలకు ఈ జన్మకారణం కాదని వెనుకటి జన్మకారణమని చెప్పి మనిషికి ఊరటను కలిగిస్తోంది. దీన్ని నమ్మినవాడు పొరుగువాడు సుఖపడుతూఉంటే వాడిపై ఈర్ష్యకలిగి ఉండడంలేదు. ఒకడు మనకు అపకారంచేసినా వాడు నిమిత్తమాత్రుడేఅని వాడిమీద కసిలేకుండా చేస్తోంది. ఈ దేశంలో బీదవారుకూడా తృప్తిగా జీవిస్తున్నారంటే చీటికి మాటికి కత్తులు నూరకుండా ఉన్నారంటే, వాళ్ళను మూగజీవులుగా, మూర్ఖులుగా మార్చిందని కొంతమంది అంటున్నా, ఇదే కారణమని చెప్పాలి.

జన్మ అనుకోకుండా వచ్చిందా? మంచిపనులే ఎందుకు చేయాలి? తప్పుచేసి మనిషి తప్పించుకోగలడా? ఇతరులకు ఎందుకు ఉపకారం చేయాలి? స్వార్థంతో ఉంటే తప్పేమిటి? మొ॥ ప్రశ్నలకు సమాధానం కర్మసిద్ధాంతంలోనే దొరుకుతాయి.

కర్మను మనిషేకాదు, చివరకు దేవుడుకూడా తప్పించుకోలేడు. విష్ణువు అవతారాలెత్తడం, రావణుని మరణం, కృష్ణనిర్యాణం మొ॥ ఎన్నో ఉదాహరణలను చూపించగలం. నీడమాదిరిగా ఇది వెన్నాడుతుంది. వేయిఆవుల మందలోఉన్నా తల్లినిదూడ గుర్తుపట్టినట్లుగా వెనుకటి కర్మ గుర్తిస్తుంది. పువ్వుల్ని, ఫలాలను పూయాలని, కాయాలని ఎవ్వడూ శాసించడంలేదు. కాలానికి తగ్గట్టు

వస్తున్నాయి. అట్లేకర్మఫలంకూడా. దానినెవ్వరు ఆపలేరని భారతం (అ) మనిషి బాల్యంలో ఉన్నా, వృద్ధావస్థలో ఉన్నా, యౌవనంలో ఉన్నా వారు వారు ఆయా అవస్థలలో చేసేపనులు ఆయాదశలలోనే ఫలాన్నిస్తాయి. (అ) ఎవరైనా బ్యాంకునుండి అప్పుపుచ్చుకుంటే వెంటనే తీర్చమంటున్నారా? కొద్దినెలల వ్యవధి ఇస్తారు. అట్లే కర్మ ఫలం వెనువెంటనే రాకపోయినా అనుభవించవలసిందే. ఒక పెద్ద మనిషి బాధపెట్టకుండా అప్పు తీసుస్తాడు. మొండివాడు ముప్పు తిప్పలు పెట్టినా తీర్చకతప్పదు.

నువ్వుచేసేపని ఏది వ్యర్థం కాదంటోంది కర్మసిద్ధాంతం. కర్మ మరొకరూపాన్ని పొందుతుంది. శక్తిద్రవ్యంగా, ద్రవ్యంశక్తిగా మారుతుందని చెప్పినట్లే నాశంలేకుండా మరొకరూపాన్ని ధరిస్తుంది. ఈసిద్ధాంతం నైతిక సిద్ధాంతాలలో ఎందుకు వర్తించదు? ఆధునిక శాస్త్రాలుకూడా, అవినాశిత్వాన్ని, శక్తిఅక్షయం అనే వాదాన్ని బలపరుస్తున్నాయి. ఉదా ఒక క్రొవ్వొత్తిని వెలిగిస్తే అదిపూర్తిగా నాశనంకాదు. కార్బన్ డయాక్సైడు, కార్బన్ మోనాక్సైడు, నీరు, కొద్దిగాబూడిదగా మార్పు చెందుతుంది. ఈసిద్ధాంతాన్ని బట్టి స్థితిస్థాపకశాస్త్రం (Statics) శక్తిసంబంధ శాస్త్రం (Dynamics) ఏర్పడ్డాయి. ప్రాణంలేని వస్తువులుకూడా నాశం పొందకుండా మరో రూపంధరిస్తూఉంటే మానవుడు, వాడికర్మపట్ల ఈ సూత్రం వర్తించదా? చేసిన కర్మయొక్క ఫలం అనుభవించవలసిందేనని చెప్పడం సామాన్యసూత్రం. ప్రతి సూత్రానికి కొన్ని అపవాదాలుంటాయి (Exceptions) అట్లాగే పరమేశ్వరునిపట్ల భక్తిద్వారాగాని, జ్ఞానంద్వారాగాని ఈకర్మఫలం నాశనమవుతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

5+3=8; 5-3=2, ఇక్కడున్న 5, 8 గా మారినదనిగాని 2 గా మారినదనిగాని చెప్పవచ్చా? 5, 5గానే ఉంది. పై వచ్చిన సంఖ్యలే ఆ మార్పుకు కారణంగాని మొదటి 5 కాదు. అట్లే పై వికారాలు లేకపోతే జీవుడు అచలంగా ఉంటాడు. 5 సంఖ్యపట్ల కర్మలేదు, కర్మఫలం లేదు. పై '3' ఇదంతా చేసింది. ఇది తెలియక పోతే జన్మ, పునర్జన్మ అని సిద్ధాంతం.

మనిషి అంటే కోరికలపుట్ట. వాడి కోరికలనుబట్టి వాడి ఆలోచన లుంటున్నాయి. ఆలోచనల బట్టి పనులు చేస్తున్నాడు. చేయడాన్నిబట్టి ఫలాన్ని పొందుతున్నాడని బృహదారణ్యక ఉపనిషత్తు ప్రకటిస్తోంది. (ఇ) అయితే వచ్చిన కర్మను పోగొట్టుకొనే ఉపాయాలు లేవా? ఉన్నాయి. తప్పును ఒప్పుకోవడంద్వారా జపం, తపం, దానం, తీర్థయాత్రలు, ప్రాణాయామాలు మొ॥ వాటివల్ల చెడ్డకర్మయొక్క ఫలాన్ని పోగొట్టుకోవచ్చని, తగ్గించుకోవచ్చని మార్గాలు చెప్పారు. దీనిని మనం జయించగలమా? దైవం అంటే దేవుడు, దెయ్యమని అర్థంకాదు. గడచిన జన్మలోని పురుష ప్రయత్నమే దైవం. అది ఈనాటిజన్మలోని పురుషకారాన్ని ఎదుర్కొన్నపుడు బలమైనదినిలబడుతుంది. బలంలేనిది ఓడిపోతుంది. ఒకవేళ మంచి పనులు చేస్తున్నా చెడుఫలితాలుకాని, ఫలం రాకపోవడంగాని జరుగుతూ ఉంటే గతజన్మ కర్మ ప్రబలంగా ఉందనుకోవాలి. ఒకపుడు దైవం, మరొకపుడు ఈ జన్మకర్మ ప్రబలంగా ఉంటాయి. ఒక లాటరీ తగిలిందనుకోండి. అక్కడ దైవం పని చేసింది. లేదా ఒక చెడ్డపని చేయాలని కోరిక పుట్టిందనుకోండి. ఈ జన్మకు సంబంధించిన పురుషకారంతో ఎదుర్కొనవచ్చు. ఒకమేకు చెక్కముక్కలో బంధింపబడి ఉంది. ఎంతలోతుగాఉందో తెలియదు. దానిని అదృష్టం అంటున్నాం, అది ఎంత లోతుకుపోయినా మేకు పీకేవాడి

బలాన్ని బట్టి, కౌశల్యాన్ని బట్టి తిరిగి మేలు వస్తుంది. ఇక్కడ మన సంకల్పబలం పనిచేస్తోందన్నమాట. దీనితో గతకర్మను ఓడించవచ్చు. రోగాలువస్తే మందులువేసి పోగొట్టుకుంటున్నాం. ప్రారబ్ధం అనికూర్చోవడం లేదు. వీటికే శాస్త్రాలు పుట్టాయి. వచ్చేదివస్తుంది పోయేదిపోతుంది, గతజన్మలో మంచిపనిచేస్తే మంచిఫలం ఈ జన్మలో వస్తుందని, చెడ్డపనిచేస్తే చెడుఫలం మనం అక్కరలేదన్నా వస్తుందికదా! ఎందుకీచర్చ అని అడుగవచ్చు. కాని ఇంకా సుఖంగా జీవించడంకోసం, ఉత్తమజన్మకోసం, అసలుజన్మలేకుండా ఉండడం కోసం ప్రయత్నం చేయమంటోంది కర్మసిద్ధాంతం. ఏ మార్గంలో పోవాలని అడిగితే శాస్త్రం ప్రకారం పొమ్మంటోంది.

పురుషప్రయత్నాన్ని గుర్తించకపోలేదు. గాలిలో దీపంపెట్టి దేవుడా నీమాహాత్మ్యంచూపించమని అడగడంలేదు. పొలందున్నినా వర్షం పడకపోతే అది దైవాధీనం. అది ఎప్పుడు ఫలాన్నిస్తుందో తెలియదు. కృత్రిమవర్షాలు కురిపిస్తామంటారు. ఎన్నిలక్షల ఎకరాలలో కురిపించగలరు? కాబట్టి దైవం, పురుషకర్మ రెండూ ఉన్నాయి. మనపనిని మనంచేయాలని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.

జరిగేది జరిగేటప్పుడు ముహూర్తాలు, దానాలు, ధర్మాలెందుకని ప్రశ్న. ప్రారబ్ధం బలీయమే. నిజమే ఎండలో గొడుగుపట్టుకొని వెడితే ఎండనుండి గొడుగు రక్షిస్తుంది గాని గాలిపునుండి రక్షించలేదు. గాలిపునుండి రక్షించడంలేదని ప్రయాణం చేయడం మానుతున్నామా? కనీసం ఎండనుండైనా రక్షిస్తోందికదా! అట్లాగే వివాహం మొ॥ వాటిలో మంచి ముహూర్తాలవల్ల చెడుకర్మల ఫలాన్ని కొంతవరకు అడ్డుకోవచ్చు. కొన్ని రోగాలను వైద్యంవల్ల పోగొట్టుకున్నట్లే. అట్లాగే జపంవల్ల, తపంవల్ల ప్రబలమైన వేగాన్ని తప్పించుకోవచ్చని, తగ్గించుకోవచ్చని చెబుతున్నారు. ఇక్కడ

మరో ప్రశ్న. జపాలు, తపాలు చేసినా రోగం పోవడం లేదేమిటి? రోగం పోవడానికి అనేక కారణాలున్నాయి. రోగాన్ని గుర్తించే వైద్యుడు, కల్తీలేని మందులు, రోగి చేసే పథ్యం, ఇన్ని సమకూరితేనే గాని రోగం పోదు. అలాగే జపంచేసేవాడి ఏకాగ్రత, సరియైన మంత్రోచ్చారణ, చేయించుకునేవాడి విశ్వాసం ఇవన్నీ ఉంటే పని చేస్తాయి. ఎన్ని చేసినా బలంగా ఉన్న ప్రారబ్ధం జయిస్తుందని అంటున్నాం. ఏమిటీ ప్రారబ్ధం? కర్మలు మూడు రకాలు. సంచితం, ప్రారబ్ధం, ఆగామి అనేవి. కొన్ని జన్మల సంస్కారాలు కలిగినది సంచితం. గాదెలోని ధాన్యం వంటిది. ఈ జన్మకు కారణమైనది ప్రారబ్ధం. బియ్యం డబ్బాలో ఉన్న బియ్యం వంటిది. రాబోయే జన్మకు కారణమైనది ఆగామి కర్మ. అంటే మళ్ళీ పాటకు విత్తనా లుంచుకొన్నట్లుగా కొన్ని కర్మ లుంటాయి. జ్ఞానంవల్ల సంచితాన్ని, రాబోయే జన్మకు కారణమైన ఆగామికర్మను పోగొట్టుకోవచ్చని శాస్త్ర లంటున్నాయి. గాది బేలులో ఒక నిప్పురవ్వ వేస్తే మొత్తం అంతా తగులబడిపోయినట్లు సంచితకర్మ అంతా నాశనమవుతుంది. వేయించిన గింజలు మళ్ళీ మొలకెత్తనట్లు రాబోయే జన్మ లేకుండా చేసుకోవచ్చు. కాని కుండ తయారు చేయడానికి కుమ్మరి సారెను త్రిప్పుతున్నాడు. కుండ తయారైనా అది తిరగడం మానదట్లే ఈ జన్మకు కారణమైన జీవితాంతంసాగే కర్మ ఏదైతేఉందో ఆ ప్రారబ్ధం మాత్రం పై విధంగా పోదన్నమాట.

కర్మగురించి తెలియనంతమాత్రాన దానినుండి తప్పుకోవడం కుదురుతుందా? బాల్యంలో జరిగిన సంఘటనలు తెలియనంత మాత్రాన బాల్యమే లేదంటామా? ఏ పనిచేస్తే ఆ ఫలం తిరిగి వస్తుందని దీని మూలసూత్రం. బంతిని ఎంత గట్టిగా కొడితే తిరిగి అంత శక్తితో పైకి లేస్తుంది. ఇతరులపట్ల ద్వేషాన్ని లేదా ప్రేమను

ఎంతగా చూపిస్తే అంతగా వాటి ఫలాలు తిరిగి మనకు వస్తాయని చెప్పేదే కర్మసిద్ధాంతం. సుఖం వరంకాదని, దుఃఖం శాపంకాదని చెప్పేదే ఇది. ఒక వ్యక్తి జీవితానికి సంబంధించిన సంఘటనలు ఆ జీవితానికి మాత్రమే పరిమితమై యుండవని గతజన్మల ప్రభావం కూడా ఉంటుందని ఈ సిద్ధాంతంవల్ల తెలుస్తుంది. ఈ కర్మలో భగవంతుడు నిమిత్తమాత్రు డంటున్నాం. పోస్టుబంట్రోతు ఉత్తరాలు ఇస్తూ ఉంటాడు. ఒకరికి శుభవార్త, ఒకరికి అశుభవార్త. శుభాశుభాలు అతనికి అంటనట్లే భగవంతునికి ఏవీ అంటవని, నిమిత్తమాత్రంగా ఉంటాడని, మన కర్మలనుబట్టి మనకు ఫలం ఇస్తాడని అంటున్నాం. అతడు మేఘంవంటివాడు. వర్షం కురవడం దానిపని. మన శరీరాలను మంచి పొలాలుగా మార్చుకుంటే మంచి పంట వస్తుంది. చవిటిపర్రలుగా ఉంచుకుంటే ఫలం శూన్యమని, వ[illegible]కొచ్చే మంచి, చెడులను వాడికి అంటకట్టకూడదని సారాంశం.

ఇక్కడచేసినకర్మ పరలోకానికి సాయపడుతుందా [illegible] ఒక ప్రశ్న. వెంటనే ఫలం లేదేమటని ప్రశ్నిస్తారు. [illegible]ట్లుగా నీళ్ళు పోస్తూ ఉంటే కొంతకాలానికి కొమ్మ[illegible] [illegible]కవబడడంలేదా అని సమాధానం చెప్పింది [illegible]ం. (1-58) (ఈ).

కర్మసిద్ధాంతాన్ని, పునర్జన్మసిద్ధాంతాన్ని ఇతర మతస్థులు అంగీకరించకపోయినా ఏదో ఒకరకంగా అంగీకరిస్తున్నారు. వా[illegible]సే పుణ్యపాపకర్మల జాబితాను భగవంతుడు తీర్పుచెప్పేరోజున అందించవలసిఉంటుందని అంటున్నారు. అ[illegible] ఈ [illegible]రంతో అందిస్తారా? మనం నమ్మే సూక్ష్మశరీరం వాళ్లు అంగీకరించాలికదా! వారిని కొన్ని అడగాలి. ఆ జాబి[illegible] ఒక జన్మ [illegible]ఉందా? ఏ సిద్ధాంతాన్నిబట్టి ఈ జీవులు పుడుతున్నారు? పుట్టుకలో

ఈ భేదాలెందుకున్నాయి? పుణ్యపాపాలు మనిషి చేయకపోతే దేవుడే కనుక చేయిస్తూ ఉంటే మనుష్యుల కీశిక్షేమిటి? మనం వీటన్నిటికీ కర్మ అని సమాధానం చెబుతున్నాం.

కర్మ విపాకశాస్త్రమనే గ్రంథం ఉన్నా ఏకర్మకు ఎప్పుడు ఫలమో, ఏకర్మలు వెంటనే ఫలాన్నిస్తాయో చెప్పలేం. ప్రత్యక్షమైన కర్మకు ప్రత్యక్షఫలానికి ఉన్న సంబంధాన్ని కండ్లతో చూడలేం. ఒకే సమయంలో మంచి, చెడు కలుగుతూ ఉంటాయి. ఇదంతా గీత చెప్పినట్లు గహనమైనవిషయం (గహనో గతిః)

(33) మరణించిన వాడు మళ్ళీ పుడతాడా?

ఒక ప్రాణి చనిపోయిన తరువాత మరల పుట్టడం, హిందువుల విశ్వాసమా? లేక ఇతరులుకూడా నమ్ముతున్నారా? ఈ మతంనుండి ఒక శాఖగామారిన బుద్ధమతంలో, జైనమతంలో కూడా ఉంది. తన పూర్వజన్మలు 500 వరకు ఉన్నాయని బుద్ధుని నమ్మకం. అవే జాతకకథలు. వర్ణాశ్రమాలు, వేదంయొక్క ప్రామాణ్యం మొ॥ నమ్మకపోయినా కర్మ, పునర్జన్మసిద్ధాంతాలను పై రెండు మతాలు నమ్మాయి. మిగిలిన దేశాలకు చెందిన పైథాగరస్, ఆయన గురువు ఫెరిసైడ్సు, ఈసిద్ధాంతానికి ఊతంపలికారు. ప్లేటో, ఎన్నియస్, మెనాండర్ అపోలోనియస్, ప్లోటినస్ దీనినంగీకరించారు. గ్రీసు దేశంలో ఉన్న ఆర్ఫిక్ అను తెగవారు నమ్మినట్లు చరిత్ర చెబుతోంది. యూదుల మతగ్రంథంలో తాల్మడ్‌లో దీని ప్రస్తావన ఉందని అంటున్నారు. అట్లే ప్రాచీన ఈజిప్టుదేశీయులు కూడా నమ్మారు. ఎర్నెస్ట్ సి. విల్సన్ తన "రిఇన్‌కార్నేషన్" పుస్తకంలో ప్రాచీన క్రైస్తవులలోకూడా ఉందని ఋజువుచేసాడు. ఏదివిత్తితే అది మొలకెత్తుతుంది అనే బైబిల్‌మాట (ఉ) కర్మ సిద్ధాంతాన్ని ఋజువుచేయడం లేదా! అని ప్రశ్నించాడు.

అల్లే మాక్స్‌ముల్లర్, షోపెన్‌హ్యుయర్, ఎమర్సన్, వాల్ట్ విట్మను, వమ్మార్గు కూడా. అల్లే వర్డ్సువర్త్ (ఊ) (బ్రౌనింగ్(బు) టెన్నిసన్, షెల్లీ. లాంగ్‌ఫెలో, జాన్ మేస్ ఫీల్డు (బూ) మొ॥ పాశ్చాత్యుల రచనల్లో దీని ప్రస్తావన ఉంది. వర్జీనియా విశ్వ విద్యాలయానికి చెందిన డా॥ ఇయాన్ స్టీవెన్‌సన్ ఈ విషయంపై పరిశోధనలు గావించాడు. 20 సంఘటనలలో ఋజువౌతోందని అం టాడు. ఈవిషయమై కెనడాలో ఒకస్త్రీ ట్రోన్‌టో విశ్వవిద్యాల యానికి 125 డాలర్లు పరిశోధనకై దానం చేసింది. ఇట్లా పాశ్చా త్యులలో కూడానమ్మకం ఉన్నట్లు స్పష్టమౌతోంది. చెదురు మదురు గావారు నమ్మినా మనదేశంలో మనలో నూటికి 99 మంది నమ్ము తున్నారు. ఇది వట్టి నమ్మకమా? ఈనమ్మకం ఋజువౌతోందా? అనేవి చర్చనీయాంశాలు. మరోలోకండుందా? మరోపుట్టుకఉందా? అంటే ప్రత్యక్షంగా అవి మనకంటికి కనిపించవు. ఒకవస్తువును చూ పించినట్లు చూపించమంటే చూపించేదికాదది. పరలోకం ఉందా లేదా అనేవిషయంలో కొంతమంది ఉందంటున్నారని కొంతమంది లేదంటున్నారని అంటూ ధనం మొదలైన విషయాలలో చిక్కు కొన్నవారు పరలోకం గురించి ఆలోచించరని, వారికి విశ్వాసం కూడా ఉండదని వాళ్లు పుడుతూ చస్తూ ఉంటారని కఠో పనిషత్తు చెప్పింది. మరణసమయంలో ఎవరు ఏయేభావనతో ఉంటారో ఆ స్థితిని పొందుతారని, ప్రాణం విడిచేటపుడు ఎవరునన్ను స్మరిస్తారో నాలోచేరుతారని, చెప్పే గీతవాక్యాలు లెక్కకు మిక్కిలిగానున్నవి. చివికిన బట్టను పారవేసి మరల క్రొత్తబట్ట కట్టుకున్నట్లుగానే ఈ జన్మను విడిచి మరొక శరీరాన్ని జీవుడు ధరిస్తున్నాడనిచెప్పే గీతా శ్లోకం చాలామందికి తెలుసు.

మనిషి పుణ్యపాపాలు ఏ శరీరంతో చేస్తాడో ఆ శరీరాన్ని ఇక్కడ విడిచిపెట్టి మరొకలోకంలో తనకర్మనుబట్టి వచ్చిన మరొక

దేహంతో స్వర్గనరకాలు అనుభవిస్తాడని నమ్ముతున్నాం. పుణ్యాపాపాలు ఏ శరీరంతో చేస్తున్నామో ఆ దేహంతోటే ఫలం అనుభవించడం సబబుకాని ఒక శరీరంతో చేసేవి మరొక శరీరంతో అనుభవించడం సబబా అని ప్రశ్నిస్తారు. పోయేది ఏది? పైన కనబడే శరీరమే పోతోంది. లోపలఉన్న సూక్ష్మశరీరం లేదా లింగశరీరానికి జ్ఞానం కలిగేటంతవరకు నాశనం లేదు. 5 జ్ఞానేంద్రియాలు, 5 కర్మేంద్రియాలు, 5 వాయువులు, మనస్సు, బుద్ధి అనే 17 సామాన్లతో కంటికి కనబడని శరీరమే సూక్ష్మశరీరం. దీనినికూడా ఫొటోలు తీస్తున్నారు రష్యావారు. చిత్రవిచిత్ర కాంతులతో ఈ శరీరం ఉంటుందని ఋజువుచేస్తున్నారని లోగడ వ్రాశాను. చనిపోయే సమయంలో ఈ రంగులు కనిపిస్తున్నాయని అంటున్నారు. మనం కలలో రకరకాల కలలు కంటున్నాం. ఎక్కడికో వెళ్ళిపోతున్నట్లు, రాజ్యాలు ఏలుతున్నట్లు, ఏవేవో కలలు మంచంమీద పడుకొని కంటున్నాం. అంటే మామూలు శరీరధర్మాలను విడిచిపెట్టి ఇదంతా జరుగుతోందికదా! అట్లాగే లోకాంతరంలో అనుభవిస్తాడని ఎందుకు అనుకోకూడదు? కలలో అనుభవించేది సూక్ష్మశరీరంగాని స్థూల శరీరం కాదుగదా!

కర్మ నశించినా దాని సంస్కారం లేదా వాసన మన మనస్సులో ముద్రపడి ఉంటోంది. నిరుడు మామిడిపండు తిన్నాం. ఈ ఏడాది ఆ పండును చూడగానే తినాలని, దాని రుచి ఇట్లా ఉంటుందని బుద్ధి చెబుతోంది. ఈ బుద్ధి ఎట్లా చెప్పింది? నిరుడు తినడంవల్ల కలిగిన అనుభూతినిబట్టి చెప్పింది. ఏడాది గడిచిపోయినా ఇది గుర్తు చేస్తోంది. అట్లాగే మరోజన్మలోకూడా గడచినజన్మల ముద్రలను బట్టి వారివారి ఆలోచనలు జరుగుతున్నాయంటున్నాం. ఇందులో తప్పేమిటి? ఈరోజు మాట్లాడుతున్నాం అంటే నిన్న ఉన్నాం,

మున్న ఉన్నాం, పుట్టినప్పటినుండి ఉన్నాం. ఇంకా శాస్త్ర పొడి గించండి. ఎప్పుడో జరిగిన విషయం ముసలితనంలో గుర్తుకి వస్తోంది కదా! అంటే చిన్ననాటిమనస్సు, ముసలితనంనాటిమనస్సు ఒకటికావ డంవల్లనేకదా! శరీరం ముడతలు పడవచ్చు. అట్లాగే మరోజన్మలో శరీరం మారవచ్చు. వాసనలు లేదా సంస్కారాలు మారవు.

ఈ పూర్వజన్మ లెట్లా తెలుస్తాయి? అందరికి తెలియడం లేదేమిటి? అనేవి ప్రశ్నలు. మన సంస్కారాలను నియమిస్తే పూర్వ జన్మ జ్ఞానం కలుగుతుందని పతంజలి మహర్షి అంటాడు. (ౙ) ఈ లోకంలో ఏ కర్మను చేస్తాడో దానినిబట్టి వచ్చేజన్మలో దాని కను గుణమైన జాతి, ఆయుస్సు, సుఖదుఃఖాలు కలుగుతాయని అంటాడు (ఝా). ఇక అందరికి తెలియడం లేదేమిటనే ప్రశ్న మిగిలింది. చెప్పే అధ్యాపకు డొకడైనా విద్యార్థులు గట్టిగాచదివి పరీక్షలు వ్రాస్తున్నా చదివినది పూర్తిగా వ్రాసేవాడొకడు, మర్చిపోయేవాడొకడు ఉంటు న్నట్లుగానే కొందరికే గతజన్మలను గుర్తించే తెలివి ఉంటుంది. అందరికి ఉండాలని నియమం లేదు. ఇట్లా మర్చిపోవడంకూడా సృష్టిలో ఒక వరం వంటిది. ఈ జన్మబాధలే మనలను బాధిస్తూ ఉంటే గతజన్మల బాధలుకూడా ఎందుకు?

మిణుగురుపురుగులు అటుఇటు తిరుగుతూ ఉండడంవల్ల చీక టిలో ఎట్లాచూస్తున్నామో అట్లేజ్ఞాననేత్రం కలవాడు దివ్యదృష్టి వల్ల మరొక శరీరాన్ని, సూక్ష్మశరీరాన్ని చూస్తున్నాడని భారతం అంటోంది. (ఎ) ఉంటున్న, పోతున్న జీవుని జ్ఞానదృష్టి కలవారు చూస్తారు, మూఢులది గ్రహించలేరని గీతావాక్యం. (ఏ)

చనిపోయిన తరువాత కొంతకాలం ప్రేతగా ఉంటాడు. కర్మ కాండలవల్ల ఆ ప్రేతత్వంపోయి యాతనా శరీరాన్నిదాల్చి పాప పుణ్యాలు ఆ శరీరంతో అనుభవించి మరల మరొక శరీరంలో ప్రవే

శిస్తాదని అంటున్నాయి శాస్త్రాలు. జీవుడు ఇక్కడ కర్మమార్గంలో ఉంటే పితృయాన మార్గంగుండా వెడతాడని, ఉపాసనలు మొ॥ చేస్తే దేవయానమార్గం గుండా వెడతాడని రకరకాల మజిలీలను చెప్పాయి ఉపనిషత్తులు. కర్మ, జ్ఞానం, భక్తి లేనివాడు పుడుతూ చస్తూ ఉంటాడని ఇట్లా మూడుమార్గాలను చెప్పారు.

ఇక ఇవి ఉన్నట్లు ఋజువైన సంఘటనలను పేర్కొంటాను. బ్లిట్జ్, ఇలస్ట్రేటెడ్ వీక్లీ వంటి ఆంగ్లపత్రికలలో 11-1-1931, 7-2-1930 సనాతనిస్టు పత్రికలలో, ట్రూత్ సంచికలలో కొన్ని వందల సంఘటనలున్నాయి. అన్నీ వ్రాస్తే విసుగ్గా ఉంటుందని కొన్నింటిని మాత్రమే పేర్కొంటున్నాను. ట్రూత్ నుండి -

1) హంగేరీ దేశంలో ఉన్న బాలిక 1933లో చనిపోయింది. మళ్లీ పుట్టి తనభాషను మర్చిపోయి అప్రయత్నంగా స్పానిష్ భాషలో మాట్లాడడం, పూర్వవృత్తాంతం చెప్పడం.

(2) జార్జి కార్టర్ అనే ఇంగ్లీషు సైనికుడు నిద్రలో బర్మా భాష మాట్లాడడం.

(3) ఒక ఢిల్లీ బాలిక చిన్ననాటినుండి తన పూర్వవృత్తాంతం చెప్పడం- 1935లో తన పూర్వభర్త చిరునామాను చెప్పడం- ఇంతలో మధురనుండి పూర్వభర్త వచ్చినపుడు వారిద్దరికి తెలిసిన విషయాలగూర్చి ఆ బాలిక చెప్పడం- ఋజువయినట్లు వార్త.

(4) మూడేండ్ల బాలిక ఫరీద్‌పూర్ జిల్లాలోఉన్న మదరీపూర్ గ్రామంలో ఒకనాడు ఏడ్చి తన అసలుఊరు చిటగాంగ్‌లో ఉందని, తనకు ముగ్గురుమగ, నలుగురు ఆడపిల్లలున్నారని చెప్పడం- ఇదంతా ఋజువగుట మొ॥ అనేక సంఘటనలను విన్నాం. పత్రికలలో అప్పుడప్పుడు ఈ వార్తలను ప్రకటిస్తున్నారు. ప్రొఫెసర్

బెనర్జీ కొన్నివందల పూర్వజన్మ సంఘటనలను ప్రకటించారు. 20-11-68వ ఆంధ్రప్రభ వారపత్రిక థాయిలాండ్‌లో స్త్రారాజ సూతజర్ణ అనే వ్యక్తి చనిపోయి తన చెల్లెలుకు మరుజన్మలో సంతానంగా పుట్టడం, గతజన్మ విశేషాలుచెప్పి అందరిని ఆశ్చర్యంలో ముంచినట్లు శ్రీ బెనర్జీ[illegible]న్నారని ప్రకటించింది.

కనబడని ప్రపంచం పుస్తకం వ్రాసిన పి. [illegible]. టేట్, మానవ జాతిలో ఈ సిద్ధాంతం నమ్మేవారు చాలామంది ఉన్నారని నమ్మని వారుకూడా ఉన్నతమైన గుణాలతో ఉంటున్నారని చెబుతూ, జన్మాంతరసిద్ధాంతాన్ని నమ్మకుండా ఉన్నతగుణాలకు అంటిపెట్టుకొని ఉండడం ఊహించలేమని అంటున్నాడు. ఈ సిద్ధాంతం మానవజాతి పుట్టినప్పటినుంచీ ఉంది. ఇది హిందువులనుండి, ఈజిప్టు దేశస్థులకు, వారినుండి గ్రీకులకు, ఇంకా ఇతర జాతులకు సంక్రమించిందని **The day after death** అనే పుస్తకంలో ఉంది (ఐ).

(34) చచ్చినవారితో మాట్లాడగలమా?

కౌరవ పాండవుల యుద్ధం పూర్తయినతర్వాత కొంతకాలానికి కుంతియొక్క ఆవేదనను గుర్తించాడు వేదవ్యాసుడు. ఒక మాటు కర్ణునిచూడాలనే కోరికను వెల్లడించింది కుంతి. తన యోగశక్తిచే చనిపోయిన వీరులందరిని చూపిస్తాడు. వారితో బ్రతికిఉన్న పాండవులు కొంత కాలక్షేపం చేస్తారు. ఇటువంటి సంఘటనలు పురాణాలలో అక్కడక్కడ కనిపిస్తూ ఉంటాయి. ఇట్లా జరుగుతాయా? అని ప్రశ్నిస్తాం. ఏదైనా ప్రమాదవశాత్తు హఠాత్తుగాచనిపోయినా, తీవ్రమైన కోరిక తో చనిపోయినా, బలాత్కారంగా చనిపోయినా, శ్రాద్ధాదికర్మలు నిర్వహింపబడకపోయినా భూతం, దెయ్యం, పిశాచంగా మారుతాడని చాలామంది నమ్ముతారు. ఇవి

ఉన్నాయా?, లేవని చాలా పుస్తకాలు వచ్చాయి. అన్ని దేశాలలో ఈ నమ్మకాలుండడం మనం ఎరిగిన విషయం. ఉందని నమ్మే వాళ్ళు ఏ శక్తి ద్వారా దీనిని చూస్తారో గమనిద్దాం. దివ్యజ్ఞాన సమాజంవారు ఈ విషయంలో చాలా పరిశోధనలు చేశారు.

సర్ ఆలివర్‌లాడ్జి అనే ప్రసిద్ధ శాస్త్రజ్ఞుని ఈ దెయ్యాల్ని, భూతాల్ని ఎట్లా నమ్మగలుగుతున్నావని ప్రశ్నించారు. మానసిక శక్తివల్ల జడమైన పదార్థాన్ని కదల్చగలుగుతున్నాంకదా! (కీ ఈయని గడియారాన్ని చూపుతో కదిపినవ్యక్తిని రష్యాలో చూసానని శ్రీ డాంగేగా రన్నట్లు నవాకల్ పత్రికలో పడింది) అటువంటపుడు బ్రతికిన లేదా చనిపోయిన వ్యక్తుల మనస్సులను కదల్చగలమని, దూరం, దగ్గరలతో నిమిత్తంలేదని, ఇదంతా మానసికశక్తియొక్క తీవ్రతనుబట్టి ఉంటుందని జవాబు చెప్పినట్లుంది (౭). అట్లే మృతాత్మకూడా మనతో మాట్లాడుతుందని అంటాడు. మానసిక సూచనలను **(suggestions)** నిస్తంత్రి **(wireless)** విధానం మాదిరిగా ఆకాశంలోకి పంపించవచ్చని విక్టర్ డు బోయిస్ అంటాడు. (చూ : **The Law of Suggestion**) సి రాండల్ **(Frontiers of the After Life)** ఎడ్మిరల్ అస్బర్న్ మూర్ **(The Voices)**, సర్ ఆలివర్‌లాడ్జి **(Raymond or Life or Death)** అనేవారు తమ అనుభూతులను ఆయా పుస్తకాలలో అందించారు. ఇటలీకి చెందిన లోమ్‌బ్రోజో, **(Lombroso)** ఫ్రాన్సువారైన డా॥ రిచెట్, ఆల్ఫ్రెడ్‌రస్సెల్, డార్విన్‌తో కలిసి పనిచేసిన వాలేస్ **(Wallace)**, సర్ విలియమ్‌క్రూక్స్, స్టెడ్, సర్ ఆర్థర్ కోనన్‌డోయిల్ వంటివారు వీటిపై పరిశోధనలుచేసి తమతమ అనుభవాలను పేర్కొన్నారు. 22 సం. సరాలలో ఏడువందల రాత్రులలో, నా ఇంట్లో శాస్త్రీయమైన పరిస్థితులలో మృతాత్మలతో

మాట్లాడానని రెండల్ వ్రాసిన (Frontiers of the After Life) పుస్తకం అట్టమీద ఉంది (౬).

వ్రిల్ (Vril) అనే ఓజశ్శక్తి ఉందని, దాని నుపయోగించి ఏకాగ్రతతో చచ్చినవాళ్ళతో మాట్లాడగలమని అంటాడు (౭). అందరిలోను ఒక ద్రవరూపమైన శక్తి ఉంటుందని దానిద్వారా చచ్చినవారితో మాట్లాడగలమని స్లైమేరియన్ దొరగారి వాదన (౮). డోయిలీ దీనిని గట్టిగా సమర్థిస్తాడు. తన తల్లిని, మేనల్లుని, ఇట్లా చూసానని, ఇది భ్రాంతికాదని వాదిస్తాడు.

షా డెస్మండ్ వ్రాసిన చచ్చినవారితో మాట్లాడగలవా? (can you speak with your Dead) అనే పుస్తకంనుండి కొన్నిం టిని పేర్కొంటాను. సుమారు 25 సంవత్సరాలు పరిశోధన చేసిన మీదట ఈ మాటలు వ్రాయగలుగుతున్నానని అంటూ కొన్నిం టిని వ్రాసాడు.

(1) బ్రతికిఉన్నపుడు వారితో ఎట్లా మాట్లాడేమో చని పోయినతరువాతకూడా మాట్లాడగలం.

(2) వారు పంపేవార్తలు మహోన్నతమైన రీతిలో ఉం టాయి.

(3) నేనివి ప్రత్యక్షంగా విన్నాను. మీడియం ద్వారా కాకుండా, వారిని నేను ముట్టుకొన్నాను. చనిపోయిన పిల్లవానితో మాట్లాడానని పేర్కొన్నాడు. వాయురూపంలో ఉన్న, [illegible] మేఘాకారంగాఉన్న సూక్ష్మరూపాన్ని చూసానంటాడు డెస్మండ్. అంతరిక్ష సంబంధమైన, లేదా ఆకాశీయమైన [illegible] రం ఉన్నట్లు ఎలక్ట్రాన్‌ను కనుగొన్న రిఛట్ ప్రపంచాన్ని ఆశ్చర్యం లో ముంచాడని చచ్చినతరువాత మనిషి ఉంటాడనే సత్యాన్ని వెల్లడించాడని వ్రాసాడు డెస్మాండ్ (౯).

భూతప్రేత సంబంధమైన (Spirit world) ప్రపంచం ఉందని ఆది శరీరాలు, ప్రేయాత్మలో నుండి రాలుదని కాలిఫోర్నియాకు చెందిన ప్రొ. లార్క్ నీ అంటున్నాడు. (క) లోన్నర్ అనే జర్మను శాస్త్రవేత్త ఎంతో సంబాలనం చేస్తున్నాడు. అట్లే విలియం బేరట్, యూనివర్సల్ ట్రైక్ అనే పుస్తకాన్ని వ్రాసిన విలియం బ్రగీ (William Braggy) మొదలైన శాస్త్రజ్ఞులు సమర్థిస్తున్నారు.

ఇది సాధ్యమాతుందా? దూరంగాఉన్నవాడితో మాట్లాడడానికి ఒక టెలిఫోన్ ఒకమధ్యమున్న వస్తువు (Medium) కనబడని దానిని చూచుట (క్లైన్ వాయస్) వినబడడానికి వీలు లేకదివినట (క్లైర్ ఆడియన్స్) శక్తులు కలిగినవారు దీనికి మీడియములుగా ఉంటారు. పై రెండుశక్తులున్నట్లు సైన్సు బుజువు చేసిందికదా! ఒక వస్తువుయొక్క కంపనము (Vibration) ను కొంతవరకే మనం చూడగలం. కనబడినవి, కనబడని లోకాల ప్రకంపనలను సాధకులు గుర్తిస్తారు. సంభాషణగాని, స్పర్శగాని, వార్తలుగాని అంతా ఈ కంపనాలమీదే ఆధారపడి ఉంటుందని సైన్సు అంటోందికదా! ఎందుకు చనిపోయినవారి శరీరాలు కనబడలేదంటే వారిసూక్ష్మ శరీరాలు ప్రచండవేగంతో కంపిస్తాయట. చప్పుడుచేసే పంపం గిరగిరా తిరుగుతూఉంటే దానిముల్లు కంటికి కనబడవు. ఆ వేగంతగ్గినపుడు కనిపిస్తోంది. అట్లాగే ప్రకంపనల యొక్క మార్పే చావని అందులో వ్రాసాడు. (ఖ)

ఆధారాలు

అ : యథాధేను సహస్రేషు వత్సో విందతి మాతరం
తథాపూర్వకృతం కర్మకర్తార మనుగచ్ఛతి
అమోద్య మానాని యథాపుష్పాణి చఫలానిచ
స్వంకాలం నాతివర్తంతే తథాకర్మ పురాతనం.

ఆ : బాలోయువా వృద్ధశ్చయత్ కరోతిశుభాశుభం
తస్యతస్యా మవస్థాయాం తతః ఫలంప్రతిపద్యతే - భారతం

ఇ యథాకారీ యథాచారీ తథాభవతి సాధుకారీ సాధుర్భవతి
పాపకారీ పాపోభవతి పుణ్యః పుణ్యేన కర్మణాభవతి, పాపః
పాపేన, అథోఖల్వాహుః కామమయ ఏవాయం పురుషఇతి
సయథా కామోభవతి తత్క్రతుర్భవతి యత్క్రతుర్భవతి
తత్కర్మకురుతే యత్కర్మ తదభిసంపద్యతే.

ఈ ఇహాయత్ క్రియతే కర్మతత్ పరత్రోప భుజ్యతే
సిక్తమూలస్య వృక్షస్యఫల శాఖాసు దృశ్యతే.

ఉ For whatsoever man soweth, that shall he also reapeth.

ఊ Trailing clouds of glory do we come from God who is our home-Ode on Intimations of Immortality అనేపద్యంలో.

ఋ I claim you still, for my own love's sake
Delayed it may be for more lives yet
Through worlds I shall traverse, not a few
Much is to learn and much to forget
Ere the time be come for taking you

ౠ · I hold that when a person dies
His soul returns again to earth
Arrayed in some new flesh-disguise
Another mother gives him birth
With sturdier limbs and brighter brain
The old soul takes the road again.

ఌ సంస్కార సాక్షాత్కరణాత్ పూర్వజాతిజ్ఞానం

ౡ . సతిమూలే తద్విపాకోజాత్యాయుర్భోగాః

ఎ . యథాంధకారే ఖద్యోతం లీయమానం ఇతస్తతః
చక్షుష్మంతః ప్రపశ్యంతి తథాచ జ్ఞానచక్షుషః

పశ్యంత్యేవం విధం సిద్ధా జీవా దివ్యేన చక్షుషా
చ్యవంతం జాయమానంచ యోనించాను ప్రవేశితం.

— అశ్వమేధపర్వం 17 అధ్యాయం

౫ : ఉత్క్రామంతం స్థితం వాపి భుంజానం వాగుణాన్వితం
విమూఢానాను పశ్యంతి పశ్యంతి జ్ఞాన చక్షుషః.

౬ . The re-incarnation of souls is not a new idea, it is on the contrary an idea as old as humanity itself. It is the metampsychosis, which from the Indians passed to the Egyptians from the Egyptians to the Greeks and which was professed by the Druids.

౭ : Asked as to how a real scientist like him could believe in Ghosts, Sir Oliver Lodge pointed out that the mental force can make dead matter move as it directs and can also work upon the mental force of another living or dead and one mind can send thought waves to another no matter how many miles separate the two,And thus it is also, that a mind without any material body, such as surviving spirit of a dead person, can talk to the mind of a person who still has a living body. — Kalpaka

౮ . On over 700 nights covering a period of 22 years, in my Own Home, under scientific conditions I talked voice to voice with the Living Dead.

౯ : We could get in touch with the disembodied spirits. It is possible to direct a ray of vrillic power in a concentrated form. A little time spent in concentration on the name of the diseased individual would bring him or her into touch with us. — Kalpaka

౧౦ : Flammarian, the eminent scientist, is quoted as saying ; Each of us possesses a fluid force, which I call 'psychic' and adds, this force survives us and when we are able through its agency to communicate with the living dead

— Kalpaka

అ : Prof. Charles Richet after a lifetime of experiment has vouched for this The greatest chemist of his day and discoveror of electron, first shocked the scientific world into consciousness of this concrete existence of the etheric body and therefore of man's survival of death;

(క) Prof. Larkin, Director of lowe observatory, california:-

The spirit world is filled with intense life and action and the inhabitants are busy workers.

(ఖ) : Death is actually a change in the rate of vibration

(35) తద్దినాలెందుకు?

ఒకమాటు గురునానక్ హరిద్వార్ వెళ్లాడు. అక్కడ కొంత మంది పితృదేవతలకు నీళ్ళు వదులుతున్నారు. ఈయనకూడా నీటిలో దిగి కొద్దినీళ్ళను తీసికొని గట్టుమీద పోశాడట. ఇదేమిటని అక్కడి వాళ్ళు ప్రశ్నించారు. చచ్చిపోయినవాళ్ళకు మీరు నీళ్ళు వదులు తున్నారుకదా నేనుకూడా పంజాబ్‌లో ఉన్న నా పొలానికి ఇక్కడ నుండి నీళ్ళు వదులుతున్నానని వేళాకోళం చేశాడట. అక్కడనుండి నీళ్ళు విడిలితే పంజాబు పొలాలకు లాభంలేనట్లే, చచ్చినవాళ్ళకు నీళ్ళు విడిలిపెట్టడం, తద్దినాలవల్ల లాభంలేదని సారాంశం. గురు నానక్ శిక్కుమతాన్ని స్థాపించి హిందువులను మూకఉమ్మడిగా మహమ్మదీయులుగా మారిపోవడాన్ని అరికట్టాడు. అట్లామనకు వారు పూజ్యులే. కాని ఈవిషయంలో వారితో ఏకీభవించలేకపోతున్నాం.

ఇవి మనలో ఉన్నాయా? మిగతా మతాలలో కూడా ఉన్నాయా? క్రైస్తవులు నవంబరు 7న ప్రతిసంవత్సరం 'ఆల్ సోల్స్-డే' అని చనిపోయినవారిని పూజిస్తూ ఉంటారు. అట్లాగే యూదులలో, మహమ్మదీయులలో ఏదో ఒకపద్ధతిలో పూజ ఉంది. తిలలతో, దర్భలతో, బ్రాహ్మణులతో హంగామా లేకపోయినా నాస్తికులుకూడా, లేదా నాస్తికదేశాలవారుకూడా స్మారకదినోత్స

వాలు జరిపి ఏదో ఒక రకంగా చచ్చినవార్ని గుర్తు చేసుకుంటూనే ఉన్నారు కదా!

అసలు శ్రాద్ధం అంటే ఏమిటి? తిలలు, దర్భలు, మంత్రాల సాహాయ్యంతో శ్రద్ధతో పితృదేవతలకు ఏది ఈయబడుతుందో అది శ్రాద్ధం. తల్లిదండ్రులశరీరాన్ని చాలించారు. ఏడాదికి కనీసం ఒకసారైనా వారిని స్మరిస్తున్నాం. ఇందులో కృతజ్ఞతాభావం ఉంది. ఏదైనా ఒకరు మనకు ఉపకారం చేస్తే కృతజ్ఞతను చెబుతున్నాం కదా! అట్లాగే పైన కూడ. పితృదేవతలంటే ఎవరు? తండ్రి, తాత ముత్తాతలు. వారికి అధిష్ఠాన దేవతలైన వసు, రుద్ర, ఆదిత్యులు. ఈ దేవతలు కొంతమంది మూర్తితో ఉంటారు. కొంతమంది మూర్తి లేకుండా ఉంటారు.

పితృలెక్కడ ఉంటారు? కనబడేది భూలోకం. ఆపై అంతరిక్ష లోకం. ఆపైన పితృలోకం ఉంటుందని తైత్తిరీయ బ్రాహ్మణం చెబుతోంది. ఆకాశంయొక్క మొదటి కక్ష్యను అవమ అంటారు. అది నీటితో ఉంటుంది. రెండవకక్ష్య పీలుమతి పరమాణు రూపంలో ఉంటుంది. మూడవకక్ష్యే ప్రద్యౌ. అది ప్రకాశంగా ఉంటుంది. అక్కడ పితృదేవతలుంటారని అథర్వవేదం అంటోంది.

శ్రాద్ధాలు పెట్టి వాళ్ళనెందుకు తృప్తిని పరచాలి? శాస్త్రం చెప్పింది కాబట్టి వాళ్ళను సంతోషపెడితే మనకుకూడా సమస్త సౌఖ్యాలు వస్తాయని చేస్తున్నాం. నమ్మనంటావు కదూ! చైతన్యంతో కూడిన శరీరాలనే వెంకయ్య, పుల్లయ్య అని పిలుస్తున్నాం. అట్లాగే తండ్రి, తాత, ముత్తాతలతో వసు, రుద్ర, ఆదిత్యులనే పూజిస్తున్నాం. ఆ దేవతలను పూజిస్తే ఈ తండ్రి, తాత, ముత్తాతలకు అన్నం ముట్టుతుందని నమ్ముతున్నాం. ఎట్లా? ఒకగర్భిణికి అన్నం పెడితే ఆమె తిని తృప్తిపడడమేకాకుండా లోపల ఉన్న

పిండానికి, లేదా శిశువుకి తృప్తి కలుగుతోందికదా! అట్లాగే అని ఎందుకు అనుకోకూడదు?

బ్రతికి ఉన్నవాడికి అన్నంపెడితే లాభంగాని చచ్చినవాడికి అన్నం పెట్టడమేమిటి? ఏ రూపంలో తింటాడు? మనకు పాలు కావాలంటే ఆవును పితుకుతున్నాం. అది తినేగడ్డి పాలుగా మారుతోంది. అంతేనేగాని పాలుకావాలని గడ్డి తింటున్నామా? అట్లాగే మనకు కనబడే ఈ అన్నమే ప్రత్యక్షంగావచ్చి వాళ్లు తిననవసరం లేదు. సూక్ష్మరూపమైన అన్నం తింటారని ఎందుకనుకోకూడదు? అమెరికానుండి వచ్చే డాలర్లను ఇక్కడ రూపాయిలుగా మార్చుకుంటున్నాం. ఇక్కడినుండి రూపాయిలు పంపిస్తే వాళ్ళు డాలర్లుగా మార్చుకుంటున్నారు. ఉన్న వస్తువు ఒక్కసారిగా మరోరూపాన్ని పొందుతోందికదా! అట్లాగే మనం పెట్టే అన్నం సూక్ష్మరూపాన్ని పొందుతుంది. శరీరంలో ఒకఅవయవం జబ్బుపడితే నాలుకకు రోగం లేకపోయినా నాలుకమీద మందువేస్తే రోగం నయం అవుతోంది కదా! అట్లాగే చచ్చినవాణ్ణి ఉద్దేశించి బ్రతికిఉన్న బ్రాహ్మణునకు అన్నం పెడుతున్నాం.

మంత్రశక్తివల్ల చచ్చినవాడు ఏ రూపంలోఉన్నా ముడుతుంది. మంచికర్మవల్ల అతడు దేవతగా మారితే మనం పెట్టేఅన్నం అమృతంగా, గంధర్వుడైతే భోగిరూపంగా, పశువైతే గడ్డి రూపంగా, పామైతే వాయురూపంగా, యక్షుడైతే మద్యరూపంగా, రాక్షసుడైతే ఆమిషరూపంగా, దానవుడైతే మాంసరూపంగా, ప్రేతఐతే రక్తరూపంగా, మనుష్యుడైతే అన్నరూపంగా మారుతుందని హేమాద్రి అంటాడు. ఇదంతా మన సంకల్పంమీద, భావన మీద, మంత్రశక్తిమీద ఆధారపడింది

మళ్ళీ మంత్రశక్తి అని అంటున్నారు. ఇదే మనిషిని క్రుంగదీసిందని వాదన. శబ్దంవల్ల శత్రువు మిత్రుడౌతున్నాడు. మిత్రుడే

శ వాళుతున్నాడు. వేణువును ఊది ఉచ్చుపన్ని లేడిని పట్టుకుంటు ? దు బోయవాడు. క్రూరమైన నాగుపాముని నాగస్వరంతో తన వైపుకు తిప్పుకుంటున్నాడు పాములు పట్టేవాడు. ఒళ్లు కదలని కొండ చిలువకు ఆహారం తన దగ్గరకు వస్తోంది. ఇదంతా మనశ్శక్తి, నాద శక్తిపై ఆధారపడిందికదా! శ్రుతిచేసిన వీణను ఒకమూల ఉంచండి. ఒకవీణపై మీటుతూఉంటే ; శ్రుతిచేసిన వీణకూడా మ్రోగుతూ ఉంటుందికదా! జడయంత్రమే అట్లా పలుకుతూఉంటే మనస్సుకి అ శక్తి లేదనడం ఏమంత సబబు! నాదప్రకంపనలవల్ల ఇసుకలో కొన్నిరూపాలు (geometrical figures) ఏర్పడుతున్నాయని సైన్సు అంగీకరిస్తోందికదా! ఫ్రాంసుదేశానికి చెందిన మేడమ్ ఫిన్‌లాంగ్ ఒక పద్ధతిప్రకారం గానం చేస్తే రూపాలు ఏర్పడుతాయని ఋజువు చేసింది. రాగాలను మనవాళ్ళు చిత్రాలతో చూపిస్తూ ఉంటారు. ఒక్కొక్కరాగానికి ఒక్కొక్కచిత్రం గీస్తారు. అంటే రాగానికి రూపమ్ము ఉంటుంది. ఆమె దగ్గరికి ఒక బెంగాలీ విద్యార్థి వచ్చాడు. అతనిని ఒకమంత్రం చదువమంది. రాదన్నాడు. భైరవాష్టకం చది వాడు. ఆమె పరిశోధనచేసిన యంత్రంలో చదివితే ఎదురుగా కాం భైరవరూపం పడినట్లు (Science spirits అనే పత్రిక ప్రకటించింది. (ధర్మవిజ్ఞాన్, 368 P)

Voice Figures వ్రాసిన వాట్స్‌హగ్స్ దొరసాని ఐడోఫోన్ (Eidophone) అనేయంత్రాన్ని కనిపెట్టి నాదంద్వారా కొన్ని రూపాలను చూపించింది. (చూ : హీరేంద్రనాథదత్త Sanatanist పత్రిక 2-4-1981) సంస్కృతంలో, హిబ్రూభాషలో ప్రతిఅక్షరానికి ఒకశక్తి ఉంది. చిత్రవిచిత్రమైన శక్తులు వాటిని ఉచ్చరిస్తేకలుగు తాయి. ముఖ్యంగా అచ్చులు మరీ శక్తికలిగి ఉన్నాయని సీక్రెట్ డాక్ట్రిన్ పుస్తకంలో ఉంది. (అ) అర్పించే హోమద్రవ్యాలు మం

త్రశక్తి చేత వృద్ధిపొంది దేవతలను తృప్తిపరుస్తాయని తైత్తిరీయ బ్రాహ్మణం అంటోంది. (కాం 3. ప్ర. 2. అ. 6) (అ) ప్రతి శబ్దానికి ఒక తేజస్సు ఉందని, ప్రతి తేజస్సునకు శబ్దం ఉందని సిద్ధపురుషులైన కావ్యకంఠ గణపతిముని అన్నారు. (ఇ) ఇవి యోగులకు ప్రత్యక్షం. దివ్యజ్ఞానసమాజంవారు మంత్రాలవల్ల ఆకాశశక్తి పుడుతుందని ఋజువు చేశారు. సర్పెంటుపవర్ అనేపుస్తకంలో (84 పుట) రమ్‌అనే బీజాన్ని ఉచ్చరించడంవల్ల అగ్నిపుట్టినట్లు చూశానని సర్ జాన్ వుడ్‌రాఫ్ మహాశయుడు పేర్కొన్నాడు. కాములనరసయ్యగారి సంగతి చాలామందికి తెలిసిందే.

చచ్చిపోయినవారు వాయురూపంలో ఉంటారని, శ్రాద్ధానికి నియమింపబడ్డ బ్రాహ్మణులపై ఆవహించి ఉంటారని మనువంటాడు ఇది వెట్టిమాటగా ఉందా? అసలు వాయువు మనకంటికి కనిపిస్తోందా? విరాట్ పురుషుని మనస్సునుండి చంద్రలోకం పుట్టిందని పురుషసూక్తం . ఆలోకంలో పితృదేవతలున్నారు. చంద్రునకు మనస్సుకు దగ్గర సంబంధం ఉంది. అందువల్ల పితృదేవతల మనస్సులను ఇక్కడ ఉన్నవారి మనస్సులు కలుపుతున్నాయి.

అయితే బ్రాహ్మణులనే ఎందుకు పిలిచి పెట్టాలి? అందరు బ్రాహ్మణులకు ఆ స్థానం లేదు. మంచి కులంలో పుట్టినా శీలవంతుడు కాకపోతే ఫలంలేదు. పుష్పంలో క్రిమికీటకాదులు లేవా? అనిఅంటూ శీలంలేని బ్రాహ్మణుని పూజించకూడదని అగ్నిపురాణం, జాతుకర్ణులమాటలు. విద్యుత్తును రాగినుండి పంపిస్తున్నాం. కఱ్ఱనుంచి కాదు. అట్లేసద్బ్రాహ్మణుడుఒకచక్కనివిద్యుత్ వాహకంవంటివాడు. ఈ తద్దినాలు ఒక సంస్కారాన్ని కలిగిస్తాయి. వట్టి బియ్యంతినడం లేదు. పచ్చిమాంసం తినడంలేదు. వండుకొని తింటున్నాం అట్లాగే ఇవి ఉత్తమ సంస్కారాన్ని కలిగిస్తాయి.

ఆధారాలు

అ In sanskrit, as well as Hebrew and all other alphabets every letter has its occult meaning and its rationale, it is a cause and an effect of a preceding cause, and a combination of those very often produces the most magical effects. The vowels especially contain the most occult and magical potencies - H. P. B secret Doctrine

ఆ నాంవదేకా దేవతా కామయంతే తాపదాహంతిః ప్రథతే.

ఇ శబ్దం వినా నైవకదాంతేజః తేజో వినా నైవకదాపిశబ్దః

(36) పురాణాలు బూతుకథలా ?

(1) ఇంద్రుడు అహల్యను వ్యభిచరించలేదా ?

పురాణాలలో కొన్ని కథలు బూతులుగా కనిపిస్తాయి ఇవి నిజంగా బూతులా ? నిజంగా బూతులైతే వీటిని లోకానికి చెప్పే ప్రయోజనం ఏమిటి ? ఈ కథలు చెప్పే సందేశాలేమైనా ఉన్నాయా? ఇక ఇంద్ర- అహల్యావృత్తాంతం - గౌతమమహర్షి తీవ్రంగా తపస్సు చేస్తున్న కాలమది. లోకాలు అల్లకల్లోలంఅయ్యేస్థితి ఏర్పడింది. అతని తపస్సును భంగం చేయాలి. దేవతల అంగీకారంతో ఇంద్రుడు పనికి పూనుకున్నాడు. ఇది దేవతాకార్యం అని 'సురకార్య మిదం' అని రామాయణంలో ఉంది. గౌతమునకు తీవ్రమైన కోపం తెప్పించి అతని తపస్సునకు భంగం కలిగించాలని గౌతముని ఆశ్రమానికి వెళ్ళి అహల్యతో సంగమించినట్లున్నకథ అందరికీ తెలిసినదే! ఈ అహల్య బ్రహ్మగారి మానసపుత్రిక అని మనం మరువకూడదు. మన మాదిరిగా స్త్రీ పురుష సంయోగంవల్ల పుట్టింది కాదు. ఇంద్రుడు దివ్యుడు. ఏ రూపాన్నైనా ధరించగలడు. అహల్యతో సంగమించిన తర్వాత వెంటనే దొడ్డిదారిన వెళ్ళిపోక గౌతముని దగ్గరకే వెళ్లినట్లు రామాయణంలో ఉందికదా! అంటే తనను చూసి గౌతముడు కోప

పడాలనేకదా! ఆ కోపంవల్ల అతని తపస్సునకు భంగం రావాలనే కదా! లోకక్షేమంకోసం ఒక చెడ్డపని అవసరమైతే చేయవలసి వస్తుంది. ఆ చెడుఫలాన్ని పోగొట్టుకొనేశక్తి వారికుంటుంది. మన వంటివారి కుండదు. ఇంద్రుడు తప్పుచేశాడనిచెప్పి అతనికి దండన కూడా విధింపబడింది. వృషణాలను పోగొట్టుకొన్నాడు. మేష వృష ణాన్ని పెట్టి అతణ్ణి వృషణాలుకలవాడిగా దేవతలు చేశారని పురా ణాలలో ఉంది. అంటే తప్పుచేసినా దానిఫలాన్ని అనుభవించ వలసిందే. ఎవ్వరూ దానినుండి తప్పుకోలేరు. దోషాల నుండి దూరంగా ఉండండని మనకా కథ సందేశాన్నిస్తోంది. శాపంపోయిన తర్వాత అహల్య ఎట్లాఉంది ? మామూలు వ్యభిచారిణిగా ఉందా ! తపసాద్యోతితప్రభాం, తపోబలవిశుద్ధాంగీం అనే మాటలను వాల్మీకి వాడాడు. అంటే తపోబలంచేత శుద్ధమైన శరీరంకలది, తపస్సుచే కాంతిమయమైన శరీరం కలదనే మాటలను మర్చిపోకూడదు. అట్టి అహల్యకు రామలక్ష్మణులు నమస్కరించారని విస్మరించరాదు. ఈ కథ ఒక పరమార్థానికి సంకేతం. వేదంలో ఉంది. పూర్వవ్యాఖ్యాన కర్తలు ఈ కథకు సరియైనఅర్థాన్ని ప్రతిపాదించారు. వేదాలలో ఉన్న కథలే పురాణాలలో విపులంగా వర్ణింపబడ్డాయి. కుమారిల భట్టు, భట్టభాస్కరుడు మొ।। వారి మాటలను పేర్కొంటాను. అహల్య=నాగలిచేత జీర్ణింపచేయుటకు వీలుకాని భూమి, అహల్య= వర్షం కురవకపోతే దున్నడానికి వీలులేని భూమి, వర్షాన్ని కురిపించే వాడు ఇంద్రుడు- ఇట్లా అర్థం చేసుకోవాలని ఒక అర్థం. కుమారిలు డింకొక అర్థంకూడా చెప్పాడు. ఈ కథ సూర్యునకు రాత్రికిగల సంబంధంగా భావించాడు. గౌతముడంటే చంద్రుడే. అంటే ఉత్తమమైన కాంతులు కలిగినవాడు గౌతముడు. (అ). ఇక గౌతము డనే చంద్రునిభార్య అహల్య. అంటే పగలు ఎందులో కలుస్తుందో

అహం అహల్య (అ). అంటే పగటిని తనలో లీనం చేసుకునేది. కథలో మరి ఇంద్రుడున్నాడుకదా! సూర్యుని మాట ఎందుకు ? సూర్యుడన్నా, ఇంద్రుడన్నా ఒక్కరే ,అని మంత్రం చెబుతోంది (ఇ). అంటే సూర్యుడుదయించడంతో రాత్రి జీర్ణమైపోతోంది. ఇట్లా రాత్రిని తనలో లీనంచేయడంవల్ల, జీర్ణం చేయడంవల్ల సూర్యుడు జారుడని పిలువబడుతున్నాడు (ఈ).

ఇక భట్టభాస్కరులిట్లా ఊహించారు. ఇంద్రునకు 'అహల్యాయైజార' అనేమాట ఎక్కువ ప్రీతికరం. ఓ అహల్యా జారుడా అని. అర్థం. ఎవరైన వ్యభిచరించేవారు తనను అందరు ఓ వ్యభిచారీ అని పిలవాలని కోరుకుంటారా? ఇంద్రుడట్లాకోరుకోవడం ఏమిటి? దాని అర్థం లోకంలోఉన్న వ్యభిచారం కాదు. అహల్య అంటే వాక్కు. దానికి ప్రేరకుడు ఇంద్రుడు. అనంతమైన గుణాలు కలిగిన పరమేశ్వరుని స్తోత్రంచేయడానికి ఈ వాక్కు అసమర్థ మౌతోందని అర్థం. లేదా వాక్కుచేత స్తుతింప తగినవాడా అనికూడా చెప్పవచ్చని వ్రాశారు. (ఉ) పూర్వదిక్కునకు చెందిన ఇంద్రుడు (సూర్యుడు) సహస్రాక్షుడయ్యాడు. అంటే అనంతమైన కన్నులు కలవాడు. అంటే అతిపశ్యుడయ్యాడని, గడచిన, నడుస్తున్న, రాబోవుకాలాన్ని చూచే వాడయ్యాడని అథర్వ వేదంలో ఉంది. (ఊ) ఇట్లా ఈకథ కేవలం మన మనుకొనే వ్యభిచారంతో కూడిన కథకాదని తేల్చారు. పగలు రాత్రిలో లీనమైనట్లుగా, దున్నబడని నేలలో వర్షించడమే జారత్వంగా పేర్కొనబడింది.

(2) బ్రహ్మకు కూతురితో సంబంధం పవిత్రమా?

స్వాయంభువు తనకూతురైన వాక్కుతో కలియడాన్ని మరీచి మొ॥ ఋషులు ధర్మవిరుద్ధమని ఘోషించినట్లుభాగవతాది గ్రంథా

లలో ఉన్నకథ. ఆ పైన ప్రజాపతి తనశరీరాన్ని విడిచిపెట్టి ప్రాయశ్చిత్తం చేసుకుంటాడు. ఏమిటి దీని తాత్పర్యం!

ప్రజాపతి ముందు ఒంటరిగా ఉన్నాడని, వాక్కు రెండవదైనదని, వారిద్దరు జంటకాగా వాక్కు గర్భవతి యైనట్లు తాండ్య బ్రాహ్మణం (ఋ) ఆ తాండ్యబ్రాహ్మణమే ప్రజాపతిఅంటే సూర్యుడని చెప్పింది. (ౠ) అట్లే శతపథ బ్రాహ్మణంకూడా (ఌ) ప్రజలను పాలించడంచేత సూర్యుడే ప్రజాపతి. అతడు అరుణోదయ వేళలో ఉదయించడంచేత ఉషస్సు ఏర్పడుతోంది సూర్యునివల్ల వచ్చిన ఉషస్సు అతని కూతురుగా వర్ణింపబడింది. ఆ ఉషస్సులో సూర్యుడు తన కిరణాన్ని ఉంచడంచేత ఆ కిరణాన్ని బీజంగా వర్ణించి వారిద్దరి సంబంధాన్ని స్త్రీపురుష సంబంధంగా వర్ణించారు. ఇది మనం క్రొత్తగా కల్పించిందికాదు. వేదమంత్రం దాని కాధారం (ౡ). ఆ మంత్రానికి కుమారిలభట్టు పై అర్థాన్ని సెలవిచ్చారు (ఎ).

మరొక అర్థం మనస్సునకు పేరు ప్రజాపతి. అట్లాగే వాక్కుకి పేరు సరస్వతి (ఏ). అంటే మనస్సు ముందు, తరువాత వాక్కు. మనస్సులో తలుచుకున్నదే వాక్కురూపంలో బైటకు వస్తుంది. కాని వాక్కు ముందుగా ఉన్నట్లు పైకి కనిపిస్తుంది. నిజంగా మనస్సే ముందు (ఐ). మనస్సులో ముందుగా ఊహించుకోకపోతే వాక్కుద్వారా ప్రకటించలేం. మనస్సులోని ఊహను వ్యక్తీకరించేది వాక్కేకదా! వాక్కుతో కూడినపుడే సృష్టివ్యాపారం. కలిసినపుడు ప్రపంచవికారం ఏర్పడుతోంది. మనస్సులో వాక్కుని లీనంచేయుండనే పరమార్థాన్ని అందిస్తోంది. వాక్కుతో సంపర్కం పెట్టుకోక కేవల మానసికానందాన్ని అనుభవించడం లక్ష్యంగా చెప్పింది. ఋషులు కోపపడడాన్ని ఇట్లా అర్థం చేసుకో

వాలి. అట్లే ఉషస్సు ముందుగా ఉన్నట్లు తరువాత సూర్యుడు పుట్టి నట్లు లోకంలో కనిపిస్తుంది. సూర్యుడు లేకపోతే ఉషస్సే లేదుకదా! ఈ రెంటి కలయికచే సృష్టివ్యాపారం సాగుతోందని తాత్పర్యం.

(3) తారాచంద్రులకథ పచ్చిబూతు కాదా?

చంద్రుడు తన గురువుగారైన బృహస్పతి యొక్క భార్యను ప్రేమించాడు. గురువడిగినా చంద్రుడు తిరిగి తారనియ్యలేదు. దేవ దానవుల యుద్ధం మొదలైంది. బ్రహ్మ మధ్యవర్తిగా ఉండి తారను మళ్ళీ బృహస్పతి కప్పగిస్తారు. తారాచంద్రులకు పుట్టిన బుధుణ్ణి చంద్రునికప్పగిస్తారనే కథ ప్రసిద్ధం. గురుభార్యతో సంగమించిన కథ ఎట్లా పవిత్రమౌతుందనేశంక. ఈకథ వేదంలోనూఉంది. ఈకథారహస్యం భాగవతంలోనూ ఉంది. (9-14-7) ఇది తారకులమధ్య జరిగి యుద్ధంగా వర్ణింప బడింది. (2) మేడమ్ బ్లావెట్స్కీ ఇట్లా ఊహించింది.

సూర్యుడు, మిగతాగ్రహాలు కొన్నికోట్ల సంవత్సరాల వెనుక కలిసి ఉండేవని సూర్యగమనంవల్ల కాలక్రమంలో విడివడిపోయా యని ఆధునికులంటున్నారు. బృహస్పతి గ్రహం ఎలుగుబంటి ఆకా రంలో ఉన్న నక్షత్రముల గుంపైన 'తార' దగ్గర ఉండగా వారితో చంద్రుడు కలిశాడు. ఈ ముగ్గురు కలిసిఉన్నపుడు కొంతకాలానికి తారాచంద్రులు సూర్యునితో కలిసిఉండడం తటస్థించింది. బృహ స్పతి గ్రహం ఒంటరిగా తిరిగింది. తారాచంద్రుల కలయికచే బుధ గ్రహం పుట్టింది. ఆధ్యాత్మికార్థంకూడా చెప్పవచ్చు. తౄ అనే ధాతువునుండి తార అనే శబ్దం పుట్టింది. అంటే సంసారాన్ని తరిం చాలనే శిష్యుడే తార. ఆ తార కర్మకాండకు ప్రతినిధియైన బృహ స్పతి దగ్గరకువెళ్ళగా కర్మకాండకు సంబంధించిన జ్ఞానాన్ని గ్రహించి

తృప్తిపడక మనస్సుకు ప్రతినిధియైన చంద్రునితో కూడినపుడు నిర్మలజ్ఞానమనే బుధుడు పుట్టాడు.

పురాణ దిగ్దర్శన్ రచయిత పండిత మాధవాచార్యశాస్త్రి గారు (295-297) ఇట్లా వ్యాఖ్యానించారు. బృహస్పతి గ్రహ కక్ష్యలో తిరిగే తార అనే ఉపగ్రహం, చంద్రునిఆకర్షణతో తన కక్ష్యనుండి విడిపోయి చంద్రకక్ష్యలోకి వచ్చిందని మరల సూర్యుని ఆకర్షణవల్ల తార బృహస్పతిగ్రహ సమీపంలోకి వచ్చిందని ఖగోళంలో జరిగే ఈ సంఘర్షణవల్ల చంద్రునినుండి విడివడ్డముక్కలు బుధగ్రహంగా మారాయని, బుధగ్రహంలో చంద్రగ్రహ లక్షణా లుండడంవల్ల చంద్రునికొడుకు బుధుడని పిలువబడతాడని వ్రాశారు.

ఇందులో ఒకదోషం ఉందని బలదేవఉపాధ్యాయులవా రన్నారు. బుధుడు గ్రహమని, చంద్రుడే ఉపగ్రహమని, బుధుని కన్న చంద్రుడు చిన్నవాడవడంచేత ఈ కల్పన బాగా లేదని అన్నారు. పూర్వకాలంలో గ్రహవేధ, వాటివెనకాల ఉన్న నక్షత్రాలను బట్టి చేసేవారు. గ్రహాలకు సహజమైనగతి ఉండడంవల్ల అవి దూరంగా ఉన్న నక్షత్రాలనుండి వెనక్కితగ్గి కొంచెం ముందుకు సాగిపోతూ ఉండేవి. రెండు తారాగ్రహాలు ఒకఅంశకన్న ఎక్కువ దూరంలోఉంటే వాటియోగాన్ని సమాగమం అంటారు. బృహస్పతి అట్లా శరాంతరంమీద ఉండి ఉంటాడు. శరక్రాంతివృత్తం (భూమికి సూర్యునికక్ష్యనుండి దక్షిణ లేక ఉత్తరం అంతరం) కాలం గడచినకొద్దీ బృహస్పతి తారను దూరంకాబడియున్న సమయంలో తార చంద్రునితో కూడియుండడం జరిగియుంటుంది. శీఘ్రగమనం కల చంద్రునినుండి తార మరల తప్పుకొనియుంటుంది. గురుచంద్రుల శరాంతరం ఒక అంశకంటె తక్కువగాఉంటే అటిస్థితికి అపసవ్య యుద్ధమని పేరు. కాబట్టి గురుచంద్రులు యుద్ధంచేసుకున్నారనే కథ

ఏర్పడింది. ఆపైన చంద్రుడికి అను రాయొక్క అంశం (అమాంశం) దగ్గరవడంవల్ల బుధుడు దగ్గరవడం జరుగుతుంది. ఇట్లా అర్థంచేసుకోవాలని వారి వివరణ.

ఈ సమాధానానికి బలదేవఉపాధ్యాయులవారి వ్యాసానువాదం (ఆంధ్రపత్రిక-రాక్షస) చాలవరకు ఉపకరించింది.

(37) కృష్ణుడు వ్యభిచారియా?

కృష్ణుడు గోపికలతో చేసిన రాసలీలలను చర్చించే ముందుగా ఆయన జన్మకర్మలనుగురించి తెలిసికొందాం. అవతారాలలో ఉన్న పుట్టుక మామూలుపుట్టుక కాదని నేననువదించిన 'విగ్రహశిల్ప రహస్యం'లో విపులంగా చర్చించాను. వారివి తేజోమయశరీరాలు, (తైజసాని శరీరాణి- భారతం) దివ్యశరీరాలు (దివ్యశరీరాః). శుక్ర శోణితాలసంబంధం వాటికుండదు. "దేవకీదేవి యష్టమగర్భంబు వాయుపూర్ణంబై తొమ్మిదిమాసంబు లతిక్రమించి దశమమాసం బుపస్థితంబగుచుండ సర్వదర్శమండగు భగవంతు డాగర్భంబున దృష్టి ప్రసరణంబు గావించిన" అనే బ్రహ్మవైవర్తపురాణపంక్తులు (కృష్ణ జన్మఖండం. 1 ఆశ్వాసం) ఏమని చెబుతున్నాయి? అందే రాధతో "ఏనును అయోనిజ సంభవుండనయ్యెదను. మన కిరువురకును గర్భ సంస్థితి లేద"ని చెప్పినపలుకులను గమనించండి నాకు పుట్టుక లేదు. శాశ్వతుణ్ణిఅయినా లోకాన్ని మోహింపచేసేది, మూడుగుణాలతో (సత్త్వరజస్తమస్సులు) ఉన్న మాయను అధీనంలో ఉంచుకొని పుడుతున్నాను. ఇది కర్మసంబంధమైన పుట్టుక కాదు. మాయామయమైన జన్మమని గీతావాక్యం ఏం చెబుతోంది (౪) నా కర్మ నా జన్మ దివ్యమైనవి కాని మానుషమైనవి కావని గీతలో కృష్ణుడు చెప్పలేదా? (౫). దేవకీవసుదేవులకు అవతరించడానికి ముందెట్లా కనబడ్డాడు? నాలుగుబాహువులతో, శంఖగదాదిఆయుధవిశేషాలతో,

శ్రీవత్సంతో, కౌస్తుభమణితో పీతాంబరధారిగా కనబడ్డాడు (౪౦). తూర్పుదిక్కున చంద్రుడుదయించినట్లుగా అవతరించాడట. నిజానికి చంద్రుడు పరోజునకారోజు పుడుతున్నాడా? ప్రతిరోజూ చచ్చిపోతూ ఉన్నాడా? ఆ దిక్కునుండి వ్యక్తమౌతున్నాడు (౪౧). మీరిద్దరు (దేవకీవసుదేవులు) నన్ను పుత్రభావంతో బ్రహ్మభావంతో చూడ డంవల్లనే నా అలౌకికరూపం చూపించానని మీ కుత్తమగతులు కలుగుతాయని కృష్ణుడనలేదా? (౪).

ఆయన అవతరించి చేసినపనులు మామూలుపనులా? పూతన సంహారం, శకటభంజనం. తృణావర్తవధ, గోపాలురను గోవత్సా లను బ్రహ్మ దాచగా తానే అన్నిరూపాలను ధరించడం, కాళీయ మర్దనం, దావాగ్నిని భక్షించడం, గోవర్ధనపర్వతం ఎత్తడం, వరుణ నగరంనుండి నందుని మరల తీసికొనిరావడం, సుదర్శనునకు శాప విమోచనం, కుబ్జయొక్క కురూపాన్ని తొలగించడం, కంసవధ, చని పోయిన గురుపుత్రుని తిరిగి బ్రతికించడం, ముచికుందునికి మోక్షం ఇచ్చుట, నరకుని సంహరించుట, నృగమహారాజునకు నిజరూపాన్ని చ్చుట, చనిపోయిన బ్రాహ్మణకుమారులను బ్రతికించడం, శిశుపాల వధ, పాండవులకు పోయినరాజ్యాన్ని ఇప్పించడం - ఇట్లా కొన్ని వందల అలౌకికకార్యాలను చూపించాడు. ఏ యోగమాయ నాశ్ర యించి పై పనులన్నీ చేశాడో ఆయనే గోపికలతో రాసలీల చేశాడు. పై ఘట్టాలను మనస్సులో వర్తింపుకుంటే సందేహాలే ఉండవు.

పూర్వజన్మలో మహర్షులే గోపికలుగా అవతరించారు. ఆ ఋషులు రామావతారంలో రాముని కౌగిలింతను కోరారు. ఇది కృష్ణావతారంలోనే సాధ్యమని, గోపికలై జన్మిస్తారని చెప్పే మాటలు కృష్ణోపనిషత్తులో ఉన్నాయి (౪).

మునులే కాకుండా కేవలం వేదమంత్రాలే శ్రుతులే గోపికలుగా అవతరించినట్లు పద్మపురాణంలో పాతాళఖండంలో ఉంది. ఉద్గీత, సుగీత, కలగీత, కలాపతి, శ్రీయూపతి వంటి శ్రుతులే అవతరించారట. వారికోరికలనుబట్టి వారికున్న ప్రకారం గోపికలుగా అవతరించి కృష్ణుని ఆలింగనాదికాలు కోరుకున్నారు.

కృష్ణుని మురళీగానాన్ని విని పరవశలై కృష్ణుని సమీపిస్తారు. వచ్చినవారికి వారిని ఆదరించాడా? మీరంతా సంసారాలతో ఉన్నవారు. ఇట్లా రావడం సబబుగా ఉందా! తిరిగి ఇళ్ళకు వెళ్ళిపొండని మందలించినా వారు వెళ్ళలేదు. మాకు కన్నులకు రెప్పలెందుకు పెట్టావు? రెప్పలు వేయకుండా ఉంటే నిరంతరం ఆ కృష్ణునే చూచేవారం కదా అని బ్రహ్మనుతిట్టే భక్తి వారిది. కృష్ణుడు సంచరించే భూమిలో ఒక్క గడ్డిపరకగానైనా పుడితే చాలు జన్మ ధన్యమౌతుందనే భావన వారిది.

గోపికలు మధురభక్తితో కృష్ణుణ్ణి సేవించారు. పరమపురుషు డొక్కడే. మిగిలిన ప్రపంచంలో స్త్రీలుగాని, పురుషులుగాని స్త్రీల వంటివారే అని భావించడం మధురభక్తి. పరమేశ్వరుని ప్రియునిగా భావించడం మధురభక్తి. నదులు సముద్రంలో కలియనంతవరకు విడివిడిగా వాటి వాటి ధర్మాలుంటాయి. సముద్రంలో కలిస్తే ఇది గోదావరి, ఇది కావేరి అని విడదీయగలమా? అట్లాగే కామం, క్రోధం, భయం, స్నేహం వాడిపట్లచూపిస్తే వాటిగుణాలు పోయి తన్మయభావాన్ని పొందుతాయి (౫). నామీద మనస్సు లగ్నం చేసినవారికి కామం వృద్ధిపొందదు. వేయించినగింజలు మరల ఎట్లా మొలకెత్తవో అట్లాగేనని భగవానుడే చెప్పుకొన్నాడు (౬). వారితో నృత్యంచేశాడు. అది మామూలు నృత్యమా? ఒక్కొక్క గోపికకు ఒక్కొక్క కృష్ణుడు ప్రక్కనఉన్నాడట. నారీ నారీ నడుమ

మురారీ హరికి హరికి నడుమ వయూకీ అని సముద్రాలవారు వ్రాసి నట్లున్నాడు. అప్పైన రాసలీలాసమయంలో వారిఇండ్లదగ్గర గోపికల భర్తలదగ్గర గోపికలున్నట్లుగా చూపించాడట- ఇది ఒక మానవుడు చేసేపని అంటారా? వాళ్ళఇండ్లదగ్గర గోపికలరూపంలో ఉన్నట్లు రాసలీలలో గోపికలదగ్గర ఎంతమంది గోపికలుంటే అంతమంది కృష్ణు లున్నట్లు కనబడడం ఆశ్చర్యకరం (ఇ).

ఒకవ్యక్తి ఒకేసమయంలో భిన్నభిన్నరూపాలను ధరించ గలడా అని సందేహం. యోగులకది సాధ్యం. సదాశివ బ్రహ్మేంద్ర యోగివంటి మహాత్ముల జీవితచరిత్రలు చూస్తే తెలుస్తుంది. "నిర్మాణచిత్తాన్యస్మితామాత్రాత్" అనే యోగసూత్రంవల్ల యోగి శీఘ్రంగా ప్రారబ్ధకర్మను పోగొట్టుకోనడంకోసం అనేక స్థూలశరీరా లను అనేక సూక్ష్మశరీరాలను ధరించి పోగొట్టుకుంటాడుట. ఎందు కంటే ప్రారబ్ధకర్మఅనుభవిస్తేనేగాని పోదంటారుకాబట్టి. ఇక యోగే శ్వరుడైన కృష్ణునిమాట చెప్పాలా? యోగేశ్వరుడని వ్యాసుడు వ్రాస్తాడు కాని కృష్ణుణ్ణి కామేశ్వరుడని వ్రాయలేదు. రాసలీల చేస్తున్నపుడు ముక్తపురుషునిలా ఉంటాడు. స్ఫటికంలా ఉంటాడు. ఎర్రనిపువ్వు పెడితే ఎర్రగా, పచ్చపువ్వుపెడితే పచ్చగా స్ఫటికం కనిపిస్తుందికాని స్ఫటికానికి సహజంగా ఈ రంగులున్నాయా? నిర్మలంగా ఉంటుంది. అట్లాగే కృష్ణుడు. కామవికారాలు గోపికలలో ఉండవచ్చు. కృష్ణునిలో ఉండవు. పై పోలికను గుర్తించండి. ఆయన ఈశ్వరుడుకదా! ఈశ్వరునకు అవిద్య మొ॥ ఐదుక్లేశాలుగాని, కర్మా దులుగాని ఉంటాయా?

పరభార్యలతో ఈ రాసలీల లేమిటని మనమే ప్రశ్నించడం కాదు, పరీక్షిత్తే అడిగాడు. దానికి శుకమహర్షి సమాధానం ఇట్లా చెబుతాడు. గోపికలలో, వారిభర్తలలో, అందరిలోనున్న పరమాత్మ

లీలగా మనుష్యరూపం ధరించాడు. వారిభావాలకుతగ్గట్టు వాళ్ళ మనస్సులనాకర్షించితనపై లగ్నమగునట్లుచేసి వాళ్ళను ఉద్ధరించాలనే భావంతో తనకు కామంలేకపోయినా వారితో విహరించాడు (చ). లోకంలోఉన్న ధర్మంకన్న మహాత్ములధర్మం భిన్నంగా ఉంటుంది. వారిపనుల్లో సాహసం కనిపిస్తుంది. అగ్ని అన్నింటిని దహించినా దాని కేమైనా అంటుతోందా? వాళ్లు చేశారని మనం చేయవచ్చా? ఈశ్వరుడు విషాన్ని కంఠంలో ఉంచుకున్నాడు. ఇది మనం చేయ గలమా? (ఛ). అజ్ఞానంపోయిన జీవులకు శుభాశుభకర్మ లంటవు. మామూలుజీవికి ఇవి తప్పవు. కృష్ణుడు పరమాత్మకనుక స్థూల సూక్ష్మకారణ శరీరధర్మా లంటవు. అతడు అన్నిట వ్యాపించి ఉన్నాడు. ప్రార్థింపతగినవాడు. అతని పాదారవిందాలు పట్టుకొని యోగులు ముక్తిని పొందుతున్నారని భాగవతం.

ఈ సందర్భంలో పద్మపురాణపంక్తులను శ్రీ వారణాసివారు ఉదహరించారు. ఈ సందేహం పార్వతికి కలిగింది. శివు డిట్లా సమా ధానం చెబుతాడు. జగత్తంతా ఆయన శరీరమే. అతనికన్న భిన్నంగా లేదు. గోపికలు ఆయన అవయవాలవంటి వారు, వారిని కౌగిలించుకుంటే రతిసుఖం కలుగుతుందా? అతడు ఆత్మేశ్వరుడు, జగద్భర్త. స్త్రీపురుషభేదం అతనిదృష్టిలోలేదు. లోకంలో స్త్రీని కౌగిలించుకుంటే కామసుఖం కల్గుతుందికాని, తనశరీరాన్ని తానే ముద్దుపెట్టుకుంటే రతిసుఖం కలుగుతుందా? (జ).

సంస్కృతభాగవతంలో యోగమాయాముపాశ్రితః = యోగ మాయతో కూడినవాడు, ఆత్మారామోవ్యరీరమత్ = తనయందు తాను క్రీడించెను; సాక్షాత్ మన్మథమన్మథః = మన్మథునికికూడా మన్మథుడైనవాడు మొ॥ మాటలే వాడబడ్డాయి. ఇది కామవశుడై చేసిందికాదని, ఇది కామవిజయమేనని, శృంగారకథ అనే మిషతో
ఈ

వైరాగ్యాన్ని బోధిస్తోందని శ్రీధరపండితులు భాగవతానికి వ్యాఖ్యానం చేశారు. "నిజ ప్రతిబింబంబులతోడం గ్రీడించుబాలుపోలిక రాస క్రీడ సల్పె"నని పోతనగారన్న మాటలు పరికించండి (రుషు). ఇంద్రియ స్ఖలనంబు సేయక గోపికలతో విహరించెనన్న మాటలు గుర్తించండి.

కృష్ణోపనిషత్తులో మొత్తం కృష్ణకథకు అంతరార్థం వివరింపబడింది. కృష్ణుడు - పరమాత్మ, గోపికలు - జీవాత్మలు, యశోద - ముక్తికాంత, నందుడు - పరమానందం, గోకులం - వైకుంఠం; శిశ్రుడు - మురళి, సుదాముడు - ఆత్మసంయమనం, రోహిణి - దయ, బలరాముడు - ఆదిశేషుడు, అక్రూరుడు - సత్యం, కంసుడు - కలి; చాణూరముష్టికులు - అసూయాద్వేషాలు- ఇట్లా చాలా విపులంగా ఉంది. ఈ పరమార్థంతో భావిస్తే ప్రశ్నలకు సమాధానాలకు అవకాశమే ఉండదు.

కామభావంతో వెళ్ళి కామ భావాన్ని పోగొట్టుకున్నవారు గోపికలని చెప్పాం. అసలు వారివి మామూలుశరీరాలుకావని అవి భావదేహాలని రసోల్లాసతంత్రం అంటోంది. ఈ రాసలీలప్రస్తావన అక్కడా ఉంది. శుద్ధమైన ప్రేమతో ఉన్నవే భావదేహాలు. ఇవి ముక్తజీవులకే ఉంటాయి. ఇది ఆధ్యాత్మికశిఖరం ఎక్కినవారికే లభించేది. అది గుణకర్మలకు లోనైనదీ కాదు, కేవలం నిర్గుణమూ కాదు. ఆ శరీరాలు బృందావనంలోనే ఉంటాయి. గోపికల శరీరాలు గ్రుడ్డికామంతోనూ కూడినవికావు. కేవలం కోరికాలేనివీకావు. ఇట్టి విలక్షణమైన, విశిష్టమైన దేహస్వరూపం కేవల సాధకులకు, సిద్ధులకు మాత్రమే అర్థం అవుతుందికాని సామాన్యులకు అర్థమయ్యేది కాదు.

(38) కృష్ణుడు - గోపికావస్త్రాపహరణం?

కృష్ణుడు గోవర్ధనగిరి ఎత్తినప్పుడు అతనివయస్సు ఏడెనిమిది సంవత్సరాలని భాగవతం అంటోంది. దానికి ముందు ఈ వస్త్రాపహరణం. ఆ గోపికల వయస్సు ఏడుసంవత్సరాలలోపేకదా! కనుకనే వ్యాసుడు కుమారికాః = కుమారికలని పేర్కొన్నాడు. పోతనగారు విశృంఖలంగా వ్రాశారు. వారికి నమస్కరిస్తూ తత్త్వంచూచేటపుడు సంస్కృతగ్రంథాలనే చూడాలని మనవి చేస్తున్నాను.

ఆ గోపికలు కాత్యాయనీవ్రతం, కృష్ణుడే ప్రాణనాథుడుకావాలని చేస్తున్న సమయమది. ఆ సాధనలో చిన్న పొరపాటు జరిగింది. దిగంబరంగా స్నానం చేయకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి. వారి వస్త్రాలను కృష్ణుడు అపహరించాడు. వారిచేత రెండు చేతులను పైకెత్తించునట్లుచేసి వారి తప్పునకు ప్రాయశ్చిత్తం చేయించాడు. భక్తిలో సర్వాన్నిఅర్పించడం ఉంటుంది, లజ్జను వారువిడిచిపెట్టలేక పోయారు. ఆ లజ్జకూడా పోయినప్పుడుమాత్రమే, సమర్పణభావం ఉన్నప్పుడే బ్రహ్మానుభవం కలుగుతుంది. తనకన్న ఇంకొకటి ఉందని అనుకున్నప్పుడు, అజ్ఞానం ఉన్నప్పుడు సిగ్గు కలుగుతుంది. అప్పుడే బట్టలుకట్టుకోవడం. తనశరీరాన్ని రక్షించుకోవాలనే అహంకారం ఉన్నప్పుడు వస్త్రధారణ ఉంటుంది. వాడికే చెందినవాణ్ణని భావించినప్పుడు తాను వేరు, తన దేహం వేరని భావించేవారికి తమ తమ దేహాలపై మమకారాలుండవు. పుట్టినపుడు బట్టలేదు, చచ్చినపుడు బట్టలేదు, మధ్యలో ఎందు కంటాడు బ్రహ్మజ్ఞాని. అంటే ఈ బట్ట ఒక ఆవరణం. కప్పేది. ఇది అజ్ఞానానికి గుర్తు. ఇది తొలగించడమే వస్త్రాలను దొంగిలించడం. నగ్నస్త్రీలతో కృష్ణుడు సంభోగించలేదు. పాశ్చాత్యులస్నానాలకు నగ్నవృత్యాలకు దీనికి ఏమాత్రం పోలికలేదు. కృష్ణసన్నిధిలోనే గోపికలు ఇంద్రియాలను

జయించే నిజమైనగోపిక లభ్యతాం. (గో=ఇంద్రియం) ... దిగంబరుడైన ఏసును ... అంటాడుట. ఆ మాట గోకున్న ... గ్రహించండి (ం).

ఆధారాలు

అ - ఉత్తమా గావో ... సుషుమ్నః సూర్యరశ్మిః ... సోఽపి గౌరుచ్యతే ... రశ్మయో గావం ఉచ్యంతే -
— నిరుక్తం - 2-2-?

ఆ - అహర్లీయతే యస్యాం సా

ఇ - య ఏవ సూర్యస్తపతి, ఏష ఉ ఏవ ఇంద్రః
శతపథం 4-5-9-4

ఈ - ఆదిత్యో జార ఉచ్యతే 'రాత్రేర్జరయితా'- నిరుక్తం 3-3-4

ఉ - అ=సమంతాత్, హల్యతే=రిఖ్యత ఇతి, అహల్యా=వాక్, తస్యాఃజారకః=ప్రేరకః, అహల్యా వాక్, ... గుణానాం అనంత్యాత్, వైదికస్తుతిరూపా వాక్ త్వయి జీర్యతే, జరయితేః స్తుతికర్మణః

ఊ - సహస్రాక్షమతిపశ్యంపురస్తాత్ —అథర్వవేదం (11-2-17)

ఋ :- ప్రజాపతిర్వా ఇదమాసీత్, తస్య వాక్ ద్వితీయా సీత్ తాం మిథునం సమభవత్ ...
—తాండ్య 20-14-2

ౠ - ప్రజాపతిర్వై సవితా — 8-2-10

ౡ :- యోహ్యేవ సవితా స ప్రజాపతిః — 12-3-5-1

ౡ .- ప్రజాపతిరుషసమధ్యైత్ స్వాం దుహితరం- తాండ్య 8-2-10

ఎ - ప్రజాపతిస్తావత్ ప్రజాపాలనాధికారాత్ ఆదిత్య ఏవోచ్యతే, స చ అరుణోదయ వేలాయాముషసముద్యన్నభ్యైత్, సా చ

తదాగమనా దేవోపజాయతే ఇతి తద్-దుహితృత్వేన వ్యప
దిశ్యతే, తస్యాంచారుణ కిరణాఖ్యబీజనిక్షేపాత్ స్త్రీ పురుష
యోగవదుపచారః — తంత్రవార్తికం 1-3-7

ఏ :- ఏగ్ ప్రజాపతిస్తస్మాత్ — జైమిని. ఉప. 1-33-2
వాగ్వై సరస్వతీ- కౌషీతకి 5-1, మాగపత్రజాత్మా

ఐ .- మనోవా ఆగ్రే పూర్వం వాచో యద్ధి మనసాభిగచ్ఛతి తద్వాచా
వదతి

ఒ :- సురాసురవినాశోఽభూత్ సమరస్తారకామయః

ఓ - అజోఽపి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽపిసన్
ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామ్యాత్మమాయయా

ఔ .- జన్మ కర్మ చ మే దివ్యం ఏవం యో వేత్తి తత్త్వతః
త్యక్త్వా దేహం పునర్జన్మనైతి మామేతి సోఽర్జున

అం :- తమద్భుతం బాలకమంబుజేక్షణం
చతుర్భుజం శంఖగదాద్యాయుధం
శ్రీవత్సలక్ష్మం గళశోభికౌస్తుభం
పీతాంబరం సాంద్రపయోదసౌభగం

అః .- దేవక్యాం దేవరూపిణ్యాం విష్ణుః సర్వగుహాశయః
ఆవిరాసీద్యథా ప్రాచ్యాం దిశి ఇందురివపుష్కలః -భాగవతం

క .- ఏతద్వాందర్శితం రూపం ప్రాగ్జన్మస్మరణాయ మే
నాన్యథా మద్భవం జ్ఞానం మర్త్యలింగేన జాయతే
యువాం మాం పుత్రభావేన బ్రహ్మభావేన చాసకృత్
చింతయంతౌ కృతస్నేహౌ యాస్యేథే మద్గతిం పరాం
-భాగవతం

ఖ :- శ్రీమహావిష్ణుం సచ్చిదానందలక్షణం రామచంద్రం దృష్ట్వా
సర్వాంగసుందరం మునయో వనవాసినో విస్మితా బభూవు

స్రగ్ంహాోచురో న్నవద్యమవతారాన్యగణ్యంతే ఆలింగామి భవంతమితి, భవా న్తరే కృష్ణావతారే యూయం గోపికా భూత్వా మామాలింగిథ

గ :- కామం క్రోధం భయం స్నేహ మైక్యం సౌహృదమేవ చ
నిత్యం హరౌ విదధతో యాంతి తన్మయతాం హి తే
నచైవం విస్మయః కార్యో భవతా భగవత్యజే
యోగేశ్వరేశ్వరో కృష్ణో యత ఏతద్ విముచ్యతే
- భాగవతం 10 అధ్యాయం

ఘ .- నమయ్యావేశిత ధియాం కామః కామాయ కల్పతే
భర్జితా క్వథితా ధానా ప్రాయో బీజాయ నేష్యతే

జ :- యోగేశ్వరేణ కృష్ణేన తాసాం మధ్యే ద్వయోర్ద్వయోః
ప్రవిష్టేన గృహీతానాం కంఠే స్వనికటం స్త్రియః
నాఽసూయన్ ఖలు కృష్ణాయ మోహితాస్తస్యమాయయా
మన్యమానాః స్వపార్శ్వస్థాన్ స్వాన్ స్వాన దారాన్ వ్రజౌకసః

చ - గోపీనాం తత్పతీనాం చ సర్వేషాం చాపి దేహినాం
యోఽన్తశ్చరతి సోఽధ్యక్ష ఏష క్రీడన దేహభాక్
అనుగ్రహాయ భూతానాం మానుషం దేహమాశ్రితః
భజతే తాదృశీం క్రీడాయాశ్ర్శుత్వా తత్పరో భవేత్

ఛ .- ధర్మవ్యతిక్రమోదృష్టః ఈశ్వరాణాం చ సాహసం
తేజీయసాం నదోషాయ వహ్నేః సర్వభుజో యథా
నైతత్ సమాచరేత్ జాతు మనసాఽపి హ్యనీశ్వరః
వినశ్యత్యాఽఽచరన్మౌఢ్యాత్ యథా రుద్రోఽబ్ధిజంవిషం

జ :- స్వాంగాలింగే రతిర్నస్యాదంగనాలింగనే రతిః
యస్యాంగం జగదీశస్య తస్య రాగాదయః కుతః

ఋషి - "రేమే రమేశో వ్రజసుందరీభిః యథార్భకః
స్వప్రతిబింబవిభ్రమః - భాగవతం

క్రీ - The naked soul must follow the naked Jesus

(39) కృష్ణుడు చోరుడా ?

పెరుగును మథించేటప్పుడు, గోపికలు కృష్ణునిగుణాలను గానం చేస్తూ ఉన్నారని, అది సాత్త్విక నివేదనం చేస్తున్నారని భాగవతంలో (10 వ స్కంధం) నే ఉందికదా! (అ). గోపికలు ధన్యులు. పెరుగు చిలికేటప్పుడు ఆనందబాష్పాలతో భగవానుని మధురగుణాలను గానం చేస్తున్నారు. వారికర్మ, ప్రాణము, మనస్సు భగవత్ ప్రేమలో నిమగ్నమై పోయాయి. తన ఇంటిలో పెరుగు పాలూ ఉండగా గోపికలఇంటికి వెళ్ళి వాటిని ఆరగించడం, దొంగిలించడం ఎందుకు? వారి వస్తువులను వారి ఇంటిదగ్గర తిని వారికి తృప్తికలిగించాలని కృష్ణుని ఆరాటము. లోనిది అతనికే అర్పించాలనేభావన గోపికలది. ప్రేమించాలని ఎంతో తృప్తిపరచడంకోసం ఆ చేష్ట లట్లాఉంటాయి. ఆయన స్వయంతృప్తి పొందితే జగత్తంతా తృప్తి (ఆ). లోకంలో దొంగతనం ప్రసిద్ధం. దొంగను పట్టుకోవడం. కాని దొంగతనాన్ని దొంగిలించేవాడు కృష్ణుడనే వెన్నదొంగ (ఇ). ఆయుఃపనులు మన చెవులలో ఉండి మనజ్ఞానాన్ని దొంగిలిస్తున్నాయి. పరద్రవ్యాన్ని, పరస్త్రీలను అనుభవించాలనే దొంగతనం సామాన్యమానవులలో ఉంటుంది కదా! విషయసుఖంకోసం ఇంద్రియాలు పరుగులెడుతూ ఉంటాయి కదా! ఇక మామూలుదొంగ పైకే కనబడేవాడు. కాని హృదయమనే గుహలో దాగిన వెన్నదొంగ కనబడడు, పట్టుబడడు. భక్తితోనే పట్టుకోవాలి. ఈయన పట్టుబడకపోవడమేకాక పట్టుకునే వారి నామరూపాలు లేకుండా చేస్తాడు. కృష్ణుడు నిజంగా దొంగ అయితే ఎందుకు పారిపోతావు? మాఇంట్లోనే ఉండవయ్యా యని గోపిక లంటారా?

ఆధారాలు

అ - యాదోహనేఽవహనకే మహనోపలేప ప్రేంఖేంఖనార్భరుదితో
క్షణమార్జనాదౌ
గాయంతి చైవమనురక్తధియోఽ శ్రుకంఠ్యో ధన్యావ్రజ
స్త్రియ ఉరుక్రమచిత్తయానా॥

ఆ - తస్మిన్ తుష్టే జగత్తుష్టం ప్రీణితే ప్రీణితం జగత్.

ఇ - చోరస్య చౌర్యం జగతిప్రసిద్ధం, చౌర్యస్యచౌర్యం నతు
దృష్టపూర్వమ్
చౌర్యాద్యకార్యాణి బత శ్రుతాని కృష్ణస్య ముష్ణన్తి తమాం
తమాంసి.

(40) ద్రౌపదిని పతివ్రత అనవచ్చా?

పురుషుడు పెక్కుమందిని వివాహంచేసుకోవడం అనాది నుంచి ఉంది కాని, ఒక స్త్రీ పెక్కుమందిని చేసుకోవడం ఉందా! ఉంటే ఆమె పతివ్రత అవుతుందా అని శంక. అంత భారతంలో ఒక్క ద్రౌపదితప్ప ఏ స్త్రీ పెక్కుమందిని వివాహమాడలేదు. బహు భర్తృత్వాన్ని సమర్థించే ఒక్కమంత్రంకూడా లేదు. ఇట్లా వివాహ మాడడం అన్యాయం అంటూ ద్రుపదుడు, ధృష్టద్యుమ్నుడూ వాదించారు. ఈ ఆచారం పూర్వం ఉందని ధర్మరాజు రెండుదా హరణ లిచ్చాడు. జటిలాగౌతమి ఏడుగురు ఋషులను వివాహ మాడిందని, వార్క్షి ప్రచేతసుని సోదరులను పదిమందిని వివాహ మాడిందని అంటాడు. ఇటువంటివి చాలాతక్కువఉండడంచేత ఇది ఆర్యజాతికి విరుద్ధంగా ఉన్నాయికనుక అసలు పాండవులు ఆర్య జాతికే చెందినవారుకారని కొంతమంది ప్రబుద్ధుల వాదన.

లోకంలోఉన్న ఆచారాలు కొన్ని శాస్త్రవిరుద్ధంగా ఉన్నా యని వాటిని రాజు మార్చరాదంటూ కొన్నింటిని బృహస్పతి

పేర్కొన్నట్లు స్మృతిచంద్రిక ఉదాహరించింది. ఉదా మేనమామ కూతుర్ని పెళ్లిచేసుకోవడం, భర్తపోయినస్త్రీని మఱదులు వివాహం చేసుకోవడంవంటివి కొన్నిప్రాంతాలలో ఉన్నాయని పేర్కొన్నాడు. అట్లా ఈ విషయంలోనూ సమర్థించవచ్చా? కొన్ని నీచ వర్ణాలలో తనకాలంలో ఒకస్త్రీ ఇద్దర్ని లేదా ముగ్గుర్ని పెళ్ళి చేసుకోవడం ఉందని, ఇది చాలా నీచమైన ఆచారమని భారతవ్యాఖ్యాత నీలకంఠపండితుడు పేర్కొన్నాడు. అటువంటి నీచమైన ఆచారమా ఇదికూడా?

భారతం పూర్తిగా చదివితే సందేహా లుండవు. ధర్మంవేరు, ధర్మసూక్ష్మం వేరుగా ఉంటుంది. పురుషుడు పరస్త్రీని ముట్టుకోడం తప్పు. కాని వైద్యుడు ముట్టుకోకూడని స్థలాలలోకూడా ముట్టుకొని వైద్యం చేస్తాడు. ఆ వైద్యుడే రోగం నయమయినతర్వాత ముట్టుకోవడం అధర్మం. ఒకరి ఆస్తిని చేజిక్కించుకోవడం అధర్మం. కాని కొన్నివేలమంది ప్రజలక్షేమం నిమిత్తం కొంతమంది ఆస్తులనుగ్రహించినా తప్పులేదు. ఉదా. ఒక రైలుమార్గాన్ని వేసేటప్పుడుగాని, ఒక రహదారి నిర్మించేటప్పుడుగాని మధ్యలో అడ్డం వచ్చిన పొలాలను కొద్దిగా నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం వశం చేసుకొంటుంది. ఇట్టివి ధర్మసూక్ష్మాలు. అట్లాగే ద్రౌపది విషయం ధర్మసూక్ష్మానికి చెందింది. మామూలుధర్మానికి విరుద్ధం. ఈ కథలో సందేహాలు మనకే కాదు, ఆమెతండ్రికి, ఆమె సోదరునికి కలిగాయి. వ్యాసుడు వారిసందేహాలను పటాపంచలు చేశాడు. వారుతృప్తిపడినా మనలో కొంతమందికి ఈనాటికీ తృప్తిలేదు. చిత్రంగాఉంది. గతవృత్తాంతాన్ని చెప్పి సందేహానివృత్తి చేశాడు.

గతజన్మగాథ : నాలాయని భర్తపేరు మౌద్గల్యుడు. కుష్ఠవ్యాధితో బాధపడ్డాడు. ఈమె పతిసేవ చేసింది. కాని ఏనాడూ

సంసారసుఖం లేదు ఈ సేవకు సంతోషించి వరం కోరుకొమ్మంటాడు. ఐదు మూర్తులను ధరించి, ఏకమూర్తిని ధరించి సంతోషపెట్టమని అడుగుతుంది. నాలాయనికి తృప్తి కలుగలేదు. ద్రుపదరాజునకు పుత్రివై పుట్టినప్పుడు ఐదుగురుభర్తలవల్ల తృప్తికలుగుతుందని అంటాడు. మరుజన్మలో కాశీరాజుకి పుట్టింది. భర్తకోసం తపస్సు చేస్తుంది. ఇంద్రరూపులు పతు లైదుగురు లభిస్తారని శివు డంటాడు. పతి, పతి అని ఐదుసార్లు అనడంచేత ఐదుగురని శివు డంటాడు. నేనడిగింది ఒకపతినే కదా! ఐదుగురెటని అంటుంది. ఇది దేవకార్యానికి సాధనమౌతుందని అంటాడు. తప్పనిసరియైతే ఎప్పటికప్పుడే కన్యాత్వసిద్ధి కలుగునట్లు వర మిమ్మని అడుగుతుంది. అట్లాగే అంటాడు. ఆ వెనుక ద్రుపదుని కూతురుగా పుడుతుంది. అది మామూలుజన్మ కాదు. ద్రుపదుడు ద్రోణాచార్యులను చంపడానికి ఒకయాగం చేసిన సందర్భంలో హవిస్సును గ్రహించడంకోసం భార్యను వేది దగ్గరకు తీసికొనిరమ్మంటారు ఋత్విక్కులు. ద్రుపదుని భార్య రజస్వలయైయుంది. ఆ హవిస్సును అగ్నిలో హోమం చేస్తారు. వేది మధ్యనుండి ద్రౌపది పుట్టింది. ఇట్లా పుట్టడం నమ్మిన వారికి సందేహ ముండదు. ఇది మన బుద్ధికి అందే విషయం కాదు. మన మాదిరిగానే అన్నిప్రాణులూ ఉండవు. శుక్రశోణిత సంబంధం లేకుండానే క్రిములు, కీటకాలు పుడుతున్నాయి. అనేక ఋషుల జన్మలు చిత్రాతిచిత్రంగా ఉంటాయి. ఆ భారతంలోనే పంచేంద్రోపాఖ్యానం ఉంది. ఇంద్రపదవిని పొంది, ఆ పదవినుండి విరమించిన విశ్వభుక్, భూతధామ, శిబి, శాంతి అను నలుగురు, ఇంద్రునిఅంశ కలిసి పంచేంద్రులు, పంచపాండవులుగా పుట్టినట్లు; ఒకేఒక స్వర్గలక్ష్మి భార్యగా విధింపబడినట్లు ఆమెయే కాశీరాజుకూతురుగా జన్మించినట్లున్నకథను పరికించండి. ఇట్టి కథలనుచెప్పి సందేహాన్ని

పోగొట్టడమేకాక గతజన్మల వృత్తాంతాన్ని యోగశక్తిచేత ప్రత్య క్షంగా చూపించాడు వ్యాసుడు. మార్కండేయపురాణంలో మరొక కథ ఉంది. ఒకపుడు దేవేంద్రుడు త్రిశిరస్కుణ్ణి చంపినపుడు బ్రహ్మ హత్య చుట్టుకొని ఇంద్రుని తేజస్సుపోయి యమునిలో ప్రవేశించింది. వృత్రుని చంపినపుడు వాయుదేవునిలో, అహల్యతో కూడినపుడు అశ్వినీ దేవతలలోను ప్రవేశించింది. భూభారం తగ్గడానికి ఆయా దేవతలు ఇంద్రుని తేజస్సును విడిచిపెట్టారు. అపుడు యమునివల్ల ధర్మరాజు, వాయువువల్ల భీముడు, ఇంద్రునివీర్యంచే అర్జునుడు, అశ్వినీదేవతలవల్ల నకులసహదేవులు కలిగారు. వీరంతా ఇంద్ర స్వరూపాలే అని ఆ పురాణం చెప్పింది. పై కథకు ఈ కథకు తేడా ఏమిటని మరల ప్రశ్న. ఒక్కొక్కకల్పంలో ఒక్కొక్కరీతిలో ఉం టాయి. స్థూలంగా కథలో పెద్దమార్పుండదు.

ఒక అమూల్యరత్నాన్ని తీసికొచ్చామంటే అందరూకలిసి అనుభవించండని కుంతి చెబుతుంది. తల్లిమాటను పాటించడం ధర్మంగా భావించిన కాలమది. ఆపైన ద్రౌపది ఒక్కొక్కరితో ఉన్నపుడు మిగిలినవారిని బావలుగానో, మఱదులుగానో చూసింది కాని అందర్నీ ఏకకాలంలో భర్తలుగా చూడలేదు. కనుక విమ ర్శించేవారికి ఆ మనస్తత్వపులోతులు అందుతాయా?

విజ్ఞానభిక్షుపెట్టిన భారత భాగవత రామాయణాలపై కొన్ని వందలప్రశ్నలు వేస్తూఉంటారు. తెలిసీతెలియక కొంతమంది,కుత్సిత బుద్ధితో కొంతమంది ప్రశ్నలవర్షాన్ని కురిపిస్తున్నారు. అన్నింటికీ ఇక్కడ వ్రాయడం అసాధ్యం. ఎవరు ఏ ప్రశ్న వేసినా సమాధానం శాస్త్రీయంగా చెప్పడానికి తనజీవితాన్ని ధారపోసిన ఏకైకవ్యక్తి, మహామనీషి, శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు. వారువ్రాసిన

మహాభారతతత్త్వకథనం, రామాయణతత్త్వకథనం, [illegible]
విధిగా చదవండి. సందేహాలుండవు.

(41) చెట్టుచాటునుండి రాముడు వాలిని చంపవచ్చా?

వాలివధ న్యాయమా? అన్యాయమా? అనే ప్రశ్నలు చాలాకాలంనుండి ఉన్నాయి. చెట్టుచాటునుండి వాలినిచంపడం క్షత్రియధర్మమా? ఇది [illegible] అనిపిస్తుందా?

రాముడు వాలిని చంపకముందే సుగ్రీవునకు మాట ఇస్తాడు. ఇది ముందు గమనించాలి. ఇచ్చినమాటను నిలబెట్టుకొన్నాడు రాముడు. వాలిని బాణంతో కొట్టినతరువాత వాలి రామునిసంభాషణ ఇట్లా కొనసాగుతుంది.

నువ్వు దయామయుడవని, గుణవంతుడవని, మంచివంశంలో పుట్టావని, పాపం చేయవని తెలిసి, తారా వద్దంటున్నా సుగ్రీవునితో యుద్ధంచేయడానికి వచ్చాను. కాని నువ్వు చెట్టుచాటునుండి కొట్టావు. ఈపని నీకు కీర్తిని కలిగిస్తుందా?

భార్యను అపహరించినవాణ్ణి చంపవచ్చు. సుగ్రీవునితో సఖ్యం చేశాను. మిత్రుని పని సొంతపనివంటిదే. నిన్ను చంపుతానని మాట ఇచ్చాను. ప్రతిజ్ఞాభంగం అధర్మంకాబట్టి నిన్ను శాసించడం సబబే అని రాముని జవాబు. పాపిని దండించకపోతే రాజునకు ఆపాపం చుట్టుకొంటుంది. దండింపబడినవాడు ఉత్తమలోకాలు పొందుతాడని శాస్త్రాలు చెబుతున్నాయి కనుక నీకీదండన విధించవలసివచ్చిందని జవాబు.

నీ ఊళ్ళో ఉండిగాని, నీ రాష్ట్రంలో ఉండిగాని ఈ అపరాధం చేయలేదుకదా! ఎవడు నీకీఅధికారం ఇచ్చాడని వాలి.

పర్వతాలతో వనాలతో కూడిన ఈ భూమిఅంతా ఇక్ష్వాకు వంశస్థులదే. భరతుని ఆదేశప్రకారం అధర్మపరుల్ని దండించే అధికారం మాకుందని రాముని జవాబు.

శాస్త్రానికి విరుద్ధంగా ప్రవర్తించావని అంటున్నావు. మనుష్యులకు శాస్త్రాలుకాని కోతులకు కాదు. ఇది అక్రమమని వాలి.

నువ్వన్నట్లు మృగాలకు శాస్త్రాలులేవు. కాని మామూలు మృగానివి కావు. ఏది చేయాలో ఏది చేయకూడదో నీకు తెలుసు. లోకజ్ఞానంకలిగిన నువ్వు తప్పుచేస్తే శిక్షించవచ్చని రాముడు.

చెట్టుచాటునుండి కొట్టడం ఏమిటంటావా? మేము మృగాలమని నీవే అంటున్నావు. చెట్టుచాటునుండి జంతువులను చంపడం లోకంలో ఉందికదా! అని రాముని జవాబు.

మాంసం తినేవాళ్ళు వేటలో అట్లా కొట్టవచ్చుకాని కోతుల మాంసం ఎవరైనా తింటారా? అని వాలి ప్రశ్న.

నీ మాంసం ఎవ్వరూ తినరు. కాని దుర్మార్గులను శిక్షించే ధోరణిలో క్రూరమృగాలను చంపినట్లుగా బాణంతో నిన్ను కొట్టవలసివచ్చిందని రాముడు.

సీతకోసం సుగ్రీవునితో స్నేహంచేశావు. అతనిమాట పుచ్చుకొని నన్ను పడకొట్టావు. నాతో చెప్తే నేనే సీతను తీసికొనివచ్చేవాణ్ణికదా! ఈ ఉపాయం నీకు తెలియదా? అని వాలి.

వాలి సుగ్రీవులలో వాలి బలవంతుడని రామునికి తెలుసు. కేవలం స్వార్థం నెరవేరాలంటే తిన్నగా వాలిదగ్గరకే వెళ్ళేవాడు. వాలినిగురించి ఇంతకుముందు రామునితో, కబంధుడు చెప్పకపోలేదు. ఇక్కడ సుగ్రీవుణ్ణి రక్షించడం, అధర్మాన్ని త్రుంచడం, స్వార్థం కోసం అధర్మాన్ని ఆదరించకపోవడం లక్ష్యాలు.

మరి వాలిభార్యతో ఇంతకుముందు సుగ్రీవుడు ఉండలేదా? ఇద్దరికీఉన్న తేడాను గమనించండి. సుగ్రీవుడు బ్రతికిఉండగా సుగ్రీవునిభార్యను చేపట్టినవాడు వాలి. ఒకరాక్షసునితో వాలి యుద్ధం చేస్తున్నపుడు వాలి చనిపోయాడనుకొని అతనికి తిలాంజలులు విడిచిపెట్టి తారతో ఉన్నాడు సుగ్రీవుడు. సోదరుడు చనిపోతే అతని భార్యతో ఉండడం వానరధర్మం. అది వారికి తప్పులేదు. కాని వాలిచేసింది వేరు.

ఈ సంభాషణను గమనిస్తే మనకు సందేహాలుండవు. వాలికే సందేహం పోయినట్లు రామాయణంలో ఉంది. నా సంశయాలు పోయాయి. నిన్ను పరుషంగా మాట్లాడాను. నన్ను క్షమించు రామా అని చేతులెత్తి మ్రొక్కినవాడు వాలి. వాలి నిట్లా చంపడం ఆ కథ దాటిన వెనుక కథలో ఎవ్వరూ ఆక్షేపించలేదు. రాముని చేతిలో ప్రాణాలుపోవాలని వాలి కోరినట్లుగా రామాయణంలో ఉంది. "తతోహి వధ మాకాంక్షే."

ఒకనేరస్థునికి విధించే శిక్ష ఇట్లాగే ఉంటుంది. అతనికి ఎదురుబడి చేయనక్కరలేదు. మరణశిక్షలో [illegible] డింపతగిన వాలిని ఇట్లా దండించాడు రాముడు. అసలు అవతార ప్రయోజనం ఏమిటి? కేవలం రాక్షసులను చంపడానికే [illegible] ప్రజల నడవడినికూడా సరిదిద్దడానికే. [illegible] చూపించడానికే. రఘువంశపురాజులు ప్రజలను భరించడం, [illegible] చడమే కాకుండా వారిలో వినయాన్నికూడా కలిగిస్తున్నారని కాళిదాసంటాడు (వినయాధానాత్).

(42) రాముడు శంబుకుణ్ణి చంపవచ్చా?

తపస్సుచేస్తున్న శంబుకుణ్ణి చంపడం రామునిజీవితంలో పెద్ద కళంకమని, వర్ణాశ్రమాలచట్రం ఎంతక్రూరంగా ఉందో చూడండని కొంతమంది వాదిస్తారు.

రామరాజ్యంలో ఒక బ్రాహ్మణబాలుడు అకాలమృత్యువు ను గురి అయ్యాడు. రాజు పాపాలవల్ల బట్టే పిల్లలకు అకాలమృత్యువు వస్తుందని ఆ బ్రాహ్మణుడు వాపోతాడు. కారణం ఏమిటా అని రాజాస్థానం లోని పెద్దలు ఆలోచిస్తారు. శంబుకుడనే శూద్రుడు తపస్సుచేయడమే ఈ అకాలమృత్యువుకు కారణమని నిర్ణయించారు. కృతయుగంలో బ్రాహ్మణులు, త్రేతాయుగంలో క్షత్రియుడు - బ్రాహ్మణుడు, ద్వాపరంలో వైశ్యులు, కలియుగంలో శూద్రులు తపస్సు చేస్తారని చెబుతూ శంబుకుని తపస్సు ధర్మవిరుద్ధమని తీర్పు చెప్తారు. రాముడు బయలుదేరాడు. నేను శూద్రునిగా పుట్టాను. నేను బొందితో స్వర్గాన్ని కోరుతున్నానని శంబుకు డంటాడు.

శూద్ర యోన్యాం ప్రసూతోఽస్మి శంబుకో నామ నామతః
దేవత్వం ప్రార్థయే రామ సశరీరో మహాయశః
న మిథ్యాహం వదే రామ దేవలోక జిగీషయా
శూద్రం మాం విద్ధి కాకుత్స్థ తపః ఉగ్రం సమాస్థితం

రాముడు కత్తితో అతని తల నరికాడు. దేవతలు సంతోషించారని, పుష్పవృష్టి కురిసిందని ఉత్తరకాండలో ఉంది. వరం కోరుకోమ్మంటారు. మీరు నాపట్ల ప్రసన్నులైతే ఆ బ్రాహ్మణబాలకుడు బ్రతుకుగాక, ఇదే నేకోరే వరమని రాము డంటాడు. ఏ ముహూర్తంలో ఈ శూద్రుడు చంపబడ్డాడో ఆ ముహూర్తంలోనే ఆ బ్రాహ్మణబాలుడు బ్రతికినట్లుగా ఉంది.

ముక్తికోసం ప్రయత్నించే శంబుకుణ్ణి చంపడం న్యాయమా? ముక్తికోసం కాదు చేసింది తపస్సు. బొందితో స్వర్గలోకానికి వెళ్ళాలని చేశాడు. ఇది శాస్త్రవిరుద్ధం లోకవిరుద్ధంకూడా. లోక, శాస్త్ర విరుద్ధమైన పనులుచేసేవారిని దండించకపోతే ఆపాపం రాజునకు చెందుతుందని నమ్మేయుగం అది. రాజుచేత శిక్షింపబడ్డవాడు

ఆ పాపాన్నుండి తొలగి స్వర్గానికి వెడతాడని నమ్మేకాలమది (మను స్మృతి). ఏచేత్తో శంబుకణ్ణి చంపాడో ఆచేత్తోనే బ్రాహ్మణులైన రావణకుంభకర్ణులను చంపాడు. ఆ చేతితో గుహుణ్ణి కౌగిలించుకున్నాడు. ఆచేతితోనే శబరిఇచ్చిన పండ్లను అంగీకరించాడు. ఆ చేతితోనే జటాయువుకు దహనసంస్కారం చేశాడు. శబరి, గుహుడు ఏ వర్ణాలకుచెందారో చెప్పనవసరంలేదుకదా! శంబుకుడు చేసింది ఉగ్రమైన తపస్సు. ఆపైన బొందితో స్వర్గానికి వెళ్ళాలనే కోరిక. పోనీ ఆ కోరిక ఉన్నంతమాత్రంచేత తప్పా అని అడుగుతారు. మనం చేసే వృత్తులలో ఆ వృత్తిధర్మాలకు కట్టుబడి పనిచేస్తే జీతాలిస్తారు 'గాని, కార్యాలయాలకు వెళ్ళి పరమపవిత్రమైనపని అంటూ రామకోటివ్రాస్తే ఏంచేస్తారు? ఉద్యోగం నుండి తప్పిస్తారు. అదికూడా అట్టిదే. విధ్యుక్తధర్మాన్ని నిర్వహించకపోవడం, శ్లోకంలోఉన్న 'దేవలోక జిగీష' (దేవలోకమును జయించుట) అతని పతనానికి, మరణానికి దారితీశాయి. అతడు దండింపబడి ఉత్తమగతిని పొందాడని కాళిదాసంటాడు. రాముని చేతిలో చావుదెబ్బలుతిన్న మారీచుడు కూడా రాముడు రూపెత్తినధర్మం అని కీర్తించాడు. 'రామో విగ్రహవాన్ ధర్మః'. ఆనాడు ఎవరైనా దొంగతనంచేస్తే దానికొక పరీక్ష పెట్టేవారు. సలసలాకాగే నూనెలో చేతులుపెట్టండని అనేవారు. కాలితే తప్పుచేసినట్లు, కాలకపోతే చేయనట్లు - మరి ఈనాడు ఆ పరీక్ష కుదురుతుందా? కనుక ఆకాలంవేరు. ఆ మనఃస్థితి వేరు.

(43) విష్ణువు - తులసికథ పవిత్రమైనదా ?

దేవీభాగవతంలో జలంధరునికథ ఉంది. అతడు దేవతాస్త్రీల పాతివ్రత్యాన్ని భంగంచేశాడు. స్వర్గాన్ని జయించాడు. అతని భార్యపేరు బృంద. ఆమెయే తరువాత తులసి అనేపేరుతో పిలువబడింది. పతివ్రత. ఆమెపాతివ్రత్యంవల్ల అతనిని జయించలేకపోతు

న్నారు. ఈ సమయంలో విష్ణువు, ఆమె పాతివ్రత్యాన్ని భంగం చేయడంవల్ల జలంధరునికి తేజస్సు తగ్గింది. అప్పుడతనిని జయించాడు. ఇదేమిటి? విష్ణువిట్లా చేయవచ్చా? ఒకనివల్ల కొన్నివేల మందికి అపకారం జరుగుతూఉంటే వాణ్ణి చంపినా పాపంలేదంటున్నాం. ఇట్లా చంపవచ్చని విష్ణుపురాణంలో పృథుచక్రవర్తి భూమితో అన్నాడు (అ). అదేసూత్రం ఇక్కడా వర్తిస్తుంది. అపైన జీవన్ముక్తునకు పాపపుణ్యాలంటవు. గీతావాక్యం దానికి ప్రమాణం (ఆ). భారతంలో ధర్మతత్త్వం చాలసూక్ష్మమైనదని చెప్పబడింది (ఇ). ఈమాటలు నచ్చకపోతే పైచెప్పినమాటలను గమనించండి. మానవధర్మాలు నాలుగురకాలుగా ఉంటాయి. తపస్సు, దానధర్మాలవంటివి సామాన్యధర్మాలు. పురుష, స్త్రీ, ఆశ్రమధర్మాలవంటివి విశేషధర్మాలు. ఆపత్కాలంలో ఆచరించేవి ఆపత్కాలధర్మాలు. ఉదా - కరువులో విశ్వామిత్రుడు కుక్కమాంసం తినడంవంటివి. ఇంకా కొన్ని అసాధారణధర్మాలుంటాయి. ఉదా :- వాలిని చంపుటవంటివి. క్షత్రియధర్మానికి విరుద్ధంగా కనబడినా. అట్టి అసాధారణధర్మాన్నే బృందపట్లవిష్ణువు ఆచరించాడు.

ఆధారాలు

అ :- ఏకస్మిన్ యత్ర నిధనం ప్రాపితో దుష్టకారిణి
బహూనాం భవతి క్షేమం తస్య పుణ్యప్రదే వధః. వి.పు.73శ్లో.

ఆ :- యస్యనాహంకృతో భావో బుద్ధిస్త్యనలిప్యతే
హాత్వాపి స ఇమాన్ లోకాన్ నహంతి ననిబధ్యతే

ఇ :- ధర్మస్యతత్త్వం నిహితం గుహాయాం

(44) పురాణాలు పిచ్చిప్రవసంగాలా?

అసందర్భప్రేలాపలకు ఆకరం పురాణం. తలాతోకాలేని కథలకు తరుగని ధాన్యపుగాదెలు ఇతిహాసాలు. శాస్త్రీయవిజ్ఞానానికి సం

శిద్ధ్యం. మూఢవిశ్వాసాలను పెంచే ఈ పురాణవాఙ్మయం నశించిన పుడే జాతికి ప్రగతి. ఇది కొంతమంది ఆధునికుల ధోరణి. 18 పురాణాలు, 18 ఉపపురాణాలు, కొన్నిలక్షల శ్లోకాలతో స్వాగతంపల్కుతున్నాయి. ఉన్నవస్తువును పెద్దదిగాచూపించే మైక్రోస్కోపులా, దూరంగాఉన్న వస్తువుల్ని మనకంటికి కనిపింపచేసే దుర్భిణిలాకూడా ఉంటాయి. కొన్ని అతిశయోక్తు లుండవచ్చు. అంతమాత్రంచేత ఈసడిస్తే ఏంలాభం? నేటికాలానికి, నేటిబుద్ధులకు అందని విషయాలుకూడా కొన్నికొన్ని ఋజువౌతున్నాయి. కొన్నింటిని పేర్కొంటాను.

(1) సముద్రంలో అగ్ని ఉందని, దానిని బడబాగ్ని అంటారని పురాణాలలో వింటూ ఉంటాం. సముద్రగర్భంలో ఆయిల్ ఉందని, ఇంధనవాయు వున్నట్లు నేడు ఋజువుచేస్తున్నారుకదా! జ్యోతిర్లింగాలున్న ప్రాంతాలలో నూనె, ఇంధనవాయువులు దొరక వచ్చని ఆధునికశాస్త్రజ్ఞు లూహిస్తున్నారు. (చూ 1-10-1971. భవన్స్‌జర్నల్).

(2) పర్వతాల రెక్కలను ఇంద్రుడు నరికాడని, ఇంద్రునికి భయపడి పర్వతాలు సముద్రంలో దాగాయని పురాణాలు. అమెరికాకుచెందిన నేషనల్ జియాగ్రాఫిక్ సొసైటీవారు సముద్రంలో పర్వతాలున్నట్లు ఋజువు చేశారు. ఎవరెస్టుశిఖరం 29,028 అడుగుల ఎత్తు. కాని సముద్రంలో 13,000 నుండి 18,000 అడుగుల ఎత్తుగల పర్వతా లున్నట్లు కనుగొన్నారు. మారిషస్ దగ్గర 26,069 ఎత్తుగల పర్వతపంక్తు లున్నాయట- (చూ . 1-10-1971. భవన్స్‌జర్నల్).

(3) యవనాశ్వుడు గర్భం ధరించాడని పురాణాలలో ఉంది. ఎక్కడైనా మగవాడు కనడం ఉంటుందా? అని ప్రశ్నిస్తారు. 23-8-1954 సంస్కృతపత్రికలో బిహోవలపురరాజ్యానికి చెందిన

విక్టోరియా అండరవాడా అనే రోగి, కడుపునొప్పితో బాధపడగా వైద్యులకు చూపించారు. అతనికడుపులో శిశువుందని, అన్ని అవయవాలతో ఉందని, శస్త్రచికిత్సచేసి తీసివేస్తే బిడ్డతోపాటు తండ్రి కూడా చనిపోతాడని చెప్పినట్లు వార్త ప్రకటింపబడింది.

(4) జటాయువు, సంపాతివంటి పక్షులఆకారాలు అతిశయోక్తు లంటారు. అమెరికాలో వాషింగ్టన్ జాతీయభౌగోళికసంఘంవారు 16-9-1980న ఒక పెద్ద పక్షికళేబరాన్ని అర్జెంటీనాలో కనుగొన్నారని అది రెండు రెక్కలు చాచినప్పుడు 25 అడుగులవరకూ ఉంటుందని, 77 కిలోగ్రాములు బరువుందని ప్రకటించారు. (చూ : హిందూపత్రిక 17-9-1980).

(5) చెట్లకుపూజ, చెట్లునాటడం పవిత్రమైనకార్యమని వనమహోత్సవం గురించి పురాణాలలో మాటిమాటికి హెచ్చరికలున్నాయి. ఇవి వర్షంపడడానికి, వాతావరణకాలుష్యాన్ని అడ్డుకోవడంలో సహాయంచేస్తాయని నేటివారుగుర్తించి 25 సూత్రాల ప్రణాళికలోకూడా చేర్చారు. కలకత్తా విశ్వవిద్యాలయంలో వ్యవసాయ విభాగంలో పనిచేస్తూన్న డా॥ టి. ఎం. దాసుగారు 50 సంవత్సరాలు బ్రతికే చెట్టు 18 లక్షల రూపాయల విలువగల సేవ చేస్తోందని లెక్కలు తేల్చారు.

(6) లింగం మారుట : ఇల అనేరాజు స్త్రీగా మారినట్లు భాగవతంలో, అర్జునుడు నపుంసకునిగా మారినట్లు భారతంలోను ఉంది. అల్లే నారదుడు స్త్రీగా మారి సంతానం కన్నట్లుకూడా పురాణాలు చెబుతున్నాయి. ఇట్లా జరుగుతుందా? ప్రకృతి విశేషాలు చిత్రాతిచిత్రంగా ఉంటాయి. జడలుగాడు అనే వ్యక్తి క్రమక్రమంగా ఆడదిగా మారినట్లు తాను చూసానని టి. వి. తంగవేలు ముదలియారు, (డిప్యూటీ తహసిల్దారు, పుత్తూరు) వ్రాసినట్లు

అమృత బజారుపత్రిక 5-12-1929 ప్రకటించింది. నలుగురు పిల్లలను కన్న ఒకస్త్రీ, పురుషునిగా మారినట్లు డా॥ హిర్ష్‌ఫెల్డ్ **(Dr. Hirschfeld)** కనుగొన్నట్లు లిబర్టీపత్రిక 19-10-1931 ప్రచురించింది.

(7) పదితలల రావణుడుంటాడా? రెండుతలల బిడ్డలు (28-6-1949 ఆంధ్రప్రభ) మూడు నాలుగు కండ్లతో పుట్టిన బిడ్డలు (ఆంధ్రప్రభ 5-7-1950) పుట్టినట్లు పత్రికల వార్తలు. పది తలల పిల్ల పుట్టినట్లు సంస్కృతపత్రిక 17-5-1949 ప్రకటించిందని శ్రీ వారణాసివారు పేర్కొన్నారు. నేపాల్‌కు చెందిన బఘలీ గ్రామంలో రామప్రసాదసింహుని పుత్రిక 10 ముఖాలతో పుట్టినట్లు వార్త.

(8) ఆనాటి మనుష్యులు అంతంత పొడుగ్గా ఉన్నారనడం అతిశయోక్తికదా! 20-9-1947 జన్మభూమిపత్రికలో లండన్‌లో ప్రచురింపబడినవార్త ప్రకటింపబడింది. 'అమెరికా' లో 'కొలరెడో' గుహాలలో 95 అడుగుల పొడుగుగల అస్థిపంజరాలు దొరికాయి. ఇవి సుమారు 80వేల సంవత్సరాలక్రిందట జీవించిన మనుష్యులవై ఉంటాయని వార్త.

(9) పురాణాలలో కొంతమంది వేల సంవత్సరాల వరకు జీవించారని, కొన్నివేల సంవత్సరాలు రాజ్యాలేలినట్లుంటుంది. ఈనాటి సగటువయస్సునుబట్టి చూస్తే అవి పిచ్చిమాటలలా ఉంటాయి. అంతవరకూ ఎందుకు? అలెగ్జాండర్ దండయాత్రలో 'ఆరియన్, టిసియస్' మొ॥ చరిత్రకారులుకూడా మన దేశానికి వచ్చారు. వారు భారతీయులఆరోగ్యాన్నిగూర్చి ఇట్లా వ్రాశారని శ్రీ కోట వెంకటాచలంగారు పేర్కొన్నారు. 170 సంవత్సరాల

నుంచి 200 సంవత్సరాలవరకు జీవించిన వ్యక్తు లున్నారట ఆనాడు, ఏ రోగాలు లేకుండా.

చూ:- Ancient India. Translated by J. W. Mc Crindle

(10) సప్తసముద్రాలు - ఉప్పునీటిసముద్రం ఉందికాని తెలుసు, పెరుగు సముద్రాలెక్కడైనా ఉంటాయా? వీటిని నీహారములు గుంపులుగా (Nebulae) భావిస్తే సందేహం ఉండదని శ్రీ వేలూరి శివరామశాస్త్రిగారంటున్నారు. కొల్లేటిప్రాంతం మన రాష్ట్రంలో ఉంది. ఒకప్పుడు ఉప్పగాను, ఒకప్పుడు తియ్యగాను ఉంటోంది. పెద్దపెద్ద సరస్సులను సముద్రం అని వ్యవహరిస్తున్నాం. అవి నిజంగా సముద్రాలా? సముద్రాలంత విశాలంగా ఉన్నాయనే ధోరణిలో వ్యవహరిస్తున్నాం. ఉదా - నాగార్జునసాగర్, హుసేన్ సాగర్, మిగతా దేశాలలోనిసముద్రాలకు మన పురాణసముద్రాలకు కొంతమంది అన్వయించేశారు. అట్లాగే మనద్వీపాలనుకూడా. ఈ ద్వీపాలు, సముద్రాలు ఏడురకాలైన వాతావరణపరిస్థితులకు సంకేతాలని విల్‌ఫోర్డుద్వారా ఊహించినట్లు విల్సన్‌గారు వ్రాసారు (ఆ). ఇంకా ఈవిషయంపై పరిశోధన జరగాలి. సముద్రానికి, అంతరిక్షానికి అభేదం చెప్పింది నిరుక్తమనే గ్రంథం. అంతరిక్షంలోనేకదా వాయువులుండేది. ఆ వాయుభేదాలే సముద్రాలని ఎందుకనుకోకూడదు?

(11) లోకాలు? భూలోకంలో అంతర్గతంగా మృత్యులోకం, ప్రేతలోకం, నరకలోకం, పితృలోకం ఉన్నాయి. ఇవన్నీ సూక్ష్మలోకాలు. మామూలుకంటికి కనబడనంతమాత్రాన ఇవిలేవనడం ఏం సబబు? మనలోకూడా పైకికనబడే స్థూలశరీరంకాక లోపల సూక్ష్మశరీరం, కారణశరీరం ఉన్నాయి. మనలో అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయకోశా లున్నాయి.

అవి కనబడుతున్నాయా? మనస్సు, బుద్ధి కనిపిస్తోందా? అట్లాగే సూక్ష్మలోకా లుంటాయని ఎందుకు అనుకోకూడదు?

(12) గ్రహణాలు - రాహువు? భూమియొక్క నీడ చంద్రుని మీద పడినపుడు చంద్రగ్రహణమని, చంద్రునినీడ సూర్యునిమీద పడినపుడు సూర్యగ్రహణమని అంటున్నాం. రాహువు వీటిని మ్రింగు తాడని పురాణాలంటున్నాయి. రాహువు మ్రింగుతాడా? ఋగ్వేదంలో రెండవఅష్టకంలో రాక్షసుడైన రాహువు నీడరూపంలో సూర్యుని ఆవరించియున్నాడని చెప్పబడింది (అ). అదేమాట పురాణాలలో ఉంది. భూచ్ఛాయ, చీకటి, రాహువనేపదాలు శాస్త్రాలలో ఒకే అర్థాన్నిచ్చే భిన్న భిన్నపదాలుగా ఉన్నాయి. పురాణాలలో రాహువన్నా, శాస్త్రాలలో జడమైన నీడఅన్నా ఒక్కటే. కేవలం జడమైననీడను చూస్తున్నాడు శాస్త్రజ్ఞుడు. ఆ నీడను నడిపే రాక్షసశక్తిని చూచాడు పురాణకర్త. అసలైన గ్రహణసమయంలో నీడ పర్యాకారంగా ఉంటుందని ఆధునిక శాస్త్రజ్ఞులంటున్నారు కదా! ప్రతిపదార్థానికీ ఒకశక్తి వెనకఉంటుందని భావించినవాడికి ఇందులో తప్పు కనబడదు.

(13) భూమి, 50 కోట్ల యోజనాలుందా?

భూవ్యాసం సుమారు 8వేల మైళ్ళని నేటిశాస్త్రవేత్తలు నిర్ణయించారు. కాని పురాణాలలో భూమియొక్క పరిమాణం 50 కోట్ల యోజనాలుంది. దానికి దీనికి పొంతన కుదురుతుంది. మనవాళ్ళు పరిమాణం అనిచెప్పింది భూమియొక్క ఘనఫలం అని గుర్తిస్తే చిక్కుండదు. ఒకలెక్కప్రకారం యోజనానికి సుమారు 8 మైళ్ళు. 8వేల మైళ్ళను వెయ్యియోజనాలుగా మార్చండి. ఘనఫలం ఎట్లా కడతారు? 4/3 × 22/7 × వ్యాసార్థము × వ్యాసార్థము × వ్యాసార్థము. అంటే 4/3 × 22/7 × 500 × 500 × 500 = 50 కోట్లు అయిందికదా!

ఆధారాలు

అ :- Some traces of this appear discoverable in the West, and the seven Dvipas, with their surrounding seas, may have some connection with the notion of seven climates, as Wilford has supposed - Wilson. Vishnu Purana 292 P -

ఆ - సూర్యస్వర్భానుస్తమసా ఽవిధ్యదాసురః

(45) పురాణ కథలనెట్లా అర్థంచేసుకోవాలి ?

విజ్ఞానసర్వస్వాలైన పురాణాలను పుక్కిట పురాణాలని అంటారు. ఈ విమర్శించే ప్రబుద్ధులు అగ్నిపురాణంవంటిదాన్ని చదివితే బాగుండును. ఎన్నిచదివినా పురాణం తెలియకపోతే విచక్షణుడుకాదని వాయుపురాణవాక్యం (అ). పురాణం తెలిస్తే అన్నీ తెలిసినట్లే అని నారదీయపురాణం అంటోంది (ఆ). బాగానే ఉంది. కాని ఇందులో ఉన్నవన్నీ కాకమ్మకథలు కదా! అని శంక. ఈ కథలనెట్లా అర్థంచేసుకోవాలన్నది సమస్య.

ఒక నదినుండి బయలుదేరిన పంటకాలువలు పంటలుపండే పొలాల్లో ప్రవేశించి పంటను పండిస్తున్నా మధ్యలో నీటిని త్రాగే వారికికూడా ఉపయోగిస్తున్నాయి. త్రాగేవారు ఇందుపగింజ వేసుకొని నీటిని శుద్ధిచేసుకొని త్రాగుతూ ఉంటారు. అట్లాగే మంత్రాలనే జలరాశినుండి కథలరూపంలో పంటకాలువలొచ్చాయి. విద్య అనే క్షేత్రాన్ని పొంది మోక్షమనే ఫలాన్నిస్తూ ఉంటాయని మంత్రరామాయణంలో నీలకంఠ పండితుడన్నట్లు శ్రీ వారణాసి వారు వివరించారు (ఇ). బురదనీరు త్రాగడానికి ఉపయోగించక పోయినా ఎంతబురదఉంటే అంత పొలానికి మంచిదని తెలుసు. బురదనీటిని అసహ్యించుకోవడం ఎటువంటిదో మనకర్థంకాని కథల నీసడించడంకూడా అట్టిదే.

మనలో రకరకాలమనుష్యులున్నారు. అందరికీ అన్నీ అర్థం కావు. అన్నీ అక్కర్లేదు. వారి వారి అధికారానికి తగ్గట్లుగా కథల నందిస్తూ ఉంటారు ఋషులు. వట్టి వేదాంతంచెబితే తలకెక్కదు.

వేదంలోఎన్నిఅర్థాలుంటాయో పురాణాలు అంతే. ఇందులో మూడురకాలైన భాషలుంటాయి. 1) సమాధిభాష, 2) లౌకికభాష, 3) పరకీయభాష (ఈ).

సమాధిలో ఋషులు దర్శించి లోకంలో సామాన్యజనులకు అందనివిషయాలను వర్ణించే భాష సమాధిభాష. ఇది కొన్ని సంకేతాలతో ఉంటుంది. అదే విషయాన్ని కొన్ని అలంకారాలతో అందంగా ప్రకటిస్తే అది లౌకిక భాష అవుతుంది. ఇక ధర్మాలను కేవలం చెప్తే లోకానికి విసుగు కల్గుతుంది. కొన్నికథల మిషతో ఆ సత్యాన్ని పరకీయభాషలో అందిస్తారు. సత్యం మాట్లాడుమని చెప్పడంకన్న హరిశ్చంద్రకథద్వారా అందించడం వంటిది. ఇట్టి పరకీయ భాష వేదంలోనూ ఉంది. కేనోపనిషత్తులో అగ్ని, వాయువు, మొ॥ పంచమహాభూతాలు మేముగొప్ప, మేముగొప్ప అని వాదులాడుకోవడం వంటివి. ఛాందోగ్యోపనిషత్తులో ఒక్కొక్క ఇంద్రియం గొప్పని అనుకుంటే చివరకు ప్రాణంయొక్క గొప్పదనాన్ని ఆ ఇంద్రియాలు గ్రహించినట్లు కథ. విష్ణుపురాణంలో ప్రకృతి - పురుషుడు - మహత్తు - అహంకారం - మనస్సు - కర్మేంద్రియాలు - జ్ఞానేంద్రియాలు - తన్మాత్రలు - పంచమహాభూతాలు - ఇట్లా సృష్టిప్రకరణం ఉంది. ఇదంతా సమాధిభాష. ఆ విషయాన్నే భాగవతం పురంజనోపాఖ్యానంలో చెప్పింది.

బ్రహ్మసరస్వతికథద్వారా సృష్టి ప్రకరణం చెప్పబడింది. ఇందులో కామం కేవలం సృష్టించుకోరిక అనే అర్థంలో వాడబడింది కాని కేవలం లోకంలోని కామశబ్దార్థంలో వాడబడలేదు.

వేదంలో తపస్సుద్వారా సృజించుటకు కోరిక కల్గిందని ఉంది (ఉ). ఆ తపస్సుకూడా మామూలుతపస్సు కాదు. ముండకోపనిషత్తులో అది జ్ఞానరూపమైన తపస్సని చెప్పబడింది (ఊ). బ్రహ్మను చేతన శక్తికి గుర్తుగా భావిస్తే జ్ఞానశక్తికి గుర్తుగా సరస్వతి ఉంటుంది. ఈ రెండుశక్తులు కలిసినపుడే సృష్టికార్యం.

అధి భౌతిక, అధి దైవిక, ఆధ్యాత్మికభావాలను మంత్రా లందిస్తాయి. దేవతలు దానవులు యుద్ధంచేసుకున్నట్లు కొన్ని వందల మంత్రాలలో, శ్లోకాలలో ఉంది. ప్రజాపతినుండి దేవతలు, అసురులు పుట్టారు. వారిద్దరికి స్పర్ధ. దేవసంపద కలవారికి రాక్షససంపద కలవారికి యుద్ధమని ఒక అర్థం. ఇది అధిభూతార్థం. దేవలోకంలో తమోగుణం ఎక్కువైన రాక్షసులకు, సత్త్వగుణం ఎక్కువైన దేవతలకు యుద్ధమని ఒక అర్థం. అవి రెండు చేతన శక్తులు. ఇది అధి దైవపరంగా అర్థం. ఇక మనలో మంచి మనస్సు, చెడ్డమనస్సులకు యుద్ధం. ఇది మూడవదైన అర్థం. ఇట్లా ప్రతికథకు అర్థం చెప్ప వచ్చు. అసందర్భంగా కనిపించేవాటినికూడా ఇట్లా అన్వయించ వచ్చు. ఒక కథ చూడండి. ఉదా .- రుక్మిణీకళ్యాణం :- రుక్మిణి జీవుడు. కృష్ణుడు పరమాత్మ. జీవాత్మ పరమాత్మల కలయికయే వివాహం. దీనికి అడ్డుతగిలేవాడు శిశుపాలుడు. అతడు మోహానికి గుర్తు. రుక్మిణి అన్నగారు రుక్మి. అంటే అవిద్య. రుక్మిణి తల్లిదండ్రులు భక్తిజ్ఞానాలు. ఆ భక్తిజ్ఞానాలు పైజీవాత్మ పరమాత్మలను కలపాలనుకుంటే అవిద్యయైన రుక్మిచే ప్రపంచానికి మరోపేరైన శిశుపాలునకు కట్టపెట్టాలని ప్రయత్నం. జీవుడైన రుక్మిణి తన సుకృతం చేత, కృష్ణస్మరణచేత పరమాత్మయైన కృష్ణునికటాక్షం పొంది అతనిని చేపట్టడం రుక్మిణీ కళ్యాణం (ఋ). ఇట్లాగే అన్నికథలను అర్థం చేసుకుంటే వికారంగా కనిపిస్తాయా!

ఇందులో అర్థవాదా లుంటాయి. ఒక విషయాన్ని స్తోత్రం చేయడానికి పుట్టిన కథలను అర్థవాదా లంటారు. ఇవి నిజంగా జరిగినట్లు భావించకూడదు. గోవులు సత్రయాగం చేశాయని వేదంలో ఉంది. ఎక్కడైనా పశువులు యాగం చేస్తాయా? అంటే గోవులే చేశాయి. మనం తప్పక చేయాలిసుమా! సత్రయాగం అంత గొప్పదని స్తోత్రం చేయడమే ఆ మంత్రంయొక్క తాత్పర్యం. అసలు పురాణాలే అర్థవాద లన్నారని శ్రీ కాశీభట్లవారు రాస్తున్నారు. శబ్దార్థ సర్వస్వంలో ఉందిట (ఋా). ఈ అర్థవాదాలనుబట్టికొని మొత్తం పురాణకథలు అందులో చెప్పబడిన నీతులు, సందేశాలు అన్నీ అబద్ధాలంటే ఎలా? తేలికగా అందరికి తెలియడంకోసం ఈ కథలు పుట్టాయి (ౠ).

ఒక విషయం ప్రశ్న సమాధానాల రూపంగా కథారూపంగా అందించగలిగితే వినేవాడికి అర్థం అవుతుంది. లేకపోతే తర్కశాస్త్రం మాదిరిగా జటిలంగామారి తలనొప్పి పుట్టిస్తుందని శంకర భాష్యంలో ఉంది (ౡ). ప్రతికథను చరిత్రపరంగా అంటే అన్నీ జరిగినట్లే అని అర్థం చేసుకోవద్దని, పురాణాలలో సృష్టిస్థితిలయాల గురించి చెప్పబడినవాటిని ముక్కకు ముక్క మాదిరిగా అర్థంచెప్పవద్దని శంకరులు మనలను హెచ్చరిస్తున్నారు (ఎ).

మనం ఎక్కడ పొరపాటుపడతామోనని వేదమే కొన్నిచోట్ల పరమార్థాన్ని వివరిస్తుంది. దానికి వ్యాఖ్యానకర్తలుకూడా వివరంగా చెప్పడం రివాజే. ఛాందోగ్యోపనిషత్తులో బ్రహ్మను ఒక ఎద్దుపై నెక్కినట్లుంది. ఇది పురాణాలలోని ఈశ్వరుడు - నందివాహనాన్ని గుర్తుచేస్తుంది. ఇక్కడ ఎద్దు ప్రపంచం. ఈ ఎద్దు నాలుగు పాదాలతో నడవడం ప్రపంచంయొక్క కదలికను సూచిస్తుంది. ఒక పాదం అగ్ని, ఒకటి వాయువు, ఒకటి సూర్యుడు, ఒకటి దిక్కులని

మంత్రం వివరించింది. అనంతుడైన పరబ్రహ్మము దీనిని ఎక్కి-తున్నాడంటే ఈ ప్రపంచాన్ని నడుపుతున్నాడన్నమాట.

మనలో ఉన్న మనస్సనేవాహనంమీద పరమేశ్వరుడు ఎక్కి-ఉన్నాడు. ఒకపాదం వాక్కు, ఒకటి గాలి పీల్చుట, వదలుట; ఒకటి దృష్టి, ఒకటి వినుట- ఈ వాహనం అటూ ఇటూ తిరుగుతుంది. ఇది శరీరాన్ని ఆత్మను కలుపుతోంది.

ఇంకా లోతునకువెళ్ళి చెప్పాలంటే బ్రహ్మము అనంతం, విభజించడానికి వీలులేనిది. మేలుకొనేది, కలలుకనేది, గాఢనిద్రలో మునిగేది ఈ మూడింటికి మించిన తురీయస్థితి అనే అవస్థలే నాలుగు పాదాలు. ఆత్మ నాలుగు అవస్థలలోనూ ఉందని ఎద్దుపాదాలు గుర్తుచేస్తున్నాయి. ఇవన్నీ మంత్రాలలోనే ఉన్నాయి.

ఇంకా మరొక్కకథ మనవిచేస్తాను. అత్రి అనసూయలకథ మనకు తెలిసిందేకదా! అనసూయ ఎవర్ని వివాహమాడింది? అత్రిని. ఆ పేర్లు చూడండి. ఆ పేర్లే ఆ కథలకు తాళంచెవులు. తాళంచెవు లిచ్చినా ఇనుపపెట్టె తలుపును తీయలేకపోతున్నాం. సరే కథలోకి వద్దాం. సత్త్వరజస్తమస్సులులేని (అ+త్రి = అత్రి)ని వివాహమాడింది. సరస్వతి, లక్ష్మి, పార్వతి వచ్చి భర్తలను కనుగొనలేకపోయారు. త్రిమూర్తులను పిల్లలనుగాచేసి వారికి అన్నంపెట్టింది అనసూయ. వారు గుర్తించలేదంటే పుట్టుట, పోషించుట, లయించుట అనే అవస్థలను గుర్తింపలేకపోయారన్నమాట. బ్రహ్మజ్ఞానికి జాగ్రల్ మొదలగు అవస్థలు లేవు. సామాన్యునకు ఉండవచ్చు. అట్లే అనసూయ అనే బ్రహ్మవాదిని సృష్టిస్థితిలయాలను తనఅదుపులో పెట్టినట్లుగా భావించాలి. అనసూయ దిగంబరంగా ఉండి వడ్డించాలన్నా వడ్డించింది. అసూయలేని అనసూయ, మూడుగుణాలులేని అత్రితో కలిసినపుడు పై సృష్టిస్థితిలయాలను అదుపులో పెట్టగలదనే పరమార్థాన్ని అందిస్తోందీ కథ.

అతిశయోక్తు లున్నాయనిపురాణాలను చదవడం మానకండి. ఒక స్త్రీ ముఖంయొక్క అందంచూసి చంద్రునిముఖం మాడిపోయిందని, అందువల్లనే అతడిముఖంలో మచ్చ ఏర్పడిందని ఒక కవి అన్నాడనుకోండి. ఆ మాట నెట్లా అర్థంచేసుకుంటాం? ఆమె అందంగా ఉండనేకదా! అట్లాగే పురాణపఠనంపట్లకూడా! పురాణ కథలవంటివి అన్నిమతాలలో, అన్నిదేశాలలో ఉన్నాయి.

నిత్యసత్యస్వరూపుడైన విష్ణుకథావిషయంలో అనేక అర్థవాదాలు వచ్చాయి. ఇవి లేకపోతే సామాన్యులకు భక్తి కుదరదు. ఇవి క్రమక్రమంగా నిజమని అర్థంచేసుకొన్నారని డోనాల్డు ఏ. మెకంజీగారి మాట (ఏ).

ఇందులో దేవతలుకూడా మనమాదిరిగా సంసారాలు చేస్తున్నట్లుగా ఉంటుంది. రంభాది అప్సరసలకోసం తహతహలాడడం, కీచులాటలు, దెబ్బలాటలు కనిపిస్తాయి. ఇవిచూసి వారిని ఈసడిస్తూ ఉంటాం. అసలు వారిరూపాలు మన మాదిరిగా ఉంటాయా? అథర్వవేదం సమాధానం చెప్పింది. వారికి ఎముకలతోకూడిన శరీరాలుండవని, పవిత్రులై ఉంటారని, యోగులమాదిరిగా ఉంటారని, మర్త్యావయవ ఉద్రేకం (కామం) ఉండదని, కామాగ్నిచే వారు దహింపబడరని స్పష్టంగా తేలికైనభాషలో ఉంది. స్త్రీలు లెక్కకు మిక్కిలిఉన్నా పురుషులు మోహంలో చిక్కుకోరు. వారు పుణ్యలోకాలలోనే ఉంటారు (బి). ఇంకా ఎట్లా ఉంటారు? కొన్ని శరీరాలు నీటితో, కాంతితో, వాయువుతో ఉంటాయని న్యాయదర్శనంలోని మాట (సి). వారికి ఆకలిదప్పిక లుండవు. చలి, వేడి వారిని బాధించవు. బీభత్సం, అశుభం వారిదరికి చేరదు. శోకం లేదు, ముసలితనం సున్న. దుఃఖం దరికి చేరదు. అవి తేజస్సుతో కూడినవి. అవి మన మాదిరిగా తల్లిదండ్రులనుండి పుట్టినవి కావు.

కామబాధలేదు. లోకాలను జయించాలనే మాత్సర్యం ఉండదు. లీలగా కర్మఫలాలను అనుభవించడానికి దివ్యశరీరాలతో ఉంటారని దేవదూత ముద్గలమహర్షికి చెప్పినమాటలను భారతం పేర్కొంది (ట). మరి ఇవన్నీ ఉన్నట్లు కథల్లో ఎందుకని అంటారేమో! నాటకంలో వేషంవేసేవాడు స్వభావానికి విరుద్ధంగానటించడంలేదా! సహజంగా పిరికివాడు, భీముని వేషం వేయడంలేదా! పరాక్రమం కలిగినవాడు ఉత్తరకుమారవేషం వేసి నవ్వు పుట్టించడంలేదా! ఇట్లాగే అర్థం చేసుకోవాలి.

ఇంకా ఈ కథలను జ్యోతిశ్శాస్త్రదృష్టితో చూస్తే సందేహాలుండవు. ప్రతి కథకు, ప్రతి పండుగకు ఆకాశంలోని నక్షత్రాల ఉదయాస్తమయాలతో, అవి ఉన్న ఆకారాలతో, గ్రహ గతులతో పోల్చి లోకానికి మహోపకారం చేసిన వ్యక్తి, ఏకైక వ్యక్తి, శ్రీ గోబ్బూరు వేంకటానంద రాఘవరావుగారు. వారు వ్రాసిన నక్షత్రాలు, జ్యోతిర్వేదం తప్పక చదువవలసిన పుస్తకాలు. వాటినుండి కొన్నింటినిమాత్రం పేర్కొంటాను.

శివుడు - వృషభం .- శివునకు ఎద్దు వాహనమని, ఎద్దునే ధ్వజంగా కలవాడని పురాణాలంటున్నాయి. ఈ ఎద్దు గడ్డి తినదు; నీళ్ళు త్రాగదని ఋగ్వేదంలో ఉంది (ఠ). ఆకాశంలో మేషరాశి చుక్కలు ఉదయించినతర్వాత తూర్పున ముందుగా వృషభరాశి చుక్కలు, ఆపైన మిథునరాశిచుక్కలు ఉదయిస్తాయి. మిథున మనగా పార్వతీపరమేశ్వరుల జంట - అంటే ముందు వృషభం, తరువాత మిథునం, వృషభం మిథునరాశి శిరోభాగంలో ఉంటుంది. ఇట్టి స్థితిలో వృషభం ధ్వజంగా ఉంటుంది. ఇక పడమర అస్తమించేటప్పుడు ఈ స్థానాలు తారుమారవుతాయి. అప్పుడు వృషభం క్రిందకు ఉంటుంది. అంటే వాహనంగా ఉంటుందన్నమాట.

ఇంద్రుడు - వృత్రుని కథ.

కొన్ని నక్షత్రాలు జ్యేష్ఠవైపునకు, కొన్ని నక్షత్రాలు మృగశిరవైపునకు ప్రయాణం సాగిస్తున్నాయి. జ్యేష్ఠకు అధిపతి ఇంద్రుడు. ఇతనిని అనుసరించే చుక్కలు దేవతలు. మృగశిరనే వృత్రుడనే రాక్షసుడు. ఇతనిని రాక్షసులు వెంబడిస్తారు. వీరిద్దరికి పడనట్లు కొన్ని వేదమంత్రాలలో ఉంది. వృత్రుడు ఆకాశగంగా ప్రవాహానికి అడ్డుపడి భూమిమీద వర్షం పడకుండా చేస్తాడు. అపుడు ఇంద్రుడితనిని చంపి వర్షాన్నిస్తాడు వృత్రుడుచచ్చి మరల బ్రతుకుతూ ఉంటాడు. ఇది నిత్యం జరిగేదే. సంవత్సరంలో కొంతకాలమే వర్ష ఋతువుకదా! తరువాత మరొక ఋతువు. మరల వర్ష ఋతువు. కనుకనే తిరిగి మళ్ళీ పుట్టడం. జ్యేష్ఠ నక్షత్రంలో పున్నమ ఉన్నపుడు సూర్యాస్తమానం కాగానే తూర్పున జ్యేష్ఠ ఉదయించినపుడు మృగశిర అనే వృత్రుడు అస్తమిస్తాడు. దీనినే మృగశిర ప్రవేశం అంటారు. ఈ కార్తెనుండి వర్షాలు పడుతాయి.

విష్ణుపదం - కమలంనుండి బ్రహ్మపుట్టుక?

విష్ణుపదం, ఖగోళంలో ఉత్తరంవైపున ఉంది. జ్యేష్ఠ నక్షత్రానికి మీదుగా ఉంది. ఇది ధ్రువనక్షత్రానికి సప్తఋషిమండలానికి పైనఉంటుంది. స్వాతి శ్రవణనక్షత్రాలమధ్య ఉంటుంది. స్వాతి వాయుదేవతగా కలది. ఆంజనేయుడు వాయువుయొక్క సంతానంకదా! అంటే ఈ ఆంజనేయుడు ఆయనదగ్గరే (విష్ణువు) ఉంటాడు. స్వాతికి తూర్పుభాగంలో శేషునిసంబంధం గల చుక్కలున్నాయి. స్వాతిప్రక్కన శేషుడుంటాడు. గాలి ఆహారంగా కలవాడు. విష్ణు శేషునిపై పవ్వళిస్తాడని చెప్పడం సరిపోతోంది కదా! విష్ణునాభి నుండి కమలం పుట్టిందని కథ. విష్ణుపదంపైన తెల్లనిమబ్బు వలెనిరిగా కాంతి ఉంటుంది. దానిని కమలం అన్నారు. దానినే రింగ్‌నెబ్యులా

(ring - Netula) అని పాశ్చాత్యులన్నారు. అందుండి బ్రహ్మగారు పుట్టారు. అక్కడున్న చుక్కలగుంపు వీణాకారంలో ఉండడంచేత దానిని పాశ్చాత్యులు లైరా **(Lyra)** అని పేరుపెట్టారు. అక్కడున్న నాలుగుచుక్కలు బ్రహ్మగారి నాలుగుముఖాలు. బ్రహ్మగారికి, సరస్వతికి వాహనం హంస. సరస్వతిచేతిలో వీణఉంది. దాని నుండి నాదంవస్తోందని పురాణాలు. ఆ ప్రదేశంనుండే బ్రహ్మాండమైన రొద వినిపిస్తోందని, మొత్తం ప్రపంచానికి శబ్దాన్ని వ్యాప్తి చేసేస్థానం ఆ వీణామండలంలో ఉందని జాన్‌స్కీ **(Janskey)**, షార్ప్ **(Sharp)** అనేదొరలు నిర్ణయించారుట. దీనిని వారు **Celestial Broadcasting Station** అన్నారు.

సూర్యకుటుంబం అంతా ఉత్తరపువైపునకు ప్రయాణం సాగిస్తోంది. ఆ కుటుంబంలోని వాళ్ళమే మనమంతా. భూమి సూర్యకుటుంబానికి చెందిందికదా! అంటే విష్ణుపదంవైపునకే ప్రయాణం సాగిస్తున్నాం. మనకిష్టంఉన్నా లేకపోయినా, ఏమతంవారైనా చివరకు విష్ణుపదమే గతియని జ్యోతిశ్శాస్త్రం ఋజువుచేస్తోంది.

సృష్టిక్రమం ?

సర్ జేమ్సు జీన్సుదొరగారు మిస్టీరియస్ యూనివర్స్ అనే గ్రంథంలో **Chaos, Nebula, Stars, Binary Stars, Sub-systems-** అని సృష్టిక్రమాన్ని వివరించారు. ఇది మనపురాణాలలో చెప్పబడినట్లుంది. **Chaos** అన్నది చిందరవందరస్థితి. అంటే ప్రళయం. ప్రళయంనుండి క్రొత్తగా సృష్టివస్తోందని అంటున్నాం. తరువాత తెల్లపొగవంటి దృశ్యాన్ని **Nebula** అన్నారు. ఈ తెల్ల మబ్బులు ఖగోళంలో 20 లక్షలదాకా ఉన్నట్లు లెక్కించారు. ఈ మబ్బులలో ఉత్తరాకాశంలో వీణామండలం అనబడే చుక్కల గుంపుయొక్క అడుగుభాగంలోఉన్న గుండ్రని చుక్కమబ్బు ఉంగ

రంమాదిరిగా ఉంటుంది. దానిని Ring-Nebula అంటారని ఇంతకుముందే చదువుకున్నాం. దానినే బ్రహ్మగారి పద్మాసనం అన్నారు. ఈ మబ్బులను 'నీహారేణ ప్రావృతా' అని ఋగ్వేదం వర్ణించింది. అంటే దట్టమైన పొగమంచుచేత ఆవరింపబడిందని ఋషి వర్ణించాడు. ఇంకా ప్రపంచం పుట్టడానికి కారణమైన గర్భం బ్రహ్మగారి కమలగర్భంలో ఉందని వర్ణించింది (అ౧). ఇంకా ఆకాశం నుండి వాయువు, గాలినుండి అగ్ని, అగ్నినుండి నీరు, నీటినుండి భూమి, భూమినుండి ఓషధులు, ఓషధులనుండి అన్నం, అన్నంనుండి రేతస్సు, రేతస్సునుండి జీవుడు పుట్టినట్లు వేదమంత్రాలున్నాయి.

ప్రళయంతర్వాత ఆకాశంనుండి వాయువు, వాయువునుండి అగ్ని పుట్టగా, పై చెప్పిన తెల్లమబ్బులు అగ్నిచేత వేడెక్కి గిరగిరా తిరిగి ఆ వాయుపదార్థాలు గట్టిబడి నక్షత్రాలుగా మారాయి. సూర్యాదినక్షత్రాలు, గోళాలు ఏర్పడ్డాయి. ఇటువంటి సూర్యులు పెక్కుమంది ఉన్నారని వేదం చెబుతోంది. ఈ సూర్యుడు ఒక్క క్షణానికి 12 మైళ్ళ ఉత్తరపువైపుగా ప్రయాణం సాగిస్తున్నాడని హెర్షల్ దొరగారు ఋజువుచేశారు. అంటే మనంకూడా విష్ణుపదం వైపునకే ప్రయాణంసాగిస్తున్నామని ఇంతకుముందు చెప్పాంకదా!

ఇట్లా అర్థంచేసుకోవాలి. కన్నులుండి చూడాలనే తపనఉంటే పై చెప్పినవి సరియవునో కాదో తేలుతుంది. ఆకాశంవైపునకు చూస్తారో చూడరో అని శ్రీ గొబ్బూరివారు బొమ్మలతో ప్రకటించారు. కనుక మిడిమిడిజ్ఞానంతో పురాణాలను హేళనచేయడం అజ్ఞానమేకాదు, మహాపాపం. పురాణవర్ణనలలో ఉన్నట్లే నేడు భూమి ఉందా? ఎన్నిప్రళయాలు, భూకంపాలొచ్చాయి? సరస్వతీనది ఉన్నట్లు వేదంలో, పురాణాలలో ఉంది. నేడు నిపించదు. ఎప్పుడో సముద్రంఉన్న ప్రాంతం నేడు హిమాలయంగా మారిందని శాస్త్ర

జ్ఞులు చెబుతున్నారు. ఈనాటి సహారాఎడారి ఒకనాడు సముద్రమని తేల్చారు. ఇట్లా ఎన్నెన్నిమార్పులు జరిగాయో ఎవరికి తెలుసు? కొన్నికోట్ల సంవత్సరాల చరిత్రను చేర్చుకున్నవి పురాణాలు. ఎంత మనబుద్ధికి అందుతుంది? అందనిది అబద్ధం అంటే ఎలా?

పురాణకథలను కొంతవరకు అర్థవాదాలుగా గ్రహించి అవి మనకందించే సత్యాలను ఒంటబట్టించుకోవడం ప్రధానకర్తవ్యం. అసందర్భంగా ఉన్న వాటిని జ్యోతిశ్శాస్త్రపరంగానో, వేదాంతపరంగానో అర్థంచేసుకోవాలని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

ఆధారాలు

అ - యో విద్యాచ్చతురో వేదాన్ సాంగోపనిషదో ద్విజః
నచేత్ పురాణం సంవిద్యాన్నైవ స స్యాద్ విచక్షణః
— వాయు. 1-1-180

ఆ - యస్మిన్ జ్ఞాతే భవేద్ జ్ఞాతం వాఙ్మయం సచరాచరం.
— నారదీయపురాణం 1-92-21

ఇ - మంత్రబ్రాహ్మణాత్మకశాఖాకుల్యా విద్యాకేదారమాగతా
మోక్షస్య చ ప్రసూర్మధ్యే పీయతే కర్మమార్గగైః

ఈ - సమాధిభాషా ప్రథమా లౌకికీతి తథాఽపరా
తృతీయా పరకీయేతి శాస్త్రభాషా త్రిధా స్మృతా.

ఉ - స తపస్తప్త్వా మైథునమైచ్ఛత్.

ఊ - తస్య జ్ఞానమయం తపః.

ఋ - శ్రీ ఆదిభట్ల నారాయణదాసుగారి వివరణ

ౠ - పురాకల్ప ఇతిహాసః పురాణమిత్యాదయోప్యర్థవాదవిశేషాః

ౡ - సుఖావబోధార్థే ఆఖ్యాయికా లోకవత్

ౡా - పూర్వపక్షసిద్ధాంత ఆఖ్యాయికారూపేణ సమర్థ్యమానో
అర్థః శ్రోతుః చిత్తవశమేతి, విపర్యయే హి తర్కశాస్త్ర

వత్ కేవలం అర్థానుగమవాక్యైః సమర్థ్యమానో దుర్వి
జ్ఞేయః స్యాత్

౭ - ఇతిహాసపురాణమపి మంత్రార్థవాదమూలత్వాత్ వ్యాఖ్యానేన మార్గేణ సంభావనీయాత్ స్వవేదాంతేన ఉత్పత్తిస్థితి లయాదికల్పనా నతత్ ప్రత్యయకారణాను

౮ :- Many myths have collected round Vishnu, originally a purely abstract deity, because the faith which he represents had to be imparted to the masses in parables These parables were, ofcourse given literal interpretation by the people.

౯ - అనస్థాః పూతాః పవనేన శుద్ధాః, శుచయశ్శుచమపియంతి లోకం, నైషాం శిశ్నం ప్రదహాతి జాతవేదాః స్వర్గే లోకే బహుస్త్రైణమేషాం

౧౦ - అప్య తైజస వాయవ్యాని లోకాంతరే శరీరాణి

౧౧ - న క్షుత్పిపాసే న గ్లానిః న శీతోష్ణే భయం తథా
బీభత్సమశుభం వాపి తత్ర కించిత్ న విద్యతే
న శోకో న జరా తత్ర నాయాసపరిదేవనే
తైజసాని శరీరాణి భవంత్యత్రోపపద్యతామ్
కర్మజాన్యేవ మాద్గల్య న మాతృపితృజాన్యుత
న తేషాం స్త్రీకృతస్తాపో న లోకైశ్వర్యమత్సరః
న వర్తయంత్యాహుతిభిః తేనాప్యమృతభోజనాః
తథా దివ్యశరీరాస్తే ....

౧౨ - నస్మైతృణం నోదకం — ఋగ్వేదం 10-102

౧౩ :- అజస్యనాభావధ్యేకమర్పితం, యస్మిన్ విశ్వానిభువనానితస్థుః
— ఋగ్వేదం 10-82-6

(48) ఆర్యులు ఇక్కడివారు కారా ?

చరిత్ర చదివేవారికి, పరిశోధన చేసేవారికి ఒక మనవి. చరిత్రకు శ్రీకారం చుట్టినవారు తెల్లదొరలు. వారికి జేజేలు. వారి భాషలోనే ఒక సామెత ఉంది. ఒక దేశాన్ని నాశనంచేయాలంటే ఆ దేశచరిత్రను నాశనం చేయండి (అ). ఇది ఒంటబట్టినవారు కాబట్టి రకరకాల వక్రభాష్యా లందించారు. వేదాలను ఆంగ్లభాషలోకి అనువదించిన మేక్స్‌ముల్లర్ అసలురూపాన్ని గుర్తిస్తారా! ఆ దొర మనలను పొగడకపోలేదు. 1866లో తనభార్యకు ఉత్తరం వ్రాస్తూ ఇట్లా అంటాడు. ఈ ఋగ్వేద అనువాదం భారతదేశ భవిష్యత్తుని నిర్ణయిస్తుంది. ఇది భారతీయులకు వేరువంటిది. దీని నిజరూపం బట్టబయలుచేస్తే మూడువేల సంవత్సరాల చరిత్రను పెకలించడం సులభం (ఆ). వారి మాటలు వీరసావర్కర్ వ్రాసిన 1857 స్వాతంత్ర్యసంగ్రామచరిత్రలో ఉన్నాయి. చూడండి. ఆర్యపదానికి బదులుగా బ్రాహ్మణపదం వాడి, హిందూమతాన్ని బ్రాహ్మణమతం అని, ఆర్య, బ్రాహ్మణ, సంస్కృత, ఉత్తరదేశప్రాంతాలను ఒక దండలోగ్రుచ్చి నేటి ఆర్య ద్రావిడ కలహాలకు బీజాలువేసిన ఘనత శ్రీశ్రీశ్రీ కాల్డ్వెల్‌దొరగారికే దక్కిందని శ్రీ కె. ఎ. నీలకంఠశాస్త్రిగారి మాట (ఇ). ఈ దొరతోబాటు రిస్లే, హెరాస్‌దొరలు వంతపాటపాడారు. 1606లో రాబర్ట్‌డినోబిలి, బైబిల్‌ని యజుర్వేదమని భ్రమింపచేశాడు. ఇలియడ్ గ్రంథానికి రామాయణం అనుకరణ అని వెబర్ అంటాడు. యవనిక అను పదాన్ని ఆధారంచేసుకొని భారతీయులు నాటకాన్ని గ్రీకుదేశం నుండి ఎరువుతెచ్చుకొన్నారని వారే బుకాయించారు. ఇక లారిమర్‌దొర బైబిల్‌ను గీత అనుకరించిందని అంటాడు. మెగస్తనీసు చాణక్యునిగురించి వ్రాయలేదుకనుక చాణక్యుడు, కల్పితవ్యక్తియని,

పాణిని కాలంలో వ్రాయడం చేతకాదని బల్టోదొరగారి మాట. 1857 సంగ్రామాన్ని సిపాయిలతిరుగుబాటని వ్రాసినవాళ్ళు లేకపో లేదు. కొంతమంది సముద్రగుప్తుణ్ణి చంద్రగుప్తుణ్ణి కలిపేశారు. రామాయణంలో బుద్ధునిప్రస్తావన ఉంది కనుక గౌతమబుద్ధుని తర్వాత రామాయణం వ్రాయబడిందని మరొక మహానుభావుడు. బౌద్ధగ్రంథాలలో 25మంది బుద్ధు లున్నారు. చివరివాడుమాత్రమే గౌతమబుద్ధుడంటే పిచ్చిమాట అన్నారు. ఇంకా వారి ధోరణి –

మన సంస్కృతిని ఎవరు బాగా తిడతారో వారికి జాన్ మూయిర్ 200 పౌన్లు ఇస్తానని ప్రకటించాడుట. ప్రొఫెసర్ హెమన్ విల్సన్‌దొర ముందుకొచ్చి 'The religions and Philosophical systems of Hindus' అనే పుస్తకం వ్రాసి పడేశాడు. మోనియర్ విలియమ్సుదొర హిందువులను క్రైస్తవులుగా మార్చడానికి వేదాలను ఇంగ్లీషులోకి అనువదించడం ఏకైక మార్గమని అన్నాడు (ఈ). ఈ ఉద్దేశ్యాలను గమనించకుండా వాళ్ళకు తందానతాన పాడిన కీర్తి మన చరిత్రకారులకు దక్కింది. సరే అసలు విషయం:-

ఆర్యు లెక్కడినుండో వచ్చారనడానికి మూలం ఏమిటి? నువ్వు (ఆర్యుడు) మొన్న వచ్చావు. నిన్న మహమ్మదీయుడొచ్చాడు. నేడు నేను (తెల్లదొర) వచ్చాను. బలంకలవాడిది రాజ్యం. ఆ ధోరణిలో ఉత్తరధ్రువఖండంనుండో, మధ్యఏషియా ప్రాంతంనుండో లేదా మధ్యయూరప్‌ఖండంనుండో వచ్చారనే వాదాలు బయలుదేరాయి. కొంతమంది చరిత్రకారులు (దొరలు) ఆర్యులు ఇక్కడివారేనని సమర్థించినవారు లేకపోలేదు.

ఋగ్వేదంలో ఆర్య అనే పదం 40 సార్లు వాడబడింది. జాతి వాచకంగా వాడబడలేదు. ఆర్యుడంటే సాధువని, సభ్యతకలవాడని, అందరూ సమీపించడానికి వీలుగా ఉండేవాడని యాస్కుడు నిరు

స్త్రంలో వ్రాసిన మాట. ఈశ్వరపుత్రు డన్నాడు. అట్లే విద్యారణ్య స్వామికూడ (ఉ). ఎవర్ని చారిత్రకులు, అనార్యులన్నారో వారి పట్ల ఆర్యశబ్దం, ఎవర్ని ఆర్యులన్నారో వారిపట్ల అనార్యశబ్దం రామాయణంలో వాడబడింది. సీత తనను నిందించుకుంటూ అనార్య నంటుంది (మమ హేతోరనార్యాయాః). సీతరాక్షసస్త్రీలను ఆర్య అని సంబోధిస్తుంది (ఆర్యాఃఖాదత మాం) రావణుడు బ్రాహ్మణుడైనట్లు రామాయణంలోనే ఉందికదా! ఉత్తరదేశం వారు ఆర్యులని, దక్షిణదేశంవారు ద్రావిడులనేమాటలు కుదురు తాయా?

ఆర్యులు తెలుపని, దస్యులు నలుపని చారిత్రకుల వాదన. కాని ఆర్యులుకూడా నలుపని పేర్కొనబడ్డారు. కణ్వుడు నలుపని ఋగ్వేదంలో పదవమండలంలో ఉంది. మా సంతానము పిశంగ వర్ణముతో పుట్టుగాక (2-3-9) అనేప్రార్థనలున్నాయి. పిశంగవర్ణం తెలుపుకాదుకదా! వసిష్ఠులు తెల్లగా వర్ణింపబడ్డారు (7-33-1). 'కృష్ణయోనిదస్యులు' అని వేదంలో ఉండడాన్నిబట్టి మొత్తం అంతా నల్లనివారని చెబుతామా? ఒక్క కుటుంబం నల్లగా ఉండవచ్చు. నెహ్రూగారు తెల్లగా ఉన్నంతమాత్రాన మొత్తం భారతీయులంతా తెల్లగా ఉన్నారని అంటామా? కాబట్టి రంగునుబట్టి నిర్ణయించలేం.

ఆర్యులకు దస్యులకు యుద్ధంజరిగినట్లు వర్ణనలున్నాయికనుక రెండు భిన్నమైన జాతులని ఒకసిద్ధాంతం. దస్యుడంటే వేదకర్మలను నాశనంచేసేవారని యాస్కుడంగా, వ్రతాలు చేయనివారని, దొంగ లని, వేదకర్మలు చేసేవారిని బాధించేవారని, అమానుషులని విద్యా రణ్య స్వామివా రన్నారు (ఊ). కాని వీరు నల్లనివారని, ఇంద్రుడు వీరిని నాశనం చేశాడని తెల్లదొరల వాదన. ఇంద్రుడు మానవుల నిమిత్తమై దస్యులను చంపుచున్నాడని (1.13.18) ఉండడంచేత

వీళ్ళను మానవాతీతులుగానో, మానవులకు శత్రువులుగానో భావించి చంపినట్లు అర్థం చెప్పాలి. ఆర్యులు దండయాత్రలుచేసి ఇక్కడకు వచ్చినవారైతే దస్యులను ఇక్కడ ఉన్నవారిగా పేర్కొన్నారా? దస్యులే పైనుండి వచ్చారని ఆర్యులు వారిని తరిమికొట్టారని ఎందుకనుకోకూడదు? ఆర్యునినుండి దస్యుని విభజింపుమని ఋగ్వేదంలో ఒక ప్రార్థన ఉంది (10-86-19). అంటే దస్యులు, ఆర్యులు కలిసిఉన్నపుడు, ఒకటిగా ఉన్నపుడు, ఒకటిగానే కనపడినపుడు విడదీయడం అనేమాట వస్తుంది. నీగ్రోలు వేరు, తెల్లవారు వేరు. అట్టిచోట్ల ప్రస్ఫుటంగా కన్పిస్తున్నపుడు విడదీయడంఉంటుందా? దస్యుపదం నియమం లేనివాడని అర్థంచెప్పకుండా కొన్ని జాతులుగా పేర్కొన్నాడు గ్రిఫిత్ దొరగారు. ఆర్యదస్యుశబ్దాలు వారి వారి శీలాన్ని చెబుతున్నాయిగాని జాతులని కాదు.

ఆర్యుల జన్మభూమి ఇక్కడే అని అనేక ఆధారాలున్నాయి. సప్తసింధువులను ప్రవహింపచేశాను. ఇది దేవతలచే నిర్మింపబడిన రాజ్యం. దీనిని యజ్ఞంచేసే ఆర్యులకిచ్చానని ఋగ్వేదమంత్రాలు (ఋ). గంగ, యమున, సరస్వతి, శతద్రు (సట్లజ్) పరుష్ణి (రావీ నది) చంద్రభాగ (చీనాబు) సింధు—ఈ నదులు ప్రవహించే దేశం సప్తసింధుదేశం అంటారు. ఈమాటలు తమవాదానికి అడ్డువస్తాయని తిలక్ గారు ఇవి దేవలోకపునదులని పేర్కొన్నారు. ఓ సరస్వతి, మాకు ధనాన్ని ఇయ్యి. ప్రవాహంచే మమ్మల్ని బాధపెట్టవద్దు. మిత్రునిమాదిరిగా సహాయంచేయవమ్మా, నిన్నువదలి ఇతరదేశాలకు పోకుండా ఉందుముగాక (ఋ) అనే ప్రార్థన లెందుకున్నట్లు? సరస్వతీ దృషద్వతీనదుల మధ్యదేశం దేవతలచే నిర్మింపబడ్డది. తూర్పుసముద్రంనుండి పడమటిసముద్రంవరకు హిమాలయాలనుండి వింధ్యపర్వతాలవరకున్న దేశం ఆర్యావర్తం అని మనువంటాడు.

(2-17) దీనికే యజ్ఞియదేశం అన్నాడు. ఆర్యులు మరల మరల పుట్టే దేశం ఆర్యావర్తం అని కుల్లూకభట్టు వ్యాఖ్యానించాడు. వీటికి భిన్నమైన దేశాలను మ్లేచ్ఛదేశాలన్నాడు. మిగతా దేశాలనుండే కనుక మనం వస్తే అవి మ్లేచ్ఛదేశాలవుతాయికదా! జన్మభూమిని మ్లేచ్ఛదేశం అని ఎవరైనా పిలుస్తారా?

మానవజాతిలో మొదట దేవికానదీప్రాంతంలో బ్రాహ్మణుడు సృష్టింపబడ్డాడని మహాభారతంలో అరణ్యపర్వంలో ఉంది. (తీర్థయాత్రాపర్వం 82-102) శ్లోకంలో (ౠ). కాశ్మీరదేశంలో వితస్తా (ఝీలం) నదికి దగ్గరగా దేవకీనది ఉంది. వితస్త సింధునదిలో ఒకశాఖ. ఆ సింధుశబ్దంనుండే హిందూపదం వచ్చిందంటున్నారుకదా! ఇక హిందువుల జన్మభూమి దేవికానదికాక మరేమవుతుంది? దేవతలయొక్క దేవయజ్ఞస్థానము కురుక్షేత్రమని శతపథ బ్రాహ్మణవచనం (ఌ). కురుక్షేత్రం దేవతలయొక్క దేవయజ్ఞస్థానమని, సమస్తజీవులకు పుట్టుకస్థలమని జాబాలోపనిషత్తు (ఎ). సృష్టిలో పూర్ణపురుషులు ఆర్యులు ఉండేదే ఆర్యావర్తమని శాస్త్రాలు చెబుతున్నాయి (ఏ).

కురుక్షేత్రం, దేవతలకు యజ్ఞవేదిగా ఉన్నట్లు తైత్తిరీయ బ్రాహ్మణం అంటోంది (5-1-1) (ఐ).

ఇక్కడనుండి అనేకులు మిగతా ప్రాంతాలకు వలసవెళ్ళినట్లు నిదర్శనాలున్నాయి. బ్రాహ్మణకర్మలను విడిచిపెట్టి, బ్రాహ్మణ సహవాసాన్ని విడిచిపెట్టినవారు, బహిష్కరింపబడినవారు దస్యులని పిలువబడ్డారని మనుస్మృతి (10-45). ఈ ఆచారాలనుండి భ్రష్టులైన క్షత్రియులే శకులుగా, యవనులుగా మారినట్లు అనుశాసనపర్వం (ఒ). ఆర్యులు పశ్చిమదేశంనుండి రాలేదు. ఆర్యవంశాలనుండే పశ్చిమదేశాలలో ఉన్న జాతులుపుట్టినట్లున్నాయి. ఉత్తరంనుండి

గాని, ఉత్తర - పశ్చిమంనుండిగాని ఆర్యులు రాలేదు. కారణం ఏమిటంటే ఆర్యమైనజాతితో సమానమైనజాతి ఆ ప్రాంతాలలో కనబడడంలేదని మూరియిన్ విద్వాంసునిమాట. (Sanskrit Text లో). ఐతరేయబ్రాహ్మణంలో సుదాసుడనే రాజు సముద్రం చేత చుట్టబడిన భూమిని జయించినట్లుంది. ఎల్ఫిన్‌స్టన్ దొరగారు పారశీక దేశంలో కొంతభాగం ప్రాచీన హిందువుల చేతుల్లో ఉందని వ్రాశారు. ముస్లిములు ఆక్రమించినప్పుడు మధ్యఆసియాలో అనేక ప్రాంతాలలో ప్రాచీన హిందువులు పాలించినట్లు కర్నల్‌టాడ్ వ్రాశాడు. వెబర్ దొర ఇండియన్ లిటరేచర్ పుస్తకంలో గ్రీకు, రోము జాతులతో ప్రాచీన హిందువులు సంబంధాలు పెట్టుకొన్నట్లు వ్రాశాడు. హిందూ భవనాలలో గ్రీకుస్త్రీలు దాసీలుగా ఉన్నట్లు చరిత్ర పుస్తకాలలో ఉంది. ఇట్లా ఆధిపత్యాన్ని చూపించింది ఆర్యజాతి.

Homer and Rama అనే పుస్తకంలో క్రీస్తుకు పూర్వమే రామకృష్ణావతారాలు మెడిటెరేనియన్ ప్రాంతంలో ప్రసిద్ధి పొందినట్లు గ్రీసు, ఆసియామైనర్, ఈజిప్టుదేశాలవారు అవతారాలను పూజించినట్లు సనాతనిస్టుపత్రిక వెల్లడించింది (6-2-30). ఎనిమిదివేల సంవత్సరాలనాటి ఈజిప్టుదేశీయులు త్రిమూర్తులను ఆరాధించినట్లు అనేక ఉదాహరణలను పేర్కొన్నది ఆ పత్రిక (17-2-31). మన వాళ్ళు ఇతరదేశాలకు సముద్రయానంద్వారా వెళ్ళేవారు. వారికి నావ లున్నట్లు, అప్పుడు సముద్రయానం ఉన్నట్లుమంత్రం ఉంది (ఓ). ఋగ్వేదంలో నాల్గవమండలంలో 55వ సూక్తంలో ధన లోభంవల్ల వ్యాపారస్థులు సముద్రయానం చేసినట్లుంది.

వేదంలో కొన్ని నెలలు పగలు, కొన్ని నెలలు రాత్రి ఉన్నట్లు వర్ణింపబడిందని, ఈ పరిస్థితి ధ్రువప్రాంతంలోతప్ప ఇంకెక్కడా

ఉండదని వాదం. కాని ఆర్యులు ఈ ప్రాంతంనుండి వెళ్ళి ఆ వర్ణనలు చేశారని ఎందుకనుకోకూడదు? లేదా మరోమాట. నెహ్రూగారుకూడా తమగ్రంథంలో ఉత్తరధ్రువం ఒకప్పుడు హిమాలయ ప్రాంతంలో ఉండేదని వ్రాశారు. కాని తరువాత ముద్రణలలో ఆ విషయాన్ని ప్రకటించలేదు. ధ్రువం కదలుతోందని శాస్త్రజ్ఞులు అంగీకరిస్తున్నారు. కొన్ని కోట్ల సంవత్సరాలవెనుక అది ఇక్కడ ఉండేదని ఎందుకు భావించకూడదు?

ఈ ఆర్యావర్తం మనుష్యసంచారానికి అనువుగా లేదని, అపుడు ధ్రువఖండం తగినంత చలి, వేడి కలిగిఉండేదని అక్కడినుండి ఆర్యులు వచ్చారని తిలక్‌గారి సిద్ధాంతం. కాని చాలా ప్రాచీనకాలంలో ఇండియాలో తగినంత వేడి ఉన్నట్లు అనేక నిదర్శనా లున్నాయి (చూ : **Manual of Geology**). ఉత్తరంనుండి దక్షిణానికిగాక, తూర్పునుండి పడమరకు మానవజాతి వెళ్ళినట్లు నిదర్శనా లున్నాయని బ్రిటిష్‌వారి విజ్ఞాన సర్వస్వంలో ఉంది (ఓ).

ఆర్యులు, ఈ దేశాన్ని దండెత్తి ఇక్కడివారిని లొంగదీసికొన్నట్లు లేదు. విజయం సాధిస్తే ఒక్కమాటైనా తమ పుస్తకాలలో (వేదాలలో) వ్రాసుకోనియుండరా యని ఎక్కడనుండో వచ్చారనే వాదాన్ని కర్జన్ గట్టిగా ఖండించాడు (**J. R. A. S. Vol. XVI**)

సంస్కృతభాషా ప్రాచీనతనుబట్టిచూసినా మానవజాతి కిది పుట్టుకస్థల మని తెలుస్తుందని కర్జన్ అంటాడు. (**Journal of R. A. S. of G. B. & Vol. XVI**). కెండు, సంస్కృతభాషలు పుట్టినచోట ఆర్యులు తప్పక ఉంటారని ప్రొఫెసరు హోఫర్‌దొరగారి మాట (చూ : **Origin of Aryans P-39**).

ఇక సోమశబ్దము పాశ్చాత్యభాషలలో లేదని తిలక్‌గారే అంగీకరించారు. (Arctic Home of Vedas P-2(5) ఈ సోమ లత ముంజవంత ప్రాంతాలలో దొరుకుతుందని ఋగ్వేదంలో (10-34-1) ఉంది. ఇది హిమాలయపర్వతంయొక్క లోపలిభాగంలో ఉందని మహాభారతం అంటోంది (14-8-1). సోమాన్ని సింధునది తల్లిగా కలిగినదని వేదం (సింధుమాతరం). సోమలత ఇక్కడే దొరుకుతుంది.

Manual of Geology వ్రాసిన ప్రొఫెసర్ డానా మాటలు విన్నా, India in Greece (P-26) వ్రాసిన పోకాక్‌గారి మాటలు చదివినా, మానవజాతికి ఊయల, విజ్ఞానానికి మొదటి రంగస్థలం ఎక్కడైనా ఉందంటే అది హిందూదేశమే అనే క్రూయిసర్ మాటలు విన్నా (Cradle of human race) యోనిందేవకృతం వంటి మంత్రాలను అర్థంచేసుకున్నా, యాస్కుడు, విద్యారణ్య స్వామివంటి ప్రాచీన వ్యాఖ్యానకర్తల మాటలను పట్టించుకున్నా, ఏమాత్రం జాతీయఅభిమానముఉన్నా, మనుస్మృతి, భారతంవంటి గ్రంథాలపై పూజ్యభావం ప్రకటించినా సంస్కృతభాషా ప్రాచీన తను గుర్తించినా ఆర్యులు ఎక్కడివారో కాదు, ఇక్కడివారే అని స్పష్టంగా తేలుతుంది.

ఆధారం :— ఆర్గనైజర్, ఈ దిగువ పుస్తకాలు

(వివరాలకు పావగీ వ్రాసిన Aryavartic Home గాని, లేదా అచ్యుతుని వేంకటాచలపతిరావుగారి వేదభూమినిగాని తప్పక చదవండి).

ఆ ధా రా లు

ఆ :- If you want to destroy a nation destroy its history.

అ :- Translation of the Rigveda will hereafter tell a great extent on the fate of India and on the growth of millions of souls in that country. It is the root of their religion and to show what the root is, I feel surer is the only way of uprooting all that has sprung from it during the last three thousand years - Life and Letters of Max-Muller.

ఇ - It is worth while noting, that Caldwell's use of the word Brahmins as synonymous with 'Aryan' in his scientific work may be said to provide basis in modern times for the facile identification of Arya, Brahmana, Sanskrit and North which has been at the root of much current social and political troubles.

— Sri K A. Lilakantha Sastri, cultural Contacts between Aryans and Dravidians P, 20-21

ఈ :- That the special object of his (Bonden's) munificent bequest was to promote the translation of the scriptures into English, so as to enable our Countrymen to proceed in the Conversion of the natives of India to the Chiristion Religion.

— Sanskrit English Dictionary- Introduction- Mr. Monier Williams.

ఉ :- అర్యః ఈశ్వరః పుత్రః-నిరుక్తం; అర్యం అరణీయం సర్వైర్గంతవ్యం - విద్యారణ్యము

ఊ :- దస్యుః=ఉపదాసయతికర్మాణి, దస్యుం = అవ్రతం, దస్యుం చోరంవృత్రం, దస్యవః = అనుష్ఠాతౄణాముపక్షయితారః శత్రవః, అకర్మాదస్యుః = అన్యవ్రతోమానుషః

ఋ :- అవాసృజస్సర్తవే సప్తసింధూన్. -ఋ.వే.1-32-12

యోనిం దేవకృతం " 3-33-4

అహంభూమిమదదామార్యాయ... దాశుషేమర్త్యాయ"4-26-2

ఋ:- సరస్వత్యభినోనేమి వస్యోమాపస్ఫరీః పయసామాన ఆధక్
జుషస్వన స్సఖ్యా వేశ్యా చ మాత్వత్ క్షేత్రాణ్యరణ్యానిగన్మ.
ఋక్. 6-61-14

ౠ :- అథగచ్ఛేత రాజేంద్ర దేవికాం లోకవిశ్రుతాం
ప్రసూతిర్యత్ర విప్రాణాం శ్రూయతే భరతర్షభ.

ఌ :- తేషాం కురుక్షేత్రం దేవయజనమాస తస్మాదాహుఃకురు
క్షేత్రం దేవానాం దేవయజనం.

ఎ :- యదను కురుక్షేత్రం దేవానాం దేవయజనం సర్వేషాం
భూతానాం బ్రహ్మసదనం.

ఏ :- ఆర్యా శ్రేష్ఠా ఆవర్తంతే పుణ్యభూమిత్వేన వసంత్యత్ర ఇతి
ఆర్యావర్తః

ఐ :- దేవావై సత్రమాసత . . తేషాం కురుక్షేత్రే వేదిరాసీత్

ఒ :- శకయవనకాంభోజాస్తాస్తాః క్షత్రియజాతయః
వృషలత్వం పరిగతా బ్రాహ్మణానామదర్శనాత్

ఓ - ద్విషో నో విశ్వతో ముఖాతి నావేవ పారయ
సనః సింధుమివ నావయతి పార్షాః స్వస్తయే
— ఋక్. 1 మం. 97 సూక్తం

ఔ :- We have glimpses into some of the early human migrations from the Eastern Centre, whence so many successive waves of population have invaded Europe.
— Encyclopedaia Brittanica Vol X' P, 366.

(47) మతం మారాలా?

ఒక ఇల్లు కలవాడు, ఆ ఇంటినివిడిచిపెట్టి అద్దెఇంట్లో ఉంటు న్నాడా? చీటికి మాటికి వొస్త్రాలను మార్చవచ్చుగాని చర్మాన్ని మార్చగలమా? బాగున్నా ఓగున్నా ఒక ఇల్లాలిమెడలో తాళి

కట్టినతర్వాత చీటికీ మాటికీ విడాకులిస్తున్నాడా? పెళ్ళయినతర్వాత, ...కాదు, మరొకడు ఎఱ్ఱగా బుఱ్ఱగా ఉన్నాడు, మేడలున్నాయి, మిద్దెలున్నాయి, మంగళసూత్రం త్రెంపి వాణ్ణిచేసుకో అనడం ... హిందువులను ఇతరమతాలలోకి రమ్మనడం అటు వంటిదే!

ముక్తిపొందడానికి క్రీస్తునో, మహమ్మదునో నమ్మాలని ప్రచారంచేస్తూఉంటారు. ఆ ప్రచారమైనా హిందువులను గొఱ్ఱెల మందగా భావించి ఈ దేశంలోనే జరుగుతోంది. వారిని కొన్ని ప్రశ్నలు వేస్తున్నాం. వారిసిద్ధాంతాలను నిరాకరించడం మా లక్ష్యంకాదు. ఇతరసిద్ధాంతాలను విమర్శించవద్దని పరశురామకల్ప సూత్రాలు చెబుతున్నాయి (అ). ఇట్టి ఆదేశాలు, ఆదర్శాలు ఈ దేశంలోనే వినగలం. ఎవరైనా ఒకేసత్యాన్ని చెబుతారని, ఒక ఒక నిత్యపదార్థం ఉందనీ అది బుద్ధిమంతులు గ్రహిస్తారని ఒక్క వ్యాసుడే (ఆ) అనగలడు. కనుక వారి మతసిద్ధాంతాలను విమర్శించ కుండా వారి ప్రచారధోరణిని శంకిస్తున్నాం. వారుచేసే విద్యా దానం, వైద్యసేవను సాష్టాంగనమస్కారా లర్పిస్తూ కొన్నిప్రశ్నలు. క్రీస్తు ముందుపుట్టినవాళ్ళు నరకంలోబడ్డారా? ఆయనకు ముందు పుట్టడమనేది నేరమౌతుందా? లేదా ఆయనకాలంలో ఉన్నవాళ్ళు ఆయనపేరు వినినంతమాత్రంచేత, ఆయనసిద్ధాంతాలను అనుసరించని మాత్రంచేత వారికి నరకం వస్తుందా? లేదా ఒకరోజున భగవంతుడు నిద్రనుండి మేల్కొని మోక్షమార్గం చెబుతాడా? క్రీస్తుకు ముందు పుట్టినవారి ఆత్మలనుద్ధరించేప్రయత్నం అతడెందుకుచేయలేదు? మరచి పోకపోతే ముందుపుట్టినవారికి ఏ మార్గాలను చెప్పాడు? ఆ ప్రవక్త లకు ముందుపుట్టినవారిగతి ఏమిటని ప్రశ్నిస్తున్నాం. చెప్పాడు? కనుక మనంఏమనిచెబుతామంటే తననుండిపుట్టిన జీవులకు

వారిని ఉద్ధరించేనిమిత్తం వారికిసాధనాలుఅందించాడనిఅంటున్నాం. అవే వేదాలు. అవి అనాది అంటున్నాం. సృష్టిపుట్టినచాలాకాలానికి తరువాతపుట్టిన మతాలు హిందూమతాన్ని వెక్కిరించడమా?

ఈ మతంలోనే అన్ని మతధర్మాలు ఇమిడిఉన్నాయి. అడవుల్లో వుండేవారు పూజించే భూతప్రేతల ఉపాసనలు, జపాన్‌దేశస్థులుచేసే పితృపూజ, ప్రాచీన రోమన్ క్యాథలిక్కులుచేసే ఏంజల్ పూజ, పార్శీమతస్థులుచేసే అగ్నిపూజ, మహమ్మదీయులు, క్రైస్తవులుచేసే భక్తిప్రధానమైన ఉపాసనలు, నిరాకారవస్తువును పూజించుట లేదా ధ్యానించుట, మొదలైన అనేకపద్ధతులున్నాయి. బౌద్ధులు, జైనులుచేసే బుద్ధదేవపూజ, ఋషభదేవపూజ, తీర్థంకరులను పూజించడం- ఇవన్నీ మనం పూజించే అవతారాల్లోకి వస్తాయి కదా! శాక్తేయులు, శైవులు, వైష్ణవులు మొ॥ పెక్కుసంప్రదాయాలన్నీ మనంచేసే పంచాయతనపూజలోకి వస్తుందికదా! సిక్కులుచేసే గురుపూజ మనకూ ఉందికదా!

నన్ను భజించేవాడి యోగక్షేమాలను నేను చూస్తానని చెప్పి కృష్ణుడుండగా, ఒక్కసారి నేను నీవాడనంటే అభయం ఇయ్యటం నా వ్రతమని, ఓ సుగ్రీవా! వచ్చినవాడు విభీషణుడు కావచ్చు, మరి రకు రావణుడేకానీ, అభయం ఇస్తానన్న రాముడుండగా, అటువంటి వాఙ్మయం ఉండగా, వేలకొద్దిసాధువులు, సన్యాసులు, యోగులు, భక్తులు ఆదర్శంగా ఉండగా, మనం ఇతరమతాలలోకి చేరాలా?

ఆధారాలు

అ .- సర్వాదర్శన అనిందా, అగ[illegible] (1-14-15)

ఆ :- శాశ్వతం బ్రహ్మపరమం [illegible]

యస్యదివ్యాని కర్మాణి[illegible]యంతి మ[illegible] -[illegible]

(48) పునరాగమనం ఉందా?

ఈ మతంనుండి ఇతరమతాలలోకి వెళ్ళడమే ఉందిగాని, ఇతరమతాలవారు ఇందులో చేరడం అంటూ ఉండదు. కొన్ని పాపాలుచేసినవాళ్ళు ప్రాయశ్చిత్తాలుచేసుకోకపోతే వాళ్ళనువెలివేసేవారు. ప్రాయశ్చిత్తాలు చేసుకున్నవారిని తిరిగి సంఘంలోకి కలుపుకునేవారు. కేవలం ఇతరమతాలవారు ఇందులోకి వస్తామంటే స్వాగతం పల్కేరా లేదా అనేప్రశ్న.

కొన్నిశాసనాలలో హెలియోడోరస్ అనే యవనదేశస్థుడు, భాగవతుడిగా పేర్కొనబడ్డాడు. నాసిక్, కార్లే శాసనాలలో దాతల పేర్లు యవనులపేర్లలో ఉన్నాయి. హిందూరాజులు హూణస్త్రీలను వివాహమాడినట్లుగా ఉంది. గహిలరాజ్యానికిచెందిన అల్లటుడనే రాజు హరియదేవిని వివాహమాడాడు. హూణస్త్రీయైన ఆవల్లదేవికి, కర్ణదేవునకు పుట్టినవాడు యశఃకర్ణదేవుడు. అతడు కాలచురి రాజ్యాన్ని పరిపాలించినట్లుగా ఉంది. ఇటువంటి కొన్ని ఉదాహరణలను శ్రీ పి. వి. కాణేమహాశయులు పేర్కొన్నారు.

ఇంక బలాత్కారంగా మహమ్మదీయమతంలో చేరినవారిని మరల హిందూమతంలో తీసికోవడం ఉందా? ఈ సమస్యను దేవల స్మృతి పరిష్కరించింది. ఈ స్మృతి అంత ప్రాచీనమైనది కాదని చాలామంది అభిప్రాయం. ఈ స్మృతిలో (7-10) శ్లోకాలలో చాంద్రాయణాది వ్రతాలుచేస్తే అన్నివర్ణాలవారిని మరల తీసికోవచ్చని స్పష్టంగా ఉంది. వేదాంత పంచదశిలో తృప్తిదీపప్రకరణంలో (5-239) మ్లేచ్ఛులచే బ్రాహ్మణుడు గ్రహింపబడి, ఆవెనుక ప్రాయశ్చిత్తాలు చేసికొంటే దోషం పోయినట్లుగా, ఆత్మజ్ఞానంవల్ల, బద్ధుడైన జీవుడు ముక్తిని పొందుతాడని పోలికగా చెప్పబడింది (అ). దీనివల్ల ప్రాయశ్చిత్తాలు చేసికొన్నవారు తిరిగి హిందూమతంలోకి

రావచ్చని విద్యారణ్యుల అభిప్రాయం అయినట్లు స్పష్టం అవుతోంది కదా! శివాజికాలంలో, పీష్వాలకాలంలో బలాత్కారంగా చేర్చబడినవారు, తిరిగి హిందూమతంలోకి వచ్చినట్లుంది. విజయనగర సామ్రాజ్య స్థాపకులైన హరిహరసోదరులలో ఒకరు,మహమ్మదీయ మతంలోకి బలాత్కారంగా చేరినపుడు తిరిగి శుద్ధిసంస్కారాన్ని విద్యారణ్యులు చేసినట్లుకూడా చెబుతారు.

సహజంగా మహమ్మదీయులుగాని, క్రైస్తవులుగాని ఈ మతంలోకి వస్తామంటే వారిని చేర్చుకోవలసిందిగా చెప్పే ఆధారాలు మాత్రం లేవు. ఇతర మతాలలోకి మనవాళ్లు వెడితేమాత్రం, వారిని తిరిగి తీసికోవడానికి దేవలస్మృతి, ప్రాయశ్చిత్త వివేకంవంటి పుస్తకా లున్నాయి. కనుకనే చంద్రశేఖరభారతివారి దగ్గరకుగాని, శ్రీ కామకోటివారి దగ్గరకుగాని చాలామంది పాశ్చాత్యులువచ్చి మన మతంలో చేరుతామని అన్నప్పటికీ వారిని వారి మతాలలోనే మంచి మహమ్మదీయులుగా, మంచి క్రైస్తవులుగానే ఉండండని హెచ్చరించారు. కాని ఇటీవల వచ్చిన ఆర్యసమాజం, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థలు మిగిలిన మతాలవారికి స్వాగతం పల్కుతున్నాయి. శుద్ధిసంస్కారాలు చేస్తున్నాయి. జార్జి స్పైకెరెర్ అనే ఆస్ట్రేలియా దేశస్థుడు జయకుమార్‌గా మారడం, ఒక పాశ్చాత్యస్త్రీ సిస్టర్ నివేదితగా వివేకానందుని శిష్యురా లగుట, యోగదాసత్సంగ సొసైటీకి చెందిన సంఘమాత, దయామాతగా మారుట, జాన్ స్పైయర్స్ అనే స్కాట్లండు దేశీయుడు సన్యాసం పుచ్చుకొనుట, డచ్ దేశస్థుడైన కోర్నేలియస్ హేబ్లోమ్, రామకృష్ణమఠ సన్యాసియై అతులానందగా పేరు మార్చుకొనుట, అనిబిసెంటువంటి కొన్ని వందలమంది హిందూజీవనవిధానాన్ని అవలంబించారు.

అ :- గృహీతో బ్రాహ్మణోమ్లేచ్ఛైః ప్రాయశ్చిత్తంచరన్పునః
మ్లేచ్ఛైః సంకీర్యతే నైవ తథాభాసః శరీరకైః

(49) గౌతమబుద్ధుడు అవతారం కాదా?

ఒక సరస్సునుండి ఎన్నో కాలువలు ప్రవహించినట్లుగా పరమేశ్వరుని నుండి అనేకావతారాలు వచ్చాయని భాగవతశ్లోకం అంటోంది. ఇక దశావతారాలగురించి అందరికీ తెలుసు. ఇందులో బుద్ధుడున్నాడు. ఈ బుద్ధుడు పురాణాలలో ఉన్న బుద్ధుడా? లేక చరిత్రలో ప్రసిద్ధిపొందిన గౌతమబుద్ధుడా అని శంక.

రాక్షసుల్ని మోహంలో ముంచి వారిని నరకానికి పంపిన బుద్ధుని ప్రస్తావన ఎన్నో పురాణాలలో ఉంది. ఈ బుద్ధుణ్ణే అవతారంగా గుర్తించాలని అంటారు. కాని అగ్నిపురాణంలోమాత్రం ఇట్లా ఉంది. దేవదానవుల యుద్ధంలో దేవతలోడిపోగా వారు విష్ణువుని ప్రార్థించారు. విష్ణువు శుద్ధోదనునియందు పుట్టి గౌతమ బుద్ధుడై అవతరించాడు. రాక్షసులదగ్గరకువెళ్ళి వేదాలను, కర్మకాండను విడిచిపెట్టండని బోధించాడు. ఆ రాక్షసులు బౌద్ధులుకాగా వారిని నరకానికి పంపినట్లుంది.

ఇక వృద్ధహారీతస్మృతి పది అవతారాలను పేర్కొంటూ బుద్ధునికి బదులుగా హయగ్రీవుణ్ణి సూచించింది. బుద్ధుని పూజింపకూడదని గట్టిగా చెప్పింది. "నార్చయేత్ భార్గవః బుద్ధం సర్వత్రాపి చ కర్మసు". రామాయణంలో (అయోధ్య. 109-34) బుద్ధుడొక దొంగగా, నాస్తికునిగా పేర్కొనబడ్డాడు. ఈ శ్లోకం ఎవరో చేర్చారని ఒక వాదన. కుమారిలభట్టు తంత్రవార్తికంలో బుద్ధావతారాన్ని గట్టిగా ఖండించాడు. వేదమార్గానికి భిన్నంగా బుద్ధుడు నడిచాడని, క్షత్రియునిగా పుట్టి మతబోధకుడుగా మారడం, దానాలను పట్టడం మొ॥ వేదవిరుద్ధాలని, తనకు తాను మోసం చేసుకొన్నవాడు ఇతరుల కెట్లా ఉపయోగిస్తాడని వాదించాడు.

ఇక కృత్యరత్నాకరం, బ్రహ్మపురాణాన్ని పేర్కొంటూ వైశాఖశుద్ధసప్తమినాడు, విష్ణువు శాక్యధర్మాన్ని అవలంబించినట్లుందికనుక ఆ రోజున బౌద్ధసన్యాసులకు దానాలు చేయాలని పేర్కొంది. ఆపుస్తకమే వరాహపురాణాన్ని ఉదాహరిస్తూ బుద్ధద్వాదశిని పేర్కొంది. 7వ శతాబ్దానికిచెందిన ఒకశాసనంలో బుద్ధుడు అవతారంగా పేర్కొనబడ్డాడు. వరాహమిహిరుడు, బృహత్సంహితలో బౌద్ధులు బుద్ధాలయాలలో పూజలు నిర్వహించాలని ఆదేశించాడు. క్షేమేంద్రుడు (1066 సం॥) దశావతార చరితంలోను, జయదేవుడు (1200 ప్రాంతంవాడు) గీత గోవిందంలోను బుద్ధుని అవతారంగా పేర్కొన్నారు. పై వారంతా గౌతమబుద్ధున్నే అవతారంగా భావించినట్లు స్పష్టం అవుతోంది. 10వ శతాబ్దానికి గౌతమబుద్ధుడు, అవతారంగా గుర్తింపబడ్డాడేమో!

ఇట్లా పురాణాలబుద్ధుడు వేరని, గౌతమబుద్ధుడు వేరని సంప్రదాయవాదులంటున్నారు. కాదు, ఇద్దరూ ఒకరేనని, పెక్కు గ్రంథాలలో అవతారంగా కీర్తింపబడ్డవాడు గౌతమబుద్ధుడే అని కొందరంటున్నారు. గౌతమబుద్ధుడు వేదాలను ప్రమాణంకాదన్నా, కర్మపునర్జన్మలను అంగీకరించడం, నిష్కామాన్ని, త్యాగాన్ని ప్రశంసించడం, సంసారదుఃఖాలను పోగొట్టుకోవాలంటే ఆత్మగుణాలను అనుసరించడం ఒక్కటే మార్గమని చెప్పడం- మొ॥ వి, జనాన్ని ఆకర్షించాయి. పురాణబుద్ధుణ్ణి జనం మర్చిపోయారు. బుద్ధుడంటే ఈ బుద్ధుడే గుర్తుకు వస్తున్నాడు. బుద్ధమతం ఇక్కడినుండి పోవడానికి అనేక కారణాలున్నాయి.

(50) సత్యకాముడు వ్యభిచారిణికి పుట్టలేదా?

పూర్వకాలంలో వర్ణాశ్రమాలు లేవని సత్యకామ-జబాల కథను కొందరు పేర్కొంటూ ఉంటారు. ఛాందోగ్యోపనిషత్తులో

ఈ కథ వస్తుంది, చిన్ననాడే సత్యకాముడు తండ్రిని పోగొట్టుకొని విద్యకై గౌతమునిదగ్గరకు వెళ్ళాడు. గురువు ఇతణ్ణి గోత్రంగురించి అడిగాడు. తెలియదని ఇంటికివెళ్ళి తల్లిని అడిగాడు. అతిథి అభ్యాగతులసేవలో తాను మునిగియుండేదానినని గోత్రం తెలియదని సమాధానం చెప్పింది. ఈ మాటలనే గురువుకు నివేదించాడు. నిజం చెప్పాడుకాబట్టి ఇతడు బ్రాహ్మణుడైయుంటాడని గురువు విద్య నుపదేశించాడు. ఈ కథకు ఆధునికులు విపరీతార్థం లాగారు. "బహ్వహం చరంతీ పరిచారిణీ యౌవనే త్వామాలభే" అనే మంత్రాన్నిబట్టి యౌవనంలో చాలామందితో తిరిగేదానినని, ఎవరికిపుట్టాడో తనకు తెలియదని జబాల అన్నట్లు వ్యాఖ్యానిస్తున్నారు. వ్యాకరణశాస్త్రాన్నిబట్టి చూసినా ఈమాటలను ఇట్లావ్యాఖ్యానించకూడదు. ఇక శంకరులు "బహు భర్తృగృహేపరిచర్యాజాతమ్ అతిథి అభ్యాగతాది చరంత్యహం, పరిచారిణీ పరిచరంతీతి పరిచరణశీలైవాహమ్, పరిచరణచిత్తతయా గోత్రాదిస్మరణే మమ మనో నాభూత్." అని వ్రాశారు. దానిఅర్థాన్ని పైన వివరించాను. అట్లే రామానుజ, మధ్వాచార్యులవారుకూడా వ్యాఖ్యానించారుగాని జబాల వ్యభిచారిణియని వ్రాయలేదు. పోనీ వాళ్ళుకూడా తప్పు వ్రాశారని అంటారా? ముందు మంత్రాలు చూడండి. గురువు, సత్యంచెప్పేవాడు బ్రాహ్మణుడని అనకుండా, బ్రాహ్మణుడు సత్యం చెబుతాడని అన్నట్లు మంత్రం ఉంది. "తంహోవాచ నైతద బ్రాహ్మణో వివక్తుమర్హతి." అని స్పష్టంగాఉంది. ఈనాటికాలంతో, ఈనాటి సమాజదృష్టితో ఆ కథలను చూడవద్దని మనవిచేస్తున్నాను. ఇంగ్లీషు అనువాదాలను చూసి విపరీతార్థాలు తీయవద్దని ప్రార్థిస్తున్నాను. ఋషులపై అభాండాలువేయడం అన్యాయమని మనవి చేస్తున్నాను.

— ఇతిశం —

"నాస్తికుని వల్ల ప్రమాదంలేదు, ఆస్తికునివల్ల ప్రమాదంలేదు, ఉన్న చిక్కంతా ఆస్తికనాస్తికునితోనే"

—శ్రీ [illegible] స్వాముల వారు

ఈ సంస్కృతి అ[illegible] బొమ్మను [illegible]. కొందరు బొరుసును చూపిస్తున్నారు. బొమ్మ వెనుక బొరుసూ ఉంది. బొరుసు వెనుక బొమ్మా ఉంది. ఏది కావాలో దేనిననుసరించాలో నిర్ణయించేది మీరే.